




వేదాంగాలు


నిఘంటువు

తెలుగు ఇంగ్లీష్ నిఘంటువు-న్యాయ సంబంధ పదాలు









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

GLOSSARY OF JUDICIAL TERMS.

Comprising those used in civil, criminal and revenue matters, arranged in alphabetical order.

అంకితము. dedication.
అంకురము. a germ, a sprout, a bud.
అంకె. a number, a sign or mark.
అంకెము. a stirrup.
అంగ. a stride or pace.
అంగకొల. measurement ascertained by pacing.
అంగము. the body, a limb, a branch, a rank.
అంచనా. an estimate, a valuation.
అంచనవేయు. to estimate (crops)
అంచనాదారుడు. a surveyor or an appraiser.
నిలువు అంచనా. An estimate of the produce before it is cut.
కుప్ప అంచనా. an estimate of the produce of a field after it is cut and heaped.
అంచె. a relay or post at different stages.
అంటుసా. connection.
అంటచాళ్లవాడు, లోపాయకారి, లోపాలవాడు. a sub-renter.
అండగోడ. a buttress.
అంతఃపురము. a seraglio.
అంతరంగము. the heart or mind.
అంతరువు. interval.
అంతర్గతము. included.
అంతు. the whole.
అందెబందెలేని. unrestrained.
అంబారము, రాశి. a heap, a stack.
అంబారి. a howdah.
అంసము. the scapula.
అకటవికటము. inverted, topsy-turvy.
అక్కరపట్టియుండు. to be interested in.
అక్కసరి. neighbouring.
అక్కసు. spite, malice.
అక్కులు చెక్కులు యొందుట. to become emaciated.
అక్కసాయి. brokerage, commission.
అగచాట్లు. calamity, adversity.
అగముపరచు. to prefer an accusation.
అగతా, అగావు, ముందురూకలు, అచ్చారము. an advance of money, earnest money.
అగాడీ. the van of an army, in front.
అగాదు, వేటు లేవడము. discharge of a gun, explosion.
అగ్రహారము. a village or street habited by brahmins. సర
...రము. a village free from ...at.
బిల్మక్తా అగ్రహారము. a village ...tion.
...ప్రాంతకృములో. an es-
at a certain fixed asse... of conduct in the
కట్టుబడి అగ్రహారము. a village...
ed at a rent which f...
with the produce.

అచ్చముగా. personally, individually.

అచ్చాళ్లు. chosen men.

అచ్చు. to be indebted. అచ్చివచ్చు. to be advantageous or prosperous. అచ్చుకట్టు. dry land prepared for wet cultivation.

అజా, మొత్తము. amount, gross produce, grand total.

అజుకుంచుట, తూకనుతక్కువగ వేసి వొంగలించుట. under-rate, value unfairly, embezzle.

అజ్మాయిషి, పరిశోధన. trial, proof examination.

అట్టవర్జై, కవిలె, లెక్కపుస్తకము. a cash book, a ledger, an index.

అరావణి బంట్రోతు, రివిన్యూ బంట్రోతు. a revenue runner or peon.

అఠ్వాడాలెక్క. a weekly acount.

అడతి, అరుగు. agency, commission.

అడతిదారుడు. an agent, a broker.

అడమానము, కుదవ, తాకట్టు. a mortgage.

అడిచిపడు. to hop.

అడ్డకట్టు, అణకట్టు. a dam.

అడ్డముపెట్టు. to come in the way.

అడంగువెల. cost price, prime cost.

అతుకుబడిచేయు. to rent out, to let on a lease.

అతుకుబాటు. letting out on rent.

అదబులోయుంచుట. to keep in awe.

అదాచేయు, ఆచరించు, తీర్చు, చెల్లించు. to perform, pay or discharge.

...యి. midnight.

...లి. the fee for the looking ... a court of justice.

... a stamper or marker, also ...ufacturer of salt.

...కట్టు. mortgaged land.

అద్దె. hire, rent. అద్దెయిల్లు. a rented house.

అధికారము. the ruling power, authority, power. అధికారమిచ్చు. to delegate powers or to invest with powers. అధికారముచేయు. to exercise powers.

అధిష్ఠానదేవత. the presiding deity.

అధ్యవసాయము. perseverance, constance in progress.

అధ్యక్షుడు. a superintendent, a chief, a grandee.

అధ్యావణ. list, account, roll.

అధ్యాయము. a chapter, a section.

అనాది. eternal, immemorial. అనాదిబంజరు. land which was never cultivated. అనాదిబీడు. immemorial waste.

అనుభోగత. enjoyment, possession.

అబ్వాబు. miscellaneous heads in revenue, accounts.

అభిని. opium.

అమంజి, వెట్టి. unpaid labour.

అప్రమాణము. lying, perjury.

అమలు. collection of revenue.

అమల్దారుడు. a native collector of revenue.

అమలుపట్టు. to distrain goods.

అమడలు. twins.

అమరు. to be employed.

అమాంతముగా. unexpectedly.

అమాదింసు. all goods, market wares.

అమానత్, అమానత్తు. deposit, charge.

అమాని. the direct management of any branch of revenue by Government in opposition to that which is farmed or rented out.

అమారు· a cable.
అమీనా· a petty revenue officer.
అయింద· hereafter, henceforth, in future, next time. సాలాయింద· next year.
అయిను, మొత్తమైన, నికరమైన· net, whole.
అయినుజమ, నికరంమొత్తము· the net collected revenue.
అయినుజేరీజు· grand total, the entire sum.
అయినులెక్క· general account.
అయివజు· substitute, exchange, capital.
అయ్యాం, హయాము· days, time, period.
అతనిహాయాములో· during his time or tenure of office.
అరక· a yoke of oxen with a plough and all other implements of husbandry appertaining thereto. అరకలజాబితా· an account showing the number of ploughs belonging to each ryot in a village. అరకట్టరిక· a plough with a pair of bullocks.
అర్జీ· a petition, a letter. అర్జీదారుడు· a petitioner. అరీదాస్తు· a written petition, address, memorial, representation.
అర్జుబాజారీధరం· price current, market price. అర్జుపట్టించు· to test by an experiment. అర్జుకట్టు· to re-examine.
అర్బాబులు· various items.
ఆయాపద్దులు· miscellaneous sources of revenue.
అలగాభూమి· pastures, waste land kept for grazing. అలగాపుల్లరి· a grazing tax. అలగాసామీలు· loose folk, not regular cultivators.
అలబ్ది· signature, counter-signature.
అలలిసాబు, లెక్కప్రకారముగా· according to account.
అలమార్చు· to train bullocks etc. to the plough or to bear burdens.
అలాకుచేయు· to lay waste.
అలామరుకర్ర, బోయాకట్టె· a buoy.
అల్లరిచేయు· to commit disturbances.
అల్లిస· an oar.
అలుకు· to sow seed in a prepared field.
అలుగు, తూము, కలుజు· a sluice, water channel.
అల్లెసద్దు, సరహద్దు· boundary, limit, landmark.
అవతప్పితము· పొరబాటు· error, oversight.
అవాజా, కూత, శబ్దము, పుకారా· voice, sound, report, fame, echo, a whisper.
అవాయీచువ్వలు· sky rockets.
అవాకులు చెవాకులు· foolish conversation, pratling.
అసలు· original, principal, excellent.
అసలుదావా· orginal complaint.
అసలువాది· original complainant.
అసలుజేరీజు· the original annual assessment.
అస్నాదు, సన్నదులు, దస్తావేజులు· orders, deeds, vouchers.
అహాలేకారులు, ఉద్యోగస్థులు· public servants, officials.
అహవాలు, స్థితి, విశేషములు· particulars, circumstances.
ఆకు· seedlings.
ఆకుపోయు· to transplant.
ఆబాలు· transplantation.
ఆచారము, ఆజూబాబు, అప్రాంతత్యములో· an established rule of conduct in the vicinity.

అనవాటు పొలము, కరకసాపొలము. disputed land.
ఆబాదుచేయు. to make populous or flourishing.
ఆబాదుపరచు. to make a place habitable.
అబుకారి, హాశీలు. a tax on spirituous liquors.
ఆమదని, ఆముదని, వచ్చుబడి. income, import, revenue.
అరిందా. a porter, a carrier.
అవర్జా, దినవహి. a journal, a diary.
అనరాకవులు. an assurance of protection.
ఆసాను. resources for water.
ఆసామీవారు, రయితువారు, ఇసుమువారు, నఫరుగతి. personal, individual. ఆసామీవారి హిస్సేబు. an account showing the particulars of each ryot's produce and assessment; the individual war chitta.
ఇంతిహాను, పరీక్ష. trial, examination, experiment.
ఇస్తిఫా. resignation of office.
ఇంసాఫు, న్యాయము, న్యాయవిచారణ. equity, justice, investigation.
ఇజారా గుత్త. a contract, a monopoly.
ఇజారాదారుడు, గుత్తచేసుకొన్నవాడు. a renter, a contractor or monopolist.
ఇత్తిల్లా. notice, information.
ఇనాము, మాన్యము. a grant of land rent-free for ever.
ఇనాముదారుడు. the holder of an inam. కదీంయినాము. an old bequest. దివిటి యినాము. land given to a torch-bearer. నెత్తురుకట్టు యినాము. gift to those who had lost blood in battle. బాగ్మారి ఇనాము. a living granted to one who has killed a tiger. బిల్మక్తా యినాము. a grant of land at a certain fixed assessment. సత్తిగియినాము. gift to one who bore the umbrella. సర్వదుంబాలాయినాము. a grant of land free form all rent. పెడిగ లేక కట్టుబడియినాము. a grant of land at an assessment which varies with the produce. ఇబానామ or దాన శాసనము a deed of gift.
ఇరుసాలు. దివాణపురూకలను పంపించడము. a remittance.
ఇలాకా, అధికారములో చేరిన ప్రదేశము. jurisdiction.
ఇస్తిమిరారు, నిరంతరమైన, ఎడతెగని. in perpetuity, continual. సన్నది మిల్కియతు ఇస్తిమిరారు. a deed of permanent property in land.
ఇస్తిహారు, చాటించడము. a written proclamation. ఇస్తిహారు నామా, ప్రకటన పత్రిక. a written proclamation.
ఈదలు. the sides of a pit in salt works.
ఈనరాశి. a heap of grain before it is winnowed.
ఉచ్చావచ్చముగా. in all sorts of ways.
ఉజాడు, బేచిరాకుగాయుండే, పాడుగానుండే. depopulated, waste, deserted.
ఉజ్జాయించు. to judge of the proper weight or value.
ఉజయబోడ, కుడిప్రక్క. starboard.
ఉరాపురి, హురాహురి, తత్తఱి. hastiness.
ఉడాయించు. to cause to fly, to spend extravagantly.
ఉత్తాళపడు. to be hasty, to be rash.
ఉదాసీనపుమాటలు, దుర్భాషలు. abusive language.
ఉద్దారి, విచారణకర్త. a superintendent.

ఉద్యోగము. employment, situation.

ఉపకారము. favour.

ఉపరిరయ్యతు, పాయకారి. a tenant-at-will.

ఉప్పు. salt. ఉప్పుపట్టు. a swamp or salt marsh. ఉప్పుటేరు. a salt water river. పట్టి ఉప్పు. swamp or spontaneous salt. ఉప్పుమడి. salt bed.

ఊముక. the husk of paddy.

ఉమేదు, ఉమేజు, ఆశ, కోరిక. hope, expectancy.

ఉమేజు (దు) వారీ. expectancy.

ఉమేజు (దు) వారు. a candidate for employment.

ఉరఫు లేక, అనే. alias.

ఉలుఫా, బహుమానము, బత్తెము. presents, supplies made to travellers.

ఉల్లాకు. a written memorandam left with goods or grain, specifying the quantity and the owner.

ఊచ. the stalk of the great millet.

ఊడ్చు. to transplant.

ఊళిగము, కొలువు. service, function.

ఎకరారు. acknowledgment, admission, confession. ఎకరారుపడు. to confess.

ఎకాయెకిగా, ఉన్నట్టుండి. suddenly, unawares, unexpectedly.

ఎగాదిగా. violently.

ఎగుమతి. exportation.

ఎద్దటినీళ్లు. water brought from a distance.

ఎదిరి, ప్రతివాది. defendant.

ఎల్ల. boundary, limit.

ఎండ్రగీతలు. holes made by crabs in the embankments of rice fields.

ఏకవ్వాయు, ఉమ్మడిపత్రము. a bond executed by several persons.

ఏకూన్, మొత్తము, వెరశి. total, the sum total. ఏకోన్‌దారులు. fellow holders, joint partners.

ఏడికోల. the shaft or pole of a plough.

ఏతాము. a picottah.

ఏరువ, వాడ వెన్నుపలక. a ship's keel.

ఏరువాక. the commencement of cultivation. ఏరువాకసాగు. to commence cultivation.

ఏలము. auction. ఏలమువేయు. to sell by auction.

ఒగరుపుమూట. a certain fee or allowance in grain granted to reapers.

ఒగుడు. the straw of the great millet.

ఒత్తె. a heap of grain previous to the straw being seperated from its sheaves of corn.

ఓకు, దుర్భిని. a telescope.

ఓళ్లానా. the prisoner's ward.

కంకర. gravel.

కంకి. the head or ear of corn.

కంగాణము. watch.

కంబాయిలు. a consignment of goods.

కంజాయింపు. a quarrel regarding the distribution of water.

కంబరుతాడు, కంబారుపట్టె. coir rope.

కంబారులు. labourers, servants.

కంబత్తియినాము. a supplementary or additional grant of inam land.

కచేరీ, కొలువుకూటము. an office or a place of public business.

కచ్చానేరు. the lesser measure. కచ్చామనిషి. a mean fellow. కచ్చామాట. nonsense. కచ్చావసూలు. trial for extortion.

కజ్జాపడు. to quarrel.

కటాయి. cutting, harvesting.

నజరుకటాయి, కోతకటాయి. the money paid for leave or permission to reap a crop.

కటాయించు, ఖాతాలుచేసుకొను. to enter into an account, to post an account.

కటాకరి. a ledger, an entry, a rough statement.

కట్టుబడీములు. allowance or remission to Dasabhandam inamdars.

కణజ, కత్తువ. an embankment, anicut, dam

కదపా, ఒడంబడికె, పత్రము. counter agreement.

కదీములు, మిరాశికాపులు. the old and hereditary cultivators of a village.

కన్నము. a breach or hole.

కబాడము. a bullock load. కబాడియెద్దులు. bullocks carrying firewood or forage.

కబజు, రసీదు. a receipt for pay.

కబూలు. an agreement. కబూలగుట. to agree.

కబేలా, కబాలా, ఇంటిపత్రము. a document, a grant or title-deed.

కమటగాడు. labourer, ploughman.

కమతము. lands cultivated by zamindars through their own domestic slaves.

కంబవారు. husbandmen.

కమాను, విల్లువంపుకట్టడము. an arch. కమాను కఱ్ఱ. the bow of a drill. కమానుబద్ద. the spring of a watch. తీరుకమాను. a bow and arrows. కమాంజాదస్తా. a large bow for cleaning cotton.

కమాయిషు, నిర్వాహకము, వ్యవహారదక్షత. affairs, business, management. కమాయిషు దారుడు. one appointed to collect the revenues of a district.

కయిదు, చెర, కావలి. restraint, prison.

కయిఫియ్యతు. a detailed statement of circumstances, or particulars.

కయిఫు, మత్తు, మయికము. intoxication.

కయిలు. the actual measurement of grain.

కరకసా. boundary dispute. కరకసాభూమి. land lying on two boundaries.

కరణము, కులకర్ణి. the village accountant.

కరణికము. the office of accountant.

కరాణి, లేఖరి. a scribe, writer.

కరారు, కవులు, నిష్కర్ష, నిర్ణయము. an agreement or engagement, contract.

కరారునామా or ఒడంబడిక. a deed of agreement.

కరుడులెక్క, దినవహి. a daily account, a running account.

లెక్కలు కరుడుచేయు. to balance or settle accounts.

కఱ్ఱు. the ploughshare.

కరోడా. an overseer or inspector.

కళంగము, అప్పనఫాలము. land that pays no tax unless cultivated.

కలం, లేఖనీ, ప్రకరణము. a pen (of reed), a paragraph.

కలందాను. an inkstand.

కలబు (కళవి) రూపాయి, చెల్లని, తప్పు. a base coin or false rupee.

కళరుభూమి, చవుటినేల. alkaline earth.

కలాలిపని. the spirit trade. కలాలుఖానా. an arrack shop or farm.

కలుపు. a weed. కలుపుతీయు. to weed.

కళ్లము. the threshing floor. కళ్లముపేరు. gleamings from the threshing floor, a kind of harvest fee granted by the owner to plough men.

కవాతు. drill, parade.

కవులు a lease or agreement in writing given to ryots. కవులుకమ్మి, కవులు దిమ్మ· an agreement with its counterpart, articles and stipulations exchanged.
కసబుకు రానితాళ్లు· palmyra trees which are not fit for drawing toddy.
కసరు· excess కసరాదాయము· surplus.
కసబా· the head station in a taluq or division.
కాంగారీ, కాముగారీ, మరమ్మత్తు· repairs to tanks.
కాజీ· a mahommadan judge.
కాడారంబము, మెట్టసాగుబడి· dry cultivation.
కాణాచి· hereditary right, offiice or employ.
కాతాలెక్క· a running account
మఖానాదారులు· constituents.
కాంబత్తి· supplementary.
కానుగోయి· an officer acquainted with the customs and tenures of a district.
కారెము· the hollowed trunk of a palmyra tree used in watering fields.
కాయము· permanent.
కారంజా· an artificial fountain or jet.
కారుఖానా, దొడ్డి· workshop, manufactory, establishment, factory.
కారువాయి· temporary arrangement.
కారువాయిషీలు· a demand or cess levied; an estimate.
కారోబారి, కార్యకర్త, వ్యవహారికుడు· an agent, a man of business.
కాలవ· a water channel.
కాలేయము· the liver.
కిట్టికోల· thumb-screws.
కిత· a heap of winnowed grain.
కిమ్మతురవానా· a pass certifying the value of the goods.
కిరాణా, చిల్లరసామాను· grocery.
కిరాయి· rent, hire.
కిలింట, కిలేంటు· a post-clearance bill.
కిస్తి, వాయిదా· a stated payment, an instalment towards rent or revenue.
కిస్తీబందీ, వాయిదాలయేర్పాటు· settlement of payment by instalments.
కీలనలు· paddy some of the ears of which are empty from disease or want of rain.
కీవాడ· a tract of land in which garden produce is generally cultivated, and which formerly formed part of the village-site.
కుంచము· a measure of grain.
కుంట· a land measure.
కుంద, తుపాకి అనుగు· the butt of a gun.
కుడివారము· the cultivator's share of the crop.
కున్నారము· glassware.
కుప్పకట్టు· a grain allowance granted to village servants.
కుముందాన్, మొనగాడు· a leader or captain.
కుల్వార్, రయ్యతువారి, అసామివారి· a settlement made with the ryots individually.
కుల్వారిపట్టా· individual settlement.
కులం· caste or tribe.
కులగుత్త· land let at a low rent.
కుంచీచేయుట, దండువెడలుట· to march.
కూడికెవాండ్లు, పాలికాపులు· partners in trade.
కూమువారి· a tax levied on a caste.

కూర్నిసాత్, దండము, వందనము. prostrations, homage.

కూర్ఫ. the ribs of a ship.

కొచ్చెళితనము, అల్లరి, దొమ్మి. rioting.

కేణి. a field.

కేరీజులు. grain fees in general.

కేవు, వాడకూలి. cargo, freight.

కైదీ. a prisoner; కైదు. a prison, imprisonment; కైదుచేయు. to imprison.

కొట్టము, పశువుల దొడ్డి. a cow-house, a stable.

కొఠారు. a magazine or store. ఉప్పుకొఠారు. a salt depot or pan.

కొఠి. a storehouse, a bank.

కొఠీవేయు. to set up or open a bank.

కొత్తవాలు. the chief officer of police in a city or town.

కొరిచెవాడు. a savage, a mountaineer.

కొల్లెత్తువాడు, జేల్దారీవాడు, తాపీవాడు. a bricklayer.

కోడు. a rivulet, a nullah.

కోఫు. a firm or mercantile house.

కోఫుదారుడు. a ware-house man.

కోస్తా. territory, a sea-coast.

క్రమముగా. gradually.

ఖండిక, ఖండ్రిక, చిన్నపల్లె. a small village or hamlet.

ఖండిగుత్త. a fixed rent.

ఖండీ, పుట్టి. a certain measure of grain.

ఖజాంజీ. a treasurer. ఖజానా, దివాణపురూకలకొట్టు. a treasury.

ఖట్లా, ఖత్లా, చచ్చుబాకీ. a bad debt.

ఖరాజు, దివాణపు వచ్చుబడి. the government revenue.

ఖరీదు, వెల. price, value; ఖరీదుబంది. settlement of price.

ఖర్చు. expense; గ్రామఖర్చు, బాజాఖర్చు. village fees; ఖర్చుచేయు. discharge or pay away.

ఖలలు, హాని, చెరుపు, కలత. disorder, confusion.

ఖలసా. retained under government, not rented or alienated, fiscal.

ఖసిచేయు, కచ్చికొట్టు. to castrate.

ఖసీ, వ్యవసాయము. cultivation, manuring.

ఖాం. gross, unsettled; ఖాంలెక్క. a rough account; ఖాంవసూలు. gross receipts; ఖాంవారిచిట్టా. miscellaneous or petty items.

ఖాందాన్, సంసారము. family, household.

ఖాటా. large scales.

ఖాతావణి. a complete abstract of the actual receipt and expenditure of the revenues for the past year.

ఖానిగి. domestic, private; ఖానిగిలెక్క. a private account.

ఖానుసుమారు. a census.

ఖామ(వ)ందు, స్వంతగాడు. lord, owner, master.

ఖారీజులు. harvest fees.

ఖాలీ. empty, vacant.

ఖాల్సా. a commonwealth.

ఖాసా, స్వంత. personal. ఖాసాగా. personally, he himself. ఖాసాసవారి. coming in person. ఖాసా. a slave or hereditary bondsman.

ఖిర్దు, కృషి. cultivation; ఖిర్దు ఆబాదుచేసుకొని. having cultivated fully.

ఖుద్దున. personally, without intervention.

ఖుద్రాజీ. of his own accord, voluntarily.

ఖురడా (దా), ఖొరాకి, బత్తెము. batta, subsistence.

ఖుర్దుబుర్దు, అపహరించడము. embezzlement.

ఖులాసా, సంగ్రహము, సారాంశము. abstract, abridgement.

ఖులాసాగాయుండే. free, open, disengaged.

ఖుల్లసు, వివరము, సారాంశము. particulars, substance or essence; ఖుల్లసుగా. thoroughly, essentially.

ఖుష్కీ, దున్ననినేల, బీడు. untilled land; ఖుష్కీ-జిరాయితి. cultivating untilled land; ఖుష్కీ-బాగాయతి, or తోటలు వేయబడ్డ మెట్టపొలము. "dry" land cultivated as garden land; ఖుష్కీ పైకితరి. wet cultivation carried on in lands ordinarily classed as "dry"; ఖుష్కీ-రీదు, చెయివెలకు అమ్మడము. paying in ready money.

ఖూంవారి. a tax levied upon different castes; వలకట్లఖూంవారి. the fees paid for the right of fishing.

ఖూనీ. manslaughter, murder; a murderer.

ఖూనిఖోరు. a murderer.

ఖూరాకు. batta to peons.

ఖేడిగావుండే, మిశ్రితముగావుండే. adulterated, not pure.

ఖేతు, వరిపొలము. a corn-field.

ఖేరీజు, జాస్తి, వేరే. extra, additional.

ఖ్యాలు, భ్రమ, delusion, imagination.

గంజాయి. the hemp plant.

గంజి. gruel.

గట్టు. bank or shore. గట్టుతూము. a portion of the gross produce collected by Zemindars from each village for tank repairs.

గడ్డ. a water course.

గడ్డ విరుచు, బెల్లుతవ్వు. to break the clods in the fields.

గడిబిడిమనిషి, దడబిడలుచేసేవాడు. a violent man, an outrageous person.

గనీబు. opulent, rich.

గమెళా. the tops of masts.

గయాళుభూమి. waste, uncultivated land.

గరిడి, దండు, సవారి. invasion, incursion, tour, round.

గరీబు, బీదవాడు. poor, humble, a stranger.

గస్తు, గస్తి, రోందు, నగరిశోధన. a patrol. గస్తితిరుగుట. to go the rounds.

గాంగానా, గ్రామవారి. village by village.

గాలము వేయు, తూకువేయు. to hang on the gallows.

గావాయి, వాడకొన స్తంభము. a ship's topmast.

గాను, కప్పిచక్రము. a sheave of a pulley.

గిడ్డంగి. a godown, an outhouse, storeroom.

గిరువు, కుదువ, తాకట్టు. mortgage, pawning.

గిర్దావరి, ఒట్టుపలుకుము. a circular order; గిర్దావరిచేయు. to circulate.

గిలాబ, గచ్చుపూయడము. plastering.

గిల్లామాటలు, చాడి, అంగుడు, దుడిపిమాటలు. slander, scandal, tale-bearing.

గిల్లటల, పెందలకడ. early, betimes.

గీయు. to draw toddy.

గుంజాయిషి, లోపము. defect, imperfection.

గుంటక. an instrument used in levelling ploughed fields.

గుంటమాన్యము. a petty inam.

గుజిలి. a market-place; గుజిలివేళ. the shopping time.

గుడికట్టు. the ayacut of a village.

గుత్త. rent, lease.

గుప్తి, గుంమితి. a dagger.

గుబారు. rumour.

గుమాస్తా. a clerk.

గుమాని, సందేహించబడ్డ. suspicious, suspected.

గుమారు. a ships' gang way.

గుమిచి. a sentry box.

గుమ్మటము. a balloon, a dome.

గుల్ల. the hull of a ship.

గూడెము. a hamlet.

గెడువు, వాయిదా. a fixed time for payment, an instalment.

గలి. a heap of salt.

గైబితుసిబ్బంది. the establishment of public servants at out-stations.

గైరాదా. unoccupied, waste.

గైరువిలియంపడ్డ. mislaid, missing, what is not found. గైరుఆదా. extra collections. గైరువాజిబి. unreasonable, false. గైరుమహాసూలుచెట్లు. trees not liable to tax. గైరుహాజరు. missing, absent. గైరుజవాబు జాబులు. letters that require no answer.

గొఱ్ఱు. an instrument of husbandry.

గొల్లాగారము. a tax taken from the shepherds.

గోష్టుగుత్త. the joint renting of a village by all its ryots.

గోష్వారా. an abstract; an index.

గ్రాది. a balustrade, railing.

గ్రామహిశ్శెబు. the general demand, collection and balance delivered to the landlord at the period of settlement.

గ్రామకంఠము. house-site.

ఘరానా. family; ఘరానామనిషి. a respectable man.

ఘాటి(టు)కనమ. a hill-pass.

చండివాళము, తరుగు, సంచకరువు. earnest money, an advance.

చంద. a subscription; చందా కాకితము. subscription paper; ఊరిమీద చందా వేసుకొనుట. to raise a subscription.

చకునామా, చెకునామా. a map or plan of lands.

చట్టము. regulation.

చటాక్రీ, చటాక్రీవాడు. a half-caste.

చట్టుబావిడి. a well sunk in a rock.

చఢావణి, పొడిగించడము. raising rent.

చపావణి, దాచడము. concealment, embezzlement.

చప్పా. చాపా. a stamp, seal or impression.

చరుచు, దెబ్బ. a slap, a clap.

చహారా (చేరా, పోలిక). features, personal appearance.

చలాయించు, ఉరుకు, పారిపోవు. to decamp, run away.

చాకరు (పనివాడు). a menial servant. చాకిరి (కొలువు). menial service. చాకిరిమాన్యము. land given in fee for the performance of menial service in a village.

చాటక (పంపు). witchcraft.

చాడీ. a slander. చాడీఖోరు, (కొండెగాడు). a slanderer, a talebearer.

చావగట్టు. a bank on which salt is placed immediately after it is taken out of the pans.

చాపావేయు. to seal or print. చాపాకాకితము. stamp paper.

చాలాన. an invioce or chellan.

చాలిగేణి. tenancy-at-will.

చాలితి. incidental, occasional.

చాలు. a furrow.

చికిలి, మెరుగుపెట్టడము. polishing of arms.
చిట్టా. a rough day (book) account.
చిత్తు. a rough copy.
చిరునామా (పై విలాసము). the direction or superscription of a letter; చిరునామాదారుడు. the person to whom a letter is addressed.
చిలుకు. the balance on hand after remittance was made to treasury.
చిళుకు. a four-anna piece; a piston.
చీటి. a letter or note; ఇంటిచీటి. a bill of sale.
చీలితబెట్టుట, పోగొట్టుట. to get rid of.
చుక్కాని. a rudder.
చుక్కి. a telescope.
చుల్లావరి. a hearth-tax.
చెకిముకిరాయి. a flint.
చెణుకు, చెళుకు, టూకి. an abridgement, an abstract.
చెష్మయికిస్తి. the instalment levied every six months.
చెరువు. an artificial tank; పంటచెరువు. a tank for the irrigation of paddy fields; ఊరచెరువు. a tank for the common use of the village community.
చెలామణి. current as coin or currency.
చెలికి. a field left fallow.
చెల్లని నిర్ణయము. the amount ultimately fixed as payable.
చేంది, కల్లు. toddy.
చేయులచేట. a certain grain allowance granted to the village washerman.
చేడ (మాగాణి). the cultivation of wet land.
చేను. a field.
చేబదులు. a simple loan debt without bond or account.
చేరుగొండిపశువులు. stray cattle.
చేర్లాబడ్డ. leaning, sloping.
చేవ్రాలు. signature.
చొక్కబాణము. a bonfire.
చొప్ప. the straw of the great millet.
చోపుదారు. a mace-bearer.
చోరి, దొంగరికము. theft, smuggling. చోరుగస్తీ. a spy. చోరిగా. clandestinely.
చౌక్, అంగడివీధి, గుజిరి. bazaar.
చౌక. a square, court.
చౌకి. a watch or guard; a custom-house.
చౌతేయినాము. land granted on favourable lease, one-fourth of the rent being forgiven.
చౌదలి(రి). the headman of a trade.
చౌని, (దండువుండేచోటు). a cantonment.
జంగికట్టుబడి. troops raised for war and then allowed land for subsistence.
జండా, ధ్వజస్తంభము. a flag-staff.
జంతె (కలుపు పొయ్యేటట్టు దున్నే సాధనము). a machine for weeding a field.
జంత్రి (పంచాంగము) an almanac.
జకాయతి (సుంకము) custom-house duty; జకాయతిగుత్త. a contract for custom-house duties.
జత్తిగ. (జడ్డిగము). a drill plough or a sowing machine.
జదీదుయినాము. land recently bestowed.
జనవానీలు (జనాబాదస్తు). poll tax.
జనాభాలెక్క. a census.
జనాబఆలీ. your majesty, your excellency.
జప్తి. attachment, seizure of goods.

జబర్దస్తి (బలాత్కారము). oppression, violence.

జమకట్టు. sum up, strike a total.

జమ (వచ్చుబడి, మొత్తము). collection, sum, total;

జమాఖర్చు. the receipts and disbursements.

జమానీత్తు. surety, security, bail.

జమాబంది. (శిస్తుయేర్పరచడము). the yearly settlement of assessment.

జమా వసూలుబాకీ. demand, collection and balance.

జమీను (భూమి). land held under a peculiar tenure.

జమీన్దారి. a permanently settled estate.

జ(జె)రీబు, మసాతు, కొలవడము, బాగాయతి, (తోటలు దొడ్లు). survey, measurement; garden land irrigated by wells.

జరుజామీన్ (నగరుజామీను). monied security.

జల్లిలు (గోతములు). sacks, bags of grain.

జవాను (బంట్రోతు). a peon, a police or revenue officer.

జవాబు (ఉత్తరము). an answer. జవాబుదారి. (ఉత్తరవాదము). responsibility, liability. జవాబునవీసు (రాయసగాడు). a scribe, a clerk.

జహాగీరు (జాగీరు). land or country bestowed as a free gift; a grant of land, revenue payable to government.

జహాజు (ఓడ). a ship. జహాజు రవానా. exportation by sea.

జాగా (స్థలము). place, land, home.

ఢావస్థము. slow, loitering.

జాబితా. a list. మొయీనుజాబితా. a list or account, of fixed establishment.

జామీను (పూట). bail, surety, security. జామీనుదారుడు. a surety. రొక్కజామీనుదారుడు. money-security. నఖరుజామీనుదారుడు. personal security.

జాయా అగు. (the tank) to be injured; జాయా (చెడిపోయిన). damaged.

జారీ. current, in force; జారీచేయు. to issue, enact, put in force; grant land free of assessment for building purposes.

జాలె (రఫూ). darning; జాలెతీయు (రఫూచేయు). to darn.

జాస్తి. extra; డౌలుజాస్తి. too high an estimate.

జాహీరుచేయు. explain, represent.

జింమా (వశము, స్వాధీనము). possession, charge.

జింసువారీలెక్క (తపసీలు వారీలెక్క). a catalogue, descriptive list.

జిద్దాజిద్ది (హాటాహాటము). a great dispute.

జిద్దు. contrariety.

జిరాయతి (సాగుబడి). cultivation, the Government lands as opposed to Inam lands.

జిల్దు. a volume; జిల్దుకట్టు. bind (a book)

జిల్లేదారు (తరువుదారుడు). a subordinate revenue officer.

జీలు, జీలి, (ఉత్తరభాగము). a supplement; an appendix. ఈ జీలునవ్రాయబడ్డ. hereinafter written.

జుమ(ము)లా (మొత్తము). total, total sum.

జుల్మాన (అపరాధము). a fine, a penalty levied.

జేరుగండి. an embrasure to shoot from.

జేరుతలావు (చెరువుక్రిందిభూమి). land lying under a tank.

జోక్యము (నష్టము). loss, risk, danger;

వాడజోక్యము. peril of the sea, risk of shipwreck.
జోడి. a favourable quit-rent.
జోరావరి (బలోద్బంది). outrage, violence.
జ్ఞప్తి. remembrance.
ఝడితి. examination or verification of accounts, a search.
టరీఫు (వెలలపట్టీ). a tariff or table of import and export duties.
టవాయి (చెడుగాలి). a foul wind.
టూకీగా. briefly, in brief; టూకీచేయు. to abridge.
టోకు (జట్టుగాకొనుట). a wholesale purchase, a monopoly.
టోలా (గుంపు). mob; ఏకటోలా అయి. in a mob.
ఠరాయించు. to fix, determine, adjust.
ఠరావుబేరీజు. the fixed assessment of a village.
ఠప్పా. a stamp, print, die.
ఠాణా. a station, a watch-house.
ఠీకు (సరియైన) proper, just, complete.
ఠేవణి. monied security, advance, deposit.
డమాను. a sail. డమానుమూసము. the sailing season (February and March when the northern ports are open).
డలాయతు. a retainer, a peon.
డాభా. the ceiling of a house.
డాబు. a catalogue or list.
డామా. a false charge, a groundless claim.
డాలు. a shield.
డేరా. a tent.
డొంక. a path between two fields left as a passage for cattle.
డోలీ. a litter.

డౌలు. an estimate, probable produce; డౌలు వసూలుబాకీ. the estimated demand, collection and balance.
ఢాకా. violence; ఢాకాదొంగ (దీవిటిదొంగ). a gang robber.
ఢోకా. an injury, impediment, fear.
తంఖా. an assignment on the revenue; తనఖాపత్రము, a bond transferred by endorsement; తనఖాకాకితము. the order for an assignment on the revenue; తనఖాజాస్తి. the detection of underrating.
తంటా. difficulty, dispute, trouble.
తంటాఖోరుతనము. quarrelsomeness.
తంటాఖోరు. a quarrelsome wretch.
తంటాలేని. undisputed; indisputable.
తండా. the bottom of a ship.
తంబు. a small tent.
తకద్దమా. adjustment.
తకరారు. dispute, altercation.
తకావి. advances for cultivation. తకావి పత్రము. a deed executed by ryots in favour of government for loans.
తకీదు వర్తమానము. a true report.
తగలూఫు. irregularity, adulteration.
తగాదా, వాజ్యము. claim, suit or dispute.
తగాయత్తు. usually. అతగాయత్తు. ever since.
తగ్గైరు. dismissal.
తత్తళించుట (సంకటపడుట). to vascillate or be agitated.
తన (ని) కీ (విమర్శ). ascertainment or examination; తనకీచేయు. compare, check or audit accounts; తనకీముకాతు. trial measurement.
తనాఖోరు. an ungrateful person.

తప(ఫ)సీలు (వివరము). a detailed account or statement.

తప్పెట్టు. lonely, out of the way.

తఫాత్. items or sundry collections.

తఫాత్ ఖర్చు. miscellaneous sums paid.

తఫ్రీకు. an allotment or division into shares.

తబియ్యతు. nature, genius, constitution, health.

తబ్దీలు మార్చడము. exchange, transportation.

తమాముగా. wholly, utterly.

తయారగు. to be made ready.

తయినాతి. attendance, service waiting.

తరక్కీ (ఉద్యోగములో అభివృద్ధి). advancement in office.

తరగతి (తరము). sort, classification.

తరదూదు. exertion, application.

తరద్దుదుఖత్తు. a memorandum specifying the crop intended to be raised on a field. తరద్దూదుజాబితా. an account showing the species and quantity of seed sown, the extent of land under cultivation, and the quantity remaining fallow.

తరందారుడు. a classifier.

తరబియతు (పనుపరచడము). education, training, qualification.

తరి (మాగాని). wet cultivation.

తరుగు. wastage, brokerage.

తరువాయి (తరుణము). seasonable time, opportunity.

తర్జుమా (భాషాంతరము) a translation.

తర్వారిలెక్క. the survey account.

తర్వాయినెంబరు. the next or preceding case.

తర్వారి (తరపడి) a settled measurement of fields or villages.

తరవారి గ్రామములు. the villages in which the ryotwari system is in force.

తలపరిగినాలా (కళంకాలవ). a water-course from a spring.

తలబు. summons, requisition.

తలబుదివాని గ్రామములు. villages granted on quit-rent for service.

తలమరలుగా (వంశపరంపరలుగా). from generation to generation.

తలా(ల్లా)శి, (విమర్శ.) search, inquiry.

తవాయి(ప్రమాదము). battle, contest, misfortune. వాడతవాయిపట్టినది. the ship fell out of its course.

తవుజీ. a pension or allowence granted to zamindars or landholders.

తషిఖీషి (మతింపు) valuation, reckoning.

తసద్దూఖు. allowance to a Hindu temple.

తసత్రఫు. embezzlement, enjoyment.

తస్తీకు (నిష్కర్ష రూకలు.) a fixed sum paid by Government to a pagoda and as consolidated allowance in lieu of assumed lands.

తస్లీబు (బహుమానము). reward; present.

తస్లీము. an assignment or draft for money.

తహా (సమ్మతి). consent, agreement: తహాపడుట. to be proved, to be settled.

తహాకీరు. percentage or allowance made to superintendents of public works.

తహావారి. specification, classing.

తహావేలు (సరిచూడడము). comparison.

తహాసీలు (అములుదారుడు). collection.

తహసీలుదారుడు. a native revenue officer.
తహసీలుజాబితా. an account showing the daily payments of cultivators to government.
తాకీదు (ఆజ్ఞాపత్రిక). a written order.
తాజా. fresh, new.
తాపి. ballast in a boat.
తాబాజారి (అంగళ్లవాండ్లు యిచ్చేపన్ను). tax paid by vendors in bazaars.
తాబే. dependence.
తాబేదారుడు. a menial servant.
తారీఖు (తేది). a date.
తాలు (తప్పలు). empty ears of paddy.
తాలూకు. of or belonging to.
తాళా. similarity, match.
ఈలెక్కలు తాళాపడ్డవి. these reckonings correspond.
తావత్తు. solvency, capability.
తిరగితివాడ. a brig; a two-masted vessel.
తిరస్తు. an alienated village.
తిరుగ(గా)లి. a turn-screw.
తిసాల. triennial.
సిరువజాస్తి. an additional assessment.
తుఖము. an advance of seed, an estimate; తుఖముచేయు. to estimate.
తుడుపు. an oar, a paddle.
తుడుపుబల్ల. a wooden plank with which they collect salt into a heap.
తునీ (గల్లి). a bed in a salt pan.
తుపాకి. a musket or matchlock; తుపాకి గట్టించు. to load a gun; తుపాకికాల్చు. to fire a gun.
తుఫాను (గాలివాన). a storm, a tempest.
తూకుమాను. the gallows.
తూపురాణి(తూము). a drain, water-course.
తూమారు (యోగ్యతాపత్రిక). a certificate of conduct a diploma.
తూము. a sluice, a measure.
తూర్పారపెట్టు. to winnow grain.
తూఖీ (పెంచివ్రాసిన). voluminous.
తేగడరూక. a worn coin.
తేగభోగములకుగాను. for the support of the temple.
తేడా. profits, surplus, balance.
తేరీజు. an account specifying the particulars and afterwards the amount.
తోకము. estimation.
తొలకరి. the first rainy season.
తొల్లిక. a kind of hole.
తోజ్దాను. a cartridge box, a pouch.
తోటా. a cartridge.
తోపు. a cannon, a gun; తోపుఖానా. an arsenal; జమైతోపుఖానా. the chief arsenal.
తోము. to clean.
తోషాఖానా. a treasury.
తౌజి (భరణము, వర్షాశనము). a pension, an allowance.
త్యాహితిగా(యథేచ్ఛగా, మనసువచ్చినట్టు). voluntarily, at one's will.
తక్కసపరచు. to allot.
తక్తు. throne, royal seat.
తత్తిశము. shattered, ruinous.
తద్బీరు. opinion, advice.
దంగ. mutiny, sedition, rebellion.
దండకట్ట. a straw band in general tied round the bottom of a heap of grain.
దండుగ. a fine, an exorbitant assessment.
దండుగయినాము. land formerly granted as compensation for extortions,

దండోరావేయడము. proclamation by beat of drum.
దండియా. a bailiff.
దగలా. a coat of mail.
దగా. fraud, cheating, trick.
దంపకట్టు. the plough-share used in the tillage of wet land as opposed to మెట్టకట్టు.
దఫా. time, occasion, turn.
దఫేదారుడు. the serjeant or head of a company, a head peon.
దప్తరబందు. an office-keeper.
దబకతనము. backbiting, trickery.
దబాయించుట. to reprove, chide.
దబాయించు. to bully, brow-beat.
దబీనా. buried treasure.
దమదమా, బురుజు. a battery.
దమ్మయ్య. a simpleton.
దమ్ము. mire, mud.
దరఖాస్తు. a proposal, an application for land.
దరబారు. a court.
ధరా. price, rate, value.
ధరావత్తు. deposit, money given in security.
దరిమిల. subsequently, hereinafter.
దానికిదరిమిల. since that date.
దరీమిలవడ్డి. interest that subsequently accumulated.
దరీమిల్లవడ్డితో with the subsequent interest.
దరు, దొరువు. a large well.
దరుజామీన్, రొక్కజామీను. money-security.
దర్మా. monthly wages, salary. వాని దరియేనాపోబోకు. do not meddle with him.
దర్యాప్తు. enquiry, trial, investigation.
దరోబస్తు. all, the whole.

దలాయతు. a peon.
దలాలి. a broker or salesman.
దళబంధము. an allowance given to persons as compensation for the construction of tanks.
దళవాయి, సేనాధిపతి, కార్యకర్త. a general, minister or regent.
దవుడు. galloping, inroad.
దళరామళరాగా, తారుమారుగా. without observing the stops.
దస్కతు. signature.
దస్త. a quiver.
దస్తకు. an order, a summons.
దస్తగిరిచేయు. to patronize.
దస్తావేజు. voucher, document.
దస్తా. a quire of paper
దస్తు. gross collections, money realized.
దస్తుచేయు. to collect. చోరీదస్తు. embezzled rents.
దస్తుబాకీ. the balance of collections.
దస్తుబాజు. collection of revenue.
దస్తుగిరదా. to make up a deficiency.
దస్తుబదస్తు. from hand to hand.
దస్తూరి. customary fees, autograph.
దస్త్రము. a budget, a portfolio.
దస్సాల. decennial.
దాఖలా. entry in an account, verification, proof.
దాబులోవుంచు. to keep under control.
దామాషా. allotment, divisions into shares, dividends.
దారోగా. a superintendent.
దాయా, పిరియాది. plaintiff.
దారు. substantial. నాదారు. having no money or funds.
దారు. spirituous liquor, gun powder.
దారునాదారు. the rich and the poor.

దాళువా. the black crop.
దావా, వ్యాజ్యము. a claim, a lawsuit, a complaint.
దావాదారుడు. a prosecutor, a complainant.
దిగుమతి. importation.
దిలాసాచెప్పు. to encourage or cheer.
దివాణము. a court, a hall of audience, tribunal, government.
దివాను. a minister.
దివాలా. bankruptcy.
దివాలాతీసినవాడు. a bankrupt.
దీటు. rate.
దీటువారితఖ్తె. classification of lands according to value.
దీపాపంట. half-produce.
దుంబాలా. (totally) rent free.
దుకాణము. a shop.
దుగారుబగారు. prodigality, wasteful folly.
దుఫస్సలి, ఇరుగారులుపండే. yielding two crops in the year.
దుబాసి. an agent, an inrerpreter.
దుబ్బు. stubble.
దుమికి. a cotton press.
దుముదారు. the rear of an army.
దుయ్యం. secondary, subordinate.
దురస్తుచేయు. to repair.
దురాయీ. adjuration, protestation.
దుర్బిను. a telescope.
దుస్సలహా, దురాలోచన, evil counsel.
దేవడీ, కోటవాకిలి. a fort-gate, the gate of the palace.
దేవాదాయము. lands allotted for the support of pagodas free from all rent.
దేశహాశీలు. inland duty.
దేశవాళీ, నాటుతాలుకు, నాటుపురము, పల్లెటూరు. mofussil.
దేహాయి. land-revenue.
దాడు. inroad, invasion.
దౌలత్తు. power, authority.
ద్రష్టించు. to reprimand.
ధ్రూపైరు. permanent crops, groves of trees.
ధరాణా. pledge, pawn.
ధరావత్తు. deposit, advance of a loan.
ధాడా. tare.
ధారణ. price, valuation.
ధూము. disturbance, plague, pestilence.
ధూళిగుత్త. rent paid for a field yet unsown.
దారు. the flaps or skirts of a coat.
నంజమాగాణి. land artificially watered, irrigated fields.
నకలు. copy; నకలుచేయు. to copy.
నక్షా. a drawing, a map, a plan.
నఖమొఖాల. up and down, in every corner.
నగదియాతు, నగదు, రొక్కము. coin, money, cash.
నగదిలెక్క, నగదుచిఠా, రొక్కలెక్క. cash account.
నగరు. a palace.
నఫరు. a person, an individual.
నఫరుజామీను. personal bail.
నఫరుగతి ఫయిసలా. an individual settlement.
నఫా. profit, gain, advantage.
నమూదు. shown, particularized, mentioned.
నమూదుచేయు. to bring to notice.
నమూనా. a specimen, a form, a model, a skeleton account.
నల్లమాను. rose-wood

నల్లా or నల్లి. the barrel of a gun.
నవీసు. a clerk, a gumastah.
నవుకు. a leak in a running channel.
నవుకరీ, కొలువు. service.
నసీహతు. punishment.
నాంశారు. snbsistence, land granted as a pension.
నాగ. a blank, omission in an account; discouut.
నాగలి. a plough.
నాగంటికఱ్ఱు. the plough share.
నాణాతోటా. rejection; rejected coin.
నాదావాసన్నదు. an acquittance or receipt in full.
నాబూతైన. ruined, devastated.
నామకా, నామతః. nominally.
నామా. a letter, deed, writing, letters patent.
కరారునామా. an agreement: రాజీనామా. a deed of compromise; వకాలత్తు నామా. a deed of attorney, a written power.
నాయకవాడీ, కట్టుబడివాండ్లు. a village watcher.
నాలా. a rivulet or water channel.
నాహక, అన్యాయముగా. wrongfully, unjustly.
నిగా, నిఘా. view, superintendence, control, care.
నిభాయించి. to accomplish, to bear, to create, to manage.
నిమకళా or నీముకళా. unfinished, half done on hand.
నిరఖు. market rate (as fixed by police) price current.
నిరఖునామా. a list of market prices.
నిలువు. the unreaped produce of a field.
నివాడా. the settlement of account with the report.
నిషా. intoxication.
నిషిందా. or నవిషిందా, రాయసగాడు. a clerk or writer.
నీళ్లబుట్ట. a certain grain allowance granted to potmakers.
నూర్చు. to thresh grain by trampling it under the feet, either of men or cattle.
నూర్పుడిమిట్ట. threshing floor.
నేబు, డబ్బు. a coin worth four pice equal to one.
నేమకము. fixing, appointing.
నేమించు or నియమించు. to fix, to appoint.
నౌకరి. vide. నవుకరీ.
నౌబతు. a large kind of kettle drum.
నౌబత్ఖానా. a music hall, guard house.
నిందాయము. free of freiget.
నిగరిబాను, వానిగాబాను. an overseer; the head or manager.
నిమే, సగము. half.
నిమితము. postponement.
నీరారంభము. wet cultivation.
నీరావరి. well watered, having good wells.
నేరంఫ్రూటము, వాడలో అడుగు బరువుకై వేసేటిది. ballast.
నోటగాడు. an examiner of coin, a shroff.
పంచాణమువాండ్లు, కరమల, కంచర, వడ్ల, శాసె and కంసాల. artificers.
పంచాయతీ. an assembly or jury of five persons to whom a cause is referred for investigation and decision.
పచారీ. an airing, taking a walk.

పంచోత్రా. the head sayer station or custom house, a tax or duty of 5%

పంజంహిస్సా. the fifth portion of the net revenue collection.

పంపకము. clearing, distribution.

పటాలము. a battalion, a regiment of native soldiers.

పటేలు. a patel or headman of a village.

పట్టా. a grant or lease specifying the quantity of land possessed by each tenant and the amount of rent with which it is assessed.

పట్టాదారుడు. a lease holder.

పట్టీ. a bandage.

పడబా. a piece, fragment, extract from a document.

పద్దు. an entry in an account, a memorandum, an item.

పనిజాబులు. affairs.

పన్నా. the frame on which paper is made.

పయం. the last crop of the year consisting of different kinds of pulse.

పయగస్తే. a kind of peon or watchman, overseer.

పరఖాయీ. examining or inspection.

పరఖావణీ. of money,

పరఖాయీదారుడు. examiner.

పరగణా. a division of a country.

పరఖారీ. assignment, reference for.

పరఖార్లా. payment.

పరఖారీగా. indirectly, by means of another.

పరవానా. a grant or letter from any man of power, an order, a precept.

పరాఖ. examination, trial, settlement.

పత్రి. a salt measure.

పల్లా. a certain measure of capacity containing ten markals.

పల్లె. a hamlet.

పల్లెహాశిలు. the inland duties.

పాడు. waste.

పాటిభూమి. a spot of ground near a village which was formerly inhabited and in which tabbaco is generally cultivated.

పాయకట్టు. a tract of land newly reclaimed from a jungle.

పాయకారీ. a temporary or non-resident cvltivator, a cultivator without heriditary interest in the soil.

పాయమాలీ. remission made to a renter on account of the depredations of an enemy cattle.

పారుపత్తి. the superintendent or chief authority of a village or temple.

పాలకుండ. a certain grain fee allowed to the ryots before the grain is measured.

పాలు. a share or portion, the ryot's share of produce in contradistinction. to అంబారము. the government share.

పాలేరు. a hired workman who cultivates with the farming stock of another.

పాలుతిరుగులు. difference of shares.

పావతీ. a receipt for money.

పుంత. a raised path, a broad ridge, between two paddy fields.

ఫుట్టిమానికె. a certain quantity of grain, in general one maneke per putti, distributed in charity.

ఫునాస. the first crop of the year which consists of grain of inferior quality.

ఫురజా. a daily account of receipts and disbursements of a village.

పెరి. a reservoir for water at salt pans.

పేచీ. pecuniary embarassment.

పేష్కషు. rent to the Government paid by the proprietor of a permanently settled estate.

పేష్కారు. a subordinate revenue or police officer.

పైమాయిషీ. survey or measurement of lands.

బోశావణీ. insurance of goods.

పోడు. lands cleared from jungle for the purpose of cultivation.

ఫర్మానా. a command, warrant, royal mandate.

బంజరు. waste land.

బలండవము or బండాలము. stock, capital, funds, capacity.

బందాఖోరు. a slave, servant or bondsman.

బందీఖానా. a prison.

బందీవాను. a prisoner.

బందు. a lie or bond; the bank of a reservoir or tank; a hoop or hinge.

బందోబస్తు. a settlement or arrangement.

బకాయా. arrears, balance.

బకీరు. a report.

బఖేడా. contention disputing, a vexatious business.

బక్షాయించు. to grant, bestow pardon

బచాయించు. to preserve or rescue.

బచావు. protection, preservation, security.

బట్టువాడా. distribution, partitioning, disbursement.

బదస్తూరు. according to custom.

బనాయించు. to fabricate, make up, feign.

బనాయింపు. fabrication, fiction.

బయనా. earnest money.

బయావరీ or బయావారీ. Detailed, with particulars.

బయావర్దు. details, particulars.

బరకతు. prosperity, thriving condition.

బరతరఫు. discharge, dismissal.

బరదస్తు. embezzlement.

బరావర్దు. a calculation.

బర్ఖాస్తు. breaking up of a court.

బర్ఖిలాఫు. opposition, contrariety or falsehood.

బలిచేట. a fee in grain from the threshing floor claimed by వెట్టి వాండ్లు.

బలూతి. the twelve village officials.

బలోద్భందీ. force, violence, compulsion.

బస్తీ. a town, a chief place in a district.

బహానా. pretext, pretence.

బహాలు. reinstated.

బహేరో. table of receipts and demands.

బస్తా. a bale of goods.

బదర్ఖసీ. auditing or retrenchment of charge.

బక్షీకరతకాని. sums granted to those

who use the great plough in bringing fresh land into cultivation.

బాగాయతు· gardens, garden land.

బాజీ· sundry.

బాజీబాబు· sundry items of revenue.

బాడవపొలము·a bag or marsh.

బాదు· fees in grain paid to the village servants before the division of the crop.

బాదుమాన్యము· an allowance of grain peculiar to those parganas when more ground was formerly brought to account by the local authorities than existed in reality.

బాదుగా· from time immemorial.

బాబతు· an item.

బాబతువారి· detailed explanation.

బాకీ· a remainder.

బాగునూరె యినాము· land granted to a man for killing tigers.

బాజుగస్తు· refunded.

బాజులీరుధాన్యము· sweepings of grain.

బాజీద ఫ్తరు· waste book, miscellaneous record.

బాదుపోయిన పొలము· land not available for cultivation, as the sites of villages.

బారిషిపట్టి· statement showing the amount of rain that has fallen.

బిడారు· a party or caravan of lambadis, a herd of loaded cattle.

బిన్నహా, బిన్నాహాము· a request, a petition.

బిల్మక్తా· a fixed rent payble in all seasons.

బిళ్లదుగు· a small allowance of grain to the measured.

బిరాజీ· quarrel. spite, ill-will, disagreement.

బీబువరి· paddy seeds ready for sowing.

బీడు· waste land.

బీమా· money paid for insurance.

బీలుదారు· a digger, a labourer.

బూబందిలెక్క· account of the boundaries of fields.

బూతాదు· household expences.

బూసాజంసు· grain in the husk.

బెడ్డశిస్తు· the revenue charged in the summer crop.

బెల్లుతవ్వ· to turn up the earth by digging.

జేరీజు· the total assessment of a district.

జేవారసు or జేవారిసు· without heir or claimant.

జేగోదుగా· unsealed.

జేబారు· weariness.

జేడిగ· a tax or a favourable assessment.

జేబాకిగా· without balance.

జేనూజూరు· discountenanced.

జేహరాటగాయుండే· bankrupt.

భోగబంద· mortgage on land, which till the debt is paid is enjoyed by the creditor.

భరణము, స్త్రీధనము· a land measure in Ganjam equal to about 1/5 acre. dowry.

భరావణి· tonnage of a ship.

భూబందుజాబితా· the account which shows the aggregate extent of lands, distinguishing the area occupied by the village, garden

roads, from that which is capable of cultivation and seperating the alienated land from the Government property.

భేట. interview, visit.

మంజూరు. approval.

మణాసుబా. dignity, office, ministry.

మణాసుబాదారు. a magistrate under the native Government.

మజుందారుడు or ముజుమందారుడు. a revenue accountant of a district or province.

మజ్కూరి. a peon attached to a village.

మడక. a plough with bullocks etc.

మణియగాడు. the village munsiff.

మతించు. to estimate, appraise.

మనా or మనాహ. prohibition, hindrance, prevention.

మనాయించు. to mind.

మనాచేయు. to prohibit.

మయాణా. the title of the old nawabs of Cuddapah.

మంవతి. extra assessment, an increased demand or cess.

మల్లచిప్ప. a kind of allowance given to fakeers at the time of the measurement of grain in the threshing floor.

మల్లా. a certain grain-fee allowed to the potmaker.

మశిలె. a flat ceiling constructed over part of the room in a native house for the purpose of using it as a store.

మషాఖత్తు. manuring.

మషాహాతు. the measurement of land.

మషామదారుడు. a measurer of land.

మనబుజమీను. mixed soil, not so productive as the black soil but superior to the common red-loam.

మహాజరు. a certificate signed by several people.

మహాలు. revenue particularly of a teritorial nature, a house or mansion.

మహాసూలు or మహాసూ్నలు. the produce of land, the crop.

మహాసూలుదారుడు. an officer employed to prevent the clandestine removal of the produce.

మకా. place, station or lodging.

మక్తం. tenure, farm, usually a contract.

మత్తాశిస్తు. a particular settlement with each farmer by the Government.

మఖమ, రుసుము. a donation by merchants or cultivators to a fane, a revenue granted as a privilege;

మగ్గవరి. a tax on looms.

మగ్మా. or మకమ. a donation by merchants or cultivators to a fane or a revenue by privilege.

మక్మదారు. he who enjoys a revenue by privilege.

మచిలిపన్ను. the tax formerly paid by fishermen being a branch of the చెంబడిపన్ను.

మచ్చితనం. the txa paid by fishermen.

మజర. a hamlet, a cluster of huts belonging to some village but separate from it for the facilitation of agricultural purposes.

మజూరి. the wages of a day labourer.

మదుము. a sluice or flood gate.

మరకాల్, తూము. eight measures.

మరతు. a quantity of land, an acre.

మవుంజె. a hamlet, a dependancy of a village.

మస్విదా. a rough draft of a letter.

మహానాద్వారము. the mouth of a river.

మాగాణి. wet cultivation, rice which cannot be cultivated without the fields being flooded.

మాగాణిపొలము. land artificially irrigated.

మాటిపోగులు. refuse heaps of grain so named because mingled with bits of earth and stone.

మాతాది. a village bailiff or petty collecting officer.

మాత్బరి. good circumstances as those of a substantial farmer.

మాఫిణి, కొలవడము. measurement.

మాఫిరవానా. a certificate of tax being paid. a pass given for goods on which no duty is payable at the place from which they came. a permit allowing goods to pass free; a certificate of payment.

మాఫు. pardon, excusing.

మామిలీయ్యతు. management of public business.

మాముదుచేసుకొనుట. to take possession of.

మారఫత్తు. trust, charge, possession.

మాతు. prosperity, goods.

మార్జామీను. money security, everything connected with land, crops and ploughing.

మాలకు. owner.

మాలి. a gardener.

మాలిస్తిదారుడు. superintendent of thrashing (the crop.)

మాలుగుజారీ. land liable to payment of revenue.

మాలోర్ఖూ, సొత్తు. property, goods.

మావళి. a gardener.

మాశు. one-twentieth.

మాసూలు. that which is collected; income, product, produce, crop, collections.

మాఝూల్. dismissed or turned out from office.

మాహెవా. a month.

మిటికీలు. some sort of grain.

మిట్టవరహా. a pagoda, a gold coin worth four rupees.

మిరాశి. heriditary right, heriditary property.

మిసల్. a visit of ceremoney or friendship.

మిసల్రెడ్డి. the reddi or farmer who is in the commission or in power.

మింజుమలే. out of that number.

మినహా. substraction, remission.

మురాసా. granted.

మొకాసాగ్రామము. A moccasa village is one that is granted either free or on a light rent.

ముకాహిరా. guardianship.

ముకూపకోరు. a lease granted generally by inamdars, in which the farmer employed has three-fourths and the landlord one-fourth of the crop.

ముగులు. the sheething of a ship.

ముచిలకా. a penal bond or money security or indemnity. a bond or written agreement of any sort,

an agreement or truce.

ముచ్చిలికా. a final agreement in writing.

ముజముదారుడు. the head accountant in a taluk cutcherry.

ముజరా. allowance, substraction, reduction, remission.

ముజరాఖర్చు. donations by Government for religious purposes.

ముఠా. a portion of a district, a sub-division.

ముద్దతుక్రయము. a foreclosed mortgage, in which the pawn after a certain time is forfeit. A conditional sale with penalty attached.

ముద్దపండుగ. a feast observed among salt makers when begining the year.

మునాది. a proclamation.

మునిసిఫు. a native civil judge.

ముబాదిల. a loan, an advance, exchange or barter, sums lent and paid on running accounts without the use of receipts or documents on either side, being merely a temporary accomodation.

ముద్ర. the foot or lower corner of a soil.

ములాజిమత్. paying respects to a superior.

ముల్కి. appertaining to revenue.

ముశీలు. permission, warrant, license.

ముష్టాజిరు. a renter or revenue collector or farmer-general.

ముసవిదా. a rough draft of a letter, a memorandum.

ముస్తుకుబులు. a part of the revenue due, taken forcibly in anticipation of the full time, equivalent to the forced loans exacted by James and Charles of England.

ముహాజరునామా. a general certificate signed by all present; a declaration signed by all. An affidavit, a general petition a declamatory deed.

ముక్రింపాలు. one-third share of the gross produce, allowed to the ryots.

ముడువ. a place where platforms for heaping salt are raised.

ముద్దాయి. a prisoner, an accused, a defendant.

ముద్ర. a seal, a wooden stamp for sealing heaps of corns.

మేండబనావని. the mending and repairing the bank of a tank.

మేరచేట. certian fees granted to pariahs during harvest time.

మేరువారము. government share of agricultural produce.

మెట్టమెరక. dry land, or land that cannot be easily watered by artificial means, depending chiefly on the falling rains for irrigation and therefore unfit for the cultivation of paddy.

మేటకోరు. the act of ascertaining the produce of village by the ryots themselves.

మేలుకట్టు. a band of straw tied around the upper part of a heap of grain.

మొబాదలా, ,హూర్బు. exchange, interchange.

మొహజ్జరునామా. a statement by many persons acquainted with the facts.

మొహతరఫా. a tax on houses, looms shops or trades.

మొహసలు. restraint placed on a person to prevent his escape or to enforce the payment of a demand.

మోభూబు. తోసివేయుడము. abolishment ;

మోతరఫా. the moturfa tax, levied on merchants and artisans.

మోయిను. manner, mode, way, rate, ration, batta.

మోసూబా. under some public charge or accusation.

మోసూలు. restraint placed on a person to prevent his escape or to enforce the payment of a demand, arrest, confinement.

మోజా. a town, a considerable village.

మోరీసు. a heriditary farmer, the original settlers in the township.

మోఖాను. a village granted at a favourable or no assessment to any person for past or expected services.

యత్రారు. confession, admission, acknowledgment.

యదాస్తు. a rough note or memorandam.

యాలంవేయుట. to sell by public auction.

యాగి. a mutineer.

యూనరాసి. grain thrashed but not cleaned from the chaff.

యేరువ. a ship's keel.

యోమయ. daily allowance, a sum granted to particular individuals in lieu of the ancient daily allowance.

రఖావలి. watching fields.

రజా. leave of absence.

రద్దుచేయుట. to annul, abrogate or revoke.

రపాకతు. league.

రయాని. farmers, the peasantry, the country people or community.

రయితు. a farmer or sub-renter.

రవానా. passport.

రస్మి. income.

రహదారి. a duty on road-transit only, a guard taken on a journey, a safe-guard.

రహదారిపుల్లరి. a tax levied on cattle that travel over grass lands.

రహీలాంగము. the peasantry.

రహీతు. a farmer.

రక్షణ్యము. protection.

రద్దు. repeal, abrogation.

రసీదు. acknowledgement or receipt.

రాజవట్టము. public matters.

రాజార్థం. a plot, treason.

రాజీనామ. an amicable agreement, a written testimony given by a plaintiff that he is satisfied, a deed of resignation, a release.

రాదారి. passport.

రామందాడిగ without check.

రాయసము. the business of the secretary.

రాజీ. consent, will.

రాశి. a small quantity of grain remaining after a heap has been measured which is given to the

ryots.

రాయితి· remission, indulgence, favour; or రియాయితి· abatement of a demand.

రివాజుజాస్తి· excess above what is usual where lands have been customarily taxed too low, an additional sum is laid on and this is called the excess tax.

రిశ్వత్ లంచము· a bribe.

రుజువు· signature, a concession, proof.

రుసుము· fees, dues, custom, bribe, commission.

రుక్సత్· leave, license, permission.

రేనాడు· the country on the banks of the Pennar west of the Gandikota hills.

రేవు· a division of salt pans.

రైయతువారిలెక్క· an account showing the holding of each cultivator.

రోజు· a day.

రోజునామా· a daily account book or journal.

రోజీనా· a daily allowance granted to brahmins, fakirs, poor or infirm persons to be enjoyed during their life-time.

రొఖ్క· a letter.

రొఖ్కదాయము· money rent, revenue paid in money, but not in kind.

రాస్తియతి· remission, indulgence, deduction, allowance.

లంగరు· an anchor.

లంగరుఖానా· a poor house or hospital.

లంగు· a bond or tie.

లగాలగిచేయుట· to insist on payment.

లగిలగుట· to apply, suit, fit,

లవాజిమా· a compulsory fee.

లాఖిరాజీభూమి· land that does not pay revenue to government, land held free of rent.

లాగాయతు· commencement.

లాహాను· league.

లారణము· the profits of a custom-house.

లావాదేవి· traffic, mercantile transaction, buying and selling, money dealing in general.

లూటాయించుట· to plunder, rob.

లుకసాను· loss, detriment.

లేవిడి· sending a criminal in procession round the town.

లోపాయకారి· a sub-renter, a tenant.

వంట్రు· a rent of which a part is remitted, a favourable lease, quit-rent.

వందరభూమి· land unfit for cultivation.

వజా· deductious, subtractions, a set off in an account.

వట్టం· the loss sustained in exchanging money or premium granted or gained in pecuniay transactions.

వడదారం· both shares, gross produce, both the farmer's and Government's, share.

వయిరాను· desolate, ruined, depopulated.

వరగారు· the heavy crop, the great crop reaped after the rains.

వరబడి, కరువు· drought. వరబడిసంవత్సరము a year without rain.

వరుమానము· income, revenue, resources.

కరార్కమతు జమీను· land transferable

from one farmer to another.

వర్గావర్గి. exchange, transfer, transposition.

వర్గు. change of appointment.

వళులు. betrayal, secret, chicanery, clique, underhand plot, secret alliance.

వసతి. pension, allowance, living.

వసతిదారుడు. a proprietor or landholder, a pensioner.

వసవాస. భయము. awe, apprehension.

వసిలా. support, intervention, patronage.

వసూలు. payments, liquidation, collections.

వహీ. an account book, a book in general, a head in accounts.

వహీలెక్క. a booked account.

వఢడు. collection of muddy rubbish in fields after the subsidence of an inundation.

వరకట్టు. to prepare land for cultivation.

వరవ. the channel by which a tank is supplied with water.

వాటా. a division or part.

వాయిద. period, term fixed for payment, pay day, instalment, stated period.

వారకము. money advanced upon cultivation.

శాగల్లము. a circle round a threshing floor.

వారపత్తునేల. land that pays revenue to Government.

వారము. share or part of a debt or the payment of a sum.

వాయిదా. stated periods for the discharge.

వారినామా. a receipt by the captain for goods laden in a vessel.

వారిసు. an heir or lawful successor.

వాలుగొమ్ము. a canal or sluice from a tank.

విడుమర. release, leave of absence.

విశ్ంబరము. publication, notification.

విలాయతి. country, land, home, a hamlet or dependent village.

విలియ. arrangement, order, distribution.

విలేవారి. arranging according to different heads, distribution, settlement.

విల్లంగము. a claim, a dispute.

వినాయకుడు. the name of a God, the son of Siva.

విస్తువ. estate, property.

విమర్శ. an investigation, trial.

వీఅబడి. cess or tax levied on a town and then divided among several persons each of whom pays his share.

వెట్టివాడు. a person who performs the lowest service of a village for which he is remunerated by fees.

వృధిపడియ. land immemoriallv waste.

వెద. the sowing of a seed.

వెన్నెలపత్రము. a note of hand.

వెలకూడు. exports. లోమూడు. imports, goods received.

వెల్లలి. a plain, the lowlands.

వేటుజడిసొమ్ము. money advanced to weavers.

వేలాం. auction.

వేలంపాట. to sell by auction,

వై రాను. desolate, waste, depopulated, ruined.

వ్యఖజనము. allotment of shares or portions dividing.

శంగోజము. a sceptre, a royal staff.

శవము. a corpse.

శరతు. agreement, conditions agreed on.

శరాకటు. partnership in business.

శరాదా. a fine levied on those who steal ears of corn.

శరుతియాన్న. a conditional agreement.

శర్తు. agreement, condition stipulated.

శ్రద్ధ. faith, confidence, wish, desire.

శలవు. charges, cost, expense, expenditure.

శహరు. a capital; a city.

శానభోగుడు. a village clerk or accountant.

శానితనము. wickedness, cunning, prank.

శామిలాతుబంజరు. land mixed with waste, land part of which is waste.

శార్వుదా. a city wall.

శాహిది. a witness.

శికిమె. subordinate, as a subdivision.

శికిమి యిజారాదారుడు. a subrenter.

శిరస్తా. custom, usage.

శిలుకు. balance, outstanding.

శివారు. fields and meadows lying around and appertaining to a village.

శిస్తు. a land tax, assessment.

శ్రద్ధ. strong inclination.

షుమారు. about.

షురువు. commencement.

శేరి. free land, which though no Inam pays no direct tax to Government. Land rented by a farmer from a Zemindar or possessor of manyam and free of tax to Government. Land which pays no money rent, but a portion of the crop taken as payment in kind.

శోధ. a trial.

శోలకం. a dry hot wind. The south wind which the English call the long shore wind.

శ్రోత్రియము. a favourable assessment; a village held at a favourable assessment.

షరన. pride, insolence, deceit, jealousy, envy.

షరాకత్తు. partnership in business.

షామిలాతుబంజరు. the waste portions of cultivated plots of land, waste united with cultivation.

సంగుబండకట్టుట. to have the banks of a pond faced with stone.

సంజాయించుకొనుట. to beg off, to apologise.

సంజాయించుట. to calm, comfort, pacify.

సంతనచేసుట. to collect money by subscription.

సందివాలము. loss in redeeming a pledged article, agency fees, commission, percentage paid to a broker; a penal sum deposited and to be forfeited for the non-fulfilment of a purchase.

సడావలు. violent measures to enforce payment.

సత్తిగియినాము. field or land granted to an umbrella bearer.

సన్నదు. a patent of office or nobility, an order, a written grant, instrument or diploma, charters or letters patent.

సన్వాది. old debts, balances of former years.

సబబు. reason, ground.

సబరు. a voyage.

సబ్బివసు. the district clerk or paymaster.

సమత్తొరి. a clerk or accountant.

సమష్టి. assembled, collected.

సమస్తానము. any seat of Government.

సముతు. a subdivision.

సముతుబంది. arranging villages into a subdivision of a taluk.

సరకారు. the Government.

సరగిటాలసామాను. goods, luggage.

సరాఫు. a banker, a cash keeper.

సరితట్టుట. to make equal, to arrange differences, to make content or satisfied.

సరితరం. classification, an account wherein fields are rated according to the nature of the soil.

సరిష్ట. the order, arrangement.

సరంజామము. supply, provision.

సరిహద్దు. boundary, land mark.

సర్కారు. the Government.

సర్దేశముఖి. the head officer of a province also an allowance granted him of ten per cent on the collections.

సత్రె. a steep, a hollow between hills.

సర్వదుంబలా. land granted without quit rent or free of rent.

సలహాకారి. an accomplice, an adviser.

సలా. persuasion, counsel, advice temptation.

సలీసు. a favourable assessment.

సల్లూకి. good terms or understanding kindness, benevolence.

సహీ. correct, right, proper.

సాకిణ. an inhabitant, tenant.

సాఖ్తి. manufactured.

సాగపాలము. low lands, a dell, a low moist field.

సాగబడి. cultivation.

సాజు. maker.

సాటా. barter, exchange.

సాదరు. proclaimed, enacted.

సాదర్వారి. expense and receipt: outgoings and incomings. Now used for petty charges for pens, ink, paper lamp oil etc.

సాబకుహుకుంచొప్పున. in continuity to the former orders.

సాబత్తు. proved, established, brought home, verified.

సాయరు. the transit duty.

సారువాపంట. the crop raised on low lying land.

సార్వా. any grain that has a light colored husk.

సాలాబదు ఖర్చు. the permanent charges of a village.

సాలీన. annual income.

సావరం. a measure of land 30 కత్తి. in extent; కత్తి. 14 acres and 14 kunta. This measurment is peculiar to Zemindari land.

సిర్నామ. the direction or heading of a letter.

సిలసిల. succession.
సివాయిజమ. extra heads of revenue.
సీతదుక్కి. breaking up a field, ploughing it in winter against sowing in next spring.
సీరకుడు. a ploughman.
సు_క్షీపసలి. a year without rain.
సుబా. a province.
సూరతుకుమారుడు. a natural son.
సెలగ. a double handful of grain.
సైరు. transit duty on goods.
సౌద. traffic, trade, goods, wares.
స్థిరద్రవ్యము. real property, land and house.
సేద్యము. cultivation.
హంగామా. the working season time or period.
హంగామి. temporary for the time being.
హంసాయి. a neighbour.
హాకీకతు. account, statement, representation of occurrences or affairs.
హాకుక్కు. lawful right or title.
హాకుక్కుదావా. a statement of right, a bill of dues, a claim.
హార్దూహిస్సా. the whole, undivided gross produce.
హావేలి. a mansion, a palace.
హాశ్శిలు. duty payable, tax.
హాషుంవజా. deduction of a complete head or whole item.
హానను. black land in a state of cultivation.
హాటక్కరడా. a rough account.
హారు. the undivided gross produce.
హారువు. a loan.
హాస్తాంత్రము. that which remains in hand, that which is in an officer's charge.
హాతూ్బచిహిస్సాబు. a rough account.
హామి. a protector or defender, assurance, the confirmation or ratification afforded by a third person pledging himself to the fullfillment of it.
హాశ్శిలు. customs duty payable, tax.
హామివము. food, maintenance, protection.
హిసాబు. an account.
హిస్సా. a share or portion.
హుండా. an estate, division of a district.
హుండావణి. a premium for paid bill of exchange.
హుండీ. a bill of exchange.
హుట్టువళి. the produce of a field, the amount of an assessment.
హుకుం, ఆజ్ఞ. order, command.
హుజూరు. the presence, court, audience chamber.
హావేళీ. Government lands.
హెూదా. employment, situation.

HIGHER GRADE.

1889.

మ-రా-రా-శ్రీ, డిస్ట్రిక్టు కలెక్టరుగారి సముఖమునకు.

అర్జీదారు పత్తికొండ తాలూకా మాచాపురం మజరా నెల్లిదండ గ్రామం జిరాయితిరయితు కడిమెట్లు పకీరప్ప అనేక దండములు బెట్టి వ్రాసుకున్న మనవి అర్జీ ఏమంటే మా గ్రామములో చాలా కాలముగా నా పేరటనున్ను మా అన్న కొమారుడు తిమ్మని పేరటనున్ను పట్టాకలిగి లెక్క దాకలావుండే 479, 729, 737, 738, 746, 763 A నంబర్ల జమీనులలో, ప్రతివాది సదరు గ్రామములో ఉండే మా తండ్రి కూడుకొన్నదానియొక్క కుమారుడు లింగడు అనేవాడు యిప్పటికి సుమారు 30, 35 సంవత్సరముల క్రిందట అనగా మాతండ్రిగారు బ్రతికివుండే కాలములోనే విభాగాలు అయి యీవదాస్తి పంపగాలు అయి పైన కనుపరచిన భూములలో సహా పంపగాలు యేర్పడి యెవరి అంతట వాండ్లు భూములు సాగుబడి చేసుకొని జీవనము చేస్తూ ఉంటిమి. తరువాత కరువు రావడములోనే సదరు ప్రతివాది లింగడు ఆ గ్రామములో ఉండే తనయిల్లు తనభాగము భూములు విడిచిపెట్టి వూరువిడిచి ఆదవేని గ్రామానికి వెళ్లిపోయి అక్కడనే సంసారముతో వుంటూవుండెను తర్వాత వానియొక్క భూముల బాపతు సర్కారుగుత్త కొంత కాలము నేనే అచ్చుకొని సాగుబడి చేసుకుంటూ వుంటిని అనగా మాతండ్రి చనిపోయిన తర్వాత మా అన్న వెంకన్న పేరట పట్టాయున్ను నాయొక్క అనుభవమున్ను యీ ప్రకారము జరుగుతూ ఉండెను. మా అన్న వెంకన్న చనిపోవుటకు ముందు లింగడి హిస్సా భూములున్ను నాహిస్సా భూములున్ను వెంకన్న అనుభవిస్తూవుండి తర్వాత కొంతకాలమునకు యీవత్తు భూములకైన బకాయిబెట్టి వెంకన్న చనిపోయినాడు. తర్వాత బకాయి బాకీకి సదరు భూములను సర్కారువారు యీలం వేయుటను వుత్తరువైయుండెను. అప్పుడు డిప్టీకలెక్టరుగారు కొప్పప్రాల మకామును వచ్చినప్పుడు నన్ను పిలిపించి బకాయిరూకలు నీవు యిచ్చి తీరవలెనని వారు నన్ను వంగపెట్టి ఒకగుండు యెత్తించి రూకలు వసూలు చేసినారు. అప్పుడు నేను కరువుతీరి కాలము నెమ్మదిగా ఉండినందున బకాయిరూకలు సర్కారుకు యిచ్చి సదరు భూములను నా పేరట పట్టా చేయించుకొన్నాను. అలగాయితి 86

రో సంవత్సరం కౌలావతీవగవు అనుభవిస్తూ వుంటిని. ప్రతివాది కౌలావతినాడు అదవేనినుంచి తిరిగి గ్రామానికి వచ్చి నన్ను బ్రతిమలాడి తన్ను కూలికి వుంచుకో మ్మని అడిగినాడు. నేను మంచిదని కూలికి వుంచుకొని గుత్తెడు భూమి సహా వేశి యిచ్చినాను. 87 సంవత్సరం ఆప్రకారం కూలికివుండక తనకు సదరు భూములలో భాగము రావలెనని తకరారు పెట్టుకొన్నాడు. అందుకు ప్రతివాది పనికిమాలిన తకరారు పెట్టుకొన్నాడని నేను తమకు మేజస్ట్రేటులో వొక అర్జీ యిచ్చివుంటిని. ఆ అర్జీ తాము పత్తికొండతాలూకా శిరస్తాగారు 3 - డవ క్లాసు మేజస్ట్రేటు వారికి పంపివుంటిరి. సదరు అర్జీ విచారణ కాలములో ఆగ్రామ మేజస్ట్రేటు లింగరెడ్డి శెలవులేకనే పత్తికొండకువచ్చి నాసాక్షులను పలకకుండా చేసినందున ఆకేసును తోశివేసినారు. తిరిగి అదే విషయములోతాము శెలవుమీద పోయినప్పుడు నచ్చి వుండిన ధొరగారికి అర్జీ ఇచ్చుకొని ఉంటిని. అందుకు నేను ఖుద్దునవచ్చి పిర్యాదు చేసుకోవలెనని వుత్తరువుచేస్తూ అర్జీ వాపసు చేసినారు. అదే ప్రకారము ఖుద్దున వచ్చి నేను ఫిర్యాదు చేసుకోవడమునకు చెయ్యి యిరగబడి చెయ్యి నొప్పివల్ల పోలేకవుంటిని 89-వ సంవత్సరములో నేను యీవత్తు భూములు పాకుచేసుకొని విత్తనము వేసుకొన్న భూములలో గ్రామస్థులు ప్రతివాదిని పురికొలిపి ప్రవేశించ బెట్టి వానికి జబరదస్తితో యిగ్గుము ఆమిదెలు తూముడు సజ్జలు యిచ్చి వానికి చెంద జేసినారు. ఈ సంవత్సరమున్ను అదే ప్రకారము చేస్తారని తాము మార్చి నెలలో కర్నూలులో వుండేటప్పుడు నేను మనివర్జీ దాఖలుచేస్తూ పైసంగతులు అంతా తమతో మనివి చేసుకోనడములో నీ పట్టాభూములలో నీవు మామూలు ప్రకారం విత్తనం వేసుకోపొమ్మనిన్ని వాని నీభూములలో రాకుండా చేస్తామనిన్ని ఒకవేళ వాడు అర్జీ యిచ్చుకొంటె శివులుకు పొమ్మని వుత్తరవు చేస్తామనిన్ని నాకు శెలవు యిచ్చివుంటిరి. అందుమీద నేను గ్రామానికివచ్చి భూములలో కొన్ని విత్తనములు వేసుకొన్నాను. యింకా కొన్ని వేయలేదు. అట్టిదానికే ప్రతివాది, రెడ్డి, కరణంయొక్క బోధనలోబడి తిరిగి భూములలో ప్రవేశించుటకు ప్రయత్న బడుతున్నాడు. రెడ్డి కరణం యేకమై ప్రతివాదిని తహాశీల్దారువద్దికి తోలుకొని పోయినారు. ఈసంగతులు నాకు తెలిశి నాకు భయముతోచియున్నది యిదిగాక మొన్న తమరు కర్నూలులో యిచ్చుకొన్న అర్జీకి తాము యేమివుత్తరవు చేసినారో వుత్తరువుయొక్క సమాచారం నాకు రెడ్డి, కరణం చెప్పకపోయినారు తాముచేసిన వుత్తరువు, రెడ్డికరణాలకు వచ్చినదని సంగతి తెలిసినదిగాని నాకు యెవరున్ను

చెప్పలేదు. నాకు గ్రామములో విచారించుకోవడములో తమవుత్తరవు గ్రామానికి వచ్చినదని తెలిసినది. అందుపైన నేను పత్తికొండకుపోయి తహశ్శీలుదార్ల వారిని విచారించుకోనడములో నీ భూములనుగురించి ధొరగారి ఉత్తరవులు వచ్చినవనిన్ని. నీభూములలో నీవు నిరభ్యంతరముగా శేదువలు చేసుకొని వుండవలశినదనిన్ని ప్రతివాది లింగడు అడ్డమువచ్చినయెడల సాక్షులనుపెట్టి అర్జీదాఖలుచేస్తే శిక్షచేస్తాననిన్నీ చెప్పినారు. అంతట నేను గ్రామానికివెళ్లి నా గ్రామములో శేదువ వగయిరా చెయ్యడానకు పోతే రెడ్డి కరణమున్ను ప్రతివాదిన్ని యేకస్తులై ప్రతివాదికి ఇవ్వవలెననిన్ని లేనియెడల నీవు ధొరవారికి యిచ్చుకొన్న అర్జీ నీకే గూటము వచ్చివున్నదనిన్నీ చెప్పినారు అందుమీద నేను ధొరవారి వుత్తరవు యేమివచ్చివున్నదో చెప్పమని రెడ్డి కరణాలను అడిగినాను. అందుపైన మేము చెప్పడములేదని నన్ను కోపవిధముగా మాట్లాడినారు. గనుక నాకు భయముతోచి సముఖములో ఈ అర్జీ దాఖలు చేసివున్నాను. గనుక ఖావుంగులవారు యీ అర్జీయొక్క సారాంశము దయతో చిత్తగించి రెడ్డి కరణమునున్ను ప్రతివాది లింగడికిన్ని నాభూములయొక్క జోలికి రాకుండానున్ను వారివల్ల నాకు తొందరకలగకుండానున్ను వుత్తరువుచేసి ఆవుత్తరువు తహశ్శీలుదారు వారిగుండా గ్రామానకు వచ్చేలాగున త్వరలో వుత్తరవు చేయించేలాగున తమ ఘనాన్ని ప్రార్థిస్తున్నాను.

Translation.

To The Collector of the District.

The humble petition of Kadimetla Pakeerappa, cultivating ryot of Nellithanda, hamlet of Machapuram, Pathikonda Taluk:—

Division (partition) was effected between my father's illegitimate son Lingadu (the counter petitioner) and myself some 30 or 35 years heretofore, i. e., during the time of my father, in the whole property as well as in the lands comprised in (survey) Nos: 479, 729, 737, 738, 746, and 763*A* which were for a long time (comprised in the pattah standing) in the name of my brother's son Thimma and myself, and we were living separately each cultivating his respective share in the lands. Subsequently when the distress broke out the said accused (Lingadu) abandoned his house and his share in the lands, and left for Adoni where he lived with his family. Thence I had been cultivating his lands and paying the assessment leviable thereon. After my father's demise, the pattah was transferred

in the name of Venkanna, my elder brother, and the enjoyment (of the lands) was with me. Before his death, my brother Venkanna was enjoying the lands which fell to himself, myself and Lingadu, and soon after died leaving the revenue on all the lands in arrears. The lands were then ordered to be sold in auction for recovering the arrears. The collector, who was then camping at Kappaprala, coerced me to pay the arrears by submitting me to bear a granite stone on my back. As the distress has then ceased and plenty prevailed, I paid the arrears of revenue and had the pattah for the said lands issued in my name. Since then I had been in the enjoyment till the end of the year 1886, when the accused returned (to the village) from Adoni and implored me to take him as a cooly. In pursuance of the suggestion I took him as a cooly and allotted him a certain land (to work upon). In '87, without working as a cooly, he commenced to dispute that he was entitled to a share in the said lands and with reference thereto I have complained to you, in the magisterial capacity, that the counter-petitioner had been raising vexatious objections; the said complaint was referred by you to the (Taluq) sheristadar and third class magistrate of Pattikonda. My witnesses having been tampered with (as against me) at the enquiry by Linga Reddi, and the village magistrate, who had come for that purpose without your permission, the said complaint was dismissed. I again petitioned on the same matter to the gentleman who had been acting for you when you were on leave. It was returned to be presented in person. I was unable to present accordingly the complaint in person owing to the dislocation of my hand and the consequent pain. In '88, the villagers induced the counter-petitioner to trespass into the lands which I have prepared for cultivation and sown, and caused him to appropriate with violence 2 markals of oil seeds, and 1 markal of spiked millet (a kind of grain). When you were at Kurnool, I apprehended that the same (high-handed) act may be repeated this year and filed a petition with you explaining the above particulars when I was informed to sow my pattah lands as usual, that the counter-petitioner will be restricted from interfering with me and that in case he files a petition, he will be directed to go to a civil court. I thereupon came to the village and sowed some of my lands. There are others unsown. At the inducement of the headman and the

kurnam, the counter-petitioner is endeavouring to interfere with the lands. The headman and the kurnam in collusion took the counter petitioner to the Tahsildar. On learning the above particulars I am moved with fear. Both of these officers have failed to acquaint me with your orders passed on the petition I recently presented to you at Kurnool. I learnt that your orders have been received by these officers but I have not been informed of it. On enquiries I came to know that your orders have reached the village. I thereupon went to Pathikonda and the Tahsildar there informed me that your orders have been received, that I can unobstructedly cultivate my lands, and that if the counter-petitioner did obstruct me I should cite witnesses and complain to him when the counter-petitioner would be punished. When I returned to the village to carry on cultivation &c, the headman and the kurnam colluded with the petitioner, coerced me to give (a share) to the counter petitioner warning me that if I failed to do so, the petition already presented by me (to you) will cause me to suffer. I thereupon desired the officers to let me know of your orders and they angrily refused compliance with my request. I have therefore presented this petition with apprehension. I therefore pray that you will realize the gist of my petition and direct the headman, the kurnam and the counterpetitioner Lingadu not to interfere with (the possession of) my lands, not to cause me harm, and that the order may be communicated to the village through the Tahsildar.

1891.

(*a*) ఇప్పటికి సుమారు యిరువైరోజులక్రిందట దీపావళిపండుగ యింకా మూడు రోజులున్నదనగా ఒక మంగళవారమునాడు ప్రొద్దున అంబళ్లపూట నేను నా గ్రాసవాండ్లు కమతవాండ్లు నాయెద్దులు నాగేలి వగయిరా కొరముట్లు తీసుకొని యావూరికిపైగా వాయువ్యమూలన వుండే నాడేలవాని బీడు అనే మడికి వెళ్లుచుంటిమి. వూరు దాటిన తరువాత నాలుగు చేలపట్టు దూరములో మంగల నారిగాడు మాకు యెదురుబడ్డాడు. వాని నేను పలుకరించడములో తాను కావలియుండే తన మునీబు రాజన్నతోటలో పసులపిల్లవాండ్లు తమపశువులను గొర్రెలను తెచ్చి పైరు మేపను విడిచినారనిన్ని తాను "మీ అమ్మ నా యాండ్లలారా యాలోసి అట్లా పనులతోలుతారు మీగూబల పడబిండి యెముకవిరిచి పంపె

దను. పసుల గొఱ్ఱెలను తోలుకొని పారిపొండి'' అని అంటే వాండ్లు వినక తన మీదికి కఱ్ఱెలెత్తి పశులను రొంగతోలినపుడు తాను భయపడి తన అయ్యకు యీ నడిచిన వృత్తాంతము చెప్పుదామని పోతూవుండేటట్టు చెప్పినాడు. యింతలో వాని అయ్య ఆయన తమ్ముడు, బావమరిది వూరిలోనుండి సందికోనకు పోతూ యెదురుపడిరి. యామారెడ్డి పసులవాండ్లతో మీ మడిచెడ మేపించెనని నారిగాడు తన అయ్యతో చెప్పెను. అందరు కలిసి మడికాడికిపోతిమి. ముండ్లు వరి పయిరు బుదనికి మేపియుండిరి. ఓరీ మీ యిండ్లు కాలిపోను, మీ యాండ్లముండమోయా మీ కార్పణ్యాలు తిరిపెపు వానిపయిన సాధించవలెనా? పయిరు నేలపాలు చేస్తిరి అంటూ అయ్య పసులవాండ్లవద్ద యుండే యామారెడ్డి కాడికిపోయెను. వార్లువార్లు కలియబడిరి. ఒర్రెలతో మెడితోకలతో జవురుకొనిరి. మేము పతిబార్ల దూరములో వుంటిమి. ఎవడో ఒక పసులవాడు కోబలి, కోబలి అంటూ వుండెను. తర్వాత దగ్గరపోయిచూస్తే మంగలనారిగాని ధణి క్రింద బడియుండెను. జొల్లు కార్చుకొంటూ తేలకండ్లు వేసుకొని ఎలుకల పడియుండెను. ముక్కున చీమిడి కారుచుండెను. పొట్ట పగిలీ నాలిక కరచుకొని యుండెను. నరాలు ఎక్కడిదక్కడ నీలుగుకొనిపోయి యుండెను. మాటలు పడిపోయి తెలితప్పి అంతట వూరినుంచి సార్జెంటు జవానులు ఐచ్చి పసులవాండ్లు యామారెడ్డిని దస్తగిరిజేసి బేడీలువేసి వారిన్ని నారిగాని యజమానున్ని ఒక నులకమంచము మీద ఎక్కించుకొని పత్తికొండ అములుదారుడికాడికిపోయిరి. ఇంతలో ప్రొద్దు నెత్తిదాటి పడమరకు సుమారు రెండుబారలు దిగియుండెను. మేము ఎద్దులను ఆకుపక్క కొరికేటంతసేపు చెట్టుక్రింద ఆపుకొని సద్దులుతిని వూరికి ఐస్తిమి ఇప్పుడు సదరుపసులవాండ్లను కోర్టు ఎదురవుండే ముద్దాయిలుగా గుర్తించినాను. తరువాత నేను మామూలుపని మీదిఇంటికి పోతిని. దోవలో మాలవాండ్లు పెద్ద దేవరకు భోజనము లెత్తించుకొని చిందులు తొక్కుకొంటూఊరేగుచుంటే కొంతసేపుచూచి యింటికివెళ్లే టప్పటికి నా భార్య మొగపిల్లవాన్ని నీళ్లాడివుండెను. ఆ దద్దలములోపడి యీ పిర్యాదు యేమైనది విచారించుకొనేటంత పురుసతు వుండలేదు. రాజన్నతోటవిత్తు పాడు కాదు. పయిరు చెడ మేపి తొక్కబడియుండెను.

తమరు క్రిందటినెల 15 తేది దయ చేయించిన హుకుములో కలాలు యిజారాదారుగారివల్ల తమ సర్కారకు దాఖలు కావలసిన కమిషనులోసగమువంతు ధరావతు దాఖల్ చేసుకొని పనులకు సెలవుయియ్యవలసినదిగా వ్రాయించినందున

ఆ ప్రకారము కమ్మిషను దాఖల్ చేసి కలాల్ పనులను ప్రారంభించ వచ్చునని గాని సదరు యిజారాదారు తరఫు యేజంటుగారి పేర వుత్తరవు వ్రాసినందున వారు యీ రోజున హాజరై హాలుసాలున గ్రామాదులమీద యేర్పరచుకొన్న అమరకముయొక్క మొత్తము సాలు ఒకటికి యెంత అవుతున్నదో అందులో నాలుగోవంతు ధరావతు దాఖల్ చేసి మామూలు ప్రకారం కిస్తిబందీలవొప్పును అయ్యే మొత్తమును చెల్లించు తామనిన్ని ఆ ప్రకారము తమవల్ల ఒక ముచ్చలికా తీసుకొని కసబుకు సెలవు యివ్వవలసినదని కోరినారు.

తాల్లు కసబుతరుణం తప్పిపోతున్నది సెలవుయివ్వనియెడల మనకు రావలసిన సొమ్మున్ను యిజారాదార్ల సొమ్మున్ను నష్టము కలుగుతున్నది గనుక వెంటనే సెలవు దయచేయించ కోరినాను

ఇజారాదార్లవల్ల వ్రాయించుకోవలసిన ముచ్చలికాకు ఒక ముద్రకాకిత మున్ను ఒక మసోదానున్ను తయారుచేయించి పంపించవలసినది. అమల్దారుగారిని పంపించమని వ్రాయించినారు. యింకా అంచనాలు పూర్తికాలేదు. మెరక అంచనాలు చూస్తున్నారు. పోయిన నెలలగాయతు పరిచూచిన్ని ముగించలేదు. రోజు రిపోర్టులున్ను గయురుసాలు బరావరుతు బుక్కున్ను నాగారెడ్డి గుజారతు పంపించియున్నాను చిత్తగించగా తమ చిత్తానకు సమస్తము విశదమగును.

Translation.

On a Tuesday about twenty days back and three days prior to the Deepavali day, at breakfast time, I was with my dependants, labourers, taking bulls, ploughs and other agricultural tools, wending my way to the waste land known as 'Nadela's waste' situated north-west of my village. We met barber Nariga about four fields' distance from the village. In the course of my conversation with him, he informed me that the cattle-grazing boys have brought the cattle and sheep and allowed them to damage the growing corn in (Deputy) Rajanna's garden which Narigadu was watching, that when he scolded them saying "Are your mothers my wives? I shall squeeze and pull out your ears and break yours bones. Run away driving your cows and sheep'', they discarded his warning and urged the cattle towards him with sticks, and that he thereupon became afraid and was going to acquaint his master of what has happened. At this time, his master arrived there with his younger brother and

sister's husband on his way to what was known as Pig's dell from the village. Narigadu told his master that Yama Reddi had induced the grazing boys to damage his (master's) growing crop. We all went together to the (said) field. They had the paddy crop grazed completely saying 'let your houses be burnt to ashes and your females made widows. Why should your malice be directed against a poor man? You have ruined (damaged) my crop', the master advanced towards Yama Reddi who was near the grazing boys. Both mingled in fighting. They thrashed each other with ricks of corn (straw ropes) and plough-tails. We were at a distance of ten shoulders' length (from the scene of offence). One grazing boy was shouting 'Kobali'· 'Kobali'. There-after, going near, Narigadu's master was found stretched on the ground. Froth was flowing out of the mouth. He was drivelling, with eyes wide open and was lying on his back. His stomach was rent and the tongue pressed between the teeth. The nerves were become prostrated. He could not talk and was unconscious. Soon after this, the Head Constable and the Constables arrived from the village, sustained the wounded, handcuffed them and took Narigadu's master on a cot (the bottom of which was laced of three strands like ticken) with the others to the native head of Police at Pathikonda. By this time the sun was past the meridian towards the west by two shoulder's lengths. We rested the bulls for a short time under a tree, took our breakfast and returned to the village. I identify the said cattle-grazers as the accused now before the Court. I then went home to do my routine work. On my way I witnessed for a time the panchamas with sacrificial food for the great deity, treading in a measure and going in a procession, and when I reached the house my wife was found to have given birth to a male child. In such confusion, I had no leisure to know what was become of the complaint. The seed sown by Rajanna in his garden could not fail to grow. It was found grazed and trodden down so as to damage the growing corn.

In accordance with the order sent to me on the 15th ultimo to credit as deposit to Government half the amount of the commission payable by the Abkari Contractor and allow the drawing (of toddy), the contractor's agent has been duly informed of it, and he has this day deposited one-fourth of the annual rental and further requested permission to commence business promising to execute an agree-

ment to pay the amounts of instalments as they fall due. The season for drawing toddy is fast expiring; if permission be not granted there will be loss of the amount due to the state and of that invested by the contractors. I therefore solicit for early permission (being granted). It is also requested that a stamp paper for, and a draft, of the agreement to be executed by the contractors may be forwarded. I was directed to send the Amildar. The appraisements are not yet over. He is going on with the appraisement of dry lands and the work is not yet finished though being done since last month. The daily reports and the past year's calculation (estimation) book have been sent in custody of Naga Reddi. When considered the whole matter will be plain.

1893.

కర్నూలుజిల్లా కొండల ధొరలవారి సముఖమునకు పత్తికొండతాలూకా ముని మడుగు రాచర్లవగైరా 108 గ్రామస్థులైతాంగము బొరాబలవతులు శెట్టి మహాసా డుసముతుకు చేరిన అశేషజనం వ్రాయించి దాఖలుచేసుకొన్న మహాజరునామా యేమనగా —

మాపూర్వీకులు అనేకనూర్ల సంవత్సరములకింద తూర్పునాడు సీమలనుండి అచ్చట జీవనాలుజరగక గుంపులు కట్టుకొని యీ దండకారణ్యమునకువచ్చి అడవు లుకొట్టి కొండరాళ్లు గుట్టలు యేరి నేలలు పాకుచేసుకొని పల్లెలుకట్టుకొని అచ్చట చ్చట బావులు గుంతలు తొవ్వుకొని చెరువులు కట్టించుకొని పాళేగార్ల దెబ్బలు దోపుళ్లకు తట్టుకొంటూ యేప్రభుత్వంవారు యేమిపన్నులు దండుగలుకట్టినా అచ్చుకొంటూ జులుములు వోర్చుకొని చస్తూ బ్రతుకుతూ జీవమానంచేసు కొంటూ వచ్చిరి. వారి తదనంతరం మేమున్ను యీరాణిగారి ప్రభుత్వంలో సర్కారువారు నేలపన్నని కోడ్డుఘండని మేతఅని క్విట్ రెంటు జోడిఅని యిల్లరిఅని రస్తాసుంకమని ఎరుమానంపన్నని ముద్రకాగితములని కోర్టు బిల్లలని యేవిధవిధ పన్నులు విధించినా చెల్లించుకొంటూ ధొరలసరఫరాయంటే దండసరఫరాయంటే అమల్దారు కాతూకాను హుజూరు శిబ్బంది తాలూకా శిబ్బంది టీకాలు పొడిచేవారు మరమ్మతు యిలాకావారు యీ అందరి సరఫరాయిలకు యే కరవులు వచ్చినా పయిరు మునిగిపోయినా సావుకార్లకు రుణస్తులైనా అన్నిటికి నిగ్గితట్టు కొంటూ బ్రతుకుతూవున్నాము. అయితే మా పెద్దలలాగాయతు యిటీవలివరకు మేము శేద్యము, యెరువు పాడికొరకు వుంచుకొన్న పసువులకు మేపుకు

యేమి యిక్కట్లులేకవుంటూవచ్చినది, మాపెద్ద చిన్న జీవాలుయానత్తు అడువులలో
స్వేచ్ఛగా మేపుకొంటూ మా పెద్దలు అడవులలోనంతటా వేయించిన బెంచెలలోను
కొండవాగులు వక్కరలోను నీళ్లుత్రాగి బతుకుతూవచ్చినవి. మా శేద్యముకు
కావలసిన నాగేళ్లు గొర్లు గుంటికలు కాళ్లు నొగలు బండిపారాలు చక్రాలు
యిళ్లుకట్టుకోను దూలాలు దంతెలు వాసాలు గుంజలు మొదలయినవాటికి కట్టెలు
మోకులకు నారలు కొంతకాలము శెలవు అక్కరలేకనే మరికొంతకాలము మాఫ్
తహదారీమీద తెచ్చుకొంటూవుంటిమి. వంటచెరుకుల కష్టమేలేకవుంటిమి. తరిపై
ర్లకు సత్తువనిమిత్తం ఆకు అలుము అవగా వేప కానుగ ఇప్ప తంగేడు మొదలయిన
ఆకులు నిరభ్యంతరముగా తెచ్చుకొంటూవుంటిని. పేదసాదలు, ఉప్పరమోడలు
చేయడం అపుదలకావడంవల్ల జీవనాలు తప్పినవాండ్లు బ్రతుకు మునిగిన సాలెవాళ్లు
అడవికట్టెలువెలగ కలివి బలుసు శీతాఫలము మొదలయిన పండ్లు చారపప్పుకరకా
యలు తేనె మైనం అడవినుంచితెచ్చి అమ్ముకొని బ్రతుకుతూవచ్చినారు ఇట్టి
స్థితిలో సర్కారువారు పదేండ్లనుంచి మాకొండలుఅడవులను కాపాడుతామని మాప
సుల గొడ్డెలను అందులో మేత నీళ్లకు కాళ్లుపెట్టనివ్వక రాయి గడ్డిపోచకు
కూడాఆసీలు తెమ్మంటే మేమెట్లు నిర్వహించేది? మావూళ్లు చుట్టు కాపాడ
బడిన అడివి గుర్తులుపెట్టినారు. యేగిలి మా గిలికిలేక మా బంజర్లు యానత్తు
కొండలలో కలుపుకొన్నారు. జీవాలు ఆగనుమళ్లతోలుకోను మాకు కశింత
చోటైన విడవలేదు అలవాటుపడిన పసులు జీవాలు వూరువిడిస్తె కొండలలోప
డుతవి. యెట్ల తప్పించేది. మాచేలకు నీళ్లకు మామూలుదస్తాలునుండా పసులు జీవాలు
తోలకపోయ్యేటప్పుడు వక పసరము గడ్డిపుల్లకొరికితే కొండజనాండ్లు మందంతా
బందెకుతోలి నల్పైలు యాభైలు దండగపెట్టిస్తారు. ఎట్లయ్యా నోరులేనిజీవాన్ని
గడ్డికొరకకుండా తోలుకపోవడంమంటేముకు చిక్కము తగిలించి తోలమంటారు.
మందలో జీవాలు నూర్లు వేలకొలదివుంటే యెన్నిటికని చిక్కాలునేశేది. కొన్ని
వూరి పసులను అడవిలోకి నీళ్లకేపోనివ్వరు వూరిలో తాపించమంటారు. వూరికో
కభావివుంటె కడవలతో యెన్నియని మేము యెత్తిపోసేది. యిళ్లకుమోశే మా
భుజాలు కాయలుకాచినవి. కల్లి, కొండజెముడు, నాగజెముడు, కలబంద తప్ప
వేరేయేమి పెరగనికొండలనుకూడామాకువిడువక సర్కారువారేచేర్చుకొన్నారు.
చెట్టులేని రాతిగుట్టలనయినా మాకిరాదాయని రేంజరును అడిగితే చెట్టు మొలుస్తుం
దంటాడు. యీ వొట్టికొండలలో యెప్పుడేగాని చెట్టు అడవి వుండియుంటేయినప

రాళ్లు గాజులున్ను సమృద్ధిగావుండే యీకొండలో నకకొలిమిగాని గాజులభట్టీగాని వున్నగుర్తు యెందుకు లేకపోతుంది ఈ కొండలు కాపాడక మనడం వల్ల మేము సంసారాలు చేయడంసాధ్యములేకపోయినది. మా కొండపల్లెల భూములు అతిబీదవి. మెండుగా పండేవికావు సర్కారువారు మా పంటలలో సేద్యపుఖర్చులు మజాచేశి నిఖరీ ఫలదాయములో సంగోరుకు ముప్పై యేళ్లధరలసరాసరిపైన వెలతీర్చి నేలపన్ను కట్టియున్నారు.

నెలనాడు యెల్లారెడ్డి నేను మా యింటిపంచనకూర్చుండి ఆమాట ఈమాట అంటూవుండగా నాగిరెడ్డివచ్చి యేమోయి యెల్లారెడ్డి యెక్కడకట్టితే నేమి మన మందలోయీనితే సరిఅనివున్నావా, మొన్న కులపంచాయతీలో నీవు వొప్పుకొన్న దేమి యిప్పుడు దానితో కాపురంచేయడమేమి అనిఅన్నాడు. అంతలో మల్లారెడ్డి వచ్చిదూడలేనిపాడి దుఃఖపుపాడి. వాణ్ని యేమిచేయమంటావు వుండేదాన్నికూడా యెందుకుపోగొట్టుకొమ్మంటావు అన్నాడు అయిందేమోఅయింది దాన్నెందుకు వెళ్లగొట్టడం అయితే శెట్టిమాట మీరితే మళ్లీ పంచాయతిలోకి పెట్టిస్తాడు, రోశిరెడ్డి బిడ్డను నీవుమాట్లాడిపెట్టు పెండ్లి నేనుచేయిస్తానని నేనంటిని పంచాంగ సుబ్బయ్య యెవరిగొడ్డును మందకుతోలుకపోతూవచ్చి రోశిరెడ్డిబిడ్డ నేనివ్వనిచ్చేదిలేదన్నాడు. యెల్లారెడ్డి దిగ్గునలేచి తుమ్మకేశినయెరువు బాపనికిపోసిన నెయ్యి సరే అన్నట్టు యీ బాపన నా యాండ్లు ఇట్టేగెచేశేది మాబియ్యాలు బేళ్లుతినిమా కార్యాలకే అడ్డివచ్చేదన్నాడు. నన్నుతిడుతావారా వెట్టిముండకొడకాయని అయ్య అన్నాడు. యెల్లారెడ్డి అయ్య శిగపట్టుకొనివంచి పది పిడికిటిగుద్దులు వీపునగుద్ది నేలవెలకలేశి మోచేత మోకాళ్లపోట్లనపొడిచి మూలదాననుంచక తీరను. నాదెబ్బచూడు అయ్యనెత్తిముక్క కణత రొమ్ముమీదపిడుగులుపడినట్టు గుద్దులుకురుస్తే మేమంత కలిసుబడి అయ్యను విడిపిస్తిమిగాని పడినచోటునుంచిఅయ్య లేవలేక పళ్లంతా వూడి నోట నెత్తురుకార్చుకొంటూ యెగశ్వాసాలు విడుచుకొంటూ ఘుడిమసేవు ఆడనేపడివుండి లేచినిలబడి బ్రాహ్మణ్ని చంపుతూ వుంటివిగదరా పాపాత్ముడా యాదవకులానికి ముసలముగాపుట్టిన రావణాసురుడా నీ తల్లికడుపులో పుండై జన్మించినావేమిరా ఘాతకుడాఅన్నాడు. ఛూ నీబాపనోట్లో పేడవేయి అంటూ యెగిశి అయ్యపొట్ట యెడమ పక్కన తన్నేవేళను అయ్య కిందపడి వెలవెల తన్నుకొని నూరెంచేదపవులో ప్రాణం విడిచెను. అయ్య పెండ్లాం వెంకటవంతనే పటికి యేడ్చుకొంటూ మొత్తుకుంటూవచ్చి యెల్లారెడ్డి యింటితట్టు మన్నెత్తిపోశి గాజాలుపగలకొట్టుకొని శాపించుతూపోయెను.

Translation.

To Gondal Esqr., Kurnool Dt.

The memorial submitted by the agricultural body (peasantry), the twelve village officials, and all those subject to the Chetti witenagemot of the 108 villages of Munimadugu, Racherla, &c.

Our ancestors, many centuries ago, having no means of livelihood migrated in bands from the east to this tract known as the forest of Dandaka, cleared the jungle, removed the rocks and levelled the highlands, set them into convenient plots and constituted hamlets. Here and there they dug wells, ponds and constructed tanks, resisted as far as possible the violence and the robberies of the Poligars (feudal chiefs), and lived in a precarious manner paying whatever assessments and extortions were resorted to by the prevailing government, tolerating its tyranny. Subsequently, during the regime (or sway) of the present Queen, we are dragging on our livelihood managing to pay the various taxes imposed upon us such as land revenue, road cess, mera, jodi or quit-rent (on inams), house-tax, tolls, income-tax, stamp papers, court fees, meeting further the cost of supplies to officers, purveying for troops on the march, also to the native collector of revenue, land bailiff, court of district office establishment, vaccinators, P. W. D., men, irrespective of the occurrence of droughts or inundations or of our becoming indebted to money-lenders. However, since the time of our ancestors up to now, there have been no difficulties (hindrances) in the matter of fodder for cattle maintained for cultivation, manure and milk. Our elders freely grazed our cattle, both large and small, in the forests and watered them in the springs they have opened in the said forests and in the windings of the mountain rills. We were also securing sometimes without permission and occasionally under free passes, timber for ploughs, drill ploughs, instruments for levelling ploughed fields, and posts, shafts, axle trees, wheels, and beams, grades, rafters, props, &c., for erecting houses and fibre for thick ropes. We did not feel the least difficulty in respect of firewood. We had also been without hindrance obtaining leaves, tares or the leaves of margosa, Galedupa, Punga, Cassia, &c, for fertilising the land for wet cultivation. The poor, as well as those who had no employment by reason of the stoppage of work in the

salt-pans, and the weavers who have lost their living were eking out their livelihood by the sale of firewood, and fruits such as, wood-apple, black berries, cassia, white custard apple, nuts of the wild mango, gall-nut, honey and wax—the minor forest produce. In this state of affairs, since ten years, how are we to manage if we are to pay a tax (seigniorage) for rocks and even a bit of grass when the cattle and sheep have been restrained from stepping into the forests for fodder and water on the plea that the hills and forests are to be reserved? The reserved forest around our village has been demarcated. We have been prevented from interfering with our waste lands which have been included in the hills. We have not been allowed even an inch of land to pen our cattle and tend the fields. The habituated cows and cattle, no sooner they are untied in the village, resort to the hills. How to prevent them? If when the cows and cattle are taken to our fields by the usual tracks, one cow nips a blade of grass, the forest peons impound the whole herd and make us liable to an imposition of 40 or 50 rupees. When questioned as to how the dumb cattle could be driven without touching a blade of grass, they ask us to drive them with muzzles of basket-work. When the herd consists of cattle in hundreds or thousands, how many muzzles are to be used? (They) restrain the cows in a few villages from going into the forest even for being watered. They would not allow us to settle in the village, (they) would not leave us quiet. From the solitary well in each village, how many pots (of water) are we to draw? With carrying water to our household alone, our shoulders bear warts or have become callous or hard. The state has disallowed us from, and reserved, even the hills on which nothing else can grow than species of milkhedge and the aloe! When we question the Ranger if we may not be allowed at least the rocky prominences whereon trees could not grow, he replies that trees are growing (on them). If there had ever been trees and forest on these bare hills on which dross and scoriæ are profuse, why should there not be traces of even a single furnace or glass-still? Owing to the alleged reservation of these hills it is not possible for us to support ourselves. The soil of our hilly hamlets is very poor and not productive. The state has assessed our lands after deducting the expenses of cultivation and determining the commutation price of half the net outturn on the average of the prices for 20 years.

About a month back, while Yella Reddi and myself were sitting in the porch of my house and conversing on various topics, Nagi Reddi came there and said " Yella Reddi, do you think that it matters little whose the bull was, and if the cow calves in our herd it is all right? What have you agreed to at the recent caste meeting, and what do you mean by living with her now?" Then Malla Reddi happened to arrive and he said "where there is no calf, the milk is got with pain; why do you ask him to lose the wife he has?" I said "what is past is past, why should she be turned out (of the family)?; However, if the suggestions of the Chetti are not complied with, he will have the matter again brought to arbitration. You (had better) cause Rosi Reddi's daughter settled (to be married), and I shall see that the marriage is performed."" Subbayya, the village purohit, who was then driving his he-buffalo to the herd, asserted that he would obstruct Rosi Reddi's daughter being offered (in marriage). Yella Reddi started up saying "feeding the brahmin with ghee is like manuring the sandy ash-colored soil (without effect); these brahmins my wives always act in this manner. (They) eat away our rice in quantities and throw obstacles in our way?" The Brahmin said "You mad widow's son, you abuse me?" Thereupon, Yella Reddi held the Brahmin by the tuft, bent him and dealt him ten blows on the back with the fist; then laid him on his back on the ground, struck him on the belly with the elbow and the knees and saying "feel my blows, the slanting rain will not stop without immersing", dealt a volley of blows like thunder-bolts on the brahmin's face, nose, temple, and chest. Though we all interceded and got the brahmin free, he was not able to move from the place where he fell and was bleeding in the mouth and gasping (labouring for breath or breathing hard), all his teeth drawn out; he was in the same place for an Indian hour (24 minutes), after which he stood there and said "O! sinner, you were murdering the brahmin. You afflictor! You were born among the Yadavas (shepherd caste) as a pestle (to ruin the caste). You have been born of a cancer in your mother's womb (you do not possess the characteristics of a rational being) You murderer (villain)"; when Yella Reddi, saying "Fie, put the dung into your brahmin's mouth" jumped and kicked the brahmin on the left side of his belly, he fell down, turned pale, kicked his legs and expired before a hundred could be counted. In

a short while, the brahmin's wife Venka came lamenting and beating her own head and mouth in despair; she threw mud towards Yella Reddi's house, broke her glass bracelets and left cursing him.

1894.

మ-రా-రా-శ్రీ. మద్రాసు రివిన్యూబోర్డువారి సముఖమునకు, కృష్ణాజిల్లా పందిపాడు జమీందారు వ్రాసుకున్న అర్జీ.

1 మా తాలూకా యిలాకా కొన్ని గ్రామములు తాలూకా పూర్వము నీటిపనరు చెడిపోయిన మామూలు పల్లపు భూములకు నీటి పన్ను అక్కరలేకుండా ఆనికట్టు నీరు యిప్పించడమునకు తమరు చేయించియున్న తీరుమానమును అమలు జరుపుటలో యీ డిస్ట్రిక్టు కలక్టరువారు భిన్నతాత్పర్యము కలవారయి ఆ 1872 సంవత్సరం అక్టోబరు 25 తేదిని మా పేర వ్రాయించిన జవాబు యినాయతు నామాను యిందుతో జతపరుస్తూ ఆ హంశములో యీ క్రింద నుదహరించిన సంగతులు తమరు పూర్ణముగా యోచనలోకి తెచ్చి సదరు గ్రామములో మొదటి రెండు గ్రామములు తాలూకు పూర్వపుపల్లపు సాగుబడి రుజువు అయిన మొత్తములో కొంతకు మాత్రమె బోర్డువారు తీర్మానించియున్నారు గనుక కనుపర్చబడిన లెఖరుజువును తిరిగి చిత్తగించి పూర్తిగా తీర్మానించుటకున్న మా కోరిక అయివున్నది

2. ఈ అర్జీ ముఖ్యాంశముల్లో నుదహరించిన ప్రకారం బోర్డువారు పల్లముగా తీర్మానించిన భూమి పరిమాణములు, ఆనికట్టు నీరు ప్రవహించక పూర్వము తయారు అయివున్న లెఖలలో నమోదు అవుతూవచ్చిన లెఖలు తహ్వాలు మొత్తములయొక్క దృష్టాంతరముల మీద మొకద్దపడి యుండుటచేత, తీరుమానపు మొత్తములను ఆనికట్టు నీటిసాగుబడియొక్క ద్వివిధపరిమాణములలో లెఖతహ్వాలు పరిమాణములలో మినహాయించడము న్యాయమయి యుండగా ఆనికట్టు నీరు ప్రారంభమయిన 126[illegible], 126[illegible] ఫసలీకు వరినిలావు 1263 సంవత్సరం మొదలుకొని చేయబడిన ముహాతు తహ్వాలు పరిమాణములలో నుంచి మినహాయించబడవలసినందుకు కలక్టరువారు తాత్పర్యపడడముకల్ల మాకు అన్యాయము సంభవించడముకున్ను హేతువు అవుతూ వున్నది.

3 సదరుహీ గ్రామములలో మెట్టనయున్న ఆయా గ్రామముల యకరములు మామూలు పల్లమని బోర్డువారు తీర్మానించినారు అవిన్ని ఖేతువారి విచారణచేసి తీర్మానించి యుండలేదనిన్ని కలక్టరువారు స్థూలదృష్ట్యా తాత్పర్యపడియున్నారు

గాని ఖేతువారి విచారణ జరిపి యున్నదని యోచించుటకుగల హేతువులు యేమ నగా. (1) యేలెఖ దృష్టాంతముల వల్ల పూర్వపుసాగుబడిని గురించి రుజూవు కలిగి బోర్డువారు తీర్మానించియున్నారో ఆ లెఖలలో మెరక పల్లం వివరములతో పంపులవారి వివరించబడే వున్నది (2) ఆ పంపులకే 126 సంవత్సరములో యిస్టేటుకోర్టాపువార్డుకు వారి మేనేజిమెంటు క్రిందకు వచ్చినందున పబ్లికు ఆఫీసర్ల వల్ల నెంబర్లు వేయించబడి చెకుబందితో అజమాయిషి లెఖలు తయారు చేయించబడ్డవి. వాటికిన్ని అంతకు పూర్వపు లెఖలకున్ను భేదంలేదు ఆ అజమాయిషి లేఖలలో మెరకపల్లపు విచక్షత ఆసరికి వుండే ప్రకారమె వ్రాయబడి వున్నది అదివరలో లెఖలలో నమోదు అవుతూవుండే మొత్తముకే అందులోనున్ననమోదు చేయబడ్డది (3) ఇప్పటికిన్ని లెఖలలో సదరుహి అజమాయిషీ తహ్వాలు ఖేతులకుపూర్వము పల్లపు సాగుబడి అవుతూవుండే ఖేతులను మామూలు పల్లం అని వుదహరిస్తూ వున్నారు అనగా అజమాయిషి తహ్వాలు ఖేతులకు మెరక పల్లం వివరం వ్రాసే యెడల అనికట్టు నీటిపారుదలకు పూర్వము పల్లపు సాగుబడి అవుతూ వుండే ఖేతులను మాత్రమె మామూలు పల్లము అని వుదహరిస్తూవున్నారు. అనికట్టు నీరు వచ్చిన తరువాత అందువల్ల పల్లపు సాగుబడి అయిన మెరక ఖేతులను మెరకపల్లముయినదని వ్రాస్తూవున్నారు. (4) చకుబంది యేర్పడి వుండుటవల్ల ఆయా ఖేతులకు స్పష్టమైనయేర్పాట్లు కలిగియున్నవి.

4. సదరుప్రకారం యేర్పడ్డ మామూలు పల్లపుభూములకు లెఖలు తహ్వాలు మొత్తములకంటె దరిమిలాను చేసిన మహాతువల్ల జాస్తి వచ్చినప్పటికి ఆజాస్తి మొత్తముకుకూడా మామూలు పల్లంలోదే అయినందుకుండే నిదర్శనములను యీ క్రింద నుదహరించడ మవుతున్నది. మాయొక్క యున్ను మారయితులయొక్కయున్ను దరఖాస్తులో మామూలు పల్లపుభూములయొక్క లెఖలుతహ్వాలు పరిమాణములును తెలియపరచినాముగాని మహాతు తహ్వాలు పరిమాణములును తెలియపరచి వుండలేదు. బోర్డువారి తీర్పు అందు మీదనే మొకద్దమయి వున్నది. (2) మహాతున్ను 1268ఫసలీలో ప్రారంభ మయినందున 1260, 1261 ఫసలీలకు పూర్వము ఆభూములకు మహాతు తహ్వాలుయెంత పరిమితి కాగలదో తెలుసుకోవడముకుగాని ఆలెఖలలో నమోదు చేయడముకుగాని నిమిత్తములేదు. ఆ లెఖలు నిదర్శనముగా కనుపర్చ వలసినప్పుడు అందులో నమోదయి వున్నమొత్తముకే మాదరఖాస్తులో కనుపరచడము విధాయక మయివుండే సంగతివిశదం కా గలదు. (3) అన్నిగ్రామముల తౌలూవున్ను దరోబస్తు మామూలు పల్లపు భూమియీసరికి పూర్తిగా మహాతు

అయి వుండనందున మహాతు ప్రకారం యెంతపరిమితిగా గలదో యేర్పడనే లేదు. (4) మా దరఖాస్తు మొత్తముకు సరియైన తప్సీలు మొత్తములుగల ఖేతువారి లెఖలు కలెక్టరు వారి ఆఫీసులో దాఖలయివున్నవి. వాటి పయిన పబ్లికు ఆఫీసర్ల సంతకములు వున్నవి. ఆనికట్టు నీటి సాగుబడిని గురించిప్రస్తుతము తయారు అవుతూ వుండే మహాతు లెఖలలోకూడా ఆ ప్రదేశమునకు లెఖలు తహ్వీలు మొత్తం యెంత అయినదిన్ని వివరముగా వ్రాయబడుచూ వున్నది.

సదరు మురుగు భూములకున్ను అజుబాజునవుండే భూములకున్ను స్న 1255 ఫసలీ లగాయతు హాలు సాలువరకు పంప్రులవారి అమర్కం లెఖలున్ను తీసుకొని రావలసినదని వేగాయమ్మపేట కరణములకు యెన్ని విధముల తెలియచేసి నప్పటికి లెఖలు లేవని కరణాలు చెప్పినారు. ఆ హేతువుచేత సాగుబడి గయారువివరం తెలిసే ఖమజాయిషీ లెఖలు తయారుచేసి పంపించడముకు వీలు కాలేదు. కొన్ని యీనా

ములకు కవులు కదపాలు జగిగినట్టు కనబడి అందుల అసల్లుచూచి నకల్లు రికార్డుతో జతపర్చడ మయినది.

మురుగు కలిగిన భూములు:—

ఖాతాలు.	ప్రథమతః మురుగు కలిగినవి.		దరిమిలాను శేద్యంలో వచ్చినవి		గాకమురుగుకింద వున్నవి.	
	య.	శిస్తు.	య.	శిస్తు.	య.	శిస్తు.
జిరాయితి ...	65-87	397-7	21-75	123-11	44-10	253-12
ఇనాం ...	94	470	67	335	27	155
	159-87	867-7	88-75	458-11	71-10	408-12

ఈ తరహాను మురుగు స్థితివున్నది. స్న 1263 ఫసలీ నుంచి జిరాయతీకి మురుగు తటస్థించినందుకు దరిమిలాను అప్రంగి మురుగు కాల్వ త్రవ్వించడం చేత యిందరం కాల్వకు వుత్తరంవయాపుకొంతభూమికి మురుగు తగ్గి య 21¾ స్న 1271 ఫసలీనుంచి శేద్యంలో వస్తూవున్నట్టున్నూ ఇనాంలలోకూడా అదేప్రకారం స్న 1267 ఫసలి లగాయతు 63 న్నూ స్న 1275 ఫసలీలో 4 న్నూ జుమలాయ 67 శేద్యంలో వచ్చినట్టున్నూ తెలియవస్తూవున్నది నష్టం సంభవించిన భూమిలో జిరాయితీకి య 1-కి రు 7-౨ చొప్పునన్నూ యీనాందారుకు వచ్చే శిస్తు య 1-కి రు 5 చొ॥నున్నూ వున్నట్టు కరణములు తెలియచేస్తారు. యీనాంల శిస్తు య 1-కి రు. 5 వున్నట్టు యినుస్పెక్టరు పంపించిన కదపాలవల్లకూడా కనుపడుతూనే వున్నది. జిరాయతికి సదరు శిస్తురేటు కరారు అవునోకాదోనిశ్చయముగా చెప్పడముకు అవకాశం కల్గలేదు ఆనకట్టకాల్వలు రాకపూర్వం యీభూములు యావత్తూ శేద్యంలో వచ్చివున్నవని కరణములు చెప్పడం శివాయ వేరే లెఖనిదర్శనం కనపడలేదు.

యింజరం కాల్వకు దక్షిణ భాగమందువున్న జిరాయితీ యీనాం య 68 భూమి దంగేరుమురుకాల్వలోకి ఆ గ్రామ పుంతలోనుంచి ఒక ముర్గు కాల్వత్రవ్వి

స్తేనున్నూ యింజరం కాల్వవుత్తరంగా ముర్గులో వుండే భూమి విలాస గంగవరం కాల్వను కట్టిన ఆక్విడక్టు వెడల్పు చేయించి యిదివరకువున్న ముర్గకాల్వ బాగుచేయిస్తేను సాగుబడికి లాయఖు కావచ్చునని తోస్తుంది. అట్లా చేయవలసిన పనులసంగతి యింజనియ్యరు డిపార్టుమెంటువారు చూచి యస్టిమేటు చేయిస్తే అనుకూలంగా వుండగలదు. ప్రస్తుతం ముర్గులోవున్న చోప్పున జిరాయితి యీనాం యె 7 చిల్లరనున్నూ తగినముర్గ కాల్వలు త్రవ్వించే వరకు సాగుబడి లోకివచ్చే తరహా కనపడలేదు. యీభూమి యావత్తూ జమ్ము నీటితో సర్వదావుంటున్నది యింజరం కాల్వ నీటి యెగదాపువల్ల యీ ప్రకారము ముర్గు రావడముకు కారణమయినదని వాడుక కలిగివుంటున్నది. కావలసినవహంశములలో ఒక్కదానికయినా కరణములు లెఖ సమాధానం చెప్పకుండా వుండుటవల్ల యెట్టిగా నిర్ధారణచేయుటకున్ను సందర్భములేకుండావున్నది. సదరుకిరణాలను కూడా వారివద్దవున్న దరోబస్తు లెఖల సహితము హుజూరుకు హాజరు కావలసినందుకు తెలియచేసి పంపించినాను. కాబట్టి చిత్తానుసారం ఫయిసలు చేయించవలెనని వేడుకుంటూవున్నాను.

(b) గోదావరి డిస్ట్రిక్టు పెద్దాపురం తాలూకాలో చేరిన తోటపల్లి యెస్టేటు యిలాకా రవుతంపూడి గ్రామస్తులు ఈ క్రిందవాళ్లు నిశానీలు చేసినవారు వ్రాసుకున్న మహాజరు అర్జీవిన్నపములు

మజ్కూరులో ప్రజలవుపయోగము నిమిత్తము రెండు మంచినీళ్లనూతులు వున్నవిగాని వాట్లలో వేసవికాలములో బొత్తుగా వుదకంలేక చాలా శ్రమపడుతూవున్నాము. సస్యములకు వుపయోగమయ్యే పంట చెర్వులుగాని సర్వకాలము నీరు వుండతగినటువంటివిన్ని పశువులకు వుపయోగమయినటువంటివిన్ని చెర్వులు ఏమిన్ని లేవు. అందువల్ల పశువులకు కూడా వేసవి కాలంలో నీళ్లు లేక మిక్కిలిశ్రమముగా వుంటూవున్నది.

గ్రామమునకు దక్షిణముగానుండే మంచినీళ్ల నూతికి ప్రక్కనున్నూ యేటి కాల్వకుదక్షిణముగానున్ను యిందుతో జతపరచిన ప్లానులో కనపరచిన నెం 857 రు యె 3-79 ట్లుభూమి శెటిల్‌మెంటుకుపూర్వం చెరువుగావుండి షర్మ్లాను పికస్తు పడినందువ రుద్రభూమిగా గవర్నమెంటులెఖలో వ్రాయబడినది. సదరు భూమిలో దక్షిణపు వయిపు శుమారు యె 1-79 ట్ల భూమి మాత్రం రుద్రభూమిగావుపయోగపడుతూవున్నది. మా గ్రామకరణము చేసిన మహాతువల్ల ఇది నిజమయినట్టు ఏలినవార్కి విశిదము కాగలదు. గవర్నమెంటు లెఖలలో భూమి అంతా రుద్రభూమి అని

నమోదుకానడం శుద్ధపొరబాటు. అందువల్లనే మాకు యీవరకు ఇంత వుపద్రవము నకు కారణమయినది. యేలినవారు మాగ్రామము ఒకసారి విజయంచేసి చూస్తే యీ 1-79 ట్లగాక తతిమ్మా భూమియావత్తు ఎప్పుడు వూటనీరు ప్రవహించి విశేష చీకాకుగా వుంటూవున్నట్టు విశదపడగలదు. ఈ భూమి సర్వకాలములయందు వూటనీరు ప్రవహించుచున్నందున వూటబావుల అని వాడుకలో వున్నట్టుకూడా విశదం కాగలదు. ఈగ్రామములోని 14 వీసముల పశ్వులు యీ మార్గంగాను ప్లానులో కనపరచిన యే-బీ-సీ-డీ గుర్తులుగల వుంతలగుండాను పొలములోకి వెళ్లుతవి. ఈ మార్కు.వుంత యితరగ్రామములనుంచి ఈ గ్రామము మీదుగా ప్రజలు వగయిరాలు వెళ్లేమార్గము అయివున్నది. వర్షాకాలములో వూటనీరు వరషపునీరుకల్సి బాడిపడి పశ్వులు వగయిరాలు వెళ్లుటకు చాలా అసందర్భముగా వుంటూవున్నది. కాబట్టి యీ నెంబరు తా॥ యీ 3-79 ట్ల భూమిలో స్మశానము క్రింద వుపయోగముగాను యీ 1-39 ట్లు మినహాయించి తతిమ్మా భూమి ధర్మకోనేరుగా వుపయోగపర్చే యెడల మనుష్యులకు పశువులకు సుఖప్రదముగా వుంటుంది గనుక సదరు స్థలములోధర్మకోనేరు తవ్వుకొనుటకు సెలవు దయచేయించ కోర్తాము. తమ వుత్తరవుకాగా వేగమే తాలూకా బోర్డువారి సహాయం నిమిత్తం తిరుగా తమకు విన్నవించుకుంటూ వున్నాము.

(c) తోటపల్లి యిష్టేటుయిలాకా లచ్చిరెడ్డి పాలెం గ్రామ మొఖాసాదార్లు వ్రాయించి దాఖలు చేసిన ముచ్చలికా.

1. మా తా॥ మొఖాసా గ్రామమయిన సదరు లచ్చిరెడ్డి పాలెం వయిని రెవెన్యూ రేజువిస్తు మింజుమలె పూర్వపు కట్టుబడి. రు. 300 లున్ను యిప్పుడు సర్కారు వారు యేర్పరచిన నాలుగో వంతుకట్టుబడి రు. 124 లున్ను యీఅదుగున వుదహరించిన వాయిదాల ప్ర॥ సర్కారు వారికి ప్రతిసాలున చెల్లించి రసీదులు పుచ్చుకుంటూవుండగల వారము.

2. మా గ్రామ సరిహద్దులలోపలవుండే అడవులలో నరకబడే కలపను గురించి గవర్నమెంటువారు వారిగ్రామములో వసూలు చేయించే రేట్లకన్న మించకుండా కన్వఫీజు వసూలుచేసుకో గలవారము.

3. మా గ్రామములోనుండే చిల్లర యినాములమీద సర్కారువార్కి చెల్లించవలసిన కట్టుబడి క్విటురెంటును గురించి సర్కారువారు అప్పటప్పట మాకు తెలియచేసే మొత్తం మేము వసూలుచేసి రు. 100 కి రు. 10 చొ॥ వసూలు చేసినందుకు

మేము ముజరాపుచ్చుకోని తక్కినపయికం పయివాయిదాల ప్రకారం సర్కారు వార్కి చెల్లించగల వారము. ఫాజులు ఏమయిన మేము వసూలుచేసిన యడల క్రమప్రకారము వాఫసు దయచేయించడపు పూచీ సర్కారువారియందే వున్నది.

4. మా మొఖాసా గ్రామము పయిని అధికారం గవర్న మెంటువారు స్వంతముగా వుంచుకున్నందున అందులోని భూముల పయిని శివిల్ కోర్టువారికి ఏమిన్ని అధికారము లేదని నమ్ముతున్నాము.

5 మా మొఖాసా గ్రామములోవుండే భూముల విషయమయిన్ని రహితుల విషయమయిన్ని సర్కారువారు జారీచేయించే వుత్తరువులు ఆక్టులు అనుసరించి వ్యవహారం చేయగలవారము.

6. గవర్న మెంటువారు మాయందు కరుణించి నాలుగోవంతు పన్ను యేర్పరచినందున గవర్న మెంటువారికి కావలసి నప్పుడు జరూరు సమయములలో కలెక్టరువారు వుత్తరవుల ప్రకారం పోలయిసువారికి మద్దతు చేయగలవారము.

			రు.
వాయిదాలు.	డిసంబరు నెల	15 తేది.	100
	జనవరి.	డిట్టో	డిట్టో
	ఫిబ్రవరి.	డిట్టో	డిట్టో
	మార్చి	డిట్టో	డిట్టో

Translation.

Letter from the Tahsildar of Ramachendrapuram to the Collector of Godavari.

(*a*) I have herewith forwarded the particulars in respect of the submerged lands in Zemin Vegayammapeta in obedience to your order No. 468, dated 9th December 1865, after causing an enquiry to some extent made by the Revenue Inspector and having inspected the same lands personally. In spite of repeated directions to the kurnams of Vegayammapeta to bring the accounts of the individualwar engagements to cultivate the sub-merged lands and those in the vicinity as well as the cultivation accounts from fasli 1258 up to the current year, they have stated that such accounts do not exist. It was not on that account possible to compile and submit detailed accounts of the extents of cultivated and waste

lands. Agreements appeared to have been entered into in the case of some inam lands and copies of such made from the originals are enclosed herein.

Submerged lands.

Items.	Submerged in the first instance.				Subsequently brought under cultivation.				Yet remaining submerged.			
	Extent.		Assessment,		Extent.		Assessment.		Extent.		Assessment..	
	A.	CS.	RS.	A.	A.	CS.	RS.	A.	A	CS.	RS.	A.
Cultivated (ryotwari) ...	65	87	397	7	21	75	123	11	44	10	253	12
Inam	94	...	470	...	67	...	335	...	27	...	155	...
	159	87	867	7	88	75	458	11	71	10	408	12

Such is the nature of the submersion. It appears that subsequent to the commencement of the submersion of the cultivated lands in Fasli 1263, by reason of the opening of the Adrangi Channel, the submersion decreased to some extent to the north of Indaram Channel, and that consequently 215 acres have been reclaimed from Fasli 1271, and similarly 63 acres and 4 acres or a total of 67 acres have been reclaimed in Inam lands from Faslis 1267 and 1275 respectively. The kurnams acquaint me that the loss (by submersion) amounted to Rs. 7—8—0 per acre in ryotwari land and Rs. 5 per acre in Inam land. From the agreements forwarded by the (Revenue) Inspector, the (quit-rent) assesssment on the inam lands seems to be at Rs. 5 per acre. As to the fixity or otherwise of that rate of assessment for the ryotwari lands, it is not possible to state definitely. Beyond the oral statements of the kurnams that these lands were under cultivation prior to the advent of the anicut water, no proof is available from the accounts.

If a new channel be dug from the path in Indaram village and led into Dangeru channel, an extent of 55 acres of submerged land lying to the south of the Injaram channel may become cultivable, and similarly the extent lying to the north of the Injaram channel may be reclaimed if the aqueduct to the Vilasagangavaram channel

is widened and if the existing channel to that limit is repaired. It will be advantageous if the Engineering Department be desired to prepare an estimate for the execution of such works. It does not appear to me likely that the 7 and odd acres of inam land now under submersion may be reclaimed until adequate drainage channels are dug. This extent is overgrown with bullrush and always under water. It is talked of that the submersion as described is due to the 'flow' of the water in the Injaram channel. No opportunity exists to come to a decision definitely owing to the inability of the kurnams to explain by accounts any one of the required particulars. I have sent the said kurnams to present themselves at the Huzur office (District Head quarters) with all the accounts with them. I therefore pray that the matter may be disposed of as may be deemed fit.

(*b*) The memorial of the undersigned residents of Routhampudi comprised in the Thotapalli Estate, Peddapur Taluq, Godaveri District.

Two fresh-water wells exist in our village reserved for public use but we suffer much during the hot season from total scarcity of water therein. There are neither tanks for irrigation nor such as to contain water througout the year nor such to serve the cattle. During the summer, the cattle also suffer seriously for want of water.

The extent of 3 acres 79 cents comprised in Survey No. 847 lying to the south of the village and shown in the accompanying plan had been the site of a tank prior to the settlement when, having been found ruined, it was entered in the accounts as burial ground. In the said area, only one acre 79 cents situated on the southern part of it, is being used for the said purpose. This will appear correct to the authorities by the measurement made by the village kurnam. The entry in the Government accounts that the whole extent of it is burial ground is totally incorrect. It has been the cause of so much suffering to us till now. If your honor be pleased to kindly visit our village, it will be evident that this land, with the exception of 1 acre 79 cents, is ever overflown with a gushing spring and vexatiously damp, and that for this very reason it is popularly known as 'spring marshy land.' Fourteen-sixteenths of the cattle of the village reach the fields by the paths marked A. B.

C and D on the plan. The route marked as E is used by those going from other villages through this village. During the monsoons, the spring water and the rain water make it miry and therefore inconvenient for cattle to pass. Therefore, if after deducting 1 acre 79 cents used as burial ground from the total of 3 acres 79 cents, the remaining extent is utilised for a stone-faced tank in charity it will be comfortable for men and cattle. We therefore pray that we may be permitted to dig a stone-faced tank in charity on the said site. No sooner orders are passed, we shall again apply to you for help from the Taluq Board.

(*c*) The agreement executed and filed by the Mokhasadars (favorable tenure holders) of Lachireddipalem in the limits of Thotapalli Estate.

1. Out of the average assessment of our village on favorable tenure we agree to pay annually according to the kist-bandi noted below the previous fixed favorable quit-rent of Rs. 300 and also Rs. 124 being one-fourth of the favorable rent now fixed by the authorities and obtain receipts thetefor.

2. We agree to levy seigniorage on wood felled within the limits of our village at a rate not exceeding the rate leviable in Government villages.

3. We agree to collect the quit-rent on minor inams in our village as from time to time notified to us by the authorities and remit the amount according to the kistbandi less ten per cent for our expenses in collection. In case of excess collections, the discretion to refund the same vests with the authorities.

4. We believe that as the authorities have retained the general control of our village on favorable tenure with themselves, the Civil Court will have no cognizance over the lands therein.

5. We are bound to act up to the orders and regulations of the state in the matter of the lands and tenants of our "Mokhasa" village.

6. By reason of the state having been pleased to fix one-fourth assessment to us, we are bound to render assistance to the police whenever required by the state under the orders of the Collector.

Kistbandi.	December	15th	Rs. 100.
	January	Do.	Do.
	February	Do.	Do.
	March	Do.	Do.

1899.

మ-రా-రా-శ్రీ, భీమునిపట్నం తా॥ పోలీసు యినస్పెక్టరుగారి సముఖమునకు.

ఫిర్యాదీ—కోట్రాం రంగస్వామి. సా. భీముల పట్నం.

ముద్దాయీ—చిట్టివలస బుచ్చన్న. సా. భీముల పట్నం.

హాజరు చింతటగుంట.

(*a*) పయిని ఇ. పి. కో. యొక్క 401-454 సె॥ ప్రకారం గుజరాయించిన ఛార్జీవిన్నపములు,

1. పిర్యాదీకి ముద్దాయీవలిశలు బస్తా 1-కి సంచితో సహా రు 6-0-0 వంతున ధర నిర్ణయముకు భీమునిపట్నం బస్తీలో రెండువేలబస్తాలు చెలామణి చేయుటకు గత యేప్రిల్ నెల తే 5 దీ నిర్ణయంచుకొని ఫిర్యాదీ ముద్దాయీలు వకరితో నొకరు లిఖితరూపముగా ఖరారులు చేసుకున్నారు.

2. సదరు వప్పన్నము తాలూకు గత జూన్ నెలలో వచ్చిన లింగుషిల్డు అనే స్టీమరులో రొయిగుమతీ నిమిత్తం ముద్దాయి తనతాలూకు బ్యాంకిలోనులోయున్న బాబ్బతు 1000 బస్తాలు ఫిర్యాదీకిముద్దాయీ రొయిగుమతికి యిచ్చినాడు. అందుల పైకం బ్యాంకిద్వారా రు॥ 5600 లున్ను ఆ నెల 26-వ తేదీని సదరు వేయిబస్తాల నిమిత్తము 400 రూ॥ లున్ను చెల్లించవలసియున్నకురదా బ॥ 1000 లకు అడ్వాన్సు నిమిత్తము రు. 600 లున్ను జామలా 6600 లు పిర్యాదీవల్ల ముద్దాయీ పుచ్చుకుని యున్నాడు.

3. పిమ్మట చెల్లించవలసిన బ॥ 1000 లు మింజామలె యీనెలలోవచ్చిన కోరంగియనేస్టీమరులో రొయిగుమతీకి బ॥ 471 మాత్రము ముద్దాయీ యిచ్చి బోటు చీట్లుపుచ్చుకుని తక్కిన 529 బస్తాలున్ను రొయిగుమతీ కొరకు తాను బ్యాంకివారికి లోనులోనుంచియున్న బా॥బ 500 లుక్కు రొయిగుమతిఆర్డరు బ్యాంకివారిని కోరినాడు.

4. ఆప్రకారం బ్యాంకివారు యీనెల 6 తేదినీ శలవు యివ్వనందున లోను బాధ్యత విడుదలచేశి ఫిర్యాదీకి బస్తాలు యిచ్చేనిమిత్తం యీనెల 7 తేదీని ముద్దాయి ఫిర్యాదీని నమ్మించి ఫిర్యాదివల్ల రు. 466?-9-10 లుకు బ్యాంకివారిపైకి హుండీ పుచ్చుకుని బస్తాలు లోనులోనుంచి విడుదల చేసుకొనిఫిర్యాదీకి చెలామణి చేయవలసిన కురదా బ॥ 529 లున్ను రొయిగుమతి నిమిత్తం పిర్యాదీకి యివ్వక కాలయాపన

చేస్తూ ఫిర్యాదీ గయిరు హాజరుకాలములో ముద్దాయీ అదివరకు ఫిర్యాదీ తరపున తూనికతనిఖీలు కాబడినటువంటిన్ని, బ్యాంకివారి లోనులోవున్నటువంటిన్ని, వలిశలు బస్తాలు ఫిర్యాదీవల్ల యివ్వబడ్డ హుండిపైకంవల్ల ముద్దాయీ లోను విడుదల చేసి స్వాధీన పర్చుకొని ఫిర్యాదీ తరపున గేటుతలుపులకు వేయబడిన తాళమును పగటివేళ ముద్దాయి బద్దలుగొట్టి బస్తాలు అందులోనుంచి పయికిచోరీగా తీసుకొని పోయి హరించినాడు.

5. సదరు కంట్రాక్టు మొకద్దమా తాలూకు బ॥ 2000 లు మింజామలె బ॥ 1471 మాత్రమయీ సరికి ముద్దాయీ ఫిర్యాదీకి పయిప్రకారం యిచ్చి రు. 12562-9-10 అప్పటప్పట యిదివరకు ఫిర్యాదీవల్ల ముద్దాయీ పుచ్చుకుని వుండిన్ని కొదువ బ॥ 529 బస్తాలున్ను యిస్తానని అంటూ ఫిర్యాదీవల్ల ముద్దాయీకి లోగడవుండుకున్న కావేషిని పురస్కరించుకుని సదరు బస్తాలు యివ్వక దగాచేసిహరించినాడు.

1. ముద్దాయీఫిర్యాదీని నమ్మించి ఫిర్యాదీవల్ల తనతాలూకు లోను విడుదల చేసుకొనే నిమిత్తంపయికము పుచ్చుకుని లోనువిడుదల కాబడిన బస్తాలు ఫిర్యాదీ నమ్మక ప్రకారం ఆసామ్ముకు బదులుగా ముద్దాయీ ఫిర్యాదీకి యివ్వక తానుహరించి నేరంగల విశ్వాసఘాతకము జరిగించడమున్ను,

2 గేటుతలుపులుకు ఫిర్యాదీ తరపున వేయబడ్డ తాళమును పగటివేళ ముద్దాయీ విరగకొట్టి అందులోవున్న బస్తాలు ముద్దాయీ చోరీగా తీసుకుని పోయి హరించడమున్ను,

3. పైసంగతులువల్ల యి॥ పి॥ కో॥ యొక్క 461-379,454-400 శె॥ ప్రకారం ముద్దాయీ నేరములు జర్గించినాడు కాబట్టి ముద్దాయీని శిక్షించగలందులకు ఫిర్యాదీ ప్రార్థించుచున్నాడు. చిత్తగించవలెను ది జూలై 22వ తేది 1891 సం.

(b) 1885 సం॥ జూలై 22 రోజుకు సరియయిన పార్థివ సం॥ ఆషాఢ శు॥ 12 గురువారంరోజున కృష్ణా డి॥ బాపట్లతాలూకా బాపట్ల సబ్ రిజిస్ట్రార్ వుత్తరఖండములోచేరిన కాపరస్తుడు కాపుదనం వ్యవసాయదారు తడికెల రామన్న కొమారుడు వెంకటనాయుడికి మజ్కూరు కాపురస్తులు కాపుదనం వ్యవసాయదార్లు చీరాల ధర్మారావు నాయుడి కుమాళ్లు పెద్దరామదాసు నాయుడు యీ సన్యాశినాయుడు యీ వెంకటపతినాయుడు యీ పెద్దినాయుడున్ను 4 రు వ్రాయించియిచ్చినస్వాధీనపు తనఖాపత్రం. మా అవుసరం నిమిత్తం మీవద్ద బదులుపుచ్చుకొని తారణ సం॥

వైశాఖ శు॥ 9 ఆదివారం రోజున మీ పేర మేము వ్రాసినస్టాంపు దస్తావేజు తా॥ యీరోజున రుజ్వానలెక్క చూచుకోగా తేలిన బాకీ రు రు. 553 లున్ను యీ స్టాంపు రిజిష్టరీ కర్చులు ఐగయిరాలు ని॥ యీరోజు మీవద్ద పుచ్చుకొన్న రు 8 లున్ను జమలా మీకు యివ్వతేలిన బాకి రు 561 అక్షరాలా అయిదువందుల అరవై యొక్కరూపాయి యిందుకు వడ్డి నెల 1-కి నూటికి రు. 1 ఒక్కరూపాయీ చొ॥ యిస్తును యిందుకు తనఖా సదరు కాట్రవరం గ్రామంలో మాపేర పట్టా పుట్టబడి మా స్వాధీనానుభవంలోవున్న జిరాయితీ పల్లం నె 37 రు కేతు రు. 20 శిస్తుగల య 3 లు భూమిన్ని నె 299రు కేతు 117 లు శిస్తుగల య 19-50 భూమిన్ని తొటి మీరడు వగయిరాలు తా॥ మాకు క్రయమై మాస్వాధీనంలోవున్న జిరాయితీ పల్లం నె 314 రుకేతు రు. 4½ శిస్తుగల 75 సెంట్లు భూమిన్నీ జుమలా రు. 151-8 శిస్తుగల య 23-25 భూమిన్ని మీకు తనఖాయిచ్చి యీ రోజునే మీకు స్వాధీన పర్చుడమ యినది గనుక సదరుభూములు మీ యిష్టంవచ్చిన రయితులుకు అమరకంచేసి పండిం చిన పంటకు పెద్దమనుష్యులుచూచిన అంచనాకు వుభయరాశిన గ 1 కి బ॥ 3 చొ॥ మజూరీపోగా శేషించిన అంబారంలో సంగోరు మాకు రావలశిన భూభాగంల్లో సదరు రూపాయీలకు యీసం॥ ఫాల్గుణ బ॥ 30 లుకు అయ్యేవడ్డీ చెల్లుచూచుకుని మిగతా గల్లా మాకు యివ్వవలసినది. సదరు భూములు మీతనఖాలో వున్నంతకా లం ప్రతిసం॥ సదరు ప్ర॥ ముందు వడ్డి ఫాల్గుణ॥ బ॥ 30 లు ధరను చెల్లుచూచుకుని మిగతా భాగం మాకు యిస్తూవుండవలసినది. సదరు భూములు తా॥ సర్కారు శిస్తు ల్యాండుసెస్సులు మేమే చెల్లించి ఆరశీదు మీకువిలియావేతుము అలాగు మేము చెల్లించడం తప్పినప్పుడు ఆబాకి పయికం మీరు చెల్లించిన యెడల యీ భూమికి వేరే శుద్ధక్రయచీటివ్రాసి యివ్వనక్కర లేకుండా మీకు యివ్వవలసిన బాకీకింద యిదేశుద్ధక్రయచీటి గాభావించి అంతటినుంచి క్రయంహక్కుగా సదరుభూములు మీ యిష్టానుసారం అములు జరుపుకుంటూ సర్కారు శిస్తు ల్యాండు సెస్సులుమీరే చెల్లించుకుంటూ వుండవలసినది. అసలు కింద పయిగామేము యిచ్చే సొమ్ముపుచ్చు కొని యిందుపయిన చెల్లుయిస్తూ వుండవలసినది. తనకా భూఫలం మీ వడ్డికి చాల నియెడల మాయితరాస్తివల్ల ఆ వడ్డీ పయికం చెల్లించి యిందుపయిని చెల్లువ్రాయిం తుము చెల్లుపోగా నిల్చివున్న అసలీ ఫాయిదాలు విరోధి సం॥ ఫాల్గుణ బ॥ 30 లో గా యే సం॥ ఫాల్గుణ బ॥30 లుకు అయినా మేము యిచ్చిన యెడల పుచ్చుకొని చెల్లువ్రాసి యీ దస్తావేజున్ను భూములున్నుమాకు స్వాధీన పర్చవలసినది. బాకీ తీరుమానముకు యిందు పయిని లేని చెల్లులు మాకు ముజరా యివ్వనక్కరలేదు.

(c) ముద్దాయీ బుద్ధిపూర్వకముగాను ఒడ్డారముగాను విచారణకు రాకపోయినాడనిగాని అతడు హాజరై అతనిమీద మోపబడిన నేరములకు జవాబు చెప్పునట్లు అజ్ఞాపించునట్టి హుకుము జారీఅయిన తేదినుండి ఆరునెలలకు తక్కువకానట్టి న్యాయమైన కాలములోగా హాజరగుట మనస్సంబంధమైనట్టి లేక దేహసంబంధమైనట్టి వ్యాధికారణమువల్ల అసమర్థుడనిగాని రెకార్డు చేయబడు కారణమునుబట్టి, విచారణచేయునట్టి, రెవిన్యూ ఆఫీసరుకయినను ఖామందునకయినను తృప్తికరముగా తోచినయెడల, సదరు విచారణను ముద్దాయీ గయిరుహాజరీలో చేయవచ్చును. అయినను అట్టి సంగతిలో విచారణను నడపుటకు ముందు సదరు రెవిన్యూ ఆఫీసరుగాని ఖామందుగాని పైనిచెప్పిన ప్రకారము, తనకు తృప్తికలిగెననియు సదరు విచారణ నిర్ణయింపబడు నొక తేదిని ఎక్సుపార్టిగా జరుపబడుననియును, తెలిపెడి యింకొక నోటీసును సదరు ముద్దాయికి జారీచేయవలయును.

Translation.

(a) To The Inspector of Police, Bhimilipatam.

Complainant—Kotnam Rangaswami, resident of Bimilipatam.

Accused—Chittavalasa Buchanna, inhabitant of Bimilipatam but at present at Chintagunta.

The complaint presented under Secs. 401, 454 I. P. C.—1. That the accused contracted with the complainant on the 5th of April last to supply the latter with 2,000 bags of ramtil or hill-gingelly seeds and deliver the same at Bimilipatam at the fixed rate of Rs. 6 per bag inclusive of the cost of bag and the contract was put into writing as between the complainant and the accused.

2. In pursuance of the said contract, the accused delivered to the complainant the 1,000 bags left as security with the bank in respect of a loan taken by him, for being shipped in S. S. Lingfield in June last. The accused has also received from the complainant Rs. 5,600 through the Bank, on the 26th of that month, Rs. 400 towards the balance due for the said 1,000 bags, and Rs. 600 on account of advance for the same or in all Rs. 6,600.

3. Out of the 1,000 bags yet to be delivered to me, the accused handed over only 471 bags and took boat notes to export the same per S. S. Coringa and requested an export order from the Bank for

the remaining 529 bags with reference to 500 bags he has left with them for the loan.

4. As the Bank refused to accept the proposal of the accused, he induced the complainant on the 7th idem to draw a hundi upon the Bank for Rs. 4662– 9—10. promising to release the bags from liability and deliver them to the complainant, released the consignment from liability for the loan, evaded and failed to fulfil the contract in the matter of delivering the remaining 529 bags for being exported, obtained possession of the said bags which had been previously weighed and checked by the complainant, broke the lock put on to the gate on behalf of the complainant and removed the bags stealthily.

5. In the matter of the said contract for 2,000 bags, though the accused had till now delivered to the complainant 1,471 bags and received from time to time Rs. 12,262—9—10, he put off delivering the remaining 529 bags and defrauded (the complainant).

1. The accused caused the complainant to believe in him (accused) and induced the latter to pay the former for the purpose of releasing his debt (the loan with the Bank) and without delivering the bags in pursuance of the trust had committed the offence of criminal breach of trust.

2. The accused had again broken open during day-time the the lock put on the gate on behalf of the complainant and committed theft of the bags therein (secured).

3. Under these circumstances, the complainant prays that the accused may be dealt with for the offences he had committed under Secs. 461, 379, 454 and 409 I. P. C. 22nd July 1891.

(*b*) The usufructuary mortgage. deed dated Thursday, the 12th of Ashada, Parthiva year corresponding to 22nd July 1885, executed in favor of Venkata Nayudu son of Thadikela Ramanna, a Kapu by caste, cultivator, and a resident of Katravaram in the Northern Division of the Sub-Registry of Bapatla, Bapatla Taluk, Krishna District, by Pedda Ramdoss Nayadu, E. Sanyasi Nayudu, E. Venkatapathi Nayudu, E. Venkatpeddi Nayadu sons of Cherala Dharmarow Nayudu, Kapus by caste and cultivators, residents of Katravaram.

On personally adjusting the accounts of the stamped document we have executed in your favor on Sunday, the 9th day of Vaisakha of Tharana year in the matter of the hand loan we have taken for our pressing need, the amount owing by us is found to be Rs. 553. Rs. 8 has been received to pay for stamp and registration expenses, and the total amount due by us is Rs. 561 (rupees five hundred and sixty one). We shall pay interest on the above amount at one per-cent per month. We assign the lands mentioned below in Katra-varam village comprised in our puttah and in our enjoyment as security for the said amount and have given possession of the same to you this day: cultivable wet field No. 37 measuring 3 acres, assessed at Rs. 20; fiield No. 292, measuring 19·50 acres assessed at Rs. 117; cultivable wet No. 314, measuring 75 cents assessed at Rs. 4—8—0, purchased from Thati Veeradu and others and now in our enjoyment, in all acres 23·25 paying an assessment of Rs. 141—8—0. You may lease the lands to whomsoever you may think (desirable), and deducting at the rate of 3 bags per garce on the estimated outturn of the yield by respectable men on account of wages for daily labourers, must credit the interest payable (by us) up to the 30th of dark Phalguna out of half the remainder available to our share delivering the residue to us. Until such time as the said lands are encumbered with you, the interest must be credited in the aforesaid manner at the rate current on the 30th of dark Phalguna and the remainder delivered to us. The assessment and the land &c cesses pertaining to the said lands shall be payable by us alone and the vouchers shown to you for verification. In case of default of such payment on our part and the same should be paid bv you, this may be construed as an absolute conveyance for the amount owing by us, without the necessity of a separate conveyance being executed in your favor, and you may from that date, exercise over the said lands all the rights vesting in a vendee, and deal with them according to your discretion paying the assessment, landcess, &c. You shall debit us with the separate amounts paid by us for the principal herein.

If the yield of the lands encumbered does not satisfy the inte-rest payable to you, we shall remit the interest from (the income of our other properties and note the payment herein. If the balance of the amount of principal and interest due herein is paid on the

30th day of the dark Phalguna of any year within the 30th day of the dark Phalguna of Virodhi, you shall receive the same, endorse the discharge here on, and deliver back this document and the lands to us. Such of the payments as are not herein recorded need not be taken into consideration at the settlement of the amount due by us

(c) If it appears to the satisfaction of a Revenue officer conducting an enquiry or his superior that the accused had either intentionally or stubbornly failed, or that he had been, from facts on record, either mentally or from bodily ailment incapacitated, to attend within a reasonable time not exceeding six months from the date of the order issued to him to answer the charges brought against him, the said enquiry may be made *exparte*. However, before proceeding with the enquiry, the said Revenue officer or his superior shall, in such a case, issue a further notice to the accused communicating his satisfaction as above and the date on which the *exparte* enquiry will be held.

1903.

(1) మొదటికలాసు రివిన్యూ యిన్‌స్పెక్టరు మ-రా-రా-శ్రీ, గుంటూరు తహశ్శీల్దారు గారికి పంపించుకొన్న రిపోర్టు. తమ హయాములోనున్న గ్రామములలో చేరియున్న నా సర్కిలు గ్రామమైన చెందూరిలో పోయినవారము ముకాముచేసి అక్కడ జరుగుచున్న పనులనన్నిటిని తనిఖిచేసినాను. అందువిషయమై నేను కనిపెట్టిన విశేషము లేవనగా దానిలో యిటీవల జరిగియున్న చోరీనిగూర్చి న్యాయశాస్త్రతః విమర్శచేసి తమకు రిపోర్టుచేయుటకు బద్ధుడై యుండిన హేడు ఆ గ్రామమును పైయధికారుల వుత్తర్వు లేకనే ఆ నాటిరాత్రి విడిచిపోయి రెండుదినములయిన తర్వాత తిరిగివచ్చి పోలీసువారికి తెలియజేసి ఎకరార్లు తీయుటకుగాను వారు జరిపించిన దౌర్జన్యమును బాధాచరణమునుచూచి వుపేక్షించి యుండినాడని నేను చేసిన విచారణవల్ల తెలియవచ్చినది.

రయితులకు జారీచేయుటకుగాను తమరు నంబరువేసి సీలువేసి వ్రాయని రసీదుల నమూనాలపుస్తకములు ఇంకా హేడ్డుమునకు సప్పరాచేయబడి యుండలేదు. బాకీ పన్నుకును ప్రస్తుతపు పన్నుకును రయితులు చెల్లింపవలసిన మొత్తములను అవశ్యకమైన వివరణములతో ఎప్పటికప్పుడే దాఖలు చేసుకొని హెడ్డును కరణములు

యిద్దరును తమ సంతకములవలన వాటిని యదార్థపరుపవలయుననివారికి జ్ఞాపకపరచియున్నాను. వసూలయిన పయికమును చిట్టా బుక్కులలోజమకట్టుకొని ప్రతికిస్తీకిసంబంధించిన వసూళ్లు పూర్తిగా చేయబడినవో లేదో చూచుకొని తాలూకా ఖజానకు దానిని ఇరసాలు చేయుటకు గాను నమ్మకముగల చాలినంతటి కాపదలతో కూడ పెట్టివాండ్ర జవాబుదారీ మీద పంపుచుండవలయుననికూడా జ్ఞాపకపరచియున్నాను ప్రోసెస్సులను జారీచేయడము కొరకున్న చట్టమువల్ల విధింపబడియున్న క్రమములను ఆ గ్రామాధికారులు తాము పూర్తిగా అవలంబించుటకు గాను విశేషజాగ్రత కలిగియుండునట్లు కనబడినది. ఆధీనములో లేని సామాన్య శిస్తు భూములకొరకై కొన్ని దరఖాస్తులు గ్రామ ఉద్యోగస్తులకు పంపబడియున్నవి. వారు వాటిని క్రమప్రకారము రిజిష్టరులో తక్షణమే నమూదుచేసుకొని అటుతర్వాత వాటివిషయము దండోరా వేయించి AI నమూనా ప్రకారము యాదాస్తులను తయారుచేయించి భూమి ఖామందులను తెలిపే AII నమూనా ప్రకారముండు జాబితాను చేర్చి తమ సన్నిధికి పంపుతామని వాసన్నారు. మరమ్మతు చేయుటకు గాను యత్నములో వున్నటువంటి చెడిపోయిన చెరువుల క్రింది ఆయకట్టు అనుభవదార్లు కొందరు వారి భూములను బోర్డువారి ప్రత్యేకమైన అంగీకారము లేకయే విడుదల పెట్టుకొనవలెనని ప్రయత్నించినందున ఆ గ్రామఉద్యోగస్తులు సదరు విడుదలను పుచ్చుకొనలేదని చెప్పుకొన్నా సెటిల్మెంటు డిపార్టుమెంటువారిచేయింకా తరము యేర్పరచబడని భూములలో నీళ్లుచాలకపోవుటవల్ల పయిర్లకు కొంత నష్టము కలిగినందున రూల్సు ప్రకారము నభరువారీ నష్టములను మదింపజేయకయే బంజరు భూములను మినహాయించి పారుదల పనియొక్క ఆయకట్టునుగురించి మాత్రమే ప్రత్యేకముగా ఆలోచించి ముజరాను ఇచ్చుటకు తమకు శిఫారసు చేసియున్నాను. తమరు త్వరలోనే జమాబంది జరిగించుటకు గాను వత్తురనే తమహుకుములనుబట్టి నమోదులకన్నిటికి కాలీ స్థలములువుంచి కరణము లెక్కలను తయారుచేసి వుంచుకొన్నాడు. గ్రామనత్తములో దావాలేనిచోట్లు కొన్ని కట్టడముల పనులకుగాను కలెక్టరు దొరవారునిర్ణయపరచినట్లు తమరు ఇంకను దయచేసియుండలేదని దరఖాస్తులు పెట్టుకొనియున్నవారు నాతో చెప్పుకొనినందున తమతో మనవిచేసుకొనుచున్నాను. గ్రామపొలముల కొలతపనిచేయుటకు గాను తరిభీతు కావలసినదని పంపబడిన రామయ్య అనే కరణము గొలుసును ఆఫ్సెట్టుఘుడను క్రాస్టాపునుకొద్దిగా వుపయోగించుటను మాత్రమే ఇప్పటికి నేర్చుకొన్నాడుగాని యింకా అయిమూలలకొలతను సరిహద్దులోనుండే

అన్ని పనులకు అఫ్సెట్లను కొలవడమును నేర్చుకొనలేదు. గ్రామరిజిష్టరుయొక్క గోష్వారాను తయారుచేసే మార్గము నేర్చుకోవడమున్ను ప్రతిబ్లాకును అందులోనున్న సర్వేపొలములతోను అంతర్భాగములను ప్లాటుచేసి ప్రతియంతర్భాగముయొక్క విస్తీర్ణమును యేరియాస్కెవ్వరుతో తీసుకోవడమున్ను వాటినిఫీల్డు రిజిష్టరులో నమూదు చేయడమున్ను నేర్చుకోవడమున్ను యింకామూడురోజులుపట్టునని చెప్పినాడు. గ్రామములో ముసురు జాడ్యను దొమ్మరోగము కాలునీటివ్రాతచెంచజాడ్యములు మొదలయినకొన్ని పశుజాడ్యములు అచ్చటచ్చట కనిపించియున్నందువల్ల కాపులుచాలా యిబ్బంది పడుచున్నారు. విశదపర్చడమైనది.

(2) 1802-వ సంవత్సరపు మద్రాసు శాశ్వతపు ఫైసలాయితి రెగ్యులేషనుయొక్క 8-వ సెక్షనులో యేమి చెప్పబడియున్నను సరే నిమిత్తములేకుండ, అట్టి ప్రతి యెస్టేటు పిత్రార్జితముగావుండి ఆ యస్టేటు ఖావందు దాయభాగ విషయమైన సాధారణ శాసనమునను సరించి వర్తించునట్టియొక్క హిందూ అవిభక్త కుటుంబమునకు నిర్వాహిగావున్న పక్షమందు అతడు చేయు (ఏలియినేషను) వినిమయము చట్టమునకు అనుగుణముగానుండు సందర్భములలోతప్ప అతడు తన యెస్టేటును గాని అందలి యే భాగమునుగాని వినిమయము చేయగూడదు. మరియు ఈ యాక్టు జారీ కాబడిన తర్వాత అట్టి ఖావందువల్ల పైన చెప్పినట్టి సందర్భములలో కాకుండా వేరు సందర్భములలో చేయబడిన ఋణములనుగురించినట్టువంటి యే డిక్రీలను గాని షెడ్యూలుతో చేర్చబడిన అతని యెస్టేటుమీద అమలు జరిగింప గూడదు. షెడ్యూలలో చేర్పబడియుండు. ఏ యెస్టేటునైనను అవిభాజ్యముగాను వినిమయానర్హముగాను కాపాడి పెట్టుటకు అది అసాధ్యమయినంత ఋణగ్రస్తమయియున్నదని లోకల్ గవర్నమెంటువారు అభిప్రాయపడుపక్షమందు వారు సదరు ఎస్టేటును షెడ్యూలునుండి తొలగించునట్లు ప్రకటన మూలముగా ఆజ్ఞాపించి మరియు ఒక యెస్టేటులో కొంతభాగమును కాపాడగలందులకయి తక్కినభాగమును వినిమయము చేయవలసియున్నప్పుడు దానిని అదేవిధముగా తొలగింప వచ్చును.

(3) అయినప్పటికిన్ని యీ సెక్షనుకు పైక్లాజులో వివరించివున్న వ్యాజ్యములయందు వ్యాజ్యము తెచ్చుటకు పూర్వము 12 సంవత్సరములలోగా వ్యాజ్యకారణము కలిగిన పక్షమందు లేక వ్యాజ్యాధారమైన పైకమునైనా వస్తువునైనా వాది తగాదా చేసియుండి అది న్యాయమేనని ప్రతివాది వొప్పుకొని వున్నట్లు స్పష్టముగానున్ను దృఢముగానున్ను వాది రుజావు అగుపరిచిన పక్షమందులేక పైన

చెప్పిన కాలములోగా యుక్తమైన అధికార్ల యెదుట తక్షణము ఫిర్యాదుచేసి వున్నట్లయితే యేయంవల్ల వ్యాజ్యము జరిగించలేదో అందుకు తృప్తికరమైన కారణములను పంచాయతీ వారికి కనపరచిన పక్షమందు యిటువంటి పక్షములలోనేగాని వ్యాజ్యములను పట్టకూడదు. గ్రామ పంచాయతీలో చేరియుండు ఖురానామునుష్యులుచేసిన తీర్పుయొక్క నకలును వాదిగాని ప్రతివాదిగానిపుచ్చుకొనుటకు స్వయముగానైనను వకీలు మూలముగానైనను హాజరుకాని పక్షమందు లేక హాజరైపుచ్చుకొనుటకు నిరాకరించిన పక్షమందు ఆ సంగతిని తారీఖు సమేతు గ్రామ మునిసీపు కరణముచేత వ్రాయించి దస్కతు చేయించి తానున్ను సంతకముచేసి కక్షిదారునికి ఇవ్వగలందులకై గ్రామ కరణము వద్ద వుంచవలసినది.

(4) ఒక హిందువు అతడు నేర్చిన విద్యవల్ల సంపాందిచే సొత్తుసదరు విద్య సమిష్టికుటుంబముయొక్క ద్రవ్యమును ఖర్చుపెట్టిగాని సమిష్టికుటుంబములో చేరినవాని ఉపాధ్యాయత్వము వగైరాలవల్లగాని నేర్పింపబడినదైనను అతనియొక్క ప్రత్యేకమైన సొత్తుగా భావింపబడేటట్లు జేయుటకై ఒక చిన్న చట్టము తయారు చేయబడి జనులయొక్క ఆకళింపు నిమిత్తమును వారి సమ్మత అసమ్మతములను తెలుసుకొనే నిమిత్తమును ప్రకటించిన మీదట అది అంతటిలో మొదట అడుగంటేపోయెను. దానిలో విద్య అనుమాటకు ప్రథమ శిక్షాసంబంధమైనను సరే పూజ్యత గలదయినను సరే, సాంకేతికమైనను సరే, శాస్త్ర సంబంధమైనను సరే, చదువు అనిన్ని వర్తకము కాయ కష్టములేక జీవనోపాయము జరుపుకొనేలాగు, ఒకనికి శక్తిని కలిగించుటకు మామూలుగా ఉద్దేశింపబడునట్టియే విధమైన తరిబీతు అయినా అనిన్ని విద్యాదాయమను మాటకు విద్యప్రధాన మూలముగా సంపాదింపబడిన యావత్తు సొత్తు అనిన్ని సదరు సంపాదన యీ చట్టము అమలులోకి వచ్చుటకు ముందుగాజరిగినను పిమ్మట జరిగినను సరే అనిన్ని సదరు సంపాద్యము అట్టి విద్యయొక్క సామాన్య ఫలితమైనను, అసామాన్య ఫలితమైనను సరే అనిన్ని అర్థము చేయబడినది. విద్యాదాయమునుగూర్చి హైకోర్టుయొక్క తీరుమానములను పరికించుచుండగా సమిష్టి కుటుంబములయొక్క ద్రవ్యమును ఖర్చుపెట్టి ఒకనికి కొద్దిపాటిలేక సామాన్య విద్యమాత్రమే నేర్పింపబడినయెడల సదరు విద్యవల్ల అతడు సంపాదించే సొత్తు అతనికి ప్రత్యేకపు సొత్తుగా భావింప బడవలసినదనియుసమిష్టి ద్రవ్యమును ఖర్చుపెట్టి యేదయినను లాభకారి కాగల విశేషవిద్యగాని గొప్పవిద్యగాని ఒకనికి నేర్పింపబడిన యెడల సదరువిద్యయే ప్రధానమూలముగా అతడు సంపాదించే

సొత్తు సమిష్టి సొత్తుగా భావింపబడుననియు కనబడుచున్నది. యిట్లున్నను యిట్టిది కొద్దివిద్య, యిట్టిదిగొప్పది, యిట్టిది సామాన్యవిద్య, యిట్టిది విశేషవిద్య అనినిర్ధారణచేయుట శక్యముకాదనియు సదరు విద్యనిమిత్తము సమిష్టిద్రవ్యము ఖర్చుపడినను పడకపోయినను సరే దానివల్ల సంపాదింపబడిన సొత్తు సంపాదించిన వాని ప్రత్యేకపు సొత్తయినట్టుస్పష్టముగా నొక చట్టమును చేయుటవల్ల జనులకు చాల మేలు కలుగునని పట్టుపట్టుడమైనది. హిందూధర్మశాస్త్రములో చెప్పబడిన పనులను సదరు విద్యాదాయపు చట్టము తలక్రింద చేయుచున్నదనియు సమిష్టి ద్రవ్యమును ఖర్చుపెట్టి కొన్ని సందర్భములయందు కుటుంబములో తక్కినవారు తమ కడుపుకట్టుకొని అప్పులుచేసి కష్టములపాలై ముందు బాగుపడవలెననే ఆశతో ఒకనికి విద్యనేర్పించినపుడు అతని సంపాద్యములో ఎంతమాత్రమైననుహక్కు లేదని చెప్పుటచాలా అన్యాయమనియు సదరుచట్టము ప్యాసయిన యెడల కుటుంబములో తెలివిగలవానికయినను సమిష్టి ద్రవ్యము అధికముగాఖర్చుపెట్టి విద్య చెప్పించుటకు ప్రోత్సాహము నశించుననియు పైవాదమును ఖండించుచు వాదింపబడెను.

Translation.

Report submitted to the Tahsildar of Guntur by the first class Revenue Inspector.

During the last week I camped at Chendur within your jurisdiction and in my firka and in overchecking the affairs going on there discovered the following particulars: it has been elicited during my enquiry that the Head (of Police), who was legally bound to investigate and report upon the case of theft that had occured there, has left the village in the absence of orders from his superiors and returned two days after and had further omitted to intimate to the Police and take action in respect of the assault and violence committed by them in recording confessions. The Head (of Police) has not yet furnished me with the blank book of forms of receipts numbered and sealed by you to be issued to the ryots. I have reminded the Head man and the kurnam that they should then and there make out (a statement of) the necessary particulars showing the arrears and the current (demand of) asseesment payable by the ryots and attest it with their signatures in token of the accuracy of the same. I have also reminded them that the (amount of) assessment collected should be credited in the chittah and, after ascertain-

ing whether the collections in respect of each kist have been completed or not, the same remitted to the treasury on the responsibility of vettis through a reliable person with adequate safeguard. It appeared to me that the village officers are sufficiently alive to serve the processes and carry out fully the legal provisions. A few durkhast applications for assessed waste lands have been received by the village officers. The latter stated that they will as usual register the applications, prepare the AI memoranda after notifying the fact by beat of tom-tom and forward them to you appending the list of owners in pursuance of the AII memorandum. As some of the occupiers attempted to relinquish, in the absence of special orders from the Board, their lands under the ruined tanks proposed to be repaired, the village officers informed me that they had not received the said relinquishments. Owing to partial loss of crop from deficiency of water on lands which have not yet been classified by the settlement department, I have recommended the grant of remission according to rules, calculated not with reference to individual losses, but solely with reference to the irrigable extent excluding the waste. In pursuance to the order that you will arrive soon to conduct the Jamabandi, the kurnam has compiled the accounts leaving blank spaces therein for your remarks. I beg to submit that the applicants for the unclaimed portions of the existing village site have brought to my notice that the Collector has ordered the assignment of the same for building purposes, and that the said order of assignment has not as yet been communicated to them by you. Kurnam Ramayya, deputed to be trained in field measurement, has only learnt till now to use the chain, off-set, the staff, and the cross-staff, and has not learnt to take the angular measurements and the off-sets of the angles at the terminal boundaries. He expressed that it will take three days more for him to understand the method of preparing the abstract to the village register, to plot according to scale each block with the survey fields therein, also note the sub-divisions with their respective measurements, and enter the same in the field register. Here and there in the village cattle diseases such as anthrax, rinderpest, foot-and-mouth disease and tuberculosis prevail and the ryots are inconvenienced thereby. (I) have explained (the matters).

(2) Notwithstanding anything contained in section 8 of the Madras Permanent Settlement Regulation of 1802, the proprietor of every such estate shall be restricted from alienating his estate or any portion thereof except in circumstances where alienation would be permissible by law if the estate were ancestral property and the proprietors occupied the position of managing member of a joint Hindu family governed by the ordinary law of succession; and no decrees for debts contracted after the passing of this Act by such proprietor otherwise than under the circumstances aforesaid shall be executed against his scheduled estate. The Local Government is of opinion that a scheduled estate is too heavily encumbered to be preserved as an impartible and inalienable estate may, by notification, direct such estate to be excluded from the schedule and may similarly exclude any portion which it may be necessary to alienate in order to preserve the remainder.

(3) The suits shall not be entertained provided, however, that in the cases specified in the preceding clause of this section the cause of action has arisen within twelve years previous to the institution of the suit, or that the plaintiff do shew by clear and positive proof either that he had demanded the money or matter in question, and that the defendant had admitted the justice of the demand; or that he had directly preferred his claim within the period abovementioned to a competent authority and in such case that he assign satisfactory reasons to the panchayat why he did not proceed with the suit. If either the plaintiff or defendant shall fail to appear in person or by vakil to receive a copy of the decree, or having attended, shall refuse to receive a copy, the Village Munsiff shall cause the Karnam to endorse on the copy intended for such party such omission or refusal and the date; the Village Munsiff shall attest the same with his signature, which shall be witnessed by the Kurnam; the copy so endorsed shall be deposited with the village Karnam to be delivered to the party afterwards claiming it.

(4) When a short Bill, to declare that all acquisitions made by a Hindu by means of his learning, whether that learning was imparted at the expense of the joint family or by the tution &c., of a member thereof, or his exclusive property, was drafted and published for the comprehension of the public in view to ascertain their

assent or dissent thereto, it collapsed at the initial stage. By 'learning' was therein meant education whether elementary or liberal, technical or scientific, or any training whatever ordinarily intended to equip one for trade, manual labour, or livelihood; and by 'gains of learning' was meant all acquisition to which education was the stepping-stone whether made either prior or subsequent to the operation of the said Act, and whether the source of the gains is ordinary or extraordinary education. On a scrutiny of the decisions of the High Courts, it appears that the income acquired by one who has received a little or elementary education at the family expense has to be regarded as his exclusive (property) acquisition, and that by one who had been imparted instruction with the joint family funds in some special branch of science or liberal education which is the immediate source of the gains, has to be regarded as joint property. The determination of learning as elementary, liberal, ordinary or extraordinary not being possible, it has been urged that a short enactment distinctly laying down that all acquisitions made by a person by means of his learning shall form his separate and exclusive property, irrespective of the assistance which he may have derived from family funds, would tend to the public weal. In opposition of the Bill it has been argued that the aforesaid Gains of learning Bill reverses the principles of the Hindu law, that it would be highly illegal to disclaim to any extent the income of a person who has been instructed at the expense of the joint family funds in connection with which the other members of the family have on occasions stinted (and starved) themselves, become indebted and submitted themselves to hardships, for prosperity in the future, and that the passing of the Bill would do away with the stimulus on the part of even a discreet member of the family to educate another member at a heavy outlay from the joint family funds.

1904.

ఒక బస్తీలోని సుంకపు మెట్టువద్ద నొకమనుష్యుడు హాసీలు చెల్లించకుండా కొన్ని సామానులను తీసుకొని చాకీదాటిపోవుచుండగా గస్తీతిరుగుచుండిన మజ్కూరు బంట్రోతులు వానిని పట్టుకొని సాయరు గుమాస్తాయెదుట హాజరు చేసినంతట ఆతడు తనిఖీచేసినప్పుడు సదరహీ పల్లెటూరివాడు తనకు బస్తీ మర్యాదలు

తెలియనందున అలాగున చేసినానుగాని హస్నీలు ఛపాయించవలెనన్న తాత్పర్య ముతో కాదని యెకరారు పడినాడు. గనుక అగుమాస్తా ఆసరుకులమీద రావలసిన వాజీబీహాస్నీలు వాడు యిచ్చివడమను వాటిని అనామతుగా ఉంచి అటుతరువాత మళ్లీ అట్లు ఎన్నడునుచేయకుండునట్లు గట్టిగా తాకీదుచేసి పంపివేసెను.

బందరు తాలూకా తాలూకు మచిలీ మావులను గురించి స్న 1313 ఫసలీకి ఇజారా ధరఖాస్తులుదాఖలు చేయగలందులకు కొంత వాయిదా పెట్టగా ఒక ఆసామి సాలుగుజస్తాలో యేనూరు రూపాయలకు ఇజారా చేసియుండునట్లు మోతరఫా లెక్కలవల్ల కనబడుచున్నను అతడు ఈ సంవత్సరమునకు 40 రూపాయ లకు మాత్రము ఇజారా కోరెను. అయినను వానలు మట్టముగుటవల్ల హాలు సాలున మత్స్యములు దొరకవనే హేతువుచేత సదరహీ దరఖాస్తు మంజూరు చేయబడి అతనికి కాలుఇప్పించిఅతనివద్ద మోతుబరు జామీను వుచ్చుకోవడమైనది.

ఎన్నూరు కోరారు మజ్కూరులోఅయిదువందల గరిసెల పర్యంతము ఉప్పు ఉన్నందువలనను ఇప్పుడు వర్ష కాలము అఖరు అయినందువల్లనున్ను నమకు సాక్షు షురువు చేయగలందులకు సెలవుదయచేయింపవలెననిన్ని పూర్వపు కారములు మీ టలు బాత్తిగా శిథిలములయి పోయినందున అట్టిసరంజామా నిమిత్తము అరవయి తాళ్లుకొట్టించి యిప్పించగలందులకు తాలూకా కలాల్ఖానా ముస్తాజరుపేర హుకు మును మజూరీఖర్చు నిమిత్తము కొంతసొమ్మును దయచేయింపవలెననిన్ని సాల్టుస బుయిన్స్పెక్టరు అర్జీవ్రాసి రోజు బకీరు హుజూరుకు పంపుకొనుచు ఆ కోరారు మజ్కూరులో నమకుపండించే క్రమమున్ను భూముయొక్క తరహాలున్ను తెలి యజేయుటకై ఇట్లు ఒక రిపోర్టును వ్రాసిపంపెను. ఆ కోరారుతో సంబంధించిన భూమి తియ్యవెలిగెత్తర అనిన్ని చవిటివెలిగెత్తర అనిన్ని రెండు విధములైయున్న దనిన్ని తియ్యవెలిగెత్తర భూమిలో శ్రేష్ఠమైన తెల్లయుప్పు పండుచున్నదనిన్ని చవిటి వెలిగెత్తర భూమిలో పండు నుప్పు జబ్బుగా నుంటున్నదనిన్ని అతడు తెలి పెను. వర్షాకాలముఅఖరుఅయి యెండలు ముదరగానే పుష్యమాసములో సాక్షుషు రువు చెయ్యడమవుతున్నది గనుకమళ్లలోపడిన పూడికమన్ను తీయించి మళ్లు బా గుచేయించి అవి బాగా నానునిమిత్తము కొంచముగానీళ్లుకట్టి గట్టుపూసి గరిక చెక్కతో దవ్వి నీరు కట్టెదరు. తొమ్మిదోరోజున కొలుములో కాగియుండినసీరు మళ్లకు కట్టబడును. అటు తరువాత కొంచెము ఉప్పు నూగుగాపండిన తరువాత బాగాపండును. అంతట ఆ ఉప్పు చక్కగా అంటుబడి పోవులాగున బల్లలతో

దిమ్మిసాచేసి నీళ్లు కట్టెదరు. ఆ ఉప్పు తీతకు రాగానే దానిని చావగట్లమీదకు తీసి భరంతు దిబ్బలమీద గిళ్లుపోసి వర్షములవల్లన ఉప్పు జాయా కాకుండా ఆవురు గడ్డితో గళ్లు నేయుదురు.

రయితులు తొలకరి వానలు కురియగానే పునాస విత్తనములు వేయుదురు. జొన్న వరి సగ్గెరాతెరద్దూదుపురుపు కావలసినందుకు వారు దారునాదారు స్థితి విచారించి మోతుబరు రయితులకున్ను నాదార్లు అయిన ఆసామీలకున్ను వారివారికి తగినట్లు తకావియిప్పించబడును పాహకారీలు రయితుల భూములు కొన్నేండ్లయిన తరువాత కదీంపొలములలో దాఖలు చేయబడును. నీరుతక్కువయినపక్షమందు జొన్న కొంతమట్టుకు బొంగుపోవును. ఇదిగాక ముందుకు కాబోవుపయిరు తరద్దూదుకు పొలములు దుక్కికిరాక ఘనీభవించును

గూడూరు పరగణా మొకద్దమాను గురించి సర్కారు నవుకర్లు గ్రామ మిరాసీదార్లు విచారించేసినులున్ను రయితులయొక్క హవాలున్ను పరగణామజుకూరు కయిఫియ్యతున్ను ఖుల్లసుగా తెలియచేయగలందులకు అందుకు కావలసిన మల్వాపులనుకూడా దాఖలు చేయుచు ఇట్లు వ్రాయబడియున్నది. ఆ పరగణాశివాళ్లు సమేతము అరువయిఅయిదు గ్రామములు. వాటిలో ఆరు సర్వాగ్రహారములున్ను మూడు బిల్మక్తా అగ్రహారములున్ను రెండు కట్టుబడి అగ్రహారములున్ను మూడుబిల్మక్తా మొఖాసాలున్ను రెండు కట్టుబడి మొఖాసాలున్ను గాక తతిమ్మా నలభైతొమ్మిది ఫక్తు అమానీగ్రామములు. వీటిలో గ్రామము 1కి సుమారు 60 మంది కదీం రయితులున్నారు. వీరిలో మోతుబరు ఆసామీలకు ఆసామీ 1 కి యెనిమిది పిడిచికట్లరకులున్ను మధ్యస్థమయిన ఆసామీలకు మూడురకట్లరకలున్ను నాదారు ఆసామీలకు ఒక రెగ్గు ఒంటి అరకయున్ను ఉన్నవి. గ్రామమునసబుగా పెద్దకాపు తనగ్రామములో జమకావలసిన సర్కారు పైకమును వసూలుచేసి గ్రామ కరణముచేత కమాయిషు యావత్తున్ను వ్రాయించుచు చాకిరీనిమిత్తము గ్రామ నవుకర్లకు మాన్యములు అయినా ఉభయరాశిని కయిళ్లయొద్ద మేరలు అయినా జరుగుచూ ఉన్నది. నల్లవరి శివాయి తతిమ్మావరి వహన్నాలుకు చెరువుల వగయిరాల నీటి ఆసరా ఉండును. మిరిచీ మొదలగు పంటలు పండేజరీబుకు మోటలతో నీళ్లు కట్టబడును. ఈపంటలన్నిన్ని ఫలానికి రాగానే అంచనాదార్లు అంచనా చూచిన తరువాత రయితులు మహస్సూలుకోసి కుప్పలు వేయుదురు. అటుపిమ్మట కయిలదార్లను దగ్గరనుంచుకొని గల్లాకయిలు చేయించి సర్కారు అంబారమునకు అర్జుబాజారీ ధరలప్రకారము రయితుల వద్ద పయికము వసూలు చేయబడును.

తెలియనందున అలాగున చేసినానుగాని హాస్నీలు ఛపాయించవలెనన్న తాత్పర్యముతో కాదని యొకరారు పడినాడు గనుక ఆగుమాస్తా ఆసరుకులమీద రావలసిన వాజీబీహాస్నీలు వాడు యిచ్చువరకును వాటిని అనామతుగా ఉంచి అటుతరువాత మళ్లీ అట్లు ఎన్నడునుచేయకుండునట్లు గట్టిగా తాకీదుచేసి పంపివేసెను.

బందరు తాలూకా తాలూకు మచిలీ మావులను గురించి స్న 1313 ఫసలీకి ఇజారా ధరఖాస్తులుదాఖలు చేయగలందులకు కొంత వాయిదా పెట్టగా ఒక అసామీ సాలుగుజస్తాలో యేనూరు రూపాయలకు ఇజారా చేసియుండునట్లు మోతరఫా లెక్కలవల్ల కనబడుచున్నను అతడు ఈ సంవత్సరమునకు 40 రూపాయలకు మాత్రము ఇజారా కోరెను. అయినను వానలు మట్టముగుటవల్ల హాలు సాలున మత్స్యములు దొరకవనే హేతువుచేత సదరహీ దరఖాస్తు మంజూరు చేయబడి అతనికి కౌలుఇప్పించిఅతనివద్ద మోతుబరు జామీను వుచ్చుకోవడమైనది.

ఎన్నూరు కొఠారు మజ్కూరులోఅయిదువందల గరిసెల పర్యంతము ఉప్పు ఉన్నందువలనను ఇప్పుడు వర్ష కాలము ఆఖరు అయినందువల్లనున్ను నమ్మకు సాక్తు షురువు చేయగలందులకు సెలవుదయచేయింపవలెనని న్ని పూర్వపు కారములు మీటలు బొత్తిగా శిథిలములయి పోయినందున అట్టిసరంజాము నిమిత్తము అరవయి తాళ్లుకొట్టించి యిప్పించగలందులకు తాలూకా కలాల్ఖానా ముస్తాజరుపేర హుకుమును మజూరీఖర్చు నిమిత్తము కొంతసొమ్మును దయచేయింపవలెనని న్ని సాల్టుస బుయిన్స్పెక్టరు అర్జివ్రాసి రోజు బకీరు హుజూరుకు పంపుకొనుచు ఆ కొఠారు మజ్కూరులో నమ్మకుపండించే క్రమమున్ను భూముయొక్క తరహాలున్ను తెలియజేయుటకై ఇట్లు ఒక రిపోర్టును వ్రాసిపంపెను. ఆ కొఠారుతో సంబంధించిన భూమి తియ్యవెలిగత్తర అనిన్ని చవిటివెలిగత్తర అనిన్ని రెండు విధములైయున్నదనిన్ని తియ్యవెలిగత్తర భూమిలో శ్రేష్ఠమైన తెల్లయుప్పు పండుచున్నదనిన్ని చవిటి వెలిగత్తర భూమిలో పండు సుప్పు జబ్బుగా నుంటున్నదనిన్ని అతడు తెలిపెను. వర్షాకాలముఆఖరు అయి యెండలు ముదరగానే పుష్యమాసములో సాక్తుషురువు చెయ్యవలసి యవుతున్నది గనుకమళ్లలోపడిన పూడికమన్ను తీయించి మళ్లు బాగుచేయించి అవి బాగా నానునిమిత్తము కొంచముగానీళ్లుకట్టి గట్టుపూసి గరిక చెక్కతో తవ్వి నీరు కట్టెదరు. తొమ్మిదోరోజున కొలుములలో కాగియుండిననీరు మళ్లను కట్టబడును. అటు తరువాత కొంచెము ఉప్పు నూగుగాపండిన తరువాత బాగాపండును. అంతట ఆ ఉప్పు చక్కగా అంటుబడి పోవులాగున బల్లలతో

దిమ్మిసాచేసి నీళ్లు కట్టెదరు. ఆ ఉప్పు తీతకు రాగానే దానిని చావగట్లమీదకు తీసి భరంతు దిబ్బలమీద గిల్లుపోసి వర్షములవల్లన ఉప్పు జాయాకాకుండా ఆవురు గడ్డితో గిల్లు నేయుదురు.

రయితులు తొలకరి వానలు కురియగానే పునాస విత్తనములు వేయుదురు. జొన్న వరి సగైరాతెరద్దూదుష్కరుపు కావలసినందుకు వారు దారునాదారు స్థితి విచారించి మోతుబరు రయితులకున్ను నాదార్లు అయిన ఆసామీలకున్ను వారివారికి తగినట్లు తకావియిప్పించబడును పాహకారీల రయితుల భూములు కొన్నేండ్లయిన తరువాత కదీంపొలములలో దాఖలు చేయబడును. నీరుతక్కువయినపక్షమందు జొన్న కొంతపుట్టుకు బొంగుపోవును. ఇదిగాక ముందుకు కాబోవుపయిరు తరద్దూదుకు పొలములు దుక్కికిరాక ఘనీభవించును

గూడూరు పరగణా మొకద్దనూను గురించి సర్కారు నవుకర్లు గ్రామ మిరాసీదార్లు విచారించేవనులున్ను రయితులయొక్క హవాలున్ను పరగణామజుకూరు కయిఫియ్యతున్ను ఖుల్లసుగా తెలియచేయగలందులకు అందుకు కావలసిన మలూపులనుకూడా దాఖలు చేయుచు ఇట్లు వ్రాయబడియున్నది. ఆ పరగణాశివార్లు సమేతము అరువయిఅయిదు గ్రామములు. వాటిలో ఆరు సర్వాగ్రహారములున్ను మూడు బిల్మక్తా అగ్రహారములున్ను రెండు కట్టుబడి అగ్రహారములున్ను మూడుబిల్మక్తా మొఖాసాలున్ను రెండు కట్టుబడి మొఖాసాలున్ను గాక తతిమ్మా నలబైతొమ్మిది ఫస్తు అమానీగ్రామములు. వీటిలో గ్రామము 1కి సుమారు 60 మంది కదీం రయితులున్నారు. వీరిలో మోతుబరు ఆసామీలకుఆసామీ 1 కి తొమ్మిది పడిచికట్లరకములున్ను మధ్యస్థమయిన ఆసామీలకు మూడురకట్లరకలున్ను నాదారు ఆసామీలకు ఒకయెద్దు ఒంటి అరకయున్ను ఉన్నవి. గ్రామమునసబుగా పెద్దకాపు తనగ్రామములో జమకావలసిన సర్కారుపైకమును వసూలుచేసి గ్రామ కరణముచేత కమాయిషు యీవత్తున్ను వ్రాయించుచు చాకిరీనిమిత్తము గ్రామ నవుకర్లకు మాన్యములు అయినా ఉభయరాశిని కయిల్లయొద్ద మేరలు అయినా జరుగుచూ ఉన్నది. నల్లవరి శివాయి తతిమ్మావరి వగైరాలకు చెరువుల పగయిరాల నీటి ఆసరా ఉండును. మిరిచీ మొదలగు పంటలు పండేజరీబుకు మోటలతో నీళ్లు కట్టబడును. ఈపంటలన్నిన్ని ఫలానికి రాగానే అంచనాదార్లు అంచనా చూచిన తరువాత రయితులు మహాసీలుకోసి కుప్పలు వేయుదురు. అటు పిమ్మట కయిలదార్లను దగ్గిరనుంచుకొని గల్లాకయిలు చేయించి సర్కారు అంబారమునకు అర్జుబాజారీ ధరలప్రకారము రయితుల వద్ద పయికము వసూలు చేయబడును.

ఈ ప్రెసిడెన్సీయొక్క రివిన్యూ పరిపాలనలో మోతర్ఫా రొత్తివేయుట తంజావూరు తిన్నవెల్లిజిల్లాలలో వోశంగు యేర్పాటును నిలిపివేయుట బాగాయతీపన్నులు రొత్తివేయుట మొదలగు మార్పులనేకములుచేయుబడియున్నవి భూమియొక్క విస్తీర్ణమును బాబువారిగాను తరంవారిగాను తెలియజేసేగోష్వారాయున్ను ప్రతిజలాధారము క్రింద నంజ ఆయకట్టున్ను భూమిశిస్తువజాలను గురించిన లెక్కయున్ను జమాబంది నఖరుగతి చిట్టాయున్ను ఇరసాలునామాయున్ను గ్రామముయొక్క దర్జేవారిలెక్కయున్ను వీటిలో కొద్దిగా దిద్దుబాటులు చేయబడియున్నవి ఇనాము భూములు దేవాదాయము ధర్మాదాయము ఖయిరాతినవుకరీ ఆశే బాపతులు కలిగియున్నవి. రహితాధీనమున్ను సాగుబడిన్ని స్థలవారిగా కనపరిచే సంవత్సరవారిలెక్కలలో అజమాలుషికిన్ని జమాబందికిన్ని కావలసిన అన్ని తప్సీళ్లు వివరింపబడవలెను. అజమాయిషీదారు అవశ్యకముగా తెలుసుకోవలసిన శావి, మహన్నూలుకమ్మి మొదలగు వివరములు రిజిస్టరులో నమూదు చేయబడవలెను. లెక్కను ఫలానప్పుడు మర్తబుచేయవలసినదని తహశ్శీలుదారు ఉత్తరవుచేయును. రివిన్యూ యిన్‌స్పెక్టరు ఆలెక్క చేరగానే అజమాయిషీకి వెళ్లవలసినది. ఆలెక్క తప్పుగా వున్నయెడల విద్ది యేదైనా జాస్తిసాగుబడి వున్నపక్షమందు దానిని ఖేతువారివివరముతోగూడా నమూదుచేయవలెను. ఇతరవిషయములను పరాలుగా కనపరచవలెను. ఈప్రకారముగా తనిఖీచేసిన ప్రతిపాలమునకు యెదురుగా పొడిఅక్షరములతో దస్కతుచేయవలెను. కావలసిన విచారణలను తగిన కాలములోనే చేసి ప్రతిసంగతినిన్ని యేవిధముగా ఫైసలుచేయవలసినదని జమాబందికిముందుగా వుత్తరువు జారీచేయుటకు సాధ్యముగా ఉండగలందులకు 2 డో నంబరు అడంగల్ మర్తబు చేయబడ్డ వెంటనే ఈలెక్కను పంపవలెను. 3 డో నంబరు మల్‌ఫూవులో చేరిన లెక్కలోవున్న అంకెలను వేరే కాగితముమీద అవర్జా వేసుకొని ఆమల్‌ఫూవులో తయారుచేయవలెను. కాలస్థితినిబట్టి యిచ్చే వజాలున్ను మామూలు ముజరాలున్ను కనపరచవలెను. కాలస్థితి వజాలనేవి, శావి, మహన్నూలుకమ్మి, వగయిరాలు మాములుముజరాలనేవి తరంకమ్మి అనగా శిస్తుకమ్మి (బేరీజులోచేరిన రోడ్లుఘండు గ్రామనవుకర్లమేర వగైరాలు, సర్కారు ఈనాము పుంజనంజ వివరములతో ప్రతి బాపతు వజామొత్తమునగోష్వారాలో లెక్క అడుగున కనపరచవలెను. 7 డో నెంబరు లెక్క ల్యాండురెవిన్యూ చిల్లరబాపతులను కనుపరచేరిజిస్టరును రెండువిధములుగా వ్రాయవలెను, ఒకటి జమాబందికి పూర్వము జరిగేబాబులకు

న్ను రెండవది జమాబందికి తరువాత బాబులకున్ను వ్రాయవలెను. ప్రతినఫరు చెల్లించవలసిన బాపతులు కేతువారివివరములతో వ్రాయవలెను అనగా ఈపద్దులలో వేటికయిన ఈతప్సీళ్లు ఇతరలెఖ్ఖలలో వ్రాయబడియున్నయెడల వాటిని తిరిగి యిందులో వ్రాయనక్కరలేదు. ఇరసాలునామాలో 13 డో నెంబరులెక్కలో నమూదుచేయుబడివున్నఆయాబాబతుల క్రింద అయినవసూలు వివరములనున్ను గ్రామంలో ఖర్చుపడిన మొత్తములవివరములనున్ను తాలూకాకు పంపించబడిన మొత్తముకు నాణ్యంవారి వివరములనున్ను కనపరచవలసినది ఇరసాలునురొంచినతరువాత అది సరిగావున్నపక్షముకు ఆసంగతి ఇరసాలునామాకు అడుగున వ్రాసి షరాపున్ను నగదుగుమాస్తాయున్ను తాలూకా శిరస్తాదారున్ను చేవ్రాలుచేసి ఇరసాలుతో కూడావచ్చిన నఫరువద్ద యిచ్చివేయవలసినది బకాయ బాకీకి రయితులుపైకము చెల్లించినపుడు వారికి రశీదులు యియ్యవలెను. 21టో నెంబరు లెక్కలోని మొదటిభాగములోరయితువారీ భూముల పట్టాదారులను ఏంటిపట్టాదారులను గొంచిపట్టాదారులను విడిగా కనపరుచునది. సెస్సులున్ను మేరలున్ను పోగా మిగిలిన బేరిజు అనగా ముజరాలు సీటిపన్ను చేరిన పట్టామొత్తం బేరిజునుసరించి పట్టాదార్లను దర్జేవారిగా విభజింపవలిసినది.

Translation.

As a person had gone past the customs station in a town talking with him certain articles without paying the duty thereon, the patrolling peons of the locality brought and produced him before the customs clerk; and the villager (alleged to have evaded the payment of the duty) admitted, when examined by the clerk, that he was not aware of the formalities in the town and that he never intended to defraud the duty. The clerk, therefore, kept the articles in deposit until the just dues thereon were paid, and then sent him away warning him severely not to do so again.

When the prescribed date for applying for the fishery lease of Bandar Taluk for fasli 1313 was extended, an individual, who, as disclosed by the profession tax register, had leased the same during the past year for Rs. 500, applied for it during the current year only for Rs. 40. However, the scanty rain (in the previous year) having directly affected the increase in fish, the said application has been accepted, the lease confirmed to him and substantial security taken from him.

There being (only) about 500 garce of salt in the Ennore salt depot, and as the rainy season is coming to a close, the salt Sub-Inspector has represented that permission should be given for the commencement of the manufacture of salt and that, by reason of the palmyra trunks and the levers (used in baling the water) having become decayed, an order should be sent to the arrack contractor for felling and making over 60 palmyra trees, and that a small amount should be sent for wages of daily laborers; in submitting the above daily memo to the higher authorities he detailed the method of manufacturing salt and the classification of the lands. He informed that the soil of the lands attached to the depot is of two classes—red and brown earth; and that the finest salt is produced in the former while an inferior kind is derived from the latter. As the salt manufacture is begun, after the cessation of the rains in January—February, and when the weather becomes warm, the earth clogging up the channels is removed, the beds are prepared, and, in view to moisten them well, are dug with rakes, and watered. On the ninth day, the water heated in the reservoirs are let into the pans. After coming into a state of efflorescence the salt is well formed. They then beat down the pans with rammers and water them until the salt is entirely destroyed. When the crust is formed, it is collected upon the ridges and (thereafter) stored on the platform in heaps and covered with reed-grass.

When the first rains set in. the ryots will sow the first crop. To progress the cultivation of the great millet, and paddy, &c., the respective status, substantial or poor, of the ryots will be enquired into and money will be advanced to each adequately for the purchase of seed, &c. The lands held by temporary tenants will after some years be entered as 'ayan' lands. If water be deficient, the great millet will become pithless. Moreover, the (soil of the) lands to be cultivated in the future will become hardened and impossible to be ploughed.

The case of Gudur Pergannah (district) in respect of the cesses levied by the public servants and mirasidars, the circumstances of the ryots and the district, with the necessary enclosures for a through understanding of the same has been thus reported. The district comprises of 65 villages including hamlets. Among them,

six were allotted to brahmins free of rent, three again (were granted) at a certain fixed assessment, two granted for police service at a rent fluctuating with the produce, three granted as service inams at a fixed and favorable rent, two granted as service inams the quit-rent whereon fluctuated with the produce, while the remaining forty-nine were merely Government villages. In these, there are about 60 hereditary ryots for each village. Among these, the opulent has each 8 pairs of bullocks or ploughs, the middling 3 ploughs and the indigent one bullock or a single plough. The Headman of the village as village munsiff collects the revenue demand of the village, and transacts the business in the handwriting of the kurnam; the village servants derive their wages for menial service either by the allotment of (service) inams or by fees in kind when the gross produce is measured. Excluding black paddy, all the paddy crops depend upon the tank and other irrigation sources. The garden land, on which chillies &c., is grown, is irrigated by mhotes (water wheels projecting over the side of wells from which water is raised in large leathern buckets pulled up by bullocks that run down a declivity). When the crops have matured and the appraisers have estimated them, the harvest will be cut and stored in heaps. Thereafter, in the presence of the cultivators, the grain will be measured, the Government share of the produce will be valued at the prevailing market rate and the amount collected from the ryots.

Several changes have been introduced in the revenue administration of this Presidency, such as the abolition of the tax on trades and professions, of the Olungu tenure in the Tanjore and Tinevelly Districts, and of the assessment on garden lands. A few modifications have been made in the abstract shewing the details of the extent of lands according to heads (of account) and taram or class (of lands), in the statement showing the wet area under each source of irrigation with the assessment, the remissions in respect thereof, in the individual chitta required at the Jamabandi (annual settlement), in the remittance list, and in the rent-roll of the village. The inam lands consist of the following classes: those allotted (free of rent) for the support of temples, charity, alms and of those for service in the past. In the annual statement of occupation and cultivation, field by field, should be given all the particulars requir-

ed for azmoish and the Jamabandi. Those particulars to which it is necessary to draw the attention of the inspecting officer such as shavi—short produce, &c., should be noted in the register. The Tahsildar will issue orders regarding the time when the account is to be closed. The Revenue Inspector on receipt of this statement should start on his tour of inspection. He should correct the entries therein where they are erroneous, noting with fieldwar particulars any extra cultivation, and entering any remarks in respect of other matters. He should affix his initials in small letters against every field thus inspected. This statement should be forwarded immediately after the Adangal (No. 2) is closed in view to the necessary enquiries being held in time, and orders passed before the jamabandi how each case should be disposed of. The enclosure to No. 3 should be prepared by posting the abstract of the figures from the statement on seperate pieces of paper. It should include not only occasional remissions proposed to be granted on account of adverse season, but also customary deductions; the former take in such items as shavi and short produce, and the latter such as taramkammi or reduction of assessment, road-cess, mera or fees of village officers. At foot of the statement, an abstract should be entered showing the amount of remissions granted under each item, under Government and Inam, irrigated and unirrigated. Statement No. 7, the register of miscellaneous items under Land Revenue, will consist of two parts, referring to the periods of the fasli before and after the jamabandi. The items payable by each individual will be given with fieldwar particulars, except in those cases where the items are taken from other statements which contain the details. In the remittance list should be exhibited the particulars of the collections, under the several items noted in statement No. 13, of the amount expended at the village, and of the particulars of coin in which the balance is despatched to the Taluq. When the remittance is counted and found correct, an attestation to that effect should be made at the foot of the remittance list with the signatures of the shroff, the cash gumastah and the Taluk Sheristadar, and the list returned to the person accompanying the remittance. Receipts should be granted to the ryot in acknowledgement of the sums paid by him towards the liquidation of the amount due by him. In the first section of statement No. 21 will be shewn all ryotwari land-

holders, distinguished into single and joint puttadars. The pattahdars are to be classified according to their patta ryotwar beriz, inclusive of remissions and water-rate, but exclusive of cesses and meras.

1902.

తరం. డిపార్టుమెంటువారు ఇదివరకు చెప్పబడ్డ సిద్ధాంతముల ననుసరించి తరం పని నేరవేర్చుటలో భూములను వాటివాటి స్థితిగతులనుబట్టి కొన్ని తరగతులుగా భాగించి ఆ తరగతులను తిరిగి వాటివాటి భూసారములకు సంబంధించివుండెడు పాషాణాదికమగునట్టియు ప్రకృతి సిద్ధమగునట్టియు గుణముల ననుసరించిన్ని యింకా యితరసంగతి సందర్భముల ననుసరించిన్ని రకములవారీగా విభజించి భూమియొక్క ప్రతి తరగతిలోనున్ను రకములోనున్ను ప్రధానమైన పంట సరిగ్గాయెంత పండుతుందో ఆసంగతి చాలాపరీక్షలు చేసినతరువాత ప్రతితరగతికిన్ని వేరువేరుగ ధాన్యపుఖరీదుకట్టి ఆటుతరువాత ఆ ఖరీదులోనుండి వర్తకులయొక్క లాభమున్ను ఆ ధాన్యమును బాజారుకు మామూలుగ తీసుకొనిపోయెడు దూరమున్ను కొంత మినహాయించిన్ని యీతరంకట్టుటకు పూర్వము ఆ యావత్తుడిస్ట్రిక్టులో కరువులేని యిరువది సంవత్సరముల దామాషాయిమీద ధాన్యమునకు ఖరీదుకట్టి అవ్విధముగ నిశ్చయించబడ్డ మొత్తపు ఖరీదులోనుంచి వ్యవసాయపు ఖర్చులున్ను ఋతుప్ర వల్ల కలిగెడు హాని స్పృష్టఃవిషమైన్ని ఫలించని ప్రదేశముల విషయమైన్ని నూటికి కొంత మొత్తమును తీసివేసిన్ని ఆమిగిలినదానిలో సగంపంతు గౌర్నమెంటువారి డిమెండు మొత్తపు రేటు శిస్తు యేర్పరచబడుచున్నది. మరియు యీ రేట్లు ఆయా భూములు వుండెడు గ్రామములయొక్క వునికి పట్లును బట్టిన్ని వాటివాటికి వుండెడు నీటివసతులనుబట్టిన్ని స్థిరపరచబడుచున్నవి. ఇటులచేయుటకుగాను మెరకభూములు రోడ్లకున్ను బాజారులకున్ను వుండె సామీప్యమునుబట్టిన్ని, పల్లపుభూములు వాటికివుండె నీటి వసతియొక్క స్వభావమును గుణమునుబట్టిన్ని గుంపులుగాయేర్పరచబడుచున్నవి. ఎక్కాలె మోస్తరుభూములకు వేరువేరు రేట్లు శిస్తుయేర్పరచుటకు యిదియే హేతువు అయియున్నది.

కొంతకాలమువరకు మనదేశములో మనుష్యులు చేతులతో చేయుచుండెడు చాలా బాపతుల పనులను అనగ దూదివడికి నూలుచేయుట నూలుసరిచేసి మగ్గములకు ఆమర్చి వాడెనడుపుట, తొక్కుట మొదలగువాటిని, యిటీవల యంత్రములతో

కూడచేయుట ప్రారంభించినది లగాయతు అయాపనులవల్ల జీవించుచుండెడు పని వాండ్రకు వృత్తులు తగ్గిపోవుటవలన యిబ్బంది కలుగుచున్నదనె సంగతి వేరేచెప్ప నక్కరలేదు. యిది యట్లుండగ వడ్లదంపువలన జీవించుచున్నవాండ్రకుకూడ జీవనోపాధికి తగినంత పనిలేకుండ వడ్లయంత్రములుకూడ చాలాచోట్ల యేర్పర్చుడంవలన ఆయంత్రములే వడ్లదంపుతో సంబంధించిన అన్నిపనులు అనగ రోకళ్లులేకుండ వడ్లు దంపుట చేటలులేకుండ చెరుగుట, జల్లెళ్లులేకుండ జల్లించుటకు, తవుడి చిట్టు వేరు వేరుచేయుటయేగాక చేబియ్యము దంపుడిబియ్యముకూడ ఆవేచేయుటవలన దంపుతో సంబంధించిన పని చాలాభాగము తగ్గిపోవుచున్నందున వడ్లదంపే జీవనముగ గల వాండ్రకు జీవనోపాధికి కష్టముగవున్నప్పటికి మొత్తముమీద ధాన్యము దంపించు కొనెడు వారికి మునుపటికంటె యెక్కువ త్వరగానున్ను సులభముగానున్ను బియ్యము సప్లయికావడమున్ను మనుష్యులు దంపినపుడు కలిగెడు నూకసాగు మొదలగు నష్టములు లేకుండ వుండుటకున్ను యితరచోట్లలో కరువువచ్చి రవానా కలిగినప్పుడు అతిత్వరగ కావలసినంత సరకు అందుబాటు కావడమున్ను దంపించు కొనెడువారికి మజూరిలోచాలా కిఫాయితున్ను యంత్రములువుంచి పనిచేయుచు న్నవారికి విశేష లాభమున్ను కలుగుటకున్ను కారణమగుచున్నది.

అడవి ప్రదేశములలో వ్యవసాయముగల రహితులు అడవిపందులు తమపం టలను పెళ్లగించివేయుట, వేళ్లదుప్పులు మొదలగునవి ఫలోన్ముఖమయిన పయిర్లను మేసిపోవుట మొదలగు నష్టములకు వోర్చి కాలం గడుపుచున్న సంగతికిన్ని దీనికి తోడుగ క్రూరమృగముంచేత ప్రాణభయముకూడ కలిగియున్న సంగతిన్ని అధికార్లు యెఱిగివుండిన్ని వాండ్రయొక్క జీవనోపాధిన్ని ప్రాణములనున్ను సంరక్షణ చేసు కొనుటకు తుపాకు బల్లెములు మొదలగునవి వుంచుకొనుటకు వారలు శెలవుకోరిన ప్పుడు చాలాభాగము ఆట్టిశెలవు యిచ్చుట నిరాకరించడము చూడగ పులులు మొద లగు క్రూర జంతువులను సంహరించుటకు సామీప్యముండుండెడు కొందరు జమీం దార్లు మొదలగువారు తమతమ శిబ్బందితోనున్ను షికారిగాళ్లతోనున్ను వెళ్లి అడ వులలో పర్వులు తోలికచిన్ని మాటులు వొగ్గిన్ని బోనులు పెట్టిన్ని జంతు సంహా రము చేయుచుండగ క్రూరజంతువులవలన విశేషబాధ వుండదని కాబోలును. అయి నను జంతువులను హ్రాస్వపరచుట యెంత దుర్లభమయినపని అయియున్నదో అసంగ తిన్ని అడవి సామీప్య గ్రామాదులలో నుండెడు వారు తరచుగ అడవిలోకి పశు వులను మేపుకొనుటకున్ను కట్టెలు కొట్టుకొనుటకున్ను వెళ్లుట సంభవముగుతూవుం

టుంది గనుక యేరోజుకుబడితే ఆరోజుకు అడవికి వెళ్లినవారలు తిరిగి యింటికి వచ్చువరకు వాండ్లను వారివారలు గతప్రాణులుగ యెంచుకొనుచు తిరిగి యిల్లు చేరినప్పుడు పునర్జన్ములుగ యెంచి సంతోషించుచున్నారనె సంగతిన్ని, అడవికి వెళ్లినప్పుడయిన అగ్ని ఆయుధములు దగ్గర లేనియెడల యెప్పుడయిన జంతువులవలన ఆపత్తువచ్చినప్పుడు కుపీలు అయినంతవరకు తప్పించుకొనుటకు సావుకాశము వుండదనెడు సంగతిన్ని సర్వత్ర తెలిసిన వ్యవహారమైనప్పటికి ప్రాణసంరక్షణముకు కావలసిన ఆయుధమూలనైన వుంచుకొనుటకు శెలవుయివ్వబడనియెడల చాలా విచారగ్రస్తమైన సంగతిగనుచున్నది. యిది యిట్లుండగ సదరు అడవికొండల ప్రాంతిములలో నుండెడు స్త్రీపురుషాదులు తాము కాయకష్టపడి సంపాదించుకున్నదిన్ని యేమయిన పూర్వార్జితమువుంటె దానినిన్ని చోరులకు ఝుడిసి తమ యిళ్లలో మరుగుప్రదేశములయందు పాతిపెట్టుకొని కాపాడుకొనుచునుండగ దారిదోపుడు దొంగవచ్చి తలుపులు పెట్టెలు బద్దలుగొట్టిన్ని మగవాండ్రను హింసించిన్ని స్త్రీలను చరబట్టిన్ని యిళ్లనంటిని అల్లకల్లోలము జరిగించుచున్నప్పటికి యింటివాండ్రు నిరాయుధులవుటచేత యేమియుచేయనేరక నిర్జీవులవలెనుండి ప్రాణములైన దక్కుతవోలేవో అని సందుచూచుకొని పారిపోయి ప్రాణములను కాపాడుకొనుచున్నారనెడు సంగతిని శెషన్ కోర్టులకువచ్చెడు దారిదోపుడు దావాలవలన చాలామందికిన్ని అధికార్లుకున్ను తెలుస్తూనెవున్నది అట్టి దురవస్థకుపాలుబడెడు వాండ్రకైన అగ్ని ఆయుధములను వుంచుకొనుటకు శెలవుయివ్వబడనియెడల చాలా ఘోరముగ వుంచున్నది.

లెక్కలో కనుపరచవలసిన తూనికెలను కొలతపాత్రలను ప్రతికాలము కిందను అగుపరచవలెనైనది. రాళ్లగనులను త్రవ్వకొనుటకు హక్కు త్రవ్వబడిన రాళ్లు వగైరాలు ఘన అడుగు వకటింటికి యింతచొప్పున అని యిజారాయిచ్చినప్పుడు అట్టి రాళ్లు వగైరాలు ఒకఘన అడుగుయొత్తు 150 పౌనుకు సరాసరిన సమానమని వుజ్జాయింపుగ తీసుకోవలసినది.

బంక మన్నులు అయిదువిధములని చెప్పవచ్చును. అగ్ని వేడిమికి తాళునటువంటి బంకమన్ను, ఇటుకరాళ్లు చేయు బంకమన్ను, కుండలు చట్టిలుచేయు బంకమన్ను, అన్నివర్ణములుగల బంకమన్ను, పింగాణులు మొదలగునవిచేయు బంకమన్ను, మట్టిరాయి చవిటిమట్టియును.

ఒకభావి సర్కారు భావిగా లేక దశబంధ భావిగా వున్నట్టు తెలియనిలేక రుజువుకాని అన్ని సంగతులలోను అది స్వంత భావిగా ఎంచ బడవలసినదేగాక

దానిలోనుంచి నీరుపెట్టుకున్నందుకు నీటి తీరువ కట్టకూడదు. సర్కారు బంజరు భూమిలో అట్టిభావులువున్న సంగతులలో తన భూమికి నీరుపెట్టుకొనుటకు ఆభావి నీటిని వుపయోగపరిచే మనిషియొక్క పట్టాలో ఆ భావివున్న పొలనుగాని పొలము యొక్క భాగమునుగాని చేర్చి అందుకుగాను అతనికి శిస్తు కట్టవలసినది.

Translation.

In carrying out the settlement with reference to the foregoing principles, the Settlement department divides the soils into certain classes with reference to their mechanical composition, and sub-divides them into sorts or grades with reference to their chemical and physical properties and other circumstances affecting their fertility, and attaches a separate grain value to each grade after numerous examinations of the actual out-turn of the staple products in each class and sort of soil. The grain value is then converted into money at the commutation price based generally on the average of the 20 non-famine years immediately preceding the date of settlement for the whole district, with some abatement for traders' profits and for the distance the grain has usually to be carried to the markets, and from the value of the gross produce thus determined, the cost of cultivation and a certain percentage on account of vicissitudes of season and unprofitable areas is deducted and one-half of the remainder is then taken as the assessment or the Government demand on the land. These rates are further adjusted with reference to the position of the villages in which the lands are situated and the nature of the sources of irrigation. This accounts for the several rates of assessment being imposed on lands of similar soils.

It may be needless to dilate that since the recent advent of the power loom the livelihood of those, who were for a time engaged in various handi-crafts in our country, such as twisting yarn for cotton weaving, setting the yarn warp and working the shuttle in the loom, treading the loom, &c., has gone down and inconvenienced them. In this state of affairs, in spite of the fact that, by reason of the opening in several places of rice-mills which automotically perform every work connected with rice-pounding, namely, pounding of rice without pestles, winnowing without a fan, sifting without a seive, separating bran from coarse bran and in addition checking the pre-

paration of rice cleaned and pounded by the hand, there has been no adequate work available for those who had been eking out their livelihood by rice-pounding owing to the diminution of the larger part of handiwork in the pounding of rice and it has become difficult for such to carry on their living; (note-the repetition of the idea is in keeping with the telugu version), if on the whole, contributes to those requiring pounded rice to secure the supply with more expedition and facility than before, to avert the loss by grits. &c., inevitable when rice is pounded by manual labour, to speedily obtain any quantity required for transporting to other places affected with famine, to ensure profits in the wages (for pounding), and no ordinary gain to the mill-owners.

The authorities are not unaware of the fact that the ryots, who carry on husbandry in the fastnesses, endure their harvests being dibbled by wild hogs and the maturing ears of corn browsed by thousands of spotted deer, coupled with the peril of life from wild beasts; and the refusal, in the majority of cases, of permission to possess guns and spears in view to push on their livelihood and save their lives seems to have been probably on the ground that much trouble would not ensue from the wild beasts as some of the neighbouring Zemindars, &c., had, with their own servants and huntsmen, gone to the forest and been destroying the wild animals by hunting after them, lying for them in ambush and setting traps for them. Though it is well-known that it would be extremely difficult to cause the number of wild beasts dwindle, that those who ordinarily have to resort to the forest from the villages bordering thereon for grazing cows and felling wood are given up for lost by their relations behind until they return home when they are considered to be reborn and congratulated, that there will be no scope for them to effect an escape feasibly whenever molested by wild animals in the forest unless fire-arms are at hand, it would be a very anxious matter if the possession of arms at least for saving of life is not permitted. In this state of affairs, it is also manifest to very many and the authorities from the cases of highway robberies committed to the Courts of Sessions for trial that when the males and females living on the frontier of the said forests and hills secure the earnings of their toil together with anything acquired by them previously by burying the same in private places in their houses for fear of

robbers, and that when the highway robbers break doors and boxes, torture the 'males, illegally confine the females and even place the houses on fire and create utter confusion, the inmates, being unarmed, know not what to do, appear as if lifeless and await the first opportunity to run away and save their lives. It will be extremely cruel if licenses to possess fire arms are not granted at least to those who submit themselves to such misfortune.

The weights and measures to be referred to in the accounts have been shewn under each column. When the right to quarry stones, &c., at so much (seigniorage) per cubic foot is leased, such stones, &c., should be approximately estimated at an average weight of 150 lbs. as equivalent to a cubic foot.

Clay may be stated to be of five classes—fire-clay, brickclay potter's clay, kaolin clay, porcelain-clay and fuller's earth.

In all cases in which a well is not known or proved to be a Government or dasabhandam well, it must not only be considered as a private well, but water-rate should not also be imposed for baling water therefrom for irrigation. Wherever such wells exist on assessed waste land, the land or its sub-division in which the well is situated should be assessed and included in the puttah of the ryot who takes the water therfrom.

1905.

(1) ఖాసారాముడు అనేవాడు కొన్ని నగలు దొంగిలించినాడని నా డిపి జను ఇలాకా తిరువూరి గ్రామమునసబువాణ్ని నా యొద్దకు ఈ నెల 12 వ తారీఖున పంపించుచు ఆయన వ్రాసిన రిపోర్టును విచారింపగా ఈ నెల 10 వ తారీఖున అస్తమానము వేళ యిక్కడి మాలపల్లెకు సమీపమున సదరహీ రాముడొక యుప్పరదానిని పట్టుకొని కొట్టి దాని తాలూకు పదియేనురూపాయీల విలువగల నగలు దోచుకొని పారిపోతూనుండగా ఆ యుప్పరది మాలపల్లెకు వెళ్లి ఆ సంగతి మాలవాళ్లతో చెప్పినందున వాండ్లలో కొందర్ను అప్పుడే దాని పెనిమిటిన్ని మరిదిన్ని అక్కడనున్నారు, గనుక వార్లు వానిని తరిమి పట్టుకొని చూడగా సదరహీ నగలు వాని వద్ద కనబడినవనిన్ని అందువల్ల తత్క్షణమే సాక్షులను పిలువనంపించి వాఙ్మూలములు పుచ్చుకొని నంతటా ఆ కయిదియందు నేరము బాగా రుజావులోకి వచ్చినదనిన్ని

తాను ఆ లాగున జరిగించినది నేరమే అని వాడున్ను ఎకరారు పడి అప్పట్లో తాగి మత్తుగా ఉంటినని బహానాగా చెప్పినాడనిన్ని వ్రాసియున్నందున పిర్యాదీ వగయిరాలనున్ను అందుల రికార్డునున్ను మేజస్ట్రేటువారి సముఖమునకు పంపించుకొనుచున్నాను.

(2) కలిగిరి తాలూకా గుండమడకల అనే గ్రామములో పాయకారీ రయితు అయిన యేకాంబరం అనే వాడు 11 సంవత్సరములనుంచి నాలుగో తరం నె 18, రు. నక్రవాగు అనే చేనుమెట్ట 5 గొర్లున్ను సదరు నెంబరులోనే మాగాణి 1½ గొర్రున్ను జుమలా 6½ గొర్ల భూమి సాగుబడి చేసుకొని అందుల శిస్తు బాకీలేకుండా చెల్లిస్తూ వస్తూవుండగా అతని తమ్ముడు రామచంద్రుడనే వాడున్ను అతనున్ను కలతపడి సదరుభూములు తమకు చెరిసగముగా పంచి పెట్ట వలసినదని నా తావున అర్జీ యిచ్చుకొంటే యిదివరలో మామూలుగా సదరు యేకాంబ్రం అనే అతని పేరటనే పట్టా పుట్టుతూ వున్నదనిన్ని యిప్పుడు ఈ ఉభయుల పేళ్ల దిట్టములో నమూదుచెయ్యడమునకున్ను రెండు పట్టాలు పుట్టించడమునకున్ను వల్లపడదనిన్ని అయితే యిందునగురించి ఫయిసలా కాలమందు తమతో మనవి చేసుకోవలసినదనిన్ని చెప్పి సముదాయించి పంపించిన తరువాత సదరు రామచంద్రుడనే వాడు కరణాలను అనుసరించి వాండ్లకు యేమో సహాయము చేసినందున వాండ్లు యితనికి విహితులై పయిన చెప్పిన 18 నంబరు చేనుకు నాలుగోతరం యేర్పాటు అయియుండగా ఆ చేనికి నెం. 25 వేసి మరియొక నెంబరు 32లో రెండోతరం కింద నమూదయి యుండేచేను యీ పయిన చెప్పిన నెం. 18, నక్రవాగు అని తమలెక్కలలో వ్రాసిపెట్టుకొని ఆ ప్రకారం తాలూకా మజుందారుని తావునవుండే లెక్కలలోనున్ను వ్రాయించినందున సదరు కరణాలు వ్రాయించిన ప్రకారం సాగుబడి లెక్క తయారు అయి హుజూరికి రవానా అయియున్నది. ఈ ఛఫాయింపు సంగతి నియామకంలేని కరణము నరసన్న అనే వానిగుండా తెలిసినందున నేను విచారించి నంతలో వాస్తవము గానే ఉన్నందున ఈ ప్రకారం నెంబరు తబ్దీలు చేసిన కరణాలను పిలిపించి అడిగితే తాము ప్రస్తుతం వ్రాయించిన దేసరి అరిన్ని బహుదినముల నుంచి పొరబాటున నెంబరు తప్పుగా వ్రాయబడి యున్నదనిన్ని ఈ సంవత్సరం తాము తప్పు కనుక్కొని లెక్కలలో సరిగా వ్రాసియుంచినామనిన్ని చెప్పుతున్నారు. గనుక ఈప్రకారం తరంతబ్దీలు అయియున్న భూమిని నేనే ఖాసాగా పోయి కరారు వాకాగా కొలిపించ వలసినదో లేక తాము స్వయముగానే వచ్చి

తనిఖీ చేయించెదరో ఈ విషయములో యే ప్రకారము జరిపించ వలసినందుకున్ను ఉత్తరవు దయచేయించవలెనని కోరుచున్నాను.

(3) సాధ్యమయిన చోటుల నెల్ల రసవాద శాస్త్రానుసారముగ సోకుడు నివారణ చేయవలెను. సోకుడు నివారణ చేయు కార్యము లన్నిటిలో సదరు కార్యము చక్కగా నెరవేర్చినపుడు గదిలోనున్న సోకుడు పదార్థములు వెంటనే నశించునట్లు చేసి దానిలో తిరుగ వసించుటకు ఉపద్రవకరము కానిదిగా చేయగలిగిన కార్యము అదొక్కటి. అయినను ఆ కార్యమును తరిబీయతయిన వారిచేత చేయించుట ముఖ్యము. అట్టివారిని నియోగించుటకు వీలులేనియెడ, బహుశః పూర్తికాకుండ నిష్ఫలముగా చేసెడి సోకుడు నివారణకార్యమును అవలంబించుటకంటె రానురాను ఎండి శుభ్రమయి పోవునట్టుచేయుట మేలు. ప్రస్తుతమున తెలిసియున్న దాని ప్రకారము పర్క్లోరైడ్ ఆఫ్ మర్క్యూరీ అనునదే మిక్కిలి ప్రయోజనకారియయి, సోకుడు నివారణ చేయునట్టి రసవాద పదార్థమయి యున్నది. సోకుడు నివారించుటకయిన పదార్థములను ఎట్టి సాల్యూషన్లుగా ఉపయోగించవలెనో అట్టి సాల్యూషన్లుగా దానితో కలిపిన నీళ్లతోచేరి అవియుండునట్లు చేయుటకయి కాన్సెన్ ట్రేటెడ్ సాల్యూషనును కొల్చుటకు ఉపయోగించు పాత్రల ఘన పరిమాణమయినది ఉపయోగమునకై ఆ సాల్యూషనును ఏ (బకెట్లు) కొయ్యతొట్లలో వేసి నీళ్లతో కలుపుదురో ఆ తొట్ల పరిమాణములో సరియయి యేర్పడియుండవలెను. ఇది గాక ఉపయోగించెడి బకెట్లు సాల్యూషను ఎంతద్రవముగా యేర్పడవలెనో అంతమాత్రము దానిని సిద్ధింపజేయుటకయి కాన్సెంట్రేటడ్ సాల్యూషనుకు ఎంత మాత్రము నీళ్లు కలుపవలెనో అంతమాత్రము నీళ్లుమట్టుకె పట్టునట్టి పయిసదరు బకెట్లు వుండవలెను. ఆవిరిమూలముగా వ్యాధిపురుగులను నశింపజేయుటకయిన యంత్రములు నేర్పరులై నమ్మతగ్గపనివాండ్లకు అప్పగించిననేతప్ప అవి అనుభవములో నిష్ప్రయోజనములయినవని గ్రహింపబడును. కాబట్టి సర్వసామాన్యముగా వినియోగించుటకు అవి తగివుండవు. ఇండియా దేశమునకు వెలుపటనుండు రేవులకుపోదలచియుండు స్వదేశపు నావికులయొక్కయు స్వదేశపు ఓడప్రయాణికులయొక్కయు సామానులకు సోకుడు నివారణ చేయుటకయి రేవులలో మాత్రము అవి ఉపయోగించునట్లు యేర్పరుపబడినవి. ప్లేగు సంబంధమయిన విషాంకురములు చేరుటకు మూడవతరగతి బండ్లకంటే ఎక్కువగా అనుకూలించి యుండునట్టి మొదటి రెండవ తరగతుల బండ్లవిషయములో వ్యాధికి అంటుసోకియున్నయెడల మెత్తలను కాల్చివేయుటయు కొయ్యకట్టడమున

కుపయిన ఉదహరింపబడిన విధముగా సోకుడు గొట్టుటయు లోపలిభాగమునకు మరల రంగు పూయుటయు అగత్యమయియుండును. ప్లేగుసోకినట్లు అనుమానింపదగిన మనుష్యులచే ఏ కంపార్టుమెంటు అయినను ఉపయోగింపబడినయెడల దానిని పైసెక్షనులో చెప్పినట్లు చేయవలెను.

(4) మదరాసు కోస్తాలోనున్న జమీందారీలలో ననేకములు అప్పులలో మునిగియు సొత్తులు దారబోసికొనియు అనేకభాగములుగ విభజింపబడియు నానా విధములుగనున్నవి. కొందరు జమీందారులు దుర్మార్గులను సమీపమున జేర్చుకొని వృథాకర్చులుచేసి లక్షలకొలది యప్పులుచేసి సంస్థానముతోగూడ తాముమునిగి చెడిపోవుచున్నారు. జమీనులు చెడుటకు మరొక కారణమేమనగా వారసు లధికులయి విభజింపబడుటయే. "ఏనాటి అగ్రహారము...నానాటికి తీసిపెట్టు నాగంభట్టు." అన్నరీతిగా పరంపరలగా వారసులధికులగుచుందురేని ఎంతగొప్పరాజ్యమయినను రెండుమూడుతరములకే పేరు లేకపోవుననుటకు సందియములేదు, గనుక మనుధర్మశాస్త్ర రీత్యా రాజ్యము మొదటివానికేగాని యితరులకు మృష్టాన్నమే యనునటుల అవిభాజ్యముగ నుండవలెననియు అందుకొక చట్టము చేయవలెననియు గవర్నమెంటువారు చాలాకాలాముగ ఆలోచించి ఒక ఆక్టును జారీచేయించిరి... విభాగము చేయునట్లు కోరుటకుగల హక్కుకు అత్యంత సన్నిహితసంబంధము కలదయియున్నందున రెండవహక్కుతో చేరకయే మొదటిహక్కు ప్రత్యేకముగ నుండదనియును; జేష్ఠత్వ విధిప్రకారము ఒక్కవారసునకే చెందునట్టి ఒక అవిభాజ్యపు యెస్టేటు విషయములో దానిని తత్కాలమం దనుభవించువాడు సదరు సొత్తునకు సర్వాధికారియయి అతడు దానిని తన యిష్టానుసారముగ వినియోగింపవచ్చునని సాధారణముగ ఊహింపబడుచున్నదనియు; అయినను వినిమయానర్హతను గూర్చి యాచారమున్నట్టుగాని సదరు సొత్తుగలిగిన హక్కుయొక్క స్వభావమయినది సదరు అనుభవదారుని వినిమయ విషయక స్వేచ్ఛాధికారమునకు ఆసన్నమయినదిగా వున్నదనిగాని ఋజువుచేసినంతట ఆ యూహ తొలగింప జేయవచ్చుననియు, అట్టి ఆచారమున్నట్లు ఋజువు చేయుభారము అది యున్నదని చెప్పువానియందుండుననియు దానిని ఋజువుచేయుటకు ఒక హిందూ అవిభక్తకుటుంబముయొక్క నిర్వాహకునికిగల యధికారములకు మించినట్టి వినిమయము ఎన్నడును చేయబడలేదని అతడు చూపవలసినది మాత్రమేగాక సదరు ఆచారము ఉండియుండినయెడల ఖామందు ఆయాధికారమును బహుశః చెలాయించి

యుండగల సందర్భములతోఁగూడ అతడు వినిమయముచేయక మానుకొన్నాడనియు; ప్రివికౌన్సిల్ వారు ఫలితార్థముగా నిర్ధారణచేసిరి. ఈతీర్పునే మదరాసు హైకోర్టు వారు కంగుంది కేసులోను పిఠాపురము కేసులోను అవలంబించిరి. వానిలో అవిభాజ్యతను గురించిన ప్రత్యేకమయిన ఆచారమేదియు రుజువుచేయ బడనందున అనుభవదార్లు తమ యిష్టప్రకారము వినిమయము చేయుటకు వారికి హక్కుగలదని నిర్ణయింపబడినది. ఏకేసులోనైను అవిభాజ్యతను గురించిన యాచారము నెలకొని యున్నదని స్థాపించుటకు గాను పయని తెలిపినట్టి స్వభావముగల నికరమయిన సాక్ష్యము కావలయునని కోరుటవలన కలుగజేసెడి గొప్పకష్టములను యోచించి నంతట, వానివలన కలుగగూడిన ఫలములు దీర్ఘములయి నాశహేతువులగునట్టి వ్యాజ్యములు కలుగుటయు, ఈప్రెసిడెన్సిలోనుండు ప్రాచీనపు ఎస్టేటుః క్రమక్రమముగా ఛిన్నాభిన్నము గలుగుటయు స్వదేశ జమీందారులు హీనదశకువచ్చి నశించిపోవుటయుగా నేర్పడును.

English Translation.

(1) The village munsiff of Tiruvoor, within the limits of my division, for-warded one Ramudu to me on the 12th instant as having committed theft (or robbery) of some jewels and reported that about dusk (evening) on the 10th instant the said Ramudu had committed violence to a woman of the tank-digger caste near the Pariah hamlet and robbed her of jewels valued at Rs. 15 and that when he was taking to his heels, by reason of her having informed the pariah residents there of the occurrence, some of them in company with her husband and brother-in-law who happened to be there, chased the robber and arrested him and discovered the robbed property with him, that he (the village munsiff) had immediately sent for the witnesses whose statements, when recorded clearly brought home the guilt to the accused who also confessed having committed it, adding as a pretext that he had then been under the influence of liquor. I am forwarding the complainant and others with the connected record to the magistrate.

(2) One Ekambaram, a temporary tenant of Gundamadakala village, Kaligiri Taluq, had been for the past eleven years cultivating field No. 18, 4th taram dry, named Narravagu, measuring 20

acres and 6 acres wet of the same number, in all 26 acres and remitting the assessment thereon without any arrear. Younger brother Ramachendra disputed with him in respect of the division of the said lands into equal shares and petitioned to me. I satisfied them stating that the puttah (for the said lands) had been heretofore standing in the name of the afore-said Ekambaram, that it would not be possible to enter both their names in the settlement account and have two puttahs issued and that, however, they must represent the matter to you at the time of the (annual) settlement or jamabandi. Subsequently, the said Ramachendra courted the favor of the kurnams and requited them; they advocated his cause and numbered in their accounts as 25 the field already shown as 18 and classed under taram 4, making a corresponding alteration in field No. 32, classified under taram 2 to which No. 18 was given and the name Narravagu added, and similar alteration were carried on in the accounts with the revenue accountant of the district. The cultivation account has been prepared in pursuance to the above alterations and submitted to the Collectorate. I had been informed of the fraudulent alteration by kurnam Narasanna, who is not in service, and on enquiry ascertained it to be true. When I questioned the kurnams who have made the alteration in the numbers, they informed me that by oversight the numbers have been entered wrongly from a long time, and that the mistake was discovered in the current year and rectified. I therefore request orders if I am to go personally and take the exact measurementsof the land the taram of which has been altered in the above manner, or if you would personally check the matter.

(3) Chemical disinfection ought to be resorted to wherever possible. Of all measures of disinfection, it is the only one which, when effectively carried out, immediately destroys the infective material persent in a room and renders the room at once practically safe for re-occupation. It is, however, essential that it should be carried out by a training agency. Where such an agency cannot be employed, it is better to rely on gradual decay rather than on a process of disinfection which is likely to be incomplete and ineffective. According to present knowledge, Perchloride of mercury is the most effective chemical disinfectant. With a view to securing that

the dilutions prescribed should be the solutions in which the disinfectant shall actually be employed, the capacity of the vessels used for measuring out the concentrated solution shall be accurately adjusted to that of the wooden buckets in which that solution is diluted for use. Further, the buckets employed should be of such capacity as to hold just the quantity of water sufficient to dilute the measure of concentrated solution to the desired effect. Steam sterilisers, unless their working is committed to skilled and trustworthy operators, are found in practice to be quite ineffective, and are therefore not suitable for general application. Their use is limited to ports for the disinfection of the effects of native crews and native ship-passengers bound for ports out of India. In the case of a first or second class carriage, which affords greater facilities than a third-class compartment for the harbouring of plague germs, it will be necessary, if the carriage is contaminated, to burn the cushions and to disinfect the wood-work in the manner indicated above, and repaint the interior. In case any compartment has been occupied by any person suspected to be suffering from plague, it will be dealt with as stated in the above section.

(4) Several of the zemidaries within the territory of the Presidency of Madras have plunged themselves in debts, lost their property, and had it promicuously parcelled out. A few of them have drowned themselves as well as their estates by associating themselves with wicked men, incurring vain expenses and debts to the extent of some lakhs. Another reason for the estates becoming ruined is the increase in the number of the heirs and the (consequent) subdivision (of the estate). As the proverb "whatever might be the date when the agraharam was granted... ..pine away day by day, Nagambotlu" (said of a hypocritical brahmin who was neglected when his tricks became known) runs when the heirs increase in succession, an estate, however large it may be, will no doubt lose its name in two or three generations. Similar, therefore, to the provision in the code of Manu, that the kingdom is only for the first-born and the delicate morsel for the others, the Government had under consideration for a long time that a principality ought to be impartible and brought an Act into force. The Privy Council in effect declared that the power of the court to enforce partition is

connected with the right to demand partition, that the former right did not exist independently of the latter; that in the case of an impartible estate descending to a single heir by the law of primogeniture, the natural presumption was that the holder for the time being was absolute owner of the property and could dispose of it as he pleased; but that this presumption might be rebutted by proving a custom of inalienabiilty or that the tenure of the property was inconsistent with the free power of alienation by the holder; that the onus of proving such custom rested on the person averring it; and that to prove it he must shew not only that there never had been any alienation beyond the powers of the manager of a joint Hindu family, but also that the owner had refrained from alienating in circumstances where the right would probably have been exercised but for the existence of the custom. This decision was followed by the Madras High Court in the Kangundi and Pithapuram cases in which no special custom of inalienability having been proved, the right of the holders to alienate the estate at will was upheld. Having regard to the great difficulties which these judgments create by requiring positive evidence of the nature above indicated in order to establish in any particular case the existence of the custom of inalienability, the probable results will be protracted and lead to ruinous litigation, and in time the dismemberment of the ancient estates of this Presidency and the degradation and decay of the native landed aristocracy.

1908.

(1) ఒక భూస్వామిక్రింద నీటి పారుదలగల భూమిని కలిగి యున్నట్టియు ఒక నీటి పారుదలవొర్కు క్రింద ఆయుకట్టుయొక్క పన్నులో పాతిక వాసికంటె తక్కువ కాకుండ చెల్లించుచున్నట్టియు యే రయితుగాని రయితులుగాని, తాను లేక తాము కలిగియున్న భూమి వేవిమూలముగా పారుదల కలిగియున్నదో ఆ నీటి పారుద వొర్కు, మరమ్మతు కావలసిన స్థితిలో నున్నదనియు, తాను లేక తాము దరఖాస్తు చేసికొన్నమీదట ఆగత్యమయిన మరమ్మతులు చేయించుటకు భూస్వామి నిరాకరించినాడనియు లేక అశ్రద్ధచేసినాడనియు, అందువలన తాను లేక తాము పారుదలవలన పెరిగెడి పయిరు పెట్టుటకు అసమర్థులయి యున్నామనియు చెప్పుచు, సదరు వొర్కుకు మరమ్మతు చేయించుటకుగాను హుకుమును జారీచేయించునట్లు

ప్రార్థించుచు, డిస్ట్రిక్టు కలెక్టరుకు దరఖాస్తు పెట్టుకొన వచ్చును. అంతట డిస్ట్రిక్టు కలెక్టరు స్వంతముగానయినను, డెప్యుటీ తహసీల్దారు హోదాకు తక్కువకానట్టి తనకు తాబేదారయినను యొక ఆఫీసరునకు సదరు విచారణపని నియోగించి అతని ద్వారా అయినను, ఆదరఖాస్తు నకలును ఒక నోటీసును భూస్వామికి అందింప జేసి, సదరు దరఖాస్తులో కోరబడినట్టి హుకుము ఎందుకు జారీ కాగూడదో, దానికి హేతువును, నోటీసులో చెప్పబడిన తేదిని తెలుపుమన వలయును. ఆనోటీసులో నిర్ణయించిన తేదినిగాని లేక విచారణ యే దినము వరకును ఆపబడునో ఆవేరె తేదినిగాని, దరఖాస్తుదారుని లేక దరఖాస్తుదార్లను భూస్వామిని, ఆ నీటి పారుదల వొర్కు ద్వారా పారుదలయగునట్టి భూమిలోనుండెడి యే రయితులయిన హాజరయి యున్నయెడల వారిని, సదరు డిస్ట్రిక్టు కలెక్టరు లేక పైనిచెప్పబడిన ఆఫీసరువిచారణచేయవలయును. ఆవొర్కువల్ల నీరు పారునట్టి భూమి విషయములో భూస్వామికి చెల్లింపనగుచున్న ఆ భూమికి అట్లు నీరుపారుదల కాకుండునెడల ఎంతగానుండునో అంతకంటె అధికముగా ఉన్నదనియును, దానిని ఆధారముగాగల భూములయొక్క నీటిపారుదలను అది ప్రస్తుతః అభ్యంతర పరుచునంతటి బేమరామతుస్థితిలో ఉన్నదనియు, బేమరామ్మతు స్థితియయినది రయితుల దుష్కృత్యములవలనగాని రయితులు తాము బద్ధులయియుండునట్టి చిల్లర మరమ్మతులు చేయక పోవుటవలన గాని కలిగినది కాదనియు, డిస్ట్రిక్టు కలెక్టరు తృప్తి పడినయెడల, అతడు దరఖాస్తులో వివరింపబడినట్టి లేక విచారణకాలమందు చూపబడినట్టి పనులలో ఏవి ఆనీటి పారుదల వొర్కును తగినస్థితిలోకి తెచ్చుటకు అగత్యమయినవియు, వాటికి పట్టగల మతింపు తగులుబడి యిట్టిదనియు, తెలుపుచు, మరియు నిర్ణయింపబడిన కాలములోగా ఆవొర్కులను నెరవేర్చవలయునని భూస్వామిని కోరుచు, ఒక హుకుము జారీచేయవలయును. మరియు భూస్వామి ఆవొర్కులను నెరవేర్చుటకు నిరాకరించినయెడలగాని, లేక నిర్ణయింపబడిన కాలములో నయినను డిస్ట్రిక్టుకలెక్టరు ఉత్తరువిచ్చునట్టి హెచ్చుకాలములో నయినను వాటిని నెరవేర్చుటకు అశ్రద్ధ చేసినయెడలగాని, కలెక్టరుకు దరఖాస్తు చేసికొన్నమీదట దరఖాస్తుదారుని ఒక్కనిమామాత్రమయినను వానితోగూడ చేయుటకు ఇష్టపడు వేరెయే రయితులతోగూడ నయినను, సదరు వొర్కులలోదేని నయినగాని అన్నిటినిగాని కలెక్టరు నిర్ణయించునట్టి న్యాయమయిన కాలములోగా నెరవేర్చుటకు అధికారమియ్యవచ్చును. ఆనీటి పారుదల వొర్కును కాపాడవలసిన పూచీయయినది, శాశ్వతపుఫయిసలాయతీకి పూర్వము ఇయ్యబడి బ్రిటిష్ గవర్న

టు వారిచే ఖాయబరచబడినట్టియు జోడిమాత్రము కట్టబడి యుండనట్టియు బంధము ఇనామును కలిగియుండు ఇనాముదారునియందు ఉంచబడియున్నదని లేక వేరొకవిధముగా తనయందు లేకుండ ట్రాన్స్ఫరు చేయబడినదనిగాని స్వామి స్థాపించు పక్షమున, లేక సదరు వొర్కును మరమ్మతు చేయుటచేత భూస్వామికిని రయితులకును లాభకరమని డిస్ట్రిక్టు కలెక్టరు తృప్తిజెందిన నేతప్ప, సదరు డిస్ట్రిక్టుకలెక్టరు ఈ సెక్షనునుబట్టి హుకుముజారీచేయగూడదు భూస్వామికి నోటీసు ఇచ్చి సదరు మరమ్మతుకు అయినటు చెప్పబడిన కర్చును బరీక్షించుటకును దానిని ...ించి ఆతనికి ఆక్షేపమేమయిన నున్నయెడల అది చేయుటకును ఆతనికి అవకాశ మిచ్చిన మీదట, దానికి తగిలెడి కర్చులు సదరు వొర్కు మూలమున నీరుపారుటకు హక్కుగలిగియున్నట్లు రిజిస్టరయియుండు భూమివిస్తీర్ణము ఎంతగవర్నమెంటుదయి యున్నదో సదరు వొర్కు మూలమున వేరేచార్జి లేకుండ నీళ్లు పారించుకొనుటకు భూస్వామి హక్కు కలిగియుండు భూమియొక్క విస్తీర్ణము ఎంత భూస్వామిదయి యున్నదో ఆదామాషా ప్రకారము గవర్నమెంటువారును భూస్వామియును. ...మకోవలయును

(౨) ఇండియాదేశమందు మహామారి వ్యాధివలన శ్రమపడు జనులు, ...నివలన కలుగుచున్న భయంకరమయిన నాశమును యెంత విషాదకరమైన ...ర్పుతోడను ధైర్యముతోడను సహించుచుండు విషయము నామనస్సునకు ...త్యంత దుఃఖమును వ్యాకులమును కలుగజేయుచున్నది ఈ భయంకరమయిన ఉపద్రవమును తొలగించుటకు మనము చేసిన అతి విశేష ప్రయత్నమును అత్య...ముగా మాత్రమే సఫలమాయినందుకు నేను మిక్కిలి చింతిల్లుచున్నాను. ...న ప్రయత్నములు సఫలములు కాక పోవుటకు అనేక ప్రతిబంధకములు ...వు. వాటిలో ప్రాయికముగా నన్నిటికంటెను గొప్పది ఏదనగా ప్రజలలో తెగలవారికి ఆ వ్యాధి మిక్కిలిగా సోకుచున్నదో ఆ తెగలవారు ఆరోగ్యము ...యమయి అవలంబించుటకు వారిని ప్రోత్సాహపరచి మనము యత్నించిన యే ...పాటులను వారు తెలిసికొనజాలక అనేక సందర్భములలో వాటివిషయమయి ...ప్రత్యక్షముగా ఆగ్రహపడుచుండిరి. ఇండియా దేశమునం దెల్లెడలను వైద్య... ...సుద్యోగస్థులును, కార్యనిర్వాహకులగు నుద్యోగస్థులు, దయార్ద్రహృదయుల ...సర్కారుద్యోగస్థులు కానివారును మిక్కిలి సాహసముతో స్వార్థపరిత్యాగముచు ...చినను, వారిలో పెక్కండ్రు ఆరోగ్యవిషయమై పోరాడుటల్లో తమప్రాణములు

కోలుపోయినను, చేకూడినఫలమేమో, ఇంతశ్రమపడి ఇంతద్రవ్యమును వెచ్చించి న్యాయముగా మనము నిరీక్షించినదానికంటె నెంతో తక్కువగా నేర్పడినదిగదా. ప్లేగ్ కమిషనరువారి విచారణలో ప్రథమదశ ఇప్పుడు ముగింపునకువచ్చి కొన్నిస్పష్టమయిన అభిప్రాయములు తెలిపినవి. వాటివలన, ఆవ్యాధిని ఎట్లు సార్థకముగా అణగగొట్టనగునో ఆవిషయము అది మొట్టమొదట ప్రారంభించినపుడున్న దానికంటె సులభతరముగా కాకున్న దేమో. అయినను, తుదకు ఫలము పొందగలమనెడి కోరికతో మనము ఇకముందు ఇట్టిమార్గముల నవలంబింప వలయునని యయినను అవి తెలుపుచున్నవి. మరియు ఇంతకు పూర్వము జరుపబడుచుండిన అత్యంతవ్యయముకలిగి ఉపద్రవకరములయిన అనేక కార్యములను నిర్భయముగా వదలివేయవచ్చునని కూడనిరూపించుచున్నవి. ఇప్పుడు చేయవలసినపనులనుగురించి ఇండియా గవర్న్మెంటువారు మీసర్కారుకు ఉత్తరము వ్రాయుచున్నారుగనుక వాటివిషయమయి ఈఉత్తరమునందు చర్చింపనే నుద్దేశింపలేదు. ముఖ్యముగా ఏలయనగా, కార్యనిర్వాహకమునకయిన శాస్త్రచోదితమగు సామాన్యవిధానము రాష్ట్రమునకును జనులకును వారి విశేషస్థితిగతులకు తగినట్లు మార్చుకోవలసి యుండును. అయినను, మనపూర్వానుభవమువలన మనకొక్క ముఖ్యమయిన గుణపాఠము తెలిపినది. దానిని మనమెప్పుడును మరవకూడదు. మనముచేసెడి యెట్టి ఏర్పాటుగాని, అది ఏ జనుల క్షేమమునకయి ఉద్దేశింపబడునో ఆజనుల ప్రత్యక్షసాహాయ్యమును మనము పొందిననేగాని అదిసార్థకమగుటకు ఏమాత్రము సూచకముండదు. ప్లేగువిషయమయి పోరాడుటలో ముఖ్యముగా అవలంబింపదగు సిద్ధాంతమేమనగా, జనులుచాలమట్టుకు తాముకడతేరు మార్గమును తామే చూచుకొనవలయును. ఏదేని కార్యము చేయనిశ్చయింపబడు నెడల దానిని శాంతముతోను ఆదరముతోను జనుల అభిప్రాయములను వాడుకలకును అత్యంతము అనుకూలముగాను జరుపవలయును. ఇండియాదేశస్థులు ఆరోగ్యవిధులను ఎంతమాత్రము తిరస్కరించువారుకారు. వారిలో పలుతెగలవారికి తమతమవిధులే మంచివై యున్నవి. అట్లుండగా మననవీనములయిన ఆరోగ్యవిషయకాభిప్రాయములను అంగీకరింపవలయునని నిష్కారణముగా మనము నిర్బంధించుచున్నట్లు కనుపించినచో, అది మన ముద్దేశించియుండు కార్యమునకు భంగముగానే యేర్పడును. ఈవిషయము అత్యంత కష్టమయినది. శాస్త్రోక్తనిర్బంధములను నిరాటంకముగా ప్రయోగించుటకు ఉపయుక్తములయినకార్యములే పలుమారు అభ్యంతరము కలుగజేయును. కాని తమకు తెలియజేయబడిన సలహాలను తాము అక్కర

తోను ఆదరముతోను ఆలోచింతురని నమ్ముచున్నాను. మరియు నిజాద్యమువలన కలిగెడి నాశమును ప్రజల సాయముతోనె పూర్తిగా నణగద్రొక్కు విషయములలో నిప్పుడు కొంత మేలయినపద్ధతి యేర్పడునని నేను కోరుచున్నాను

(3) ఏ సొత్తయినను, అది స్థిరాస్తికి చేరినదిగా నుండినను, 1882-వ సంవత్సరపు అక్టుయొక్క 23 శెక్షనునుబట్టి ఒక డిక్రీని అమలు నెరవేర్చుటకయి చరాస్థిగా నెంచవలసియున్నట్టి విషయములో, ప్రెసిడెన్సీస్మాల్ కాజ్ కోర్టువారు, జప్తు చేసెడి యొక ఋణప్రదాతకును తీర్పుఋణస్తునితాలూకు తాకట్టుదారునికిని గల వ్యవహారవిషయమయి, అమలు నెరవేర్చుటకయిన చర్యలలో హక్కు విషయముయిన అంశములను గురించి వ్యవహరింపకూడదు, లేక అట్టి సొత్తుకుగల యేలాటి బాధ్యతనయినను సంబంధమునయినను నిర్ణయింపకూడదు. ఈ తీర్పువలన స్మాల్ కాజ్ కోర్టువారివల్లనె పరిష్కరించివేయుదగినట్టి అనేకమయిన దావాలు హైకోర్టులో తేవలసిన నిర్బంధము ఏర్పడినట్లును అందువలనకలిగెడు కర్చువలనను ఆలస్యమువలనను ఆలస్యమువలనను కక్షిదారులకు బాధగానుండుటయేగాక జామీను విషయమునసదరు సొత్తుయొక్క కిమ్మతుతగ్గిపోవునట్లును తెలిసినది కాబట్టి అట్టి దావాలను పరిష్కరించుటకు స్మాల్ కాజ్ కోర్టులకు అధికారమియ్యబడినది. వివాదవిషయమయియున్న సొత్తుయొక్క కిమ్మతు 1.000 రూపాయలకు మించియుండి స్మాల్ కాజ్ కోర్టులో దాఖలుచేయబడెడావాను హైకోర్టుకుమార్చునట్లు ఉత్తరవు పొందుటకయి ప్రతివాదులకుగల హక్కును వారు చెలాయించుటలో తగినంత అటంకి మేదియూ లేకుండుట మరొకలోపముగా నున్నది గాన అన్నిసంగతులలోను జామీను ఇయ్యవలసినదని కోరునట్లు ఇప్పుడు ఉద్దేశించడమయినది.

Trnaslation.

(1) Any royt or ryots holding irrigated land undera landholder and paying not less than one-fourth of the rent of the ayakat under an irrigation work or holding not less than one-fourth of the extent of the ayakat may apply to the District Collector stating that the irrigation work whereby the land held by the applicant or applicants is served is out of repair and that the landholder upon his or their application has refused or neglected to execute necessary repairs and that he or they are unable in consequence to raise an irrigated crop, and praying for the issue of an order for the repair of the said

work. The District Collector shall then by himself or by an officer subordinate to him, not below the rank of a Deputy Tahsildar to whom he deputes the inquiry, cause to be served on the landholder a copy of the application and a notice to show cause, on a date to be stated in the notice, why the order prayed for should not issue. On the day fixed in the notice, on any other date to which the inquiry may be adjourned, the District Collector or officer as aforesaid shall hear the applicant or applicants, the landholder and any ryots of land irrigated by the work who may attend, and may take any evidence that he may think fit. If the District Collector is satisfied that the rent payable to the landholder in respect of the land irrigated by the work is higher than it would be if the land were not so irrigated and that the irrigation work in such a state of disrepair is not due to the wrongful acts of the ryots or to omission to make such minor repairs as the ryots are bound to carry out, he may pass an order stating which of the works mentioned in the application or shown at the enquiry are necessary for the restoration of the irrigation work to efficiency, and the estimated cost of the same, and requiring the landholder to execute the said works within a specified time. The District Collector may also in the order declare that, if the landholder refuses, or within the time specified or such further time as the District Collector may allow, fails to execute the works, the applicant alone or with any other ryots willing to join with him,may be authorized on application made to the Collector, to execute any or all of the said works within a rasonable time to be fixed by the Collector. The District Collector shall not pass an order under this section if the landholder establishes that the obligation to maintain the irrigation work is imposed upon an inamdar holding a dasabandam inam granted prior to the permanent settlement and confirmed but not enfranchised by the British Government or has been otherwise transferred from such landholder, or unless he is satisfied that it is to the advantage of both the landholder and the ryots that the work should be repaired. After notice to the landholder giving him an opportunity to examine the stated cost of the repair and urge his objection therto, the charges incurred shall be divided between the Government and the landholder in proportion to the extent of land belonging to Government which is registered as entitled to irrigation from the

work and the extent of land belonging to the landholder for which he is entitled free of separate charge to irrigation from the work.

(2) My mind is pained and afflicted to find that the people of India distressed by plague are enduring the terrible loss caused by it with much concern and patience and courage. I regret that the extraordinary measures we took to avert the terrible affliction have only met with very little success. There are several impediments to the non-effectiveness of our endeavours. Ordinarily the most important of them is that the members of the caste of the people among whom the wide spread epidemic breaks out are distinctly opposed in many cases where they are not induced and do not appreciate the sanitary measures proposed to be adopted. Though the medical officers, the administrative officers and the sympathetic nonofficials in all parts of India have very unscrupulously exhibited great self-sacrifice, many of them have lost their lives in struggling against the epidemic and the advantage derived was only much less than what we reasonably expected for the amount of trouble and heavy expense incurred. The first stage in the Plague Commissioner's enquiry has closed and certain distinct conclusions have been arrived at. From these, (it appears that) the matter of effectively keeping down the epidemic is not probably as easy as at its outbreak. However, they at least point out the methods to be adopted in the future with a view to secure subsequent benefit. They further prove that the various expensive and troublesome measures hitherto adopted may be fearlessly abandoned. As the Government of India are addressing your Government as to the measures to de adopted at present, I do not at all propose to discuss them herein, specially because the ordinary scientific rule any more than the administration would be liable to be modified and adopted to the paculiar circumstances of the country and its people. However experience, has taught us another good lesson which should never be forgotten. It is not likely that no system intended for the public weal would be effectively carried out in the absence of the distinct co-operation of the people. The important principle to be adopted in resisting the plague is to leave the people to themselves in securing the remedial measures. Any proposed measure of operation should be patiently and earnestly carried out so as to closely accord with the sentiments

and habits of the people. The Indians are not such as to shun the sanitary rules. Various castes among them have their own salutary rules. While so, if it should appear that our new sanitary ideas are unreasonably pressed for their acceptance, it will defeat our aim. This is an extremely difficult matter. The practical measures which unresistingly serve for legal checks may frequently result in impediments. However, I believe you would kindly give earnest and careful consideration to the points I have refered to I hope that a still more beneficial method of supressing the epidemic. may be determined on with the co-operation of the people.

(3) A Presidency Small Cause Court cannot, as between an attaching creditor and the mortgagee of the judgment debtor, deal in execution proceedings with questions of title to, or determine any right to, or interest in, property which attached to immoveable property under Sec. 28 of the Presidency Small Cause Courts Act, 1882, is to be deemed to be moveable property for the purpose of execution of a decree. It has been represented that the result of this decision is to compel many cases to be brought in the High Court which might well be disposed of by the Small Cause Court, and that the resultant expense and delay are both a hardship to litigants and depreciate the value as security of property in question. Small Cause Courts are therefore empowered to dispose of such cases. As the absence of any sufficient check on the exercise by defendants of their rights to obtain an order for transfer to the High Court of a suit instituted in a Small Cause Court in which the value of the subject-matter exceeds Rs. 1000 is another defect, it is now proposed to require security to be given in all cases.

1910.

1. యీ సంవత్సరములో యీ తాలూకా పయిర్లు ఏగయిరాలు యేలావున్నదని తెలియపరచవలసినదిగా తమరు గడచిన నెలలో సాదరు చేయించిన హుకుంకు యిదివరకు జవాబు వచ్చియుండలేదనే మొదలయిన సంగతులతో తమరు యీ నెల 6 తారీఖున దస్తు చేయించిన వుత్తర్వు ననుసరించి విశదపర్చు కు.కు. దేమంటే: —

యీ సంవత్సరములో సకాలవరుషములు లేనందున కొన్ని మెట్ట గ్రామాదులలో పంటలేతఅయినది. కొన్నిచోట్ల భూమి దున్నడమునకు ప్రయత్నంచేసినప్పటికి భూమి బిగుసుకుని వున్నందున నాగలికర్ర భూమిలో బాగుగ దిగక నాగలిసాలు పడుటయే కష్టమైనది నువ్వు, బొబ్బర, మినుము, ఆముదాలు వీటకు తెగులు తగిలినది. వెర్రితిలలు వేసి చాలాభాగము చెడిపోయినది. పునాస బాగుగ నేయున్నది. మామూలు పల్లం నబాబతుపల్లం భూములసాగువిషయములో కాల్వలనీరు సకాలములోవచ్చినందున అనుమళ్లు వేసుకొనుటచే ఆకు అక్కరకువచ్చి నాటువెయ్యబడ్డది. యిద పైర్లు సుమారుగానున్నవి. జమీందారీ వూళ్లలో కొన్నిటిలో అగ్రహారికులకున్ను జమీదారుకున్ను పుట్లు కట్టుబడి విషయమైన తకరారు ఫయిసలు కానందున వాళ్లభూములకు నీటి దరఖాస్తులు చేయక సాగుబడి చెయ్యలేదు. గత ఫసలీలో సాగుఅయిన కొన్ని భూములు యీసంవత్సరం కోనేటిముంపులో నున్నందున సాగు కాలేదు చిన్నవాడ గ్రామంలోవుండే అనాదబంజరు భూములకు యీ సంవత్సరము కొందరు పాయకారీ రహితులు దరఖాస్తులు చేసుకుని వున్నందును మంజూరునిమిత్తము యేలినవారికి విశదపరుచుకుని వుంటె వుత్తరువు వచ్చియుండనందున సాగు కాలేదు. పోరంబోకులలోనుండే తాళ్లమోతరఫానుగురించి యీసంవత్సరం కలాలీలు కట్టుకట్టి దరఖాస్తులు చేసియుండలేదు కసబు కాలంకూడా మించి పోయినది. నీలిఆకు బాగువున్నది, యీసంవత్సరము ధరకలిగియున్నందున మొదటికోతలోనె ఆసామీలకు చాలా లాభం వచ్చినది నీలితోట్లకు యేంతమాత్రము విరామము లేకుండా పని జరుగుతున్నది. రెండవ కోతకు సిద్ధముగా నున్నది. యీ ఆసామీలవలన సిస్తు వసూలు కావడమునకు యేమిన్ని అభ్యంతరము వుండదు మెరకవూళ్ల ఆసామీలకు డిమేండ్లు చేసి జప్తులు చేస్తేనెగాని దస్తు వసూలు అయ్యే టట్టు కనుపించదు అయినను సుస్తిసేయక బేబాకీగా వసూలుచేస్తూ వున్నాను. గనుక చిత్తానకు విశదనిమిత్తము మనవి వ్రాసుకున్నాను.

2 వాదుల తండ్రిన్ని వాదులున్ను నెల్లూరులో చేయుచూ వచ్చిన వస్త్రాలు వగయిరా వ్యాపారమును యీ ప్రతివాది వస్త్రాలు, నూలు వగయిరా కొనుగోలు చేసి పంపించ్చేలాగున వాదులతండ్రివల్లనున్ను వాదులవల్లనున్ను యీ ప్రతివాదిని కమీషన్ యేజంటుపనికి యేర్పాటుచేయబడిన 1886 వ సం॥ లగాయతు 1900 వ సం॥ అక్టోబరు నెల 5 వ తేది వరకు వాదుల తండ్రియొక్క వాదుల యొక్క మధ్యనున్ను ప్రతివాది మధ్యనున్ను వస్త్రములు వగయిరాలు పంపించడము మొదలైన పనులు జరిగినవి.

యీ ప్రతివాది చెయ్యబడిన కమీషన్ పనికి ప్రతివాదికి కొంతకాలము రు 100 కి 0-8-0 చొప్పునను్ను కొంతకాలము రు 1-12-0 చొప్పునను్ను వాదులవల్లనున్ను వాదుల తండ్రివల్లనున్ను కమీషన్ యివ్వబడుతూ వచ్చినది

కమీషన్ పనికి యేర్పాటు చేయబడిన యీ ప్రతివాది యీ క్రింద వివరించిన ప్రకారము పనులు చెయ్యవలసినవాడు అయివున్నాడు

వాదుల తండ్రికిగాను యీవల వాదులకుగాను ప్రతివాది వస్త్రముల వగయిరాలు కొనుగోలు చెయ్యవలసినది అసలు కొనుగోలు ధరలకున్ను అసలు దార్లు యేర్పాటుచేసుకొన్న వాయిదాలకున్ను ప్రతివాది వాదులు తండ్రికిన్ని వాదులకున్ను వస్త్రములు వగయిరాలను పంపించుచుండవలసినది యీ విధముగా యేర్పాట్లు చెయ్యబడి యున్నవి

పయి యేర్పాట్లు ప్రకారము యీ ప్రతివాది తండ్రికిన్ని వాదులకున్ను వస్త్రములు వగైరాలను అసలు కొనుగోలు చేసిన ధరలకు పంపించకుండా, తాను కొనుగోలు చాయబడిన అసలు ధరలమీదకొంత జాస్తి మొత్తమును వేసుకొనిన్ని అసలు కొనుగోలుకు 70 రోజులు వాయిదా నిర్ణయించుకొనివుండి 45 రోజులు 60 రోజులుగా వాయిదాకాలము తగ్గించిన్ని వాదులకున్ను వాదుల తండ్రికిన్ని వస్త్రములు వగయిరాలను పంపించి వాదులున్ను వాదులు తండ్రినిన్ని మోసంచేసి యీ ప్రతివాది చాలావరకు అక్రమమయిన ఆదాయమును పొంది యున్నాడు.

పయి మోసమును వాదులకు తెలియక పూర్వమే యీ వాదుల గుమాస్తావల్ల యీ ప్రతివాది 19 7వ సంవత్సరములో రు ౹ల 0-15-7డులు వాదులవల్ల తనకు రావలసివుండినట్టు వక లెక్కను యేర్పాటు చేసుకొని పోయి వున్నాడు.

యీ ప్రతివాది మరివక గునుపాటి బాల వెంకటసుబ్బయ్య శెట్టి తరపున కమీషన్ యేజెంటుగా నుండి వస్త్రములను పంపుతూ వచ్చినాడు. ఆ తాలూకు సదరు వెంకటసుబ్బయ్య శెట్టివల్ల తనకు కొంత మొత్తము రావలశియున్నదని మద్రాసు సివిల్ సిటీకోర్టులో సదరు వెంకటసుబ్బయ్య శెట్టిమీద ప్రతివాది దావా తెచ్చినాడు ఆ దావా విచారణకాలమములో యేర్పాటుకు విరోధముగా పయిన వివరించుకొన్న ప్రకారం జాస్తి ధరలు వేసుకొనిన్ని తక్కువవాయిదాలు

తెలిపిన్ని సరుకులు పంపించి మోసముచేసి ప్రతివాది అక్రమమయిన ఆదాయమును పొందినట్లు యేర్పడినది. సదరు దావా తీరుమానమువల్ల యీవాదులు తండ్రియొక్క వాదులయొక్క లెక్కలలోనున్నూ సదరు ప్రకారము ప్రతివాది మోసంచేసి అక్రమమయిన ఆదాయమును ప్రతివాది పొందియుండినాడని యీ వాదులకు తెలియవచ్చినది.

యీ ప్రతివాది వాదుల తండ్రియొక్క వాదులయొక్క లెక్కలలో మోసం చేసి అక్రమమయిన ఆదాయమును పొందినాడని యీవాదులున్నూ నమ్మి ప్రతివాది కమీషన్ యేజంటుగా యేర్పడిన 1886 వ సం॥ లగాయతు 1908 వ సం॥ అక్టోబరు నెల 5 వ తేది వరకు పంపించియుండే వస్త్రములు వగయిరాలయొక్క కొనుగోలును గురించి లెక్కలను వాదులకు కనుపర్చవలసినదిగానున్ను క్రమమయిన లెక్కలను చూచుకొని లెక్కలు తీరుమానించవలసినదిగానున్నూ యీ ప్రతివాదిని తగాదాలు చేసినందుకు లెక్కలను చూపించకనున్నూ లెక్కలను చూచుకొని తీరుమానించుకొనకనున్నూ ప్రతివాది కాలం జరుపుతూ వచ్చినాడు. అందుపయిన ప్రదివాదికి లాయర్ నోటీసు పంపించినందుకు తీసికొనక ప్రతివాది వాపసుచేసినాడు.

యీ ప్రతివాది కమీషన్ యేజంటుగా యేర్పడినది లగాయతు 1908వ సం॥ అక్టోబరు నెల 5వ తేదివరకు వుభయవాదులకు మధ్య జరగబడిన పనులను గురించి అసలు కొనుగోలు వగయిరాలు తెలియగల లెక్కలను యీ ప్రతివాది చూపించి తీరుమానంచేసి యుండలేదు. గనుక సదరు లెక్కలను వాదులకు చూపించుటకున్నూ లెక్క చెప్పి లెక్కలను తీరుమానించుటకున్నూ యీ ప్రతివాది బద్ధుడు అయియున్నాడు.

సదరు ప్రకారం లెక్కలను చూచి తీరుమానించుకొనుటకు యీ వాదులు హక్కు కలిగిన్ని వున్నారు.

సదరు ప్రకారం లెక్కలను చూచి లెక్కలను తీరుమానించినయెడల 1907వ సంవత్సరములో వాదుల గుమాస్తావల్ల యీ ప్రతివాది వ్రాయించిన లెక్కవల్ల ప్రతివాదికి రావలసినట్లు చెప్పే మొత్తమున్నూ దరిమిలా యీ ప్రతివాది పంపించిన వస్త్రములు వగరాలయొక్క చెల్లుపోను క్రయం మొత్తమున్నూ చెల్లుపోను ఖా

వాదులకె రు 525-0-0 లకు పయిగా యీ ప్రతివాది అచ్చుకో వలసినవాడు అయి వున్నాడు. యీ వాదులు యీ ప్రతివాదికి యేమిన్ని యివ్వవలసివుండదు.

యీ వాదులయొక్క తండ్రి యీ వాదులతో అవిభక్తుడుగా నుండి చని పోయినాడు గనుక ఆయన చేయుచూవచ్చిన వ్యాపారమునే యీవల యీవాదులు జరిగించుచున్నారు గనుకనున్నూ వాదుల తండ్రిచేయు వ్యాపారము ఆయనయొక్క ఆయన కొమాళ్లుఅయిన యీవాదులయొక్క అవిభక్తకుటుంబముకు సమ్మంధించినది అయివున్నది గనుకనున్నూ యీ వాదులకు యేలాంటి వార్సు సర్టిఫికెట్టు అగత్యములేకనే దావా తెచ్చుటకు వాదులు హక్కు గలిగివున్నారు.

యీ ప్రతివాదికిన్ని వాదుల తండ్రికిన్ని వాదులకున్నూ పయిన వివరించిన ప్రకారం కమిషన్ పని యేజంటుయొక్క కంట్రాక్టు యీ నెల్లూరులో జరిగినది గనుక యీ కోర్టులో యీ దావా తెచ్చుకోవచ్చు నయినది.

యీ దావాకు వ్యాజ్యకారణం ప్రతివాది చేసిన మోసము తెలిసిన కాలమున్నూ లెక్కలను చూచి తీరుమానించవలసినదిగా ప్రతివాదిని తగాదాలు జరిగించిన కాలమున్నూ అయిన 1907-1908 సంవత్సరములలోనున్నూ, 1909 వ సంవత్సరములోనున్నూ యీ నెల్లూరులో కలిగినది.

యీ దావాకు కోర్టుఫీజు కొరకున్నూ జూరిస్డిక్షను కొరకున్నూ రు525-0-0 లుదావా మొత్తముగా నిర్ణయించబడినది.

Translation.

I. In obedience to your orders dated the 5th instant observing among other things that no reply has been received as yet to the order issued by you last month directing me to report on the state of the crops, &c. of this year, I beg to represent as follows:

Owing to the failure of the timely rains, the crops are young in the villages in drier parts; in spite of endeavours to plough the land in some places the soil was hardened and the ploughshare could not sufficiently sink into the ground and furrows could not be made out. The Gingelly or seasamum, black species of pulse, castor oil seed crops have become blighted. The wild melon has

for the most part been damaged. The first crop is thriving. In the matter of the cultivation of the immemorial wet lands and those brought under wet, as water was available in time in the irrigation channels, seedbeds were prepared, the seedlings have matured and been transplanted. The crops on land sown broadcast are fair. The dispute between the beneficiaries and the Zamindar in respect of the rent fluctuating with the produce remained unsettled; the former have not applied for water and cultivated those lands in some of the Zemin villages. Some lands cultivated in the last fasli have been submerged in the waterspread of the Colair· and have been left waste in the current fasli. The applications for the immemorial waste lands in Chinnivada made this year by some temporary tenants were submitted for approval to the higher authorities; as orders have not been received thereon, those lands were not cultivated. The abkari contractors have entered into a combination among them in the matter of the tree-tax on palmyras, and have not applied therefor. The toddy drawing season has also expired. The indigo plant is flourishing. As there is a good market for it this year, the ryot has derived a good profit in the first cutting alone. The indigo vats are being worked incessantly. The second cutting is awaited. There will be no difficulty in realising the kist from these ryots. There is no prospect of the collections being made from the ryots of the highland villages unless demand notices are issued and distraints made. However, I am making the collections without (leaving) balances and without slackness. I have therefore brought (these facts) to your notice.

2. This defendant had been nominated by the plaintiffs and their father as a commission agent for purchasing cloths and twist which the plaintiffs were trading in at Nellore since 1886 until 5th October 1908 and the business was accordingly carried on as between the plaintiffs and their father and the defendant.

In respect of the commission business done by this defendant, he was being paid commission for sometime at 8 annas per cent and for sometime at 12 annas per cent by the plaintiffs and their father.

This defendant was bound to perform the acts detailed below in his capacity as a commission agent.

The defendant had to purchase cloths, &c., on behalf of the plaintiffs and their father. The defendant should forward to the plaintiffs and their father the cloths &c. at the original rates of purchase and at the stated periods fixed by the capitalists. These were the conditions fixed.

This defendant, without forwarding to the plaintiffs and their father the cloths, &c. valued at the cost prices, has charged an extra amount thereon; and had reduced the originally fixed periods of payments from 7o days to 45 and 60 days and by forwarding the consignments in this manner had defrauded the plaintiff's father and the plaintiffs and derived wrongful gain.

Before the plaintiffs had become aware of the fraud, the defendant has caused the plaintifls' gumastah in 1907 to make out an account for Rs. 2310-15-7 as owing by the plaintiffs.

This defendant had also worked as a commission agent on behalf of another Gumpati Bala Venkatasubbayya Chetti and been forwarding cloths. He filed a civil suit against the said Venkatasubbayya Chetti in the Madras City Civil court in respect of a certain sum alleged to have been due to him. At the trial of the said suit it came to light that the defendant had, contrary to the agreement, enhanced the prices, fixed shorter periods of payment therefor, committed fraud and derived wrongful gain. It further appeared from the judgment in the said suit that the defendant had, as stated above, falsified the accounts of the plaintiffs' father and the plaintiffs' and had derived wrongful gain.

This defendant having, with intent to defraud, falsified the accounts of the plaintiffs father and plaintiffs from the time since he has been nominated and relied upon as a commission agent, i. e., from 1886 to 5th October 1908, he was communicated with in view to look into the account of the purchase of cloths &c, made by him and to have the same settled after going through the correct accounts, but the defendant has been evading in both these respects. Thereupon a notice was issued to the defendant by the vakil (on our behalf) which was returned unserved. Since he has been working as the commission agent until 5th October 1908, the defendant

had not produced and settled the account of the transactions between the parties as regards the purchases, &c. This defendant is therefore bound to render accounts to the plaintiffs and have them settled.

In case the accounts are looked into and settled, the defendant will be owing the plaintiffs Rs. 525-0-0 after duly debiting the amount the defendant had caused the plaintiffs' gumastah to enter in the account in 1907 as owing to him and the value of the cloths, &c., subsequently consigned by the defendant. The plaintiffs will not be to any extent owing the defendant. The plaintiffs' father had at his demise been undivided with the plaintiffs and the plaintiffs had thereafter only continued the business their father had been engaged in. The business of the father therefore pertains to the undivided family of the father and of his sons, the plaintiffs. The plaintiffs are therefore entitled to file the suit in the absence of the letters of administration.

The agreement, whereby the defendant had acted as a commission agent to the plaintiffs' father and the plaintiffs as above stated, was effected at Nellore within the jurisdiction of this court.

The cause of action for the suit arose in 1907-1908 when the fraud perpetrated by the defendant was discovered and when the defendant was insisted upon to look into and settle the accounts, and in 1909 at Nellore.

The value of the subject-matter of the suit for the purpose of court-fees and for the purpose of jurisdiction has been fixed at Rs. 525.

1912.

(a) పై చెప్పిన వ్యాజ్యములో వాదులును, ఏకటవ ప్రతివాదియును ఒప్పుకొనిన రాజీనమా షరత్తులేవనిన:—

1. దేవస్థానముయొక్క విచారణ ఐదు ట్రస్టీలలో యమరియుండవలయును.

2. మదరాసు దేవస్థాన కమిట్టీవారి కార్యదర్శికి యిందులోని డిక్రీయొక్క నకలును సార్వుచేసిన తేదిమొదలు ఒకనెలలోపల పైజెప్పిన కమిట్టీవారివల్ల ధర్మ

కర్త సహా ఐదుట్రస్టీలు నియమింప బడవలసినది : మఱియు వారు 5 సంవత్సరములకాలమువరకు ఉద్యోగములో యుండవలసినది; అయితే ఎల్లప్పుడును ఉద్యోగము నుండి తొలగువారు మఱల నియమింపబడుట కర్హులుగా యుండవలయును.

3. సదరు కమిట్టీవారివల్ల ధర్మకర్త సహా ఐదు ట్రస్టీలు నియమింపబడువరకు గుడి సొత్తులు యాజత్తును సకటస ప్రతివాది సదరు ట్రస్టీలలో యొకరుగా నియమింపబడుటకు అర్హుడుగా యుండవలయును.

4. ధర్మకర్త సహా ట్రస్టీలయొక్క సదరు ఉద్యోగములో యికమీదకలుగు కాళీలు కాళీయని సదరు కమిట్టివారికి తెలియపరచిన యొక మాసములోగా భర్తి చేయబడవలయును.

5. ధర్మకర్త సహా ట్రస్టీల యుద్యోగములో కాళీయొకటి యేర్పడిన యొక వారములోపల మిగిలియుండు ట్రస్టీలు అటువంటి కాళీ సమాచారమును మదరాసు దేవస్థాన కమిట్టివారి కార్యదర్శికి తెలియపర్చవలయును.

6. ఎల్లప్పుడును ధర్మకర్త చెన్నపట్టణం జార్జిటవున్ పెద్దనాయునిపేటలో వసించు శివమతపు వెలమవారి పూనమల్లితెగలో జేరినవారై యుండవలయును; ఇతర ట్రస్టీలును ఎల్లప్పుడును సదరు స్థలములో వసించు శివమతపు వెలమవారిలో జేరినవారుగా యుండవలయును.

7. దేవస్థానముయొక్క సమస్త చరస్థిర సొత్తులు అప్పటప్పటి ట్రస్టీలలో యమరియుండవలయును. దేవస్థానములో అర్చనము ఆశీర్వాదమును అప్పటప్పటి ధర్మకర్తపేరట జరిపించుచుండ వలయును.

8. ధర్మకర్త సహా ట్రస్టీలు దేవస్థానపు వరుమాన శెలవులకు క్రమమైన లెఖ్ఖ లుంచవలయును, వాటిని మదరాసు దేవస్థానపు కమిట్టివారికి సంవత్సరమున కొకతూరి పంపవలయును; మఱియు వాటివిషయమై వారి యభిప్రాయముల పొందిన పిదప, వాటిని యట్టి యభిప్రాయములతో అప్పుడప్పుడు ఫారములో ప్రచురింపవలయును.

9 దేవస్థానమునకు సమ్మంధపడిన యాస్తు దస్తావేజీలను అప్పటప్పటి ధర్మకర్తయొక్కయు మఱియు, నితర ట్రస్టీలలో యొకరియొక్కయు పేర్ల యందు

తీసుకొనవలయును; దేవస్థాన తరఫున పంపబడు యాదాస్తు బిల్లులు అప్పటప్పటి ధర్మకర్తయు మరియు నితర ట్రస్టీలలో యొకరును చేవ్రాలు చేయవలయును. ఈ విషయములలో ధర్మకర్తతో చేరవలసిన ట్రస్టీలను ధర్మకర్తయు ట్రస్టీలును సభ గూడి సంవత్సరమునకొకతూరి నియమింపవలయును.

10. దేవస్థానపు లెఖలను అంగీకరించుటకును దేవస్థానమునకు సమ్మధించిన ఇతర యాదాస్తు కార్యములను పరిష్కరించుటకును ధర్మకర్త సహా ట్రస్టీలు అగ మకత్తుము నెలకొకతూరి దేవస్థాన ఆఫీసులో సభగూడవలయును; మరియు సదరు లెఖలలో చేవ్రాలు చేయావలయును.

11. ఉత్సవములను జరుపుటకు లైసెన్సును అప్పటప్పటి ధర్మకర్తపేర పొందవలయును.

12. పనులు జరుపుటకు ఉపనిధు తేర్పఱచుటకును, తమకు యుక్తమని దోచు విధముగాను కాలములోను వాటిని మార్చుటకైనను లేక దిద్దుటకైనను ధర్మకర్త సహా ట్రస్టీల కధికారము ముండవలయును.

(b) గోదావరి డిస్ట్రిక్టు పెద్దాపురం తాలూకాలో చేరిన తోటపల్లి యస్టేటు యిలాకా రవుతలపూడి గ్రామస్థులు ఈక్రింద వ్రాల్లు నిశానీలు చేసిన వారు వ్రాసుకొన్న మహాజరు అర్జీ విన్నపములు:—

మజ్కూరులో ప్రజల వుపయోగము నిమిత్తము రెండు మంచినీళ్ల నూతులు వున్నవిగాని వాట్లల్లలో వేసవి కాలములో బొత్తుగా వుదకం లేక చాలా శ్రమ పడుతూ వున్నాము. సస్యములకు వుపయోగమయ్యే పంటచెర్వులుగాని సర్వకాలము నీరు వుండతగినటువంటిన్ని పశువులకు వుపయోగమయి నటువంటిన్ని చెర్వులు ఏమిన్ని లేవు అందువల్ల పశువులకుకూడా వేసవికాలంలో నీళ్లులేక మిక్కిలి శ్రమగా వుంటూవున్నది.

గ్రామమునకు దక్షిణముగా నుండే మంచినీల్లు నూతికి ప్రక్కనున్న యేటికాల్వకు దక్షిణముగా నున్న యిందుతో జతపరచిన ప్లానులో కనపరచిన సె 857 రు యం 3-79 ట్లు భూమి శెటిలిమెంటుకు పూర్వం చెర్వుగా వుండి దర్మిలాను శిక స్తుపడినందున రుద్రభూమిగా గవర్నమెంటు లెఖలలో వ్రాయబడినది, సదరు

భూమిలో దక్షిణపు వైపు సుమారు య. 1-79 ట్లు భూమిమాత్రం రుద్రభూమిగా వుపయోగపడుతూవున్నది మా గ్రామ కరణము చేసిన మహజరువల్ల ఇది నిజమైనట్లు ఏలినవారికి విశదముగా గలదు. గవర్నమెంటు లెఖ్ఖలలో భూమి అంతా రుద్రభూమిఅని నమోదుకావడం శుద్ధ పొరపాటు; అందువల్లనే మాకు యీవరకు ఇంత వుపద్రవమునకు కారణమయినది. యేలినవారు మా గ్రామము ఒకసారి విజయముచేసి చూస్తే య. 1-79 ట్లుగాక తతిమ్మాభూమి యావత్తు యెప్పుడు వూటనీరు ప్రవహించి విశేషబీకాడుగా వుంటూవున్నట్లు విశదపడగలదు. ఈభూమి సర్వకాలములయందు వూటనీరు ప్రవహించుచున్నందున వూట బాడు అని వాడుకలో వున్నట్టుకూడా విశదంకాగలదు ఈ గ్రామములోని 14 మీసముల పశువులు యీ మార్గంగాను ప్లానులో కనపరచిన యే-బీ-సీ-డీ గుర్తులుగల పుంతల గుండాను పొలములలోకి వెళ్లుతవి. ఈమార్కు పుంత యితరగ్రామములనుంచి ఈ గ్రామము మీదుగా పశువులు వగయిరాలు వెళ్లేమార్గము అయివున్నది. వర్షాకాలములో వూటనీరు వరషపు నీరుకల్సి బాడిపడి పశువులు వగయిరాలు వెళ్లుటకు చాలా అసందర్భముగా వుంటూవున్నది. కాబట్టి ఈ నెంబరుతాలూకు య. 3-79 ట్లు భూమిలో స్మశానమువుండు వుపయోగముకుగాను య 1-79 ట్లు మినహాయించి తతిమ్మా భూమి ధర్మ్కులోనేరుగా వుపయోగపర్చేయడల మనుష్యులకు పశువులకు సుఖప్రదముగా వుంటుంది గనుక సదరుస్థలములో ధర్మ్కులోనేరు తప్పుకోనుటకు సెలవు దయచేయించ కోర్తాము. తమ వుత్తరవుకాగా వేగమేతాలూకా బోర్డువారి సహాయం నిమిత్తం తిరుగా తమను విన్నవించుకుంటూ వున్నాము.

(C) గడచిన జనవరి నెలలో తిరుచనాపల్లి జిల్లా సమయపరము అను నూరిలో జరిగిన జంతు ప్రదర్శనమున చుట్టుప్రక్కలయందుండు గ్రామములనుండియు మైసూరురాజ్యమందునుండియు అనేకపశువులు దీసుకరాబడినవి. వాటిలో మైసూరునందుండి దీసుక రాబడినవి మిగుల చక్కనై యుండెను. ఆ ప్రదర్శనమున కగ్రాసనాధిపతియైయుండిన డార్లింపిల్ హే అను దొరవారు పశువుల సంరక్షణను గురించి గడచిన సంవత్సరములలో జేసిన యుపన్యాసముల వెంబడించి కొన్ని విషయముల నుడివిరి. అవి యేవియనిన, "పశువుల నడుకడుకు దూడ లీనునట్లు జేయుట వాటికి మిక్కిలి చెఱుపును గలిగించును. పశువులయొక్క పాలు పొదుగుల విషయమై యధిక జాగ్రతగలిగి యుండవలయును ఈవుటకుముమవు పశువునకు పొదుగు బలిసి యందుచే యసౌఖ్యముగా యున్నదని దోచినయెడల యప్పుడే పాలును

పిండి వేయుట మంచిది. ఆ వాపును తగ్గించనియెడల పశువునకు కష్టమధికమై యీను నప్పుడది శాంతముగా యుండుట వదలి మోటుతనము గలిగియుండును. ఈనిన తోడనే పాలుపిండి యా పాలు పశువున కివ్వవలయును. అది పశువునకు బలము నిచ్చును. పిదప దూడలేచి తనకు కావలసిన పాలు త్రాగును. అటుపిమ్మట పశువునకు తవుడు ఉంచవచ్చును. అయితే దానిని యతిచల్లని నీటితో కలపకూడదు. కొన్నిదిన ములవఱకు మొదట పాలుపిండి పశువును త్రాగించుచూ వచ్చినయెడల మిగుల మంచిది. పశువుల పొదుగుల విషయమై యతి జాగ్రత యుంచవలయును. ఏలయనిన యీనిన పిదపపాలు నిలిచియుండుచే గలుగు పలువిధ కష్టములకుపాలగు పశువుల సంఖ్య యధికము. పశువుల పొదుగు దూదిలాగు మృదువైన మఱియు ద్వారములు నిండియున్న వస్తువైనందున దానిని మృదువుగా యుపయోగపఱచ వలయును. కొందఱు మోటుతనముగా పిండుటవలన యా సంచిని ఖాలిచేయుచు న్నారు. అందుచే యొకవిధమైన వపగలిగి, దాని ద్వారములంతయు ఒకవిధముగా మూతపడిపోవుచున్నవి. దీనికి చేయవలసినది యేమన్నను, పాలు చొఱుపుటకై గాలిని యెక్కించు యంత్రమును గొని, పొదుగు ఏ ప్రక్కన మూతపడియున్న దో యావైపుండు స్థనముల కాయంత్రమును తగిలించి యా మూలముగా కొంచెము గాలినియెక్కించవలయును. పిదప యాగాలి పొదుగలంతయు వ్యాపించునట్లు చేతులతో తిన్నగా తడవి యువ్వనివ్వను లోపల కొన్ని చిన్న బొబ్బలు పగులు శబ్దము చక్కగా వినును. ఇట్లు రెండు లేక మూడుతూరులు జేసినయెడల యవి యంతయు పగిలి సౌఖ్యమగును. ఈ యంత్రము స్వల్పవెలను చిక్కుట వల్ల ప్రతి గ్రామమందును ఒకటిలేక రెండుయంత్రములను కొని యుంచుట మంచిది."

Translation.

(*a*) The conditions of the deed of compromise entered into between the plaintiffs and the first defendant are:—

1. That the superintendence of the temple shall be vested in five trustees.

2. That within one month from the date of the service of the copy of the decree herein upon the Secretary to the Madras Devasthanam Committee, the five trustees including the warden (of the temple) shall be nominated, and they shall continue in office for a period of five years; but those who have vacated the office shall be liable for re-election.

3. That until such date as the five trustees including the warden are nominated, the temple properties as a whole, shall remain in the custody of the first defendant. The first defendant shall, if the committee think it desirable, be entitled to be elected as one of the five trustees.

4. That vacancies occurring in the future in the office of the trustees including the warden shall be filled within a month from the date of intimation of such vacancy to the said committee.

5. That in the case of a vacancy in the trustees including the warden, the remaining trustees shall, within a week from the date of the occurrence of such vacancy, intimate the same to the Secretary to the Madras Devasthanam Committee.

6. That the warden shall, in every case, be a resident of George Town, Madras, and a Sivavite, of the Velama caste, Poonamallee sect; the other trustees also shall, in every case, be residents of the locality and sivavites of the Velama caste.

7. That all the moveable properties of the temple shall be vested in the trustees for the time being. The adoration and benediction in the temple shall be conducted in the name of the warden for the time being.

8. That the trustees including the warden shall keep regular accounts of the receipts of the temple, and shall submit them annually to the Madras Devasthanam Committee; and after receipt of their observations thereon, shall print them in the tabular statement prepared by them for publication.

9. That all documents pertaining to the temple shall be made out in the name of the warden for the time being and in the name of one of the other trustees; all bills submitted on behalf of the temple shall be signed by the then warden and by one of the other trustees. The trustee to work with the warden shall be nominated every year at a meeting of the warden and the trustees.

10. That the trustees including the warden shall at least once in a month meet in the Devasthanam office to approve of the accounts of the temple, and to settle all the other matters connected with the temple, and sign in the said accounts.

11. That the licenses for conducting the festivals shall be obtained in the name of the warden for the time being.

12. That the trustees including the warden shall have power to conduct the affairs, frame bye-laws, and to modify or amend them in such manner or within such period as they may deem fit.

(b) The memorial of the undersigned residents of Routhampudi comprised in the Thotapalli Estate, Peddapur Taluq, Godaveri District.

Two fresh-water wells exist in our village reserved for public use, but we suffer much during the hot season for total scarcity of water therein. There are neither tanks for irrigation nor such as to contain water throughout the year nor such to serve the cattle. On that account, during the summer, the cattle also suffer seriously for want of water.

The extent of 3 acres 79 cents comprised in survey No. 857 lying to the south of the river channel adjoining the fresh-water well to the south of the village and shown in the accompanying plan had been the site of a tank prior to the settlement when, having been found ruined, it was entered in the accounts as burial ground. In the said area, only I acre 79 cents situated on the southern part of it, is being used for the said purpose. This will appear correct to the authorities by the measurement made by the village kurnam. The entry in the Government accounts that the whole extent of it is burial ground is totally incorrect. This has been the cause of so much suffering to us till now. If your honor be pleased to kindly visit our village, it will be evident that this land, with the exception of 1 acre 79 cents, is ever over-flowing with a gushing spring and vexatiously damp, and for this very reason it is also popularly known as 'spring marshy land.' Fourteen-sixteenths of the cattle of the village reach the fields by the paths marked as A, B, C and D on the plan. The route marked as E is used by those going from other villages through the village. During the monsoons, the spring water and the rain water make it miry and therefore inconvenient for cattle &c. to pass. Therefore, if after deducting 1 acre 79 cents used as burial ground from the total of 3 acres 79 cents, the remaining extent is utilised for a stone-faced tank in charity it will be con-

venient for men and cattle. We therefore pray that we may be permitted to dig a stone-faced tank in charity on the said site. No sooner orders are passed, we shall again apply to you for help from the Taluq Board.

(*c*) On the occasion of the cattle-show held in January last at Samayavaram in the Trichinopoly District, cows were brought from the neighbouring villages and from the Mysore Province. Among them, those from the Mysore Province were the best. Mr. Darlymple Hay, the President of the said show, made some suggestions following the lines of his lectures delivered in the past year in the matter of cattle preservation (breeding). They are: "causing them to calve frequently would do them much harm. Great care should be taken in the matter of the milk udders. Prior to calving if the cow's udder appear distended resulting in inconvenience (discomfort), it would be well to milk the cow immediately. If the swelling be not reduced, the labour will be intense for the cow, and when calving it will not be gentle but vicious. Soon after it calves, it should be milked and the milk given to it. It will strengthen the cow. The calf will then rise and have its feed. The cow can be fed with bran thereafter. But it should not be mixed with very cold water. It would be well for a few days to draw the milk and give it to the cow, Great care must be taken regarding the cow's udders, because large is the number of cows which, after they bear, have no milk and are on that account liable to various hardships. As the cow's udder is a substance cotton-like, soft, and full of pores, it must be delicately handled. Some, by milking it roughly, evacuate the sac. A kind of sore is thereby formed and all its pores become more or less closed. It must be remedied thus: the machine for driving in the air to increase the supply of milk must be applied to the udder on the side on which it is found closed and a little air must be driven in, The udder must then be gently stroked so that the air might pervade throughout it, and the noise of the bursting of the small pustules might be distinctly heard. If this is repeated twice or thrice, all the pustules will burst and health will be secured. As the machine can be had at a small cost, it would do well to secure one or two in every village."

LOWER GRADE. 1894.

శ్రీమతు అన్నగారయిన పాపి రెడ్డిగార్కి బాలుడు తమతమ్ముడు సుబ్బారెడ్డి దణ్ణాములు పెట్టి వ్రాసుకొన్న విన్నపాలు:—తే॥ తమరు వూరికి పోయింది మొదలు యీ సర్కి అక్కడి సమాచారులు యేమిన్ని వ్రాయించినారు కారు, ఇక్కడ దినానికి దినానికి లేని పోని కల్యాట్లు పెరిగి వస్తూ వున్నవి అవి అన్ని యీ క్రింద వివరిస్తూ వున్నాను

మనకు చంద్రపాటి శ్రోత్రియంలో వుండుకొన్న మక్తా భూములు అన్ని ప్రస్తుతం పరాయీల పాలయి పోతూవున్నవి. ఎట్లా గంటే ముందు మనకు మక్తా వహీని కవులు యిచ్చిన ఆ శ్రోత్రియం దార్లు యీ సాల్ షురువున అనగా యీ ఆసాఢ శుద్ధ 5 ల నాడు నాగుల అప్పన్నవద్ద యెచ్చు మక్తా మొకరు చేసికొని అతనికి కవులు వ్రాసియిచ్చి రిజస్తరున్ను చేయించినారు ఆ వర్తమానము నాకు తెలిసి మొన్న కొంచం వాన కురిసి పదను పడగానే ములుం తోటలో బాడవ పంపు దున్నే కోసరం ఆరకలు తోలుకొని జీతకాండ్లతో కూడా నేనున్నూ పోతిని. పోయి నంతలో నాగుల అప్పన్న మన ఆరకలు మళ్లదోలించి నేను ఇజాభాశిస్తుకింద మక్తావహీని కవులు పుచ్చుకొని వున్నాను ఈతోట సాగుబడి హక్కు నాకే గాని మీకు లేదు అన్నాడు. కానా సేపు పోరాడి నప్పటికిన్ని తోట కంత కూడా తియ్యనివ్వక పోయినాడు. అంతట నేను అతి గానితో పోరాడ లేక శ్రోత్రియం దార్లవద్దకు పోయి యేమి యిట్లు జేసినారె ఇది సరా అని యడిగిన దానికి వాళ్లు మీ అన్న అమానినవహీ నే గాని మక్తావహీని తాను సాగుబడి చేయ చాలము అని చెప్పినాడు, అందువల్ల మీ కవులు తీరక పోయినప్పటికిన్ని మేము వేరే కవులు యిచ్చుకొన్నాము. మరిన్ని అతడు మాకు యిజాభా కట్నం యిచ్చేటట్టు వప్పుకొన్నాడు. వల్లీవల్లని మీకు కవుల్లిచ్చి తెల్లవారి లేస్తే కచ్చాకూతలు కూసుకొంటూవుండేదానికంటె కావలె నన్నవాళ్లకిచ్చి యెచ్చు కట్నం పుచ్చుకోవడం సరో కాదో సీవే యోచించుకో అన్నారు

వారిమీద తోడుతోనే సమ్మేరి దావా అయినా చేసి భూములు దఖలుచేసుకొందామంటే వాళ్లయిచ్చిన ముచ్చిలికా యెక్కడ పెట్టిపోయినారో యే పెట్టలో వెదకినా నాకు చిక్కలేదు. ఇప్పుడుకొంచెము తొలకరించి దుక్కికి మంచి కోవుగా వున్నది. ఇప్పట్లో గుక్కికి షురువు చేయకపోతే పుబ్బకార్తిలో చల్లడానికి

పొలము లాయఖుపడదు. ఆజూబాజూతోట లేమి మాగాణి భూములేమిదున్నుతూ వున్నారు. మరిన్ని జరీబు భూములన్నిదున్ని పొగనారు నాటుతూ వున్నారు. ఈ సమయంలో చేతులోవున్న పొలం నాచుకొని కజ్జా కోర్లయిన పగవాండ్లు లేనిపోని ముస్తబీలున్ను యిబ్బందీలుపెట్టుతూవున్నారు అంగకు తగినట్టు యెదురు మొహరా చేసి పోరాడితేనే కాని అప్పన్న కవులుబందీ కింది భూముల్లో కొంత మట్టు కయినా మనకు దఖలు పడనేరదు అట్లా మొహరా చేసేటందుకునాకుదగిన మస్తుత్తు గాని సలహాదార్లు గాని లేక పోవడం వల్ల యెందుకున్న పాలు పోక కల్యాట్లు పడుతూ వున్నాను. ఇంక నాల్గునాళ్లలో అమల్దారుగారు తాలూకా మాజిమా యిషీకి బయల్దేరుతారని ఒక వర్తమానం తెలిసింది. వారు మనవూరికి వచ్చే లోగా మనయి మన వ్యవహారానికి కావలసినసాక్షి సరంజామలు జత పర్చుకొని వుంటే అమల్దారు గారితో రుజావున మనగోడంతా వెళ్లబోసుకొని యేదోవొక తరహాగా న్యాయం కలగ చేసుకోవచ్చును అందుకై నేను యెంతో తద్దాదు చేస్తూవున్నాను. గాని మీరు లేక యేపనికిన్ని ముందు పడలేక తనకలాడవలసి వున్నది. ఇంతకు ముందుఎప్పుడయిన యీలాటి మొకద్దమాలలో మెలిగినవాణ్ని అయి వుంటే ఇంత తనకలాటం వుండదు. ఇది గాక యెదిరి మోతుబరి ఆసామి వారికి గ్రామమునసబు సలహా దారుగా నున్నాడు. కనుక నేఅప్పన్న అరకలు మళ్ల దోలగానే నేనుపోయి ఫిర్యాదు చేసినంతలో ఆయన నాఫిర్యాదు మంజూరుచేయక నున్న అములు విచారించకమన్న ఇది యేమో బేజా తకరరుగా వున్నది. ఇట్లా కజ్జాలుపెట్టుకొని మీరు యీవూళ్లో రహితాంగం చేసినట్లే చాలు చాలు పో పో అని బెదరించి తరిమెను. అంతటితోపోక నేను అయ్యా మీరు ఖుల్లను విచారించి నన్నుయేమన్నా వింటాను ఏమీలేక యిట్లా తూలనాడేది బాగావుండదు. మీరు అధికార్లు అని చెప్పాగో వస్తే మంచి శబ్బర విచారించకపొమ్మంటారే యిదిన్యాయమా అన్నందుకు ఆయన గుడ్లు మిణకరించుకొని నన్నుచంపే హానిసలమాస్తా తలారి పిచ్చివాడిచేత మెడపట్టి దోయించినాడు కనుక ఇప్పుడు అప్పన్న అంటే ముకదు గ్రామమునసబు మీద మేస్త్రేటు దావా చేయవలసి వున్నది, కాగా యీ జాబు చూచిన తక్షణం మీరుబయల్దేరి రావలెను. మీరువస్తే వుభయులము కలిసి తగిన ఉపసుబనాయించుకొని మనకు వున్నచిక్కులన్ని చూపుకోవచ్చును. మన కవులు బందీకిలోబడిన భూములు అప్పన్న కవ్వకోవడం అతగాణికి గ్రామాధికారి మద్దత్తుచేయడం అందుకు తగినట్టు మనము వెనక తీసిబోవడమున్న

యేర్పడితె అవతల మనము వూరువిడిచి పరారి కావలసినదేకాని అంతకంటే యేమిన్ని మార్గం వుండదు.

తాజాకలం మీరువూరికి పొయ్యేటప్పుడు సర్కారుకిస్తు రెండువాయిదాలు చెల్లించవలసివున్నది అందుకు యింట్లోవుండే పయికంపోను చాలనిదానికి చావడివద్ద మన బాకీ అయివజాకింద పాపన్నపాతరవేయించి వుండే పిషాణాలుకొలిచెట్టు మాట్లాడి పుష్యాడ చెలంసెట్టివద్ద కొంతపయికం తీసి చెల్లించమని చెప్పిపోతిరి. అందుకు గ్రామమునసబువిరోధంచేత పాపన్నను పిలిపించి ఆయనధాన్యం ఆయన్నితీసుకపొమ్మని పాతరతీయను ధాన్యం బస్తా బందీచేయను తన మనుష్యులనే సహాయం యిచ్చి జోరావరిగా పాపన్నకు ధాన్యంశోధింపించి నీకు న్యాయంతీర్చేతావులో పోయిచెప్పుకో పొమ్మన్నాడు. ఇంట్లోవున్నపయికం చెల్లించినందుకు అది కంచె ప్రల్లరి కిందను సాలుగుదస్తా బకాయ బాకీకిందను చెల్లుపెట్టుకొని ఇప్పుడు హాల్ సాల్ రెండువాయిదాల బాకీపయికం చెల్లిస్తావా లేక నీ దొడ్లను యేలంవేయింతునాఅని నన్ను వుడుకాడిస్తూ వున్నాడు. రేపో మర్నాడో యిరసాలు రవానా చేయపోతారట. ఈలోగా మనము చెల్లించవలసిన బాకీ సర్కారు పయికం చెల్లించకపోతే ఆతగాడు చెప్పినంతపని చేసునని తోస్తూవున్నది. ఇక్కడ చిన్నాపెద్దా అంతా బాగావున్నారు.

ఇంతే విన్నపాలు,
బాలుడు తమ్ముడు, సుబ్బారెడ్డి.

Translation.

To the elder brother Papi Reddi. Solicitations from his younger brother Subba Reddi with prostrations (due respect).

Ever since you left the village you have not communicated the news there. Day by day unforeseen troubles are waxing. They are all detailed below.

Our lands on fixed rent in Chandrapati Shrotriam are being appropriated by others. The Shrotriemdars, who leased the lands on fixed rent, had, at the beginning of the fasli, i. e., on the fifth day of the bright lunar fortnight of Ashada (June– July), leased them to Nagula Appanna for a fixed enhanced rent and executed a registered lease-deed. Having learnt the affair, and it having rained

little the day before yesterday, I went in season taking ploughs with bullocks and servants to plough the land known as Badavapampu. When I went, Nagula Appanna drove our ploughs with bullocks out of the land saying that he had leased the land in question for enhanced rent and none but he has any right to the garden land in question. Although I strived for sufficiently long time, he went away restraining me from even opening the way of ingress into the land. Unable to contend with him, I went to the Shrotriemdars who, when questioned by me as to the propriety of their action, said "your elder brother expressed that he could not cultivate it on fixed rent but only directly (for share in the produce) and thereupon we leased it to a different person though the lease executed by you remains unexpired. Moreover, the new lessee had promised to pay an enhahced rent. You had better consider whether it is right or wrong to lease the land to those who require it for an enhanced rent in lieu of leasing it to you who are unwilling and vainly prattle now and then."

When I thought of filing a summary suit against them to take possession of the lands, the muchilika (counterpart of the lease) is not to be traced though all the boxes had been searched. Owing to the setting in of the first showers it is the season for the first ploughing. If the ploughing is not commenced now, the land will not be fit for sowing in the month of Karthi on the day when the moon is in the eleventh mansion. The adjoining garden lands and the wet lands are being ploughed. The garden lands have also been ploughed and transplanted with tobacco and hemp. At this time, the riotous enemies have snatched away the lands in our possession, and devise vain trickeries and submit (us) to straits. Unless their action is adequately and strenuously opposed even a portion of the lands comprised in Appanna's lease will not come into our possession. There being no one to assist or counsel me in making the said opposition, I am undergoing difficulties without undertaking any thing. I received information that the Amildar is starting within four days for the inspection (of crops) in the Taluq. If the witnesses &c. required for us are kept ready before he arrives in the village, we can represent our grievance to him and secure justice to some extent. In spite of my strenuous efforts, I am trembling, un-

able to take a forward step. In case I had gathered experience in such matters, I would not have wavered so much. Moreover the defendant is an influential (opulent) man. The village munsiff is counselling him. It was on this account that when I complained of Appanna having driven out my ploughs from the field, he did not accept my complaint and enquire into the matter but said "This is a frivolous dispute," and sent me away threatening me "If you figure in such disputes, enough! enough! you will carry on the agriculture in this village! go away! go away." I did not leave the matter there but said "Sir, after you go into the particulars (of my complaint) I shall abide by your suggestion. It would not look fair to treat me thus contemptuously. When I complained to you as one in authority, is it just to discard me without enquiring whether my complaint is true or false?" At this, he writhed his pupils and gazed at me as if he was going to kill me; he then had me necked out by the talayari Pichivadu. It is therefore necessary to complain against the village munsiff before proceeding against Appanna, and you should start as soon as you read this letter. As soon as you come (here), we can adjust matters agreeably and extricate ourselves from entanglements. If the usurpation by Appanna of the lands comprised in our lease and the rendering of assistance to him by the village munsiff be allowed and we agreeably thereto withdraw, we will have no alternative than to run away from the village.

Postcript.

When you left the village, two kists had to he paid. In respect of it you desired (me) to borrow some amount from Puvvada Chelamchetty on the security of the Pishanum paddy stored by Papanna at the village Chavadi who is indebted to us, to make up the kist with the cash left at home, and remit the total sum. As to this matter, the village munsiff, owing to enmity sent for Papanna, urged him to remove his paddy and allowed his own men to open the grain-pit, to bag the grain and have it removed forcibly and sent me away to resort to any place where I can seek redress. He credited the amount paid by me to grazing-tax and to the past year's arrear and is vexing me saying that unless I pay the amount of the two arrear kists of the current year he will have the cattle sold in auction. It appears the remittance is to be sent either

to-morrow or the day after. If the revenue arrear is not remitted before that date, I think he will fulfil what he had expressed. The young and the elders here are doing well. This much I request.

Your younger brother,
SUBBA REDDI.

1896.

(*a*) కాచ్చర్ల కోట గోపాల కృష్ణమ్మ అమల్దారు తాలూకే నరసరావుపేట. అనేక నమస్కారములు చేసి వ్రాసుకొన్న అర్జీ విన్నపము.

ఈ 21 డిశంబరు లగాయతు ది 25 తేది వరకు పంజా రోజా రిపోర్టు పంపించుకొన్నాను. తమరు నెంబరు 62 రున దయచేయించిన హుకుము యిప్పుడే అందినది. తిర్వూరు నుంచి రావడం తోనే చంద్రపట్ల అనురకం ముచ్చిలికాలు బకాయ బాకీ లెఖ వగైరాలు కరణంవద్ద తీసుకొన్నాను. ఆ మొత్తం లెఖ యిందులోవుంచి పంపించుకొన్నాను.

గయరు సాలునందు అములులోకి తెచ్చిన ప్రకారం హాలు సాలునందున్ను కఠినం వహించి వసూలుపరచిన యెడల ఈ వరకే చెడియున్న రహితులు చాలా లుకసాను పడడమునకు కారణమవుతున్నది. గనుక ప్రజల సంరక్షణార్థము పెద్ద కాలమునుండి యెరిగియున్న పద్ధతిని అవలంబించి వసూలుచేయడము యుక్తముగా నున్నది.

తమరు పంపించియున్న నోటీసు మీద గ్రామాదులు వారి చేవ్రాళ్లు చేయించి టమ టమా మూలముగా అందరికి ప్రచురపరచి తిర్గీ సముఖము లోకి పంపించుకోవడ మైనది. తమ శెలవు ప్రకారం కార్లకుండగ్రామం తాలూకు ఈయేడు అకుటోబరు కిస్తీవు 129 వసూలు చేసి బారబలావతీల జీతములను బట్వాడా చేసిబాకీ దస్తును యిరిసాలు చేసినాను. గనుక దాఖలు చిత్తగించ కోరుతున్నాను. కలాలు ఖానా యిజారాదారు పయికం ఇవ్వనందున తమహుకుం ప్రకారం కసబును ఆటంక పర్చడంకు జాగ్రత పెట్టించినాను. అయితే ఆ యిజారాదారు యిక్కడ లేరు. కలాలీలువెళ్లి యిజారాదారుతో చెప్పుకొన్ననిమ్మటగాని సంగతి తెలియదు. జరిగే సంగతి వెనక విశద పరుస్తాను. ఈకలాలుఖానా ఇజారా దారు మనకు వ్రాసి యిచ్చిన దస్తావేజు తమ వద్దనే దాఖలు చేయబడ్డది. ఈయిజాదారు సలీసు

అయిన మనిషి కాడని తగు ప్రయత్నము చేయ వలసినట్లుందని తమతో మనవి
చేసి వున్నాను. మంచిసమయము సంభవించి నందున యిదివరకు తమరు యే వుత్త
రువున్ను ఇచ్చివుండలేదు. ఈవిషయమై సామాన్యముగా యోచించవలసినది కాదు.
కంప్లేంటుచేయవలెనో లేక కసబును ఆటంకపెట్టి పయికం వసూలు చేయవలసి
వుంటుందో ఆలోచించి వుత్తర్వు దయచేయవలెను

(*b*) ఎడపల్లి గ్రామకాపురస్థుడైన రామారెడ్డి వ్రాసుకొన్న అర్జీ:—

మజాకూరు గ్రామములో వుండే శేకుఅల్లి సాహెబున్ను నేనున్ను కమతపు
సేద్యమునకు ఆరంభించి యిప్పటికి నాలుగేండ్లుగా సేద్యము చేసుకొంటు వున్నా
ము. అతడు యిప్పుడు కొందరు విరోధుల దుర్బోధనలవల్ల నన్ను తనకమతలో
నుండి తొలగించదలచి మావుభయులసాగుబడి కిందవుండేభూములలో రెండు పల్లపు
గుడ్డములు మాత్రము వదలి తక్కిన మెట్టమాగాణీభూములన్ని తానే కవ్వు
కొన్నాడు: సేద్యపు కొరముట్లలో రెండు గుంటకలు రెండు గొర్తిదండ్లు
రెండు కొండ్లు ఉమ్మడివై యుండగా అవన్ని తనవేయని జోరావరీచేసి తీసు
కొని తమిరెలేని కాడి ఒకటి మాత్రమిచ్చి యదేనీదిపొమ్మని చెప్పినాడు, అందు
మీద నేను యీసంగతి గ్రామమునిసీపుతో చెప్పుకొంటిని ఆయనఆసాయబుచే లంచ
మేమో తీసుకొని అతని పక్షముగానే తీర్పుచేసినాడు. నేను అదిఅన్యాయమనిజగ
డమాడుతూ చెరువుగట్టుకు పడమట్టి కట్టు మెట్టచేలో చెట్టుకొట్టపోగా నాచేలో
అడుగు పెట్టితివా నిన్ను అక్కడనే నరికిపూడ్చి పెడుదునని మెడపట్టితోసి ఆమరు
సనాడు నాగేటికర్రుసరిపించుకోవడానికై కంసాలయింటికి పోతూవుండగా రచ్చ
మానికాడ కూర్చునివుండి నన్ను చూచి వుచ్చావుచ్చములు తిట్టి ముల్లుకర్రతో
వీపుమీద రెండుమూడుపెట్టుపెట్టి కపర్దారు పోపొమ్మని బెదరించెను. గ్రామమునిసీ
పును ఆసరాచేసుకొని నన్ను అన్యాయముగాకొట్టి నాచేతిభూమిని లాగుకోవలెనని
యత్నపడుతూవుండే యీసాహేబువల్ల నాకుయేవిధమైన బాధరాకుండ నన్ను
కాపాడుటయేకాక నాకుస్వాధీనపడునట్లు న్యాయము కలుగజేయగలందులకై తమ
కునతను మిక్కిలి వేడుకొనుచున్నాను.

Translation.

(*a*) Letter from Kacharlakota Gopalakrishnamma, Amildar of Narasaraopet Taluq.

I have submitted the report for the five days from the 21st December up to 25th idem. Your order No. 62 has just been re-

ceived. Soon after returning from Tirvoor, I have received from the kurnam the lease deeds pertaining to Chandrapatla and the arrear account, &c. I have herein enclosed the consolidated account.

If severe measures are resorted to in respect of the collections of the current year as in the past year, the ryots who are already affected would further be distressed. It is, therefore, desirable, in the interests of the subjects, to resort to the method in vogue from time immemorial.

The notice sent by you has been proclaimed by beat of tom-tom, and the signatures of the villagers secured thereon; it is herewith returned. As directed by you I collected Rs. 129, the kist for October in the current year's demand for Karlakunda disbursed therefrom the pay of the village officers and remitted the balance. I request the necessary entries may be made. As the vendor of the arrack farm has not remitted the amount, I have made arrangements to restrain him from carrying on the business. However, the vendor is not here and nothing will be known until the vendor's servants acquaint him of the matter. I shall communicate to you the subsequent particulars. The agreement executed in our favor by the arrack vendor has been filed with you alone. I have represented to you that the arrack vendor will not act fairly and it seems that necessary endavours must be made. Fortunately (for him), you have not passed any order. The matter should not be lightly considered. Pray consider and issue orders whether the amount should be collected by filing a complaint or by obstructing the business.

(*b*) The petition of Rama Reddi, a resident of Edapalli village. Since four years Sheikh Ali, a resident of the village, and mysell have been jointly carrying on cultivation. At the inducement of some of my enemies he has taken to oust me from partnership and to this end has usurped into his exclusive possession the dry and wet lands hitherto comprised in our partnership with the exception of two wet plots. Out of the agricultural implements, he has taken away by force two levelling instruments, two stumps of drill ploughs and two yokes though they were joint property, and has sent me away giving me a yoke without the pin in the centre which he said

was mine. Thereupon, I reported the matter to the village munsiff. Having received some bribe at the hands of the Sahib, he decided only in his favor. Impugning the justice in the matter, when I had gone to fell a tree in the dry land situated to the west of the tank-bund, he pushed me by the neck saying "if you step into my land, I shall cut and bury you there"; on the next day while I was on my way to the carpenter's house to have the plough-share mended, he was sitting at the tree where the villagers used to meet, here he called me all sorts of names and struck me twice or thrice on the back with a thorny stick threatening me, "Beware! go, go." I pray that you will not only protect me from being submitted to any harm at the hands of the Sahib who, with the support of the village munsiff, beat me and is endeavouring to come by the lands in my possession, but also to cause justice to be administered so that I might regain my possession thereof.

1897.

(a) తుని డివిజను డిప్టీ తహశీలుదారు వ్రాసుకొన్న విన్నపములు.

కోతాం తాలూకా జమీందారువారు ఆ జమీందారీ యిలాకా కోతాంశి వారు జగన్నాథపురంగ్రామములో వంతువాళ్లకు తమ నవుకరి నిమిత్తముపుట్టినభూములు వంతు బెన్నాయ వగయిరాలు అనుభవిస్తూ తమ నవుకరీ చేయడం మానివేసినారు అనే మొదలయిన సంగతులతో క్రిందటి నెల ది 15 తారీఖున వ్రాసుకొన్న అర్జీ ఆ నెల 19 తారీఖుగల యండార్సుమెంటుతో రిపోర్టు నిమిత్తం నాకు రిఫరు అయినందున, చేయకుండావున్న ఆసామీల పేర్లు తెలియ చేయవలసినదని జమీందారు వారిపేర యాదస్తు వ్రాస్తే, వకాలతునామా సహితంగా వకీళ్లను పంపిస్తూ, తపిశీలు వారివల్ల తెలియగలదని క్రిందటి నెల ది 13 తారీఖున జవాబువ్రాసినందున, వకీళ్లు తెలియచేసిన బెన్నాయ వగయిరా 8 గురినిన్ని వకీళ్లు గోరిన సాక్షులనున్ను తలబుచేసి విచారణ చేయడమయినది.

వంశు బెన్నాయ అనేవాడు అతను సహా పన్నెండుగురు జనముతో తమ నవుకరీ అనగా ఆయివజు కయిలు చేయించి కాపలావుండడం ఖజానాలతో నున్ను తమతో నున్ను తమ రాజబంధువులతో నున్ను గ్రామాంతరములకు వెళ్లుతూ వుండడం, పహారా చౌకీలు యివ్వడం, పితూరీలు తటస్థమయినప్పుడు హాజరయి

తను వుత్తరవుల ప్రకారం నివారణ చేయడం మొదలయిన నవుకరీ చేయడం వాండ్ల నిశ్చయము అనిన్ని, ఆటువంటి నవుకరీ నిమిత్తమే అతని పూర్వులకు సదరు జగన్నాధపురములో జిరాయతీలోనుంచి భూములు యివ్వబడి అవి శాశ్వతపు భూబందులో జిరాయతీ హెడ్డుల నమూదుఅయినవనిన్ని, వాటిని అనుభవిస్తూ బెన్నాయతాత తండ్రులున్ను దరిమిలాను అతనున్ను నిశ్చయమయిన నవుకరీ చేస్తూ భూములు అనుభవిస్తూ వచ్చినారు అనిన్ని. ఆ భూములు జిరాయతీ హెడ్డులో తమ నవుకరీనిమిత్తం అవి నమూదు అయినందున యినాం కమీషనరువారు క్వైటురెంటు ఫయిసలు చేసియుండలేదు అనిన్ని, సదరు పన్నెండుగురు మింజూమలె కొత్తాంశివారు వంగవాకలలోవున్న నలుగురుకొండవాండ్లు యిప్పటికిన్ని, నవుకరీ చేస్తున్నారు అనిన్ని, బెన్నాయ వగైరా ఎనమండుగురు మాత్రమే యిటీవల కొంతకాలమునుంచి నవుకరీ చేయడంలేదనిన్ని, బెన్నాయ తండ్రి ఈవిషయమయి తమకు ముచ్చిలికా కూడా దాఖలుచేసి ఉన్నాడు అనిన్ని, అతను చనిపోయిన తరువాత ఆభూములు జప్తుచేస్తే బెన్నాయ హాజరయి అతనితండ్రి చేస్తూవున్న అన్ని విధములయిన నవుకరీలను నిర్ణయమైన జనముతో తాను చేయడమునకు వప్పుకొని అర్జీ దాఖలు చేసినందున భూములు తిరిగి అతనికి బహాలుచేసి వుండడమయినదనిన్ని మొదలయిన సంగతులు జమీందారువారి వకీల్లు కయిఫీయ్యతు వ్రాయిస్తూ, బెన్నాయ యేమి బెన్నాయతండ్రి యేమి అవిచ్ఛిన్నముగా నవుకరీ చేస్తూవున్నందున దాఖలాకొరకు లేటు డిప్టీతహశీలుదార్లు వ్రాయించిన యినాయతు నామాలు, తమవద్ద ఉన్న హుకుముల రెయింటరు బుక్కులను పట్టి తయారుచేసిన జాబితా నున్ను దాఖలుచేసినారు. మరిన్ని సదరు సంగతులు వారి తరపు సాక్షులవల్ల పూర్తిగా రుజావుపర్చినారు.

తనకు సదరు భూములు జమీందారువారి నవుఖరీ నిమిత్తం పుట్టలేదనిన్ని, మొఖాసా పుట్టునవిఅనిన్ని తనవద్ద వుండే దస్తావేజూలు కాలిపోయినవనిన్ని బెన్నాయ రులియచేస్తాడు. కాని అతనుచెప్పేసంగతులు నేను విశ్వసించను. మొఖాసా అని బుజావు చేయవలసిన బాధ్యత అతనియందు వున్నప్పటికిదస్తావేజూలు కాలిపోయినవని ఒక సబబు చెప్పుతున్నాడు.

కాబట్టి యీ సంగతులు చిత్తానకు జాహీరు నిమిత్తం విన్నపం వ్రాసుకొని యిందున గురించి చిత్తానుసారంగా హుకుం జారీ కాగలందులకు ప్రార్థిస్తూ యీకేసుతో సంబంధించిన కాగితములు పేరస్తు సహితం యిందుతో పంపుతున్నాను.

(*a*) ఏలూరు తాలూకా తహశీలుదారు వ్రాసుకొనిన అర్జీ.

డిస్ట్రిక్టు గజెటీలోని నె 4 ర సరిక్యూలరులో ఆజ్ఞాపించిన ప్రకారం మనవి వ్రాసుకొనేదియేమంటే.

తాలూకా యిలాకా గ్రామముల పయిని ఫిబ్రవరి ఆఖరువరకు రు 225-3-6 బాకీవున్నందున ఆ పయికం వాయిదాల ప్రకారం వసూలు కావడమునకు వాయిదా నోటీసులున్ను డిమెండ్లున్ను జారీచేసివున్నాను. యీ నెలలో అనగా మార్చినెలలో చాలాపయికం వసూలు అయినది. క్రిందటి నెలాఖరువరకున్నూ జమాబందీ జరుగుతూ వున్నందున యే యే రయితులు యెంతశిస్తు శిసలుగా యేర్పడ్డది తెల్సుకోవడమునకు సాధ్యముకాక యీ నెలలో యీసాత్తున్ను శిసలుచేశి పయికం వసూలుచేస్తూవున్నాను, యీ నెలలోనే బాకీ యీసాత్తున్ను వసూలు పరుచుటకు తగిన యేర్పాటులు చేసినానుకాని రహితులు కొందరు పాయకారులు అగుట చేతను ద్వారకాతిరుమల దేవస్తానపు బాకీ వసూలు కావడం అనుమానముగా వుండుటచేతను జాడాగా వసూలు చేయగలనో లేదో అని భీతిగావున్నది. ద్వారకాతిరుమల దేవస్థానపు బాబతు రు 189 లు అర్చకులు ప్రస్తుతం అర్చకత్వంపని చూస్తూవున్నప్పటికి వారికిన్ని ధర్మకర్తకు జరుగుతూవుండే వ్యాజ్యము అప్పీలులో వున్నందున అది తమపక్షముఅయితేనేగాని చెల్లించుటకు సాధ్యముకాదని అంటూవున్నారు. మరిన్ని 28 రూపాయిలు తకరారుబాపతు క్రింద వున్నదిగనుక అందు విషయములో ఫయిసలు వుత్తరవులు జారీఅయ్యేవరకు వసూలుకాదగి వుండలేదు.

Translation.

(*a*) Letter from the Deputy Tahsildar, Tuni Division.

My letter dated the 15th ultimo bringing to your notice that the servants Bennaya, &c., for whose service by turns inam lands have been assigned in Jagannathapuram, a hamlet of Kottam within the limits of the Kottam Zemindari and the same enjoyed by them, have committed default in respect of the service, &c., was referred to me for report with the endorsement dated the 19th idem. I therefore addressed the Zemindar to acquaint me with the names of those who have committed default in service. He sent vakils with vakalutnamahs and replied on the 13th idem that the matter was ascertainable from the particulars the eight persons including Ben-

naya and the others were examined along with the witnesses who have been summoned as desired by the vakils.

The Zemindar's vakils filed a statement urging among other things that the said Bennaya with eleven others have undertaken with the Zemindar to measure the harvested grain and guard it, to escort the treasure, to follow the Zemindar and his relations on tour, to work as guards and sentries, to carry out the Zemindar's order and suppress robellions when such occur, &c., that it was only in respect of such service that his ancestors were granted cultivable lands in Jagannadhapuram and these have accordingly been registered under that head in the permanent account of the boundaries of fields, that the grandfather, the father of Bennaya and subsequently Bennaya himself have been doing the prescribed service and enjoying the lands, that the Inam Commissioner had not settled the quit-rent on them as they had been brought under the cultivable extent with the remark that their assignment was for personal service (to the Zemindar), that out of the aforesaid twelve, four hillmen residing at Vangavaka are still rendering the prescribed service, that only eight including Bennaya have for some time previously made default, that Bennaya's father has filed the counterpart of the agreement in this respect in the Zemin office, that when the said lands were attached subsequent to the demise of Bennaya's father Bennaya appeared himself before the Zemindar and presented a petition undertaking to do with the prescribed number of men all the services his father was doing upon which the lands had to be restored to him, and filed the grants issued by the late Deputy Tahsildar as also a list prepared from the register of orders issued in proof of the uninterupted service rendered by Bennaya and his father. They (the vakils) have also conclusively proved the facts by their witnesses.

Bennaya stated that the said lands were not granted on account of service to be rendered to the Zemindar, that they have been granted at a favorable rent for past services, and that the documents with him were consumed by fire. But I could not believe his statements. Though the onus of proving that the lands have been granted at a favorable rent for past services is on him he pleads that the documents were burnt. I therefore bring these

facts to your notice and request that orders may be passed herein as you may deem fit. I have herewith forwarded the connected records with a list thereof.

(*b*) Letter from the Tahsildar of Ellore Taluq.

As directed in circular No. 4 published in the District Gazette, I beg to state as follows:

In respect of the recovery of Rs. 225-3-6, which represents the arrear up to the end of February in the villages of the Taluq, I have issued notices fixing the terms of payment as well as the demands. During the month, i. e., in March, a greater portion has been realized. The annual settlement having continued till the end of the last month, it was not possible to determine the amount payabe by each ryot; during the current month I have settled the amount individualwar and am collecting it. I have made the necessary arrangements to collect the whole arrear in the current month alone. But as some are non-resident ryots and as it is uncertain that the arrear on behalf of the Dwaraka Tirumala temple will be recovered, I am afraid if the arrear amount will be completely recovered or not. Rs. 189 pertains to the arrear due on behalf of the Dwaraka Tirumala temple; in spite of the fact that the ministrants of the temple are at present continuing in service, they express their inability (to pay the arrear) unless the suit now pending between them and the trustee is decided in their favour. Again Rs. 28 is an objectionable item, it will not be recoverable until final orders are issued in the matter.

1898.

(*a*) పెద్దాపురం తహశీలుదారు గారికి యేలేశ్వరం డిప్టి తహశీలుదారు వ్రాసుకొనినయాదాస్తు.

జగపతినగరం కరణం తన గ్రామభూములకు నీరుపారుదల కాబడేకాలువ తాలూకు ప్రదేశము కొంత గెద్దనాపల్లి కాపురస్థులు ఆక్రమించుకొని కొంపలుకట్టడమువల్లనున్ను, వీరవరంముఠా ప్రొప్రయిటరువారు మామూలుప్రకారం మరమ్మతు చేయించక పోవడము చేతనున్ను, తమభూములకు నీరు రావడం తక్కువ అయినదనేమొదలయిన సంగతులతో వ్రాసుకొన్న రిపోర్టు విచారణకొరకు నాతావుకు

ది 23-9-55 తారీకున రిపరు చేయించి యున్నారు. ఇదే సంగతిలో ఆజగపతినగరం
గ్రామరహితులు ఆరవబుచ్చివెంకట్రాయడు వగయిరాలు నాతావున ఒక అర్జీ
కూడా దాఖలు చేసియున్నారు.

ఏలేటి మొగ మొదలుకొని గెద్దనాపల్లివరకువుండే కాలువ వీరవరం ప్రొప్ర
యిటరువారు మరమ్మతు చేయించడం విధాయకమయ్యేన్నీ, ఆప్రకారం జరిగించక
పోవుటచేతనున్ను, గెద్దనాపల్లి కాపురస్తులయిన కోరుమిల్లి సీతన్న, సవరం అప్పడు,
నందూరిపోతన్న, ముల్లేటిరాజన్న అనువారలు ఆకాలువ తాలూకు స్థలంకొంత
ఆక్రమించుకొని ఆవరణచేసి అరటితోట వేసుకోవడము తుమ్మచెట్లు వగయిరాలు
పాతడము మొదలయిన పనులు జరిగించియుండడమే కాకుండా సీతన్న అనేవాడు
ఇల్లుకూడా కట్టియుండడము చేతనున్నూ కాలవ యిరుకు మెరక అయి తమగ్రామ
భూములకు ఆదివరకు వస్తూవుండే నీటికంటె తక్కువ రాబడుతూవున్నదని అర్జీదా
ర్లలో హాజరువున్న ఆరవ బుచ్చివెంకట్రాయుడున్నూ, యిందున అనుసరించే జగ
పతినగరం గ్రామ మునసబు కరణములున్నూ, వ్రాయిస్తారు.

కోరుమిల్లిసీతన్న తాను కాపురంవుండే పాక సికస్తు అయినందున అది
విప్పివేసి తిరిగి రెండుమాసముల క్రిందట తాజాయిల్లు కట్టుకోవడములో కాలువ
కేశి కొంతవరకు ఆక్రమణ కాబడ్డసంగతి నిజమైనట్టు ఆఖరకు వప్పుకొని కయిఫి
య్యతు వ్రాయించినాడు.

సవరం అప్పాడు తాను అరటిమొక్కలు వగైరాలు వెయ్యబడ్డ స్థలము తన
తాలూకే అయివున్నది గాని కాలువ తాలూకు కాదని వ్రాయిస్తూ నాతనిఖీకాల
ముకు సదరుకాలువవడ్డు పారతో తెగగొట్టినట్టు కనపడే గుర్తులు తనవల్లనే అప్పటికి
రెండుమూడు రోజులక్రిందట గలుగజెయ్యబడ్డట్టు వప్పుకున్నాడు

నందూరి పోతన్న తాను కాలువతాలూకు స్థలము ఆక్రమించుకో లేదని
వ్రాయిస్తూ కాలువలోకి మట్టి దిగతొక్కడముచేత ఆమట్టి తీసి తన దడివార వేసు
కున్నట్టు చెప్పుతాడు.

ముల్లేటి రాజన్న తాను మట్టిదిమ్మవేసి నేపాళపు మొక్కలు వగయిరాలు
పాతిన ప్రదేశము కాలువవడ్డుదయినందుకు వప్పుకుంటూ ఆపని నాతనిఖీ కాల
మునకు 5-6 రోజులకులోపుగా జరిగించి ఉన్నట్టు వ్రాయిస్తాడు.

సదరు నలుగురు ఆసాములు ఆక్రమణ చేసినారనే దావాస్థలములు కాలువ తాలూకు కావనిన్ని, వీరవరం ముఠాప్రొప్రయిటరు వారివలన వాళ్లకు నివేశనముల క్రింద యివ్వబడ్డ స్థలములు అనిన్ని, అట్లావాళ్లకు నివేశనములక్రింద యివ్వబడ్డ బాబతే అయినందుకు తాను యెరిగివుండడం తప్ప వేరే వ్రాత మూలమయిన ఆధారములు యేమీ లేవనిన్ని, యేలేటివద్ద ఉండే గట్టుమొదలు గెద్దనాపల్లికి నీరు ప్రవహించే కాలువ వరకు వీరవరం ముఠా ప్రొప్రయిటరు సంవత్సరమునకు ఒక పర్యాయమున్నూ జరూరును అనుసరించి అప్పుడప్పుడున్నూ మరమ్మతులు చేయించడము మామూలు అనిన్ని, అదేప్రకారము ఈసంవత్సరం ఏప్రల్ నెలలో చేయించి వున్నారనిన్ని, దావాకాలువ వెంట నీరు వెళ్లడమునకు ఏవిధమయిన ఆటంకములేదనిన్ని గెద్దనాపల్లి మునసబు వ్రాస్తాడు.

ఉభయపార్టీలను వుంచుకొని ఆదావా ప్రదేశము వగయిరాలను నేను స్వయముగా చూచి ప్లాను తయారుచేసి యిందుతో జతపర్చడమైనది.

నాతనిఖీకాలములో నీరు ధారాళముగా పారుచుండుటచేత ఈసంవత్సరం కాలువ మరమ్మతు చేయలేదని జగపతినగరం గ్రామస్థులు తెలియచేసే సంగతి నేను నమ్మచాలను. ఆ ముఠా సూపరింటెంటుగారు వ్రాసిన పత్తరం యంక్లోజర్లు వగయిరాలవల్ల మరమ్మతు జరగబడ్డట్టు స్పష్టముగా కనుపడుచున్నది. నీతన్న వగయిరాలు యిళ్లువగయిరాల క్రింద కాలువ స్థలము కొంత ఆక్రమణ చేయుటచేత దానిన్ని మరమ్మతు చేయవలసి వచ్చినప్పుడు ఆవైపున మట్టివగైరాలు వడ్డుపయిని వెయ్యడమునకు వల్లలేదు. మరమ్మతుచేసే మనుష్యులు ఆభాగమందు నడవడమునకు అయినా అవకాశములేదుగనుక ఈసంగతి శృతపరుస్తూ యీబాబతు కాగితములు పెహరస్తు ప్రకారము యిందులో పంపించినాను.

(*b*) మహారాజశ్రీ కలెక్టరువారి సముఖమునకు.

రాజమహేంద్రవరం తహశీలుదారు వ్రాసుకొన్న అర్జీ:—

జగ్గంపేటముఠా ప్రొప్రయిటరువారు తమపేర వ్రాసుకొన్న అర్జీని పంపించి రోడ్డు క్రింద ఆక్రమణ అయిన జిరాయతి తాలూకు ముజరా రావలసినదని కోరె సొమ్మును గురించి రిపోర్టు చేయవలసినదని వ్రాయించినందుకు మనవి చేసుకొనేది యేమంటే:—

అర్జీలో వివరించిన సొమ్ము యే యే రోడ్డుక్రింద ఆక్రమణ అయినభూముల తాలూకు అయినది వారుచెప్పే సముజాయిషీని పట్టిస్ని, తాలూకాలోవుండే ఆబాబతు లెఖ్ఖవల్లనున్నూ చూడగా క్రిందిటి నెలలో పంపిన క్వార్టర్లీ స్టేటుమెంటు దాఖలా యొక్రసీరాతో మార్కు చేసిన మూడుపద్దులబాబతు అయినట్టు అగుపడుచున్నది సదరుభూములు కొత్తూరు రోడ్డుతాలూకు ప్రక్క కాలువల క్రింద మట్టిగోతుల క్రింద ఆక్రమణ అయినవి అందులో య,1 శె 14ల భూమి ఖాయం ఆక్రమణ క్రింద చేర్చబడ్డది. దాని విషయమై యిప్పుడు తకరారులేదు. తక్కిన శె 40ల భూమికి రు 3-2-2 లు ముజరా రావలసినట్టు కోరుతారు. ఈభూమి తిరిగ సాగుబడిలోకి వచ్చేది గనుక లెఖ్ఖలో చేరక పోవడము కలిగినది అయినను వరాకలములో ఈసంగతి నోటుచేయుబడ్డది. యీస్థితిజాహీరు నిమిత్తము విన్నపించుకున్నాను

Translation.

Letter from the Deputy Tahsildar of Eleswaram to the Tahsildar of Peddapuram.

The report submitted by the kurnam of Jagapathinagaram, bringing to notice among other things, that the irrigation of his lands has been to some extent diminished by reason of a portion of the (bed of the) said irrigation channel having been appropriated by the inhabitants of Geddanapalli for house-sites and of the mittadar of Veeravaram not having carried out the usual repairs, has been referred to me on 23-9-85 for report. In this very matter, Arava Buchi Venkatarayudu &c., ryots of the said Jagapathinagram have also presented a petition to me. Arava Buchi Venkatarayadu, who was present among the petitioners, stated to me that the proprietor of Veeravaram, who was bound to repair the channel from its mouth at Ellore to Geddanapalli, has not carried out the said repairs, that Korumilli Seethanna, Savaram Appadu, Nandoor Potanna and Molleti Rajanna, inhabitants of Geddanapalli, have appropriated and enclosed an extent of land pertaining to the channel whereon they set plantain trees and also planted Babul &c., trees, and in addition to these Seethanna has constructed a house thereon; that on this account the channel had become narrowed and silted up diminishing the supply of water hitherto flowing to their village.

The village munsiff and the kurnam of Jagapathinagaram have corroborated the above facts.

Korumalli Seethanna has finally made a statement admitting the truth of the fact that in the matter of renewing two months back the ruined hut in which he has been living he had encroached upon a portion of the channel land.

Savaram Appadu, who made a statement that the land whereon the plantain shoots have been laid was his, admitted that the marks of cutting at the channel bank found during my inspection to have been caused with a spade, were caused by him two or three days previously.

Nandoor Potanna averred that he had not encroached upon the channel and that he had thrown the earth removed in deepening the silted channel by the side of his fence.

Molleti Rajanna asserted that the extent which he had levelled and on which Nevalam (jasmine) shoots have been planted, formed the channel bank and that he had done so 5 or 6 days prior to my inspection.

The village munsiff of Geddanapalli stated that the sites in question alleged to have been encroached upon by the aforesaid four persons were not channel land, that they have been assigned to them as house-sites by the mittahdar of Veeravaram, that beyond being himself personally aware of the fact there was nothing in writing to prove that the plots have been assigned as house-sites that it has been usual for the mittahdar of Veeravaram to carry out repairs annually and as occasion may arise to the channel lying between the embankment at Ellore and the mouth of the channel irrigating Geddanapalli, that repairs have accordingly been carried out during April in the current year, and that there was nothing to obstruct the flow of water in the channel in question.

I have personally inspected the land, &c., in question in the presence of both the parties and attached hereto the plan prepared (by me.)

As there was a copious flow of water during my inspection, I could not credit the allegation of the residents of Jagapathinagaram

that the channel had not been repaired this year. It is manifest from the reply with enclosures, &c., received from the Superintendent of the Mittah that the repair has been carried out. Seethanna, &c., having encroached upon the channel land, it is not possible to throw the earth on the brink at the time it was repaired. It is not even possible for those carrying on the repairs to walk on that side. With this report I submit a list of the papers connected with the matter.

Letter from the Tahsildar of Rajahmundry to the Collector.

I beg to report on the matter of the remission to be allowed for the cultivable land encroached upon for the road as stated in the petition submitted by the mittahdar of Jaggampeta which has been forwarded to me.

From the facts explained by him and on inspection of the accounts in the Taluq office in that matter to trace the road to which the amount referred to for the encroachment of lands pertains, it appears to be embraced in the three items marked in red ink in the quarterly statement forwarded last month. The said lands have been utilised for side-ditches and earth-pits for the Kothur Road. Of them, 1a 14c of land is shewn as having been permanently utilised. This matter is not at present contested. In respect of the remaining 40 cents, he states that he is to be given a remission of Rs. 3—2—2. As this extent will again be brought under cultivation it had to be excluded from the accounts. However, it was noted, I submit this state of facts which is self-manifest.

1899.

(*a*) మ॥ రా॥ శ్రీ కర్నూలు తాలూకా తహశ్శీలుదారిగారి సముఖానకు.

చిట్టిపాడు గ్రామ మునసబు సింగారెడ్డి వ్రాసుకొన్న రిపోర్టుయేమంటే:—

1878 సంవత్సరం మేనెల పదుకొండో తేది వుదయం షుమారు నాలుగు ఘంటల కాలమందు చీరెంచ అప్పుడు లచ్చన్నకొడుకు ఆదినారాయుడు వీరిద్దరున్ను గ్యాంగ యింట్లనుంచి మా గ్రామానికి వచ్చి నాదగ్గర యిచ్చిన ఫిర్యాధియేమంటే:—నిన్నటిరాత్రి షుమారు రెండు ఘంటలవ్యాళ మామేస్త్రి అయిన

కొండప్ప ఇంటికి కొందరు దొంగలు వచ్చి వాకిలు పగులకొట్టి మేస్త్రీ కొండప్పను గొడ్లతో తలమీద కొట్టి యింకా కొంత దెబ్బలు కొట్టినారు. ఆతడు వచ్చి తమ దగ్గర ఫిర్యాదిచేసేటందుకు ఘాబరతో రాలేదు. మేమువస్తిమి అని చెప్పిరి. ఆ తక్షణం నేనున్ను తలారి నాగడు, వెట్టి లచ్చుముడు, వెట్టియీరడు యింకాయిద్దరు పెద్దమనుష్యులు అనగా చిన్నసామి చెంగిరప్ప పిండ్లను పిలుచుకొని సదరీగ్యాంగియిండ్లకుపోయి మేస్త్రీ కొండప్ప యింటికి పోయి విచారించగా మేస్త్రీ కొండప్ప నాదగ్గర కైఫియతు వ్రాయించినది యేమంటే:—పదోతేది శుక్రవారం రాత్రి నేను తలవాకిలి తెరుచుకొని వాకిలు లోతట్టు మంచము వేసుకొని పండుకొని యుండగా షుమారు వొంటిగంటవ్యాళ కొంత దొంగలువచ్చి నా యింట్లోకిరాళ్లుయిసిరికొట్టిరి. అందులో వకరాయి యడమ మోచెయ్యికి దెబ్బ తగిలినందున నేనున్ను నా భార్యయున్ను గోడచాటున దాచుకొంటిమి. తిరుగా నేను వాకిలి దగ్గర చూడవలెనని రాగా వకపొడుగాటిమనిషి గొడ్లితో తిప్పి కంటిపైనకొట్టినాడు. గనుక కంటిమీద ఘాయము అయినది. అంతలోనే నాయింటి లోపలికి పారిపోతిని. తిరుగా రాళ్లు నా యింటిలోపలికి విసిరి తర్వాత నా తలవాకిలి వాండ్లేమూచుకొని బైటిచిలకం వేశిరి. నేను లోపలిగడ వేసుకొన్నాను. తర్వాత బైటికి రమ్మని పిలిచిరిగాని నేను బైటికిరాలేదు, పిమ్మట తలవాకిలి గడ్డపారతో మద్దెమందు విరగకొట్టి సొమ్ము తెమ్మని అడిగిరి. అప్పట్లో నేను ఘాబరాపడి నా భార్యనడుమున ఉండే వెండిడాబు, చేతిలోనిపుండే 2 వెండిఘట్టి కడియాలు, 2 బంగారు బెండు కమ్మలు, వకపొడుగాటి మనిషి చేతికి నేనుతీసి ఖండిలోనుంచి యిచ్చినాను. సదరీ పొడుగాటిమనిషీని గుర్తు తెలియదు. తరువాత వాకిలు తీయుమని చెప్పినారు, అప్పుడు వాకిలు తీసినంతలోనే నన్ను కొడగల్లాయి అనేవాడు బైటికి సిగపట్టుకొని యీడ్చి నాతల రొంటికలు పట్టుకొని నేలమీద పడవేసి నూలుపగ్గముతో నాకాళ్లుకట్టినాడు. మిగత వాండ్లందరున్ను నన్ను కొట్టినారు. అప్పట్లో కొట్టినవాండ్లను గుర్తించినాను, వాండ్లు తిరుగా నా యింట్లో చొరబడి నాపెట్టెలో ఉండిన రూ 130 లున్ను 1 నల్లకంబడి 1 పచ్చడం 2 తెల్లరుమాలు 8 దోత్రాలు 1 యర్రధోత్రం 2 అంగరఖాలు 1 జంబుఖానం 1 కొడగత్తి 3 డబిల్ శిగ్గునిల్ 3 గెడ్డపారాలు 3 ఫిరాశీలు 2 యినతెట్లు నా భార్యయొక్క 1 ముత్యపు ముక్కెర 1 బేసరి 2 వెండి పిల్లెండు 1 రెట్ట టొళ్లు కడియం యిదిగాక నాది 1 వెండిసిరిగ 1 కాలుమెట్లు చెవులోని బంగారుగుండెలు 2 న్ను తక్కొన్నారు. యీసా

మానులు తీసుకొని పోయే టప్పుడు నన్ను తిరుగ యింట్లో వేసి వాకిలు మూశి తాడుతో చిలక ముకట్టి వెళ్లిపోయినారు వాండ్లు వెళ్లిపోయినతర్వాత వాకిలి కండిలోనుంచి తాడుతో కట్టినది యిప్పాకొనీ వెంకటికి వచ్చిచూడగా మా గ్యాంగిరెయినిమిది యిండ్లకు వాకిలి మూశి మెండుకొట్టివుండిరి. నేను ప్రతియింటికి మెండును తీసినాను అప్పుడు వాండ్లు గలభచేశి అందరు నన్ను చుట్టుకొని యేడ్వసాగిరి. అంతలో నేను చిట్టిపాడుకు పోయి రెడ్డిగారిని పిలుచుకొని రమ్మని చీరంచ అప్పుడిని ఆదినారాయుడిని వీండ్లను పంపింతిని అని వ్రాయించినాడు నేను సదరీ గ్యాంగియిండ్లను చూచి బైట పారవేశిన రెండు ఉత్తపెట్టెలను తీయించుకొని గ్రామానికి వచ్చి నేరస్తులును పత్తాపెట్టి అందులో బోయుం గంగిగాడు 1 మాదిగ పాలెడు 1 అనుముని కొడుకు దురగడు 1 మాదిగ యెర్రడు 1 మాదిగ కెంచని తమ్ముడు చింగడు వీండ్లు దొరికినారు. సదరీ ఫ్రుత్తి రెండుపెట్టెలను సదరీ దొరికిన 5 గురు ఆసామీలను గ్రామంచావడిలో హాజరుచేశించివాను. మిగుల వాండ్లు గ్రామంలోహాజరులేరు. ఉన్నసంగతి తమ చిత్తానకు వ్రతపర్చుకొన్నాను. చిత్తగించగల కర్తలు.

(b) మహారాజశ్రీ విశాఖపట్నం డిస్ట్రిక్టు మునసబు కోర్టువారి సముఖానకు.

అసలు $\frac{299}{75}$

వాది-కోటప్ప కోట చిన్నవెంకట్రెడ్డి.

ప్రతివాది-గుండ్లపాడు రామదాసు.

ప్రతివాది శివిల్ కోడ్డు తా॥శె॥ 110 ప్రకారం ధాఖలు చేశిన కయిఫీతు:

(1) వాది దాకలుచేశిన ప్లానులో కనపర్చిన డి॥ మార్కు భూమియొక్క చేనూజీ కలాలుఖానాగుమాస్తాఅయిన పట్టన్న కుమారుఅయి అతనియొక్కయు అతని వారసుల యొక్కయు అనుభవములో వుంటూ వున్నదిగాని కొద్వ ఏ-బి-సి-మార్కుల భూమి సదరు పట్టన్నయొక్కగాని అతని వారసులయొక్కగాని హక్కులు వారి స్వాధీనానుభవంలో యెన్నడూ వుండివుండలేదు.

(2) అందువల్ల సదరు ఏ-బి-సి మార్కుల భూమిని పట్టన్ననగయిరాలు అమ్మటకుగాని ఈ వాది మానుకొటకుగాని యంతమాత్రం హక్కులేదు.

(3) సదరు (ఏ) మార్కు స్థలమును యిప్పటికి సుమారు 60 లేక 70 సంవత్సరముల క్రిందట ప్రతివాది మామయిన పేరు జగ్గయ్యయొక్క తండ్రి వీరయ్య సంపాదించి అందులో ఉన్న యిల్లుకట్టి అది లగాయతు అతనున్నూ అతని అనంతరం సదరు జగ్గయ్యయున్ను వాటిని తమస్వాధీనం నుంచుకొని అనుభవిస్తూ ఉన్నారు.

(4) వాటిని వ్రాసిన హేతువులచే వాది మామగారికిగాని వాదికిగాని సదరు (ఏ) మార్కు స్థలం యెన్నడూ స్వాధీనమయి అనుభవముకాలేదు.

(5) యీ ప్రతివాదికి యిప్పటికి సుమారు 20 సంవత్సరములు అయినది సదరు జగ్గయ్య తన కూతురిని యిచ్చి వివాహంచేశి సదరు (ఏ) మార్కు స్థలములో అతనితోపాటు యీ ప్రతివాదిని కాపురము ఉంచినందున యీ 20 సంవత్సరముల నుంచి సదరు జగ్గయ్యతోపాటు సదరు (ఏ) మార్కు స్థలమును ప్రతివాది తనస్వాధీనానుభవంలో ఉంచుకొన్నాడుగాని ప్లయింటులో చెప్పిన అద్దెచీటిని పురస్కరించుకొని అతను అందులో ఉండలేదు.

(6) అయితే సదరు స్థలమును అక్రమముగా హరించడపు దురుద్దేశ్యముతో సదరు జగ్గయ్య యింటి యెద్ద హాజరులేని సమయమందు వాదితరపున మనుష్యులు వచ్చి ప్రతివాది తాలూకు యిల్లువిప్పివేయడము మొదలయిన తొందరలు కలుగచేస్తామని భయపెట్టి సదరు స్థలముయొక్క పూర్వోత్తరము బాగా తెలియనటువంటిన్ని చదువు బాగా లేనివాడయి నటువంటిన్ని ప్రతివాదిచేత వాది తాలూకు సదరు మనుష్యులు తమకు తోచినట్లు దావా అద్దె చీటిని వ్రాయించుకొన్నారుగాని అది యంతమాత్రము నిజమయినదిన్ని చెల్లతగ్గదిన్ని కాదు. సదరు అద్దెచీటినిపట్టి యేవిధమయిన బాధ్యతయున్నూ యెంతమాత్రము ప్రతివాదికి లేదు. అందువల్ల వాదికి యే విధమయిన హక్కున్ను కలుగనేరదు.

గనుక విమర్శించి దావా ఖర్చులుతో పరిహరించి ప్రతివాది ఖర్చులు వాదివల్ల యిప్పించవలెనని ప్రతివాది కోరుచున్నాడు. చిత్తగించవలెను.

Translation.

The report submitted by Singa Reddi, the Village munsiff of Chittipadu, to the Tahsildar of Kurnool.

At about 4 A. M., on the 11th May 1878, Cheeranda Appadu and Adinarayadu, son of Achanna, came to the village from the gang-houses and complained to me as follows:—

Last night at about 2 A. M. some robbers broke open the door of the house of gang-maistry Kondappa, struck him on the head with a hatchet and dealt him some blows. Having been terrorised he did not go to you to complain, and we have come (for the purpose). Immediately, I went to the said gang-houses with Talayari Nagadu, Vettis Luchmudu and Veeradu, and with two respectable men Chinnasami and Chendrappa, and maistry Kondappa made (to me) a statement at his house; to the following effect: " On the night of Friday, the 10th instant, I had the street door of my house open and laid myself on a cot in the inner pial; at about 1 o' clock, some thieves pelt stones into my house. One of the stones struck me at the left elbow and I and my wife hid ourselves behind the wall. When I again came to the front door to peep out, a tall man brandished a hatchet and struck me on the eye. I was therefore wounded in the eye. I then ran into the house. After again pelting stones into my house, they themselves chained the door which I had bolted from inside. Though I was theraefter asked to come out, I did not stir. They then broke the house-door in the middle with a crowbar and asked me to deliver the property. I then became frightened, and handed through a crevice to the tall man the silver belt from the waist of my wife, two silver (solid) bangles. two gold earrings. I could not identify the said tall man. They then asked me to open the house-door. When I opened the door, Codagallayi dragged me out by the tuft, threw me on the ground, and tied my legs with a cotton rope. All the others struck me. I identified those who then struck me. They re-entered my house and took away from my box cash Rs. 130, 1 black blanket, 1 cloak (warm covering), 2 white turbans, 9 lower garments, 1 red lower garment, 2 jackets, 1 cotton carpet, 1 bill hook, 3 detonators, 3 crow bars, 3 pick axes, 2 iron buckets, as well as a nosering strung with a pearl, I ring worn in the right nostril, 2 silver కెర౯, 1 toe ring, 2 gold rings in the ears. When they were carrying away these properties, they put me into the house, chained the door outside and fastened it with a rope and went away. After they dispersed, I had the rope untied

through the hole in the door and from the street found that the eight gang-houses had their doors closed and plugged outside. I removed the plug at every house. The inmates thereof then raised an uproar and began to weep around me. In the meanwhile I sent Cheerancha Appadu and Adinarayadu to go to Chittipadu and bring the Village munsiff," I inspected the said gang-houses and secured the two empty boxes thrown out; at the village, obtained clue regarding the accused and brought five of them with the two boxes to the village Chavadi. They are—1 Boyam Gangadu, 2 Madiga Paledu, 3 Duragadu son of Anumadu, 4 Madiga Erradu, 5 Chingadu, younger brother of Madiga Kenchadu. The rest are absent from the village. I have reported the facts for your coneideration. Please to consider them.

(b)

In the Court of the District Munsiff of Vizagapatam.

O. S. No. 299 of 1875.

Kotappakota Chinna Venkata Reddi—Plaintiff

against

Gundlapadu Ramdoss—Defendant.

The written statement of the defendand filed under Sec. 110 of the Code of Civil Procedure.

(I) In the plan filed by the plaintifl, the title of Pattanna, the gumastah of the late arrack vendor, attaches only to the land marked D therein and it has been in the enjoyment of the said Pattanna and his heirs; while Pattanna and his heirs have no title to the other portions marked A, B and C, as these have never been in their possession and enjoyment.

(2) Neither Pattanna, &c., have therefore any manner of right to convey the said portion marked A, B and C nor the plaintiff to give up the same.

(3) About 60 or 70 years heretofore, Veerayya, the father of Pedu Jaggayya, uncle to the defendant, acquired the said plot marked A and constructed the house standing thereon, and ever since, he and after him, the said Jaggayya, have been in the possession and enjoyment thereof.

(4) For the reasons stated above, it never came into the possession and enjoyment of the plaintiff's uncle or the plaintift.

(5) The said Jaggayya had his daughter married to the defendant twenty years heretofore, and allowed him to live with him in the portion marked A; the defendant had therefore been in possession of the said portion marked A for the past 20 years, and has not been there in virtue of the rental agreement as alleged in the plaint.

(6) The men on behalf of the plaintiff came to the house of the said Jaggayya during his absence and with the ulterior intention of coming by the said land illegally, threatened the defendant, who was not fully aware of the particulars of the matter and not also literate, that they would unroof the house and cause other damage, and thereby coerced him to execute the rental agreement in question in the manner they desired, and as such the said deed is neither genuine nor valid. The defendant is in no manner liable by reason of the aforesaid rental agreement. No title will thereby accrue to the plaintiff.

The defendant, therefore, prays that the suit may be tried and dismissed with costs, and that the plaintiff may be directed to reimburse the costs of the defendant. Please to consider the matter.

1899.

1. పిప్పళ్ల పాపాశాస్త్రులు బావగారికి తమ బావమరిది రాముడు వ్రాసుకొన్న దేమంటే: రామయ్యపల్లెలో ఉండే మనవుభయుల మాన్యములను కరణమువాడు కౌలిపించి, ఆమాన్యాలకు 8 రూపాయలు యిచ్చేటట్టయితే మీకు యీసంవత్సరానికి నడిపిస్తాను, లేకపోతే లేదని తొందరచేసి మాముసలాయనచేత నాలుగురూపాయలు తీసుకొన్నాడు. ఈసారివర్షము వెనకచిక్కుకురిసి అతిశయమై వొకచేను జొన్నపంట బొత్తిగా పోయినది; ఒకచేను మాత్రము కొంచము బాగావున్నది. గనుక అవూళ్లో ఉండడానకు మనస్సులేక బద్వేలిలోచేరి కొంతమంది బుద్ధివిని ఆత్మకూరి వెంకట్రాముడు అనేవానిది ముత్తుయి కయ్యానున్న, యింకా తూమెడు న్నిరసపట్టా పొలమున్న, మనశేద్యాన సాగించినాను. నేనుబళ్లారికి వచ్చేటప్పుడు పయిరుపొట్ట కరుకుతో ఉన్నది మనము ఆ పొలానికి యేటా 20 రూపాయలు

యిచ్చినట్టయితే నాలుగుపుట్లవడ్లు వస్తవి. ఇదిగాక ఉప్పలపాటి సమాచారమే మంటే; మీరు వచ్చిన తక్షణము చిన్నవాడి ప్రయోజనము జరిపిస్తామని మనవారు చెప్పినారు. మీరు పోయినప్పటినుంచి యీదినమువరకు గుడిగుంటవద్దవుండే మీ ఖండ్రికలో మనకు గుడ్డురాలేను.

2. నవుఖుతీభూములు రాబట్టేనిమిత్తము దావాలు తెచ్చేవారు సాధారణముగా జమీందారులును మొఖాసాదారులును గొప్ప యినాముదారులును అయి యుందురు. వీరు నవుకరులకు సాధారణముగా భూములను ఇచ్చేటప్పుడు కట్టుబడి అనే పన్నుకూడ విధించి భూముల నిచ్చుచుందురు. ఇటువంటి దావాలలో దావాభూములు తమహక్కుఅయిన భూములనిన్ని, తమ పూర్వులు ప్రతివాది పూర్వులకు దావాభూములను నవుకరీ షరతుపైని యిచ్చియున్నారనిన్ని, ప్రతివాది తనకు విధ్యుక్తమయిన నవుకరీ చేసుకొనుచు కట్టుబడి చెల్లించేవాడనిన్ని, ప్రతివాది నవుకరీ తమకు జరూరులేదనిన్ని, భూమిని విడిచిపెట్టవలసినదని నోటీసుఇస్తే భూమిని విడువక తమయొక్క హక్కునుకూడ ప్రతివాది నిరాకరించినాడనిన్ని, వాదులు వాదించెదరు. ప్రతివాదులు ఆన్సరు దాఖలుచేయడములో దావాభూములు వాదుల పూర్వులవల్ల తమ పూర్వులకు సర్వ మొఖాసాగా యియ్యబడినవనిన్ని, నవుకరి యెన్నడూ చేయలేదనిన్ని, చిరకాలమునుంచి దావాభూములను నిరాటంకముగానున్ను స్వేఛ్ఛగానున్ను అనుభవించు చున్నామనిన్ని చిరకాల అనుభవమువల్ల వాదులదావాకు కాలదోషము ఆశ్రయించినదనిన్ని, వాదులు తమకు క్రమమైన నోటీసు యియ్యలేదనిన్ని వాదించెదరు. దావాభూములు వాదిపూర్వులవల్ల ప్రతివాదిపూర్వులకు నవుకరీషరతుపైని యియ్యబడినవా అనే ప్రశ్నను తీరుమానించుటకు పట్టా సాక్ష్యముగా ఫయిలుఅగుటకు అవకాశములేనపుడు, జమీందారిలోనుండు చిఠాలు, ఆవర్జా పుస్తకములు, రసీదు పుస్తకములు, ఇరసాలునామాలు వాదులతరపు సాక్ష్యముగా దాఖలు కావలెను. ఇరసాలు నామాలలో కట్టుబడిపైకము చెల్లినపుడు చలానావలె ఒక మిమో నవుకరులు సొమ్ముతో జమీందార్లకు తమ సంతకములతో దాఖలు చేయుదురు. దావాకు కాలదోషము ఆశ్రయించినదా అను సారాంశమును తీరుమానించుటలో, ప్రతివాది యొక్క అనుభవము లిమిటేషను ఆక్టు తాలూకు 2 వ షెడ్యూలు 144 వ ఆర్టికిలులో చెప్పబడిన ప్రకారము వ్యతిరేఖానుభవము కానియెడల వాదిహక్కు నశింపుకావడముగాని, ప్రతివాదికి హక్కు కలగడముగాని జరగదని నిర్ధారణ చేయబ

డును. దావాసొత్తు ప్రతివాది 12 సంవత్సరములకు పయి కాలము అనుభవించిన మాత్రమే ఆ అనుభవము వాదికి వ్యతిరేకానుభవ మనిపించు కొనతగదు. వాది హక్కు నిరాకరించుచు తాను దావాభూమిని అనుభవించుచున్నట్లున్ను, ఇటుల నిరాకరించి అనుభవించుచున్న సంగతి దావాకు పూర్వము 12 సంవత్సరముల పయి కాలముకిందట వాదికి తెలిసినట్లున్ను, ప్రతివాది తెలియపరచినయెడల ప్రతివాది యొక్క అనుభవము వ్యతిరేకానుభవ మనిపించుకోబడును. ఈ నిబంధనకులోబడి వ్యతిరేకానుభవము 12 సంవత్సరములకు పయి కాలము ప్రతివాది రుజువుపరచిన యెడల వాది దావాకు కాలదోష మాశ్రయించును.

3. కాపువాండ్లు తమ పశువులకు ఉపయోగములేని తక్కువయగు మేతను, ముఱిగిపోయిన నీళ్లను పెట్టుటవలన, యవి దినదినము క్షీణించుచూ బలహీనత జెంది శీఘ్రము చనిపోవును. మఱియు అవి మేయుటకై యేర్పడి యుండు బయళ్లనుకూడ తాము పైరుజేయుటకై యుపయోగించుకొందురు. ఇట్లు పశువుల మేతకుగా నేర్పడి యుండు నేలల నాక్రమించుకొనుటకన్న తాము జనులు కాపురము లేని ప్రదేశములకు కాపురము చేరుటనైనను, లేక వేరు వృత్తులలో ప్రవేశించుటనైనను ధర్మమగును. పైరుజేయుటకు తమకు ముందు తమ పశ్వాదులకు మంచి యాహారమును జేర్చి పెట్టుకొనవలసినది యావశ్యకము. వాటిసంతతి యభివృద్ధి జెందవలయునన్న దలంపుండినయెడల వాటికి తక్కువకాని మంచియాహారము బెట్టుటయు, వాటికి వాసయోగ్యములగు కొట్టములు గట్టుటయు, వాటిని వాన చలి యెండలనుంచి రక్షించుటయు ముఖ్యమైన యంశములు. ఎండకాలమున పలుతూరులును, ఇతరకాలములయందు దినము రెండు తూరులకు తగ్గకుండునట్లు తగుమైన నీళ్లు చూపించవలయును. ముఱిగిపోయిన నీళ్లుగల తొట్లలోను, అపరిశుద్ధమగు నీళ్లుగల చిన్నగుంటలలోను గొడ్లకు నీళ్లు చూపించుట వలన వాటికి యంటు రోగములు సంభవించును. సంవత్సరమంతయు ఒక్కతీరుననే వాటికి మేత వేయు కొరకు కసువు మొదలగువాటిని విశేషముగా యగుపడు కాలములోనే జేర్చిపెట్టుకొనవలయును. ఎప్పుడునొకేమితమైన యాహారము నిచ్చుటవలన వాటిజీర్ణకోశములు సరియైన స్థితిలో యుండి వాటికిరోగము లేవియును రాంజాలవు. వాటి మేతకై యుపయోగింపబడు కసువు పచ్చిక మొదలైనవి యశుద్ధముగానైనను నిస్సారముగానైనను ఉండినయెడల అట్టిమేతవలన వాటికి రోగము దప్పక కలుగును. తనకును తనకుటుంబమునకును చాలునంతటి తగుమైన యాహారమును సంపాదించను

సామర్థ్యములేని కాపువాడు తన పశ్వాదులను చక్కగా కాపాడుచు వచ్చుననుట నమ్మఁదగినది కాదు.

4. కడప రెండవతరగతి మేజస్ట్రీటు ఫయిలు 1880 వ సం॥ నెం 63 మొకద్దమాలో ముద్దయిని విడుదలచేసినట్టు చేసిన తీర్పుమీద క్రిమినల్ ప్రొసీడరుకోడు 272 శెక్షన్ ప్రకారము చేసుకొన్న అప్పీలు. ఈ అప్పీలు విచారణకు వచ్చినందున, యీ కోర్టు ఉత్తర్వును అనుసరించి పంపించబడ్డ రికార్డు ప్రొసీడింగ్సునున్ను అప్పీలు పిటీషనున్ను చిత్తగించి, అప్పీలు వాది చెప్పుకొన్న హేతువులను విని 1880 వ సం॥ ఆగష్టు నెల తే 31 దిన కోర్టువారు యీ క్రింద తీర్పును యిచ్చిరి. ఈ కేసులో ముద్దయి స్వాధీనములో 25 శేర్ల మట్టిఉప్పు ఉండెను. ఆమట్టి ఉప్పును రెండు సంవత్సరముల కిందట ముద్దయి తన పశువులకోసరము కొన్నట్టు సమాధానము చెప్పినాడు. వాడు అంత అధికముగా శేఖరించిపెట్టినందుకు కారణము కనుపడలేదు. తగుమయిన కారణములేకనే అంత విశేష పరిమాణమును తన స్వాధీనములో వూరక ఉంచుకోవడమువల్ల శిస్తు యెగవేయువలయునను తలంపు ముద్దయికి గలిగియున్నట్టు వూహించుటకు అవకాశమున్నదని మాకుతోచుచున్నది. ఆతలంపుతో ఆప్రకారము స్వాధీనములో ఉంచుకోవడమనునది, 187[illegible]-వ సంవత్సరపు 2 వ శాసనప్రకారము నేరముగా ఉండెను. ప్రస్తాపపు ఉప్పును తానుకొన్నట్టు ముద్దయి యొకరారుపడెను గనుక వాడు సదరుప్రకారము న్యాయవిరుద్ధముగా కొన్నట్టు మేము అభిప్రాయపడుచున్నాము. ఇది 1805 వ సంవత్సరపు 1 టో రిగ్యులేషన్ ప్రకారము శిక్షించబడతగిన నేరమయి వున్నది. సర్కారు తరపునగాని లేక సర్కారువారు స్పష్టముగా ఉత్తర్వు యిస్తేనేగాని ఉప్పు విక్రయించ కూడదని సదరు రిగ్యులేషన్లో స్పష్టముగా నిషేధించబడియున్నది. శిస్తు యెగవేయువలయునను తలంపుతోటి మట్టిఉప్పును ముద్దయి స్వాధీనములో వుంచుకొన్నట్టు ముద్దయిమీఁదు మేము నేరస్థాపన చేసి వానికి కోర్టువారు పదిరూపాయలు జులుమానా విధించుచున్నారు.

Translation.

1. To my honored brother-in-law Pippela Papa Sastrulu, Your wife's brother Ramadu writes as follows: The village accountant has taken a measurement of our inam lands at Ramayapalli, and he says that, if we pay (him) rupees eight he will leave it in our hands for this year and not otherwise, So he has extracted four rupees

from the old man. This time the rains have been late. When it rained excessively one field of great millet was entirely destroyed; one field alone is thriving tolerably well. I was not, therefore, willing to remain there and went to Badvel, where I heeded to the advice of some people and took three bushels of Atmakuri Venkatrama's land and one bushel and a half of puttah land. These have been cultivated. At the time I arrived in Bellary the crop was coming into ear. If we should give twenty rupees a year for this land, we should get four puttis (bushels) of grain. Now as to the news of Uppalapadu, our kinsmen say that, as soon as you arrive, they will perform the marriage for the boy. From the day you went away, we have not received one farthing from the farm near the temple well.

2. Those who institute suits for the recovery of the possession of service inams are usually zemindars, Mokhasadars and large inamdars. When they usually assign lands for service, the lands are assigned with quit-rent also imposed upon them. In such suits the plaintiffs contend that the title to the land vests in them, their ancestors have assigned the lands in question to the defendants' ancestors on condition of (the latter) performing service (to the former), that the defendant was bound to perform the prescribed service and pay the quit-rent, that they do not stand in need of the defendants' service and that when served with a notice to deliver possession of the land the defendant failed to do so and even questioned their title (thereto). The defendants, in filing their written statement, urge that the plaint lands have been assigned to their ancestors by the plaintiff's ancestors free of rent, that no service was ever performed, that from a long time they have been enjoying the lands in question unrestrainedly, and freely, that by reason of their immemorial enjoyment the plaintiffs' suit is barred by limitation and that the plaintiffs have not served them with a proper notice. When it is not feasible to file the puttah in evidence to determine the question whether the lands have been granted by the plaintiffs' ancestors to the defendants' ancestors for personal service, the cultivation accounts, the abstract accounts, the receipt books and the remittance lists of the Zemin should be filed in evidence. When the quit-rent is remitted in the remittance lists, a memo similar to the 'challan'

is presented with the amount by those who perform the service and signed by them. In determining the issue as to the limitation applicable for the suit, if the defendants' possession be not adverse as mentioned in article 144 of the second schedule to the Limitation Act, it will be determined that neither the plaintiffs' right could lapse nor the defendant's right accrue. The mere possession for 12 years by the defendant of the property in question will not make it adverse to that of the plaintiff. The defendant's possession will become adverse if it be proved by him that he had been in possession of the said land in defeasance of the plaintiffs' title thereto and that such possession in defeasance was known to the plaintiff for over 12 years prior to the date of the suit. The plaintiff's suit will be barred by limitation if the defendant proves his adverse possession for over 12 years subject to this condition.

3. By reason of the farmers supplying their cattle with an unavailing inferior fodder and putrid water, they become emaciated day by day and get weaker and soon die away. They utilise for cultivation even the meadows set apart for the cattle to graze. In lieu of thus appropriating the lands allotted for grazing cattle, it would be proper for them to inhabit uninhabited localities or to resort to other professions. It is essential that agriculturists should first secure a store of good fodder for their cattle. If it be aimed at to improve their breed, the important factors will be to provide them with sufficient and good fodder, to construct habitable sheds to stable them, and protect them from rain and cold. They should be sufficiently watered repeatedly during summer and not less than twice daily during the other seasons. They will be liable to contagious diseases if watered from the buckets containing putrid water and in ponds containing unclean water. In order to uniformly feed them throughout the year, straw, &c , must be collected when such is much available. By feeding them uniformly and moderately, their digestive organs are kept in order and they would not become affected with contagious diseases. If the straw, grass, &c., used for their fodder, be unclean and pithless, the cattle will unfailingly be affected with disease by such fodder. It is incredible that a cultivator, who has no skill to procure sufficient and proper nourishment for his family and himself, can well maintain his cattle.

4. Appeal under sec. 222 of the Code of the Criminal Procedure against the judgment of acquittal passed on the accused in case No. 63 of 1880 on the file of the Second Class Magistrate of Cuddapah.

This appeal coming on for hearing, upon perusing the petition of appeal and the record of the proceedings submittted in accordance with the order of this court, and upon hearing the arguments of the appellant, the court delivered the following judgment dated 31st August 1880:—In this case 25 seers of earth-salt were found in the possession of the accused. His explanation was that he had bought it two years before for his cattle. It does not appear why he laid in so large a supply and we think that the mere possession of such a large quantity without sufficient explanation would give rise to the presumption that there was an intention on the part of the accused to defraud the revenue. Such possession with that intention was an offence under Act II of 1818. The accused admitted that he had purchased the salt in question, and we find that he thus purchased it in an illicit manner, an offence punishable under Regulation 1 of 1805. Section 3 of that Regulation expressly prohibits the sale of salt except on behalf of Government or with their express sanction. We convict the accused of the possession of earth-salt with the intention of defrauding the revenue and the court fines him 10 rupees.

1911.

నేలటూరు గ్రామంలో మాగాణి నె 264 రు రు 29-6-0 లు శిస్తుగల య 5-34 ట్లు భూమికి ఆ 1876 జూలై నెల తే 11 ది్న నెల్లూరు తాలూకా తహశ్శీలు దారు వారి తావున దరఖాస్తు దాఖలు చేసి వుండగా, 2 ఫసలీలు గతించినప్పటికి మంజూరులోకి రాకుండా సాగుబడికాలం తప్పిపోయినపిదప 1879 వ సం॥ మార్చి తే 3 ది్న తహశ్శీలు దారు దరఖాస్తు మంజూరు చేసినందున, ఖామందుల వారు మార్చి తే 18 ది్న సునామణి కాలమందు బీడుశిస్తుకట్టివున్నారు. కాబట్టి మనవి వ్రాసుకో నేదేమంటే: ఈభూమి సాగుబడి చెయ్యడమునకు సకాలములో మంజూరు చేసి భూమి స్వాధీనంచెయ్యక 1879 వసం॥ యేప్రిలు నెల తే 1 ది్న భూమి స్వాధీనం చెయ్యడమున్ను, 2, 3 సంవత్సరములనుంచి క్షామంవల్ల జీవనం చెయ్యడమునకు శక్తిలేక వుండే వాణ్ని యిటువంటి నాకు అన్యాయంగా బీడుదండుగ శిస్తు అచ్చుకోవడమునకు శక్తిలేక వున్నవాణ్ని గనుక కటాక్షించి యిందుతో దాఖలుచేసు

కొన్ని యే గుర్తుఫారం ఖామందులవారు చిత్తగించి భూమికి కట్టబడిన బీటీశిస్తు ఙు 29-6-0 లు శిస్తు తోసివేయించి రక్షించవలసినది. లేదా శిస్తు తోసివేయించని యెడల యీ భూమి నాపేర పట్టాలోనుంచి తొలగించ గలందులకున్ను కూడా ప్రార్థిస్తున్నాను.

1859 వ సం॥ ది 9 ఆగష్టు తారీఖున నె 612 న్ను దయచేయించిన హుకుం ప్రకారం పులవర్తి వెంకట సుబ్బారాయుడు తాలూకు జగన్నాయకుల పాలెంలో కాలువఘట్ల క్రింద పడ్డ యీ నాం భూమికి పిరాయింపు రావలసిన భూమినిగు ఱించి పులవర్తి వెంకన్న వగయిరాలకు తమ హుకుం ప్రకారం యిదివరలో పాయింపు చేసివున్న భూమిలో సదరు వెంకటసుబ్బారాయుడికి యెంతభూమి రావలసివున్నదో అంతభూమి ఆబా॥ భూమిలో వెంకటసుబ్బారాయుడికి పాయింపు చేసి అందుల మసాతు జాపితావగయిరాలు పంపించవలసినదని ద్రాక్షారామ సముతు దారు పోతరాజు అక్కయ్యకు వుత్తరం వ్రాసి వున్నందున, అర్జీదారు అయిన సదరు వెంకటసుబ్బరాయుడుతాలూకు కాలువఘట్ల క్రింద పడ్డ భూమి మసాతుచేసి అందుకు పిరాయింపు రావలసిన భూమి దామాషాయి ప్రకారం వెంకన్న వగయి రా యీనాందార్లకు పాయింపుచేయగలందులకు 1266-వ ఫసలీలో సెలవ్రఅయివున్న భూమిలో యిలు 0-7-0 ట్లు భూమిన్ని సదరు వెంకట సుబ్బరాయుడికి పాయిం పుచేసి, ఆ సముతుదారు అందుల మసాతు జాపితా పంపించినందున సదరు మసాతు జాపితా యిందుతో పంపించుకొంటిని. దాఖలు చిత్తగించ కర్తలు.

మరిన్ని సుబ్బరాయుడు తాలూకు కాల్వల ఘట్లక్రింద పడ్డ భూమికి రావల సినది స్న 1263 ఫసలీలగాయతు స్న 1265 ఫసలీవరకు ఫసలీ 1 కి రు 4-1-6 లు చొప్పున రు 12-4-6 లున్ను, హుజారులో వెంకన్న వగయిరాల తాలూకు యిప్పిం చవలసివున్న సొమ్ములోనుంచి 1266 ఫసలీలగాయతు 1268 ఫసలీవరకు ఫసలీ 1 కి రు 4-1-6 ల చొప్పున రు 12-4-6 లున్ను, యిప్పుడు పాయింపుచేసిన భూమి తాలూకు సొమ్ము పులవర్తి వెంకన్న వల్ల వెంకటసుబ్బరాయుడికు యిప్పించవలసి వున్నదనే సంగతులతో జగన్నాయకులపాలెం గ్రామ మునసబు, కరణము పెత్తిన దార్లు వ్రాయించి దాఖలుచేసిన కయిఫియ్యతు యిందుతో పంపించుకొంటిమి; దాఖలు చిత్తగించి వెంకన్న వగయిరాలకు యిప్పించవలసిన బా॥ హుజారులో నిల్వవున్న సొమ్ములో రు 12-4-6లున్ను వెంకన్న భుక్తములో వుండి యిప్పుడు

హుకుం ప్రకారం పాయింపు చేసివున్న భూమి బా॥ 3 ఫసలీల తాలూకు రు 12-4-10 లున్ను జామలా రు 24-9-4 లున్ను పులవర్తి వెంకటసుబ్బరాయుడికి దయ చేయించడమును గురించి ఖామందుల వారిచిత్తప్రవృత్తి ప్రకారం జరిగించగలందులకు ప్రార్థిస్తున్నాను.

కాట్రగడ గ్రామమునందు మాసమిష్టిని కరిణీకం యీనాంవున్నది. సదరు గ్రామ కరిణీకం మాఅన్న నిత్యానందు పట్నాయుడు సదరు గ్రామంతాలూకు నగరురుసుములు అనుభవిస్తూ నౌఖరీచేయుటకున్ను సదరు యినాం సోదరులము నలుగురము అనుభ విస్తూ వుండుటకున్ను మాలో మేము లోగడ యేర్పాటు చేసుకొనియున్నాము. ఇట్లుండగా యీనాం డిప్యూటీ కలెక్టరు వారు యీనాములు పైసలా యతీ చేయుటకు పర్లాకిమిడి దయచేసినప్పుడు గ్రామకరణాలకు స్టేటుమెంట్లు దాఖలుచేయుటకు ఆర్డరుచేసినందున సదరు కాట్రగడ గ్రామము తాలూకు యినాం స్టేటుమెంటు మా అన్న నిత్యానందు పట్నాయుడు దాఖలుచేసినప్పుడు అనుభవదారు కలంలో మా పేర్లువ్రాసి ఏక నకలు మాకుకనపర్చి ఆసలు స్టేటుమెంటులో మాసోదరులు ముగ్గురు పేర్లు తగ్గించి దాఖలు చేసివున్నాడు. ఆసంగతి మాకీసరికైనా తెలియకుండా వుం డెను. యిప్పుడు సదరు స్టేటుమెంటు తాలూకు పబ్లికు నకలు తెప్పించిచూడగా మాపేర్లు తగ్గించి తన పేరువ్రాసి దాఖలుచేసి మాపట్ల చాలాఅన్యాయం జరిగించి యున్నాడు. సదరు యినాం మాసమిష్టి అనుభవ మవుతూవున్నది. కాబట్టి ప్రభువు వారు మాయందు కటాక్షించి పర్లాకిమిడి డిప్యూటీ తహశ్శీలుదారు వారి తావుకు మా అర్జీ పంపించి వారివల్ల సదరు కాట్రగడనాయుడు రయితులను విచారించి వార్సుదారు కలంలో మాఅన్న తగ్గించియున్న మాముగ్గురు పేర్లు నమోజా చేయించి మాసమిష్టిని పట్టా దయచేయించుటకు ఆర్డరు జారీ చేయించ గలందులకు ప్రార్థన.

1300 ఫసలీవరకు మాగాని హెడ్డులో చేరి ఆ ఫసలీ మార్చిలో ధారాళ ముగా నీరు రొక్కడము యిబ్బందిగలభూమి అవుటచేత మామూలు ప్రకారం విడుదలబుట్టగా భూములు బంజరుగా వున్నందుకు, యింజనీయరువారు 1301 ఫసలీ సెప్టెంబరు నెలలో వచ్చిన కృష్ణపక్షదకు కపిలేశ్వరపు కాల్వగట్టు తెగబడడము వల్ల అమీనుపురము వగయిరా గ్రామములకు యీ కాల్వనీరు అగత్యము లేకుండా ఆరేంజిచేసి, మా గ్రామమయిన గరికపర్రు మెరకవాలు భూములకు ఆ సంవత్సర మునకు మాత్రము అడ్డివేసుకొని నీరు వుపయోగపర్చుకోవలసినదిగా శ్రీయింజనీ

యరు యిలాకావారు మూజువాని వుత్తర్వు యిప్పించినారు. ఆ ప్రకారం నమ్మి సకాలములో దరఖాస్తులుచేసి సాగు చేసుకున్నాము. సాగు చేసికొన్న కొన్ని దినములకు డెల్టా సూపరింటెండెంటుగారు మా గ్రామ కరణమును పిలిపించుకొని సాలు గుజస్తాబాపతు విడుదలపెట్టి దరఖాస్తులు చేసినభూములకున్ను 1301 ఫసలీసాలున నూతనముగా చేసిన దరఖాస్తు భూములకున్ను స్టేటుమెంటు దాఖలు చేసుకొని వున్నారు. మేము సాగుచేసికొని సదరు భూములు ఫలింపజేసుకొని యున్నాము. ఇట్టి సంగతిలో 1301 ఫసలీ సాలుకు కిస్తిబంది ప్రకారం మామూలుగా రు4-0-0 లు తీర్వయున్ను రోడ్డు ఫండుయున్ను వసూలుచేసి జమాబంది అయిన యిరవయి రోజులకు యిందుతో దాఖలుచేసిన పబ్లికు సె 2 గు యే గుర్తునకలు దాఖలా ముగ్గురు ఆసామీల భూములకున్ను తక్కిన కరణము లెఖ దాఖలలో ఆసామీవారి భూములకున్ను జమాబందిలో య 1 కి రు 6-0-0 లు తీర్వ కట్టినారు అని గ్రామమునసబు కరణములు మిగిలిన రు 2 లు తీర్వయున్ను వసూలు చేసినారు. మేము దరఖాస్తు చేసికొన్నప్పుడు తహశ్శిలుదారు వారుకాని, తహశ్శిలు దారుగారు డెల్టా వారికిపంపిన స్టేటుమెంటు ప్రకారం తసికి చిత్తగించినప్పుడు వారుగాని, మమ్మున యీ భూములు సాగు మంజూరుచాయలేదని వుత్తరువులు యిప్పించి యుండలేదు. అధికార్ల వుత్తరువులు ఆయాసకాలములో మాకు తెలియక యీచిక్కు చివరకు కలగడంచాత గుజస్తాకేగాక యింతటనుంచికూడా అన్యాయం సంప్రాప్తమయినది. గనుక మా మొర విచారణచేయించి సాలుగుజస్తా తీర్వ మాఫు చేయించి మంజూరు యిప్పించవలసినదనిన్ని యీ 1301 ఫసలీనుండి యీ భూములకు య 1కి రు4-0-0 చొప్పున తీర్వ మాఫు చేయించవలసిన దనిన్ని దీనులమయిన రయితులము ప్రార్థిస్తున్నాము.

Translation.

The durkhast application submitted on 11th July 1876 in respect of wet land No. 264 in Nelatur village measuring 5 acres 34 cents assessed at Rs. 29-9-0 was kept pending for 2 faslis and the said land assigned on the third of March 1879, by the Tahsildar after the expiry of the cultivation season; and the waste has been charged at the time of settlement on the 18th March. I, therefore, submit as follows: the said land has not been assigned in time for cultivation and possession taken only on the first of April 1879; I

am, owing to scarcity, unable to carry on the livelihood, cultivation, &c., during the past 2 or 3 years, and am now forced to pay wrongfully the assessment on waste land. I, therefore, request that the authorities would kindly consider the statement marked A herewith filed and cancel the amount of Rs. 29-9-0 charged upon the land. If the assessment be not cancelled I further request that the land may be expunged from the puttah in my name (that is), that relinquishment of the land by me may be accepted.

In pursuance of (your) order No. 612, dated 9th August 1859, the Revenue superintendent Potaraju Akkayya of Draksharama has written (to me) submitting measurement lists, etc., of the lands to be assigned to Pulaparthi Venkatasubbarayadu in exchange for the lands acquired for channel banks in Jagannayakulapalium out of the extent already assigned to Pulaparthi Venkanna, etc. The lands of Venkata Subbarayadu acquired for the channel banks have been measured, and the land to be given in exchange therefor, out of the extent allotted for Venkanna and other inamdars in fasli 1266 in respect of the said acquisition, would be 10 cents which has been assigned to the said Venkatasubbarayadu. The measurement list forwarded by the said Revenue superintendent, I herewith submit. Please consider it.

I also herewith forward the statements of the village munsiff, the kurnam and the respectable residents of Jagannayakulapalem, mentioning among other things, that in respect of the land acquired for channel banks the said Subbarayadu has to be paid Rs. 12-4-6 for faslis 1263 to 1265 at Rs. 4-1-6 for each fasli, that Rs. 12-4-6 has to be paid from the Huzur out of the sum to be disbursed to Venkanna, &c. for faslis 1266 to 1268 at Rs. 4-1-6 for each fasli, and that the amount for the acquisition has now to be paid to Venkatasubbarayadu by Venkanna and others; please consider this. I request you will kindly direct according to your discretion that Pulavarthi Venkatasubbarayadu may be paid Rs. 12 4-6 out of the amount kept in deposit and payable to Venkanna and others and Rs. 12-4-10 for the three faslis in respect of the land now transferred but hitherto in the possession of Venkanna, or in all Rs. 24-9-4.

Our family owns inam land granted for kurnamship in Katragada village. We have settled among ourselves that my elder

3. గడచిన జనవరి నెలలో తిరుచనాపల్లి జిల్లా సమయపరము అను నూరిలో జరిగిన జంతు ప్రదర్శనమున చుట్టు ప్రక్కలయందుండు గ్రామములనుండి మైసూరు రాజ్యమందుండియు అనేక వేలకొలది పశువులు దీసుక రాబడినవి. వాటిలో మైసూరు నందుండి తేబడినవి పెక్కు చక్కనైయుండెను. ఆ ప్రదర్శనమునకు అగ్రాసనాధిపతియైయుండిన డార్లింపిల్ హే అను దొరవారు పశువుల సంరక్షణను గురించి గడచిన సంవత్సరములలో జేసిన యుపన్యాసముల వెంబడించి కొన్ని విషయములు నుడివిరి. అవియేవి యనిన, "పశువుల సడుకడుకు దూడ లీనునట్లు జేయుట వాటికి మిక్కిలి చెఱుపును గలిగించును. పశువుల యొక్క పాలు పొదు

గుల విషయమై యధిక జాగ్రత గలిగియుండవలయును. ఈనుటకుమునుపు పశువునకు పొదుగు బలిసి యందుచేత యసౌఖ్యముగా యున్నదని దోచినయెడల యప్పుడే పాలును పిండివేయుట మంచిది. ఆ వాపును తగ్గించనియెడల పశువునకు కష్టమధికమై యీనునప్పుడది శాంతముగాయుండుట వదలి మోటుతనము కలిగియుండును."

4. ఈ సంవత్సరములో సకాల వర్షము లేనందున కొన్ని మెట్ట గ్రామాదులలో పంట లేత అయినది, కొన్నిచోట్ల భూమి దున్నడమునకు ప్రయత్నం చేసినప్పటికి భూమి బిగుసుకొని వున్నందున నాగటి కర్రు భూమిలో బాగుగ దిగక నాగలిసాలు పడుటయే కష్టమయినది. నువ్వు, బొబ్బర, మినుము, ఆముదాలు వీట్లకు తెగులు తగిలినది. వెర్రి తలలు వేసి చాలాంభాగము చెడిపోయినది. పూనాస బాగుగనే యున్నది. మామూలు పల్లం బాబతు పల్లంభూములుసాగు విషయములో కాల్వల నీరు సకాలములో వచ్చినందున ఆకు మళ్ళు వేసుకొనుటచే ఆకు అక్కరకువచ్చి నాటు వెయ్యబడ్డది జమీందారీ వూళ్ళలో కొన్నిటిలో అగ్రహారీకులకున్ను జమీందారుకున్ను పుట్ల కట్టుబడి విషయమైన తకరారు ఫయిసలు కానందున వాళ్ళ భూములకు నీటి దరఖాస్తులు చేయక సాగుబడి చెయ్యలేదు. గత ఫసలీలలో సాగు అయిన కొన్ని భూములు యీ సంవత్సరం కొల్లేటి ముంపులో నున్నందున సాగు కాలేదు. చిన్నవాడ గ్రామంలో వుండే అనాది బంజరు భూములకు యీ సంవత్సరం కొందరు పాయకారి రయితులు దరఖాస్తులు చేసుకొని వున్నందుకు మంజూరు నిమిత్తము యేలిన వారికి విశదపరుచుకొనియుండేటే వుత్తరువువచ్చి యుండనందున సాగు కాలేదు. పోరంబోకులలో నుండే మోతరఫాను గురించి యీ సంవత్సరము కలాలీలు కట్టుకట్టి దరఖాస్తులు చేసియుండలేదు. కసబు కాలంకూడా మించిపోయినది. నీలి ఆకు బాగా వున్నది. యీ సంవత్సరం ధర కలిగియున్నందున మొదటి కోతలోనే ఆసామికి చాలా లాభంవచ్చినది. నీలి తోట్లకు యెంతమాత్రం విరామం లేకుండా పని జరుగుతున్నది.

5. మనకు చంద్రపాటి శ్రోత్రియంలోవుండు కొన్న ముక్తా భూములు అన్ని ప్రస్తుతం పరాయీల పాలయిపోతూవున్నవి. ఎట్లాగంటే ముందు మనకు ముక్తా వహీని కవులు యిచ్చిన ఆ శ్రోత్రియందార్లు యీసాల్ ఫురువున అనగా యీ ఆషాఢ శుద్ధ 5 లనాడు నాగుల అప్పన్న వద్ద యెచ్చు ముక్తా మొకరు చేసుకొని అతనికి కవులు వ్రాసి యిచ్చి రిజిష్టరున్ను చేయించినారు. ఆ వర్తమానం నాకు తెలిసి మొన్న కొంచం వానకురిసి పదనుపడగానే ముళుం తోటల్లో బాడఖ

పంపు దుక్కి దున్నేకోసరం అరకలు తోలుకొని జీతకాండ్లతోకూడా నేనున్న పోతిని. పోయినంతలో నాగుల అప్పన్న మన అరకలు మళ్ళ దోలించి నేను యిజాఫా శిస్తు కింద మక్తా పహాని కవులు పుచ్చుకొని వున్నాను యీ తోట సాగుబడి హక్కు నాకేగాని మీకు లేదు అన్నాడు. కానాసేపు పోరాడినప్పటికిన్ని తోట కంతకూడా తియ్యనివ్వక పోయినాడు. అంతట నేను వానితో పోరాడ లేక శ్రోత్రియందార్ల వద్దకుపోయి యేమి యిట్లు జేసినారే యిది సరా అని యడిగితే వాళ్ళు "మీ అన్న అమాని పహానేగాని మక్తావహాని తాను సాగుబడి చేయ చాలను అని చెప్పినాడు. అందువల్ల మీ కవులు తీరక పోయినప్పటికిన్ని మేము వేరే కవులు యిచ్చుకొన్నాము. మరిన్ని అతడు మాకు యిజాఫా కన్నం యిచ్చేటట్లు ఒప్పుకొన్నాడు. ఒల్లీవల్లన మీకు కవుల్లిచ్చి తెల్లవారి లేస్తే కచ్చాకూతలు కూసుకొంటూ వుండేదానికంటే కావలెనన్న వాళ్ళకు యిచ్చి యెచ్చు కన్నం పుచ్చుకోవడం సరో కాదో నీవే యోచించుకో" అన్నారు. వారిమీద తోడు తోనే సప్మేరి దావా అయినాచేసి భూములు దఖలు చేసుకొందామంటే వాళ్ళు యిచ్చిన ముచ్చలికా యెక్కడపెట్టి పోయినారో యెక్కడ వెదికినా చిక్క లేదు, ఇప్పుడు కొంచము తొలకరించి దుక్కికి. మంచి కొపుగా వున్నది. ఇప్పట్లో దుక్కికి ఖరువు చేయకపోతే పుబ్బ కార్తెలో చల్ల కానికి పాలము లాయఖుపడదు. ఆజూబాజూ తోటలేమి మాగాణి భూమిలేమి దున్నుతూ వున్నారు. మరిన్ని జరీబు భూములన్ని దున్ని పొగనార నాటుతూవున్నారు. ఈ సమయంలో చేతులోవున్న పొలం నాచుకొని కజ్జా కొత్తయిన పగవాండ్లు లేని పోని ముత్తబీలు పన్ని యిబ్బందీలు పెట్టుతూవున్నారు. అందుకు తగినట్లు యెదురు మొహరా చేసేటందుకు నాకు తగిన మద్దత్తుగాని సలహాదార్లుగాని లేక పోవడంవల్ల యెందుకున్న పాలుపోక కల్యాట్లు పడుతూవున్నాను.

6 నళనామ సంవత్సరం జేష్ఠ శుద్ధ తదియనాడు పుట్టిన తనఖా కవులులో నుదహరించిన మక్తా బాబత్తు మావులూరు సుబ్బయ్యగారికి ఆచ్చవలసినందుకు యిదివరకే తను వద్ద బదలు పుచ్చుకొన్న రొఖం ౨౭౫, కుటుంబపోషణార్థం దఫాలవారీగా ప్రాంసరి నోట్లు పైన మీవద్ద నేను పుచ్చుకొన్న కల్లు మొత్తం రూ ౧౪౯, నిరుడు నాకోరు భూములు సాగు చేయుటకుగాను తను పేరట తాకట్టు పత్రం వ్రాసియిచ్చి తీసుకొన్న రూ. ౭౫ వెరశి రూపాయలు (౫౦౦) ఆయుదువందలు యిందుకు వడ్డీ రూ ౧౦౦ కి నెల ౧-కి ౧॥ చొప్పున చేరే అసలు

ఫాయిదాలకు యీడుగా పెట్టివుండే స్థావరాస్తి వివరం ఓంగోలు సబ్ డిస్ట్రిక్టులో చేరిన పల్లూరు గ్రామంలో కోరు మాగాణి సర్వే నెంబరు ౮౧౩ విస్తీర్ణం యే. ౧-౫౮ సెంట్లు యిందుకు సరిహద్దులు తూర్పున గొబ్బరతోట, పడమర డొంక, దక్షిణం దండుదారి, వుత్తరం వాగున్ను సాగచముడు కర్రయున్ను.

English Translation.

1. They are called koravas by the Tamilians (in the south). In the north they are known as Korachas, and Erukulas in the circars. These are the offspring of one of the largest tamil class of theives in India. They live by committing dacoities. Ordinarily they halt outside villages. They usually select dry places with hillocks. They grow their ugly hair on the head long and roll round the tuft on the head. They wear a cloth round their loins. There will also be a slinged pouch sewn with various colored cloths. Their females wear necklaces strung with shells, cowries and variegated beads. These are expert house-breakers. Of the proceeds of the thefts, they will bury the properties in concealed places near their camp and coolly go to their huts only with the ready money. They will commit cattle thefts widely. For their weapon, they use an iron implement rimmed with steel. Ordinarily they will not confess their crime. They will conceal the stolen property in drains, hay-ricks and wells.

2. When a dry crop is raised on a single-crop wet land, and when water is available in the season in the irrigation source, ordinary wet assessment will be imposed. But if irrigation has never been supplied, or supplied when not possible to supply it, or when not supplied sufficient for the requirements of crop and if the field is not irrigated, only a dry assesssment will be charged. In the matter of irrigation of dry lands, the collector may, at his discretion charge wet assessment on the whole extent of the field, or, in addition to the dry assessment on the extent of the whole extent of the field, charge the water-rate prescribed for the crop on the actual extent irrigated. However, in the latter case, the consolidated assessment as above, should not exceed the single wet assessment on the whole land.

3. On the occasion of the cattle show held in January last at Samayavaram in the Trichinopoly District, thousands of Cows

were brought from the adjoining villages and the Mysore Province. Among them, those from the Mysore Province were the best. Mr. Darlymple Hay, the President of the said show, made some suggestions following the lines of his lectures delivered in the past year in the matter of cattle preservation (breeding.) They are—"Causing them to calve frequently would do them much harm. Great care should be taken in the matter of the milk udders. Prior to calving if the cow's udder appear distended resulting in discomfort to the cow, it would be well to milk the cow immediately. If the swelling be not reduced, the labour will be intense for the cow, and when calving it will not be calm but vicious."

4. Owing to the failure of the timely rains, the crops are young in the villages in drier parts; in spite of endeavours to plough the land, the soil was hardened and the ploughshare could not sufficiently sink into the ground and furrows could not be made out. The gingelly, a black species of pulse, black gram and castor plants have become blighted. The wild melon has for the most part been damaged. In the matter of the cultivation of the immemorially wet lands and those brought under wet cultivation, as water was available in time in the irrigation channels, seed beds were prepared and the seedlings have matured and been transplanted. The dispute between the beneficiaries and the zemindar in respect of the rent based upon the outturn remained unsettled, and they have not applied for water to cultivate those lands in some of the zemin villages. Some lands cultivated in the last fasli became submerged in the waterspread of the Colair; these have been left waste in the current fasli. The applications made in the current year for the immemorial waste lands in Chinnivada by some temporary tenants were submitted for approval to the higher authorities; as orders have not been received thereon, those lands were not cultivated. The abkari renters have entered into a combination among themselves in the matter of the payment of the tree-tax on palmyras and have not applied therefor. The toddy-drawing season has also expired. The indigo plant is flourishing. As the price was high this year, the ryot has derived good profit in the first cutting alone. The indigo vats are being worked incessantly.

5. Our lands on fixed rent in Chandrapati Shrotriam are being appropriated by others. The shrotriemdars, who leased the

lands on fixed rent, had, at the beginning of the fasli, i-e., on the fifth day of the bright lunar fortnight of Ashada (June—July), leased them to Nagula Appanna for a fixed enhanced rent and executed a registered lease deed. Having learnt the affair, and it having rained a little the day before yesterday, I went in season taking ploughs with bullocks and servants to plough the land known as Badanapampu. When I went, Nagula Appanna drove our ploughs with bullocks out of the land saying that he had leased the land for enhanced rent and none but he has any right to the garden land in question. Although I strived for a sufficiently long time he went away restraining me from even opening the way of ingress into the land. Unable to contend with him, I went to the shrotriemdars who, when questioned by me as to the propriety of their action, said your elder brother expressed that he would not cultivate it on fixed rent but only on Amani (for share in the produce), and thereupon we leased it to another though your lease remains un-expired. Moreover the new lessee has promised to pay us enhanced rent. You had better consider whether it is right or wrong to lease the land to those who require it for an enhanced rent in lieu of leasing it to you who are unwilling and who prattle now and then." When I thought of filing a summary suit against them immediately to come by the possession of the lands, the muchilika issued by them was not found though everywhere searched. It is not well-suited for the first ploughing. In case ploughing is not commenced now, it will not be fit for sowing in the month of Ashada when the moon is in the first mansion. The adjoining garden lands and the wet lands are being ploughed. The garden lands have also been ploughed and are being transplanted with tobacco and hemp. At this time, having snatched away the lands from us, our rowdy enemies devise vain trickeries and submit us to difficulties. There being no one to assist or counsel me in opposing them, I am undergoing difficulties without undertaking anything.

6. For the amount payable to Mavuloor Subbayya towards the fixed rent referred to in the assignment deed dated the third of the third lunar month in the Nala year, the amount of loan taken from you is Rs. 276, the total of the amounts received from you on the promissory notes for the maintenance of the family is Rs 149, the

amount received from you for cultivating lands in my tenancy on the mortgage deed executed in your favour, Rs 75, in all Rs 500 (Rupees five hundred). The particulars of the immoveable properties mortgaged for the above principal and interst thereon at one rupee per month per hundred is survey No. 813, measuring 1 acre and 24 cents of wet tenancy land in Vallur Village of Ongole sub-District, bounded on the east by the cocoanut garden, on the west by a cattle-path, on the south by a high road and on the north by a torrent and a bush of prickly-pear.

1921.

1. మారి లేక మసురు జాడ్యము (Rinderpest or cattle plague), ఈ దేశపు అనేకభాగములలో తఱచుగా తటస్థించునట్టియు ప్రాణాంతకమైనట్టియు జాడ్యము. ఒక జంతువుకు రోగపు అంటుసోకిన తర్వాత ఒకవారము మొదలు పదునాలుగు దినములవఱకు అది జబ్బుపడును. మందలో శీఘ్రముగా ఆవ్యాధి వ్యాపించును. రోగముయొక్క సరియైన స్వభావమునుగుఱించి ఆరంభములో చెప్పుట కష్టము, కాని, పోనుపోను మిక్కిలిస్పష్టమైన లక్షణములు కనబడును వీనిలో ఎత్తు పడునటుజేయు మిక్కిలి యధికమైనబలహీనత: శరీరముయొక్క మాంసకండరములు వింతగా కొంకరలు పోవుట తఱచుగా నెత్తురుతో కలిసి పాఱుకొన్న పేడ మిక్కిలి కంపుతోను ఒకవిధమైన వాసనతోను విస్తారముగ పాఱుకొనుట, ముక్కు నోరు వీటి లోతట్టు చర్మము మీదను ఆడజంతువుయొక్క అవయవములను పాల పొదుగును కప్పియుండు వాని వంటి చర్మము యొక్క కొన్ని భాగముల మీదను ఉండు సన్నపాటి బొబ్బలు, మిక్కిలి వింతైన దగ్గును, సాధారణముగానుండును. చచ్చిన తర్వాత ప్రేగులు, పొట్టయు, ఇవి ముఖ్యముగా రోగపూరితమయినట్లు కనబడును. చెడురక్తపు నాడులనుండి వెడలిన నెత్తుటి మఱకలు పెద్దవి శరీరము యొక్క నానా భాగములలో కనబడును. పశువులకు ఈ వ్యాధి సంభవించును. వానినుండిగొఱ్ఱెలకు కలుగవచ్చును. ఇది మిక్కిలి సోకుడు వ్యాధి. దీనిని సామాన్యపు రక్త విరేచనము లనుకొని భ్రమపడకూడదు. రక్త విరేచనములు కలిగినప్పుడు నోటియందు బొబ్బలు ఉండవు. మఱియు ఇకమీద చెప్పబోవు రోగముఖంటిదే యని కూడ భ్రమపడకూడదు. ఆ రోగము వల్ల అపాయము మిక్కిలి తక్కువ.

2. ఇప్పటికి సుమారు యిరువై రోజుల క్రిందట దీపావళీ పండుగ యింకా మూడు రోజులున్నదనగా ఎకజయవారము నాడు ప్రొద్దున అంబళ్లు పూట, శ్లేను,

నాగ్రాసవాండ్లు, కమతవాండ్లు, నాయెద్దులు, నాగేలి పగయిరా కొరముట్లుతీసికొని యీవూరికి వాయవ్యమూలనవుండే నాడేల వాని బీ౹౹ అనే మడికి వెళ్లుచుంటిమి. వూరుదాటిన తర్వాత నాలుగుచేల పట్టుదూరములో మంగల నారిగాడు మాకు యెదురుబడ్డాడు. వానిని నేను పలుకరించడములో, తాను కావలియుండే తన తోటలోపసుల పిల్లవాండ్లు తమ పశువులను, గొఱ్ఱెలను తెచ్చి పైరు మేపను విడిచినావనిన్ని తాను "మీ అమ్మ నాయాండ్లలారా యీలోసి అట్లా పసుల తోలుతారు మీ కూబలపడబిండి యేమకవిఱచి పంపెదను పసుల గొఱ్ఱెలను తోలుకొని పారిపొండి" అని అంటే వాండ్లు వినక తన మీదికి కఱ్ఱెత్తి పశులను యెగతోలినవి అను, తాను భయపడి తన అయ్యను యీ నడచిన వృత్తాంతము చెప్పుదామని పోతూవుండేట్టు చెప్పినాడు యింతలో వాని అయ్య, ఆయన తమ్ముడు, వాండ్ల మేనల్లుడున్ను యెదురుపడిరి. నారిగాడు తన అయ్యతో యామారెడ్డి పసులవాండ్ల పల్లె మేపింపబడెనదని చెప్పెను. అందరు కలిసి మడికాడికి పోతిమి. ముండ్ల వరి పయిరు బుదనికి మేపియుండిరి ఓరీ మీ యిండ్లు కాలిపోను, మీయాండ్లు ముండమోయా, మీకార్యము తిరిపెపు వానిపైన సాధించవలెనా? పయిరు నేలపాలు చేస్తిరి. అంటూ, నారిగాణి ఖామందు పసులవాండ్లవద్దే యుండిన యామారెడ్డి కాడికిపోయెను. వార్లు వార్లు కలియబడిరి. ఒఱ్ఱెలతోను మేడితోకలతోను జవురుకొనిరి. మేము పదిబార్ల దూరములో ఉంటిమి తర్వాత దగ్గిర పోయిచూస్తే మంగల నారిగాణి యజమానుడు క్రింద తేలకండ్లు వేసుకొని వెల్లఒకపడియుండెను. ముక్కున చీమిడి కారుచుండెను. పొట్ట పగిలి నాలిక కఱచుకొని, నరాలు యెక్కడి దక్కడ నీలుగుకొనిపోయియుండెను. మాటలు తప్పిపోయి, తెలివితప్పియుండెను అంతటసార్జెంటు జవానులు వచ్చి యామారెడ్డిని ఖయిదుచేసుకొని బేడీలు వేసి నారిగాని యజమానున్ని ఒక నులకమంచముమీదనున్న తీసుకొని పోయిరి. స్టేషను చేరేకాడికి ప్రొద్దు క్రుంకిపోయి అరచేతి గీతలు అగపడని పడక వుండినది.

3. రైతులు భూములు కౌలుకు తీసుకొనెదమనునప్పుడెల్ల గ్రామోద్యోగస్థులు తహశీలుదార్లకు రిపోర్టు చేయవలయును. నాగజెముడుతోనిండియుండు బంజరు నేలమీద ఏమియు లేకుండ శుభ్రపఱచుటకొఱకు కలెక్టరు ఇష్టానుసారము 5 సంవత్సరములనుండి 20 సంవత్సరములవఱకు భేదించు కాలమునకు శిస్తు చెల్లించనక్కఱలేనికౌల్లు ఇయ్యవచ్చును. దట్టపు అడవిగల భూమినిగాని లేక పఱ్ఱెలనుగాని లేక గడ్డితోనిండియుండెడు భూములనుగాని ఆబాదుపఱచుటకొఱకైనను పచ్చి ఎరువుకుగాను చెట్లను లేక పొదలను పెంచుకొఱకైనను మఱియు

అట్టివిశేష సంగతులకొఱకైనను కాలము అప్పుడప్పుడు హెచ్చింపబడుచుండే బాబతు కొల్లకూడ ఇయ్యవచ్చును.

4. ఒక హిందువు ఆతడు నేర్చిన విద్యవల్ల సంపాదించే సొత్తు సదరు విద్య సమిష్టి కుటుంబము యొక్క ద్రవ్యమును ఖర్చు పెట్టిగాని సమిష్టి కుటుంబములో చేరిన వాని ఉపాధ్యాయత్వము వగైరాలవల్ల గాని నేర్పింపబడినదైనను అతనియొక్క ప్రత్యేకమైన సొత్తుగా భావింపబడేటట్లు చేయుటకై ఒక చిన్న చట్టము తయారు చేయబడి జనులయొక్క ఆకళింపునిమిత్తమై యున్ను, వారి సమ్మతా సమ్మతములను తెలుసుకొనుటకొరకై యున్ను ప్రకటించినమీదట అది అంతటిలో మొదట అడుగంటేపోయెను. దానిలో 'విద్య' అనుమాటకు ప్రథమ శిక్షా సంబంధమైనను సరే, పూజ్యతగలదయినను సరే, సాంకేతికమైనను సరే, శాస్త్రసంబంధమైనను సరే, చదువు అనిన్ని, వృత్తకము, కాయకష్టము, లేక జీవనోపాయము జరుపుటకు ఒకనికి శక్తిని కలిగించుటకు సాధారణముగా ఉద్దేశింపఁబడునట్టి యేవిధమైన తరిబీతు అయినా అనిన్ని, విద్యాదాయమను మాటకు విద్య ప్రధానమూలముగా సంపాదింపబడిన యాస్తు సొత్తు అనిన్ని, సదరు సంపాదన యీ చట్టము అమలులోకి వచ్చుటకు ముందుగా జరిగినను పిమ్మట జరిగినను సరే అనిన్ని, సదరు సంపాద్యము అట్టి విద్యయొక్క సామాన్యఫలితమైనను, అసామన్యఫలితమైనను సరే, అనిన్ని అర్థము చేయబడినది.

5. దావా రశీదులోని దస్కతున్ను రెడ్డి అదే దినం యిచ్చిన యితర రశీదులతో మొకాబిలా చేయడములో అన్నిట్లలోను ఒకే విధమైన శిరాయి వుపయోగించబడియున్నది రెడ్డి దస్కతున్ను సరిపోయినది. కచ్చాఖిరిలోని మళిన్ని రశీదులలోని దస్కతుల మళిన్ని సరిపోయినది గనుక, సాంబి రెడ్డి రశీదులలోని దస్కతు రెడ్డిదే యని నేను నమ్మినాను. ఈరశీదు ప్రథమతః నూటయాబై యింటికి యివ్వబడినట్టు నేను యెంచలేదు. రెడ్డి గొప్పసంసారి. వేలకొలది అప్పుయిచ్చేవాడు. నూరు రూపాయలు సర్కారు ద్రవ్యము వాడుకోవలసిన అవసరము యితనికి తటస్థపడదు. ఇతని కచ్చాఖిర్దు నెల నెలకు తారీఖు వారిగా వుంచబడి, తేరీజులు వేయఁబడి దిద్దులు లేకుండా వుండడమే గాక, ప్రతి నెలలోనున్ను యిరసాలు తారీఖులలో మొత్తము క్రింద కరణం వల్ల దస్కతు చేయబడియున్నది. ఈ లెక్కలో రెడ్డి తప్పు దాఖలా చేశినాడనుటకు కారణము కనుపించదు. వివాద రశీదులో మొబర్లగు నూట అను మాటలు వకపంక్తిగానున్ను యాబై రూపాయలు అను మాటలు రెండవ పంక్తిగానున్ను వ్రాయబడియున్నది. యాబై రూపాయలకు

యివ్వబడిన రశీదులో మొదటి పంక్తి కడాపట నూట అరువూటను కలిపి అంకెల కలములో నొకటిని అంకెచేర్చి రశీదు తబ్దీలు చేయబడినట్టున్ను, రెడ్డి భయపడి రశీదు వుడాయించినాడనిన్ని నాతాత్పర్యము, భూతపు అద్దముతో పరీక్షించగా నా వూహా సరియని విశదమయినది.

6. (ఎ) ఏ సొత్తు నయినను, అది స్థిరాస్తికి చేరినదిగానుండినను 1882 వ సంవత్సరపు ఆక్టు యొక్క 23 వ సెక్షనుబట్టి ఒక డిక్రీని అములు నెరవేర్చుటకయి చరాస్తిగా నెంచవలసియున్నట్టి విషయములో, ప్రెసిడెన్సి స్మాల్ కాజు కోర్టువారు జప్తుచేసెడి యొక ఋణప్రదాతకును తీర్పు ఋణస్థుని తాలూకు తాకట్టు దారునికినిగల వ్యవహార విషయమై అములు నెరవేర్చుటకొరకైన చర్యలలో హక్కు విషయమైన అంశములను గురించి వ్యవహారింపగూడదు, లేక అట్టి సొత్తుకు గల యేలాటి బాధ్యతనయినను సంబంధమునయినను నిర్ణయింపకూడదు.

(బి) తాబాకలం. నాకు పరమాత్ముని రామన్నకు జరిగిన జమా కర్చు విషయములో, గడచిన ఆషాఢ బహుళ విదియనాడు ఖర్దున లెక్కచూచుకోగా అతనిపై తేలిన అధిక ఖర్చు మొత్తం రూపాయలు ౧౬౫౦ ధరిమిలాను జరిగిన ఖాతా కింద ఏర్పడిన బాకి రూపాయలు ౯౦ కుల్లు రూపాయలు ౧౭౪౦ మింజా మలే నేటిదినం తాకట్టు పత్రం వ్రాసి యిచ్చినది ౧౫౦౦ పోను బాకీ రూపాయలు ౨౪౦ బదులుగా భావించవలసినదనిన్ని ఒకవారం రోజులలో అచ్చివేశేదిగా వాచా ఖరారు చేసినాడు.

English Translation.

1. Rinderpest or cattle plague is a frequent and fatal disease in many parts of the country. A week to a fornight after an animal has been exposed to infection, he falls sick. The disorder rapidly spreads in a herd. It is difficult in the earliest stages to decide as to the exact nature of the disease, but later very marked symptoms set in. Of these extreme weakness amounting to prostration, remarkable twitchings of the muscles of the body, severe diarrhæa with very-foul and a peculiar smell of the matter passed, which is often mixed with blood eruptions of the internal membrane of the nose, mouth and certain parts of the skin, such as those covering the female organs and the udder, and a very strange cough, is generally present. After death, the bowels and stomachs are especially found

disceased, and large patches of blood which has escaped from the veins are found in different parts of the body. Cattle suffer from this disorder, and sheep can take it from them; it is highly communicable. It must not be confounded with simple dysentery, in which there is no eruption in the mouth, nor with the disease next described, which is much less serious.

2. About twenty days back, on a Tuesday three days prior to the last Deepavali day, at breakfast time, I and my dependants and labourers took the bulls, ploughs and other agricultural implements to the waste land known as Nadelas waste to the north-west of my village. We met barber Narigadu about four fields' distance from the village. In the course of my conversation with him, he informed me that grazing boys have allowed cattle and sheep damage the growing corn in the garden he was watching, that when he remonstrated with them saying "Are your mothers my wives, I shall squeeze and pull out your ears and break your bones, run away driving your cows and sheep" they heeded not to his warning and drove the cattle towards him with sticks in hand, and fearing their highhandedness he was on his way to imform his master of what had happened. By this time, his master arrived there with his younger brother and nephew. Narigadu told his master that (the corn) has been allowed to be grazed by Yama Reddi's grazing boys. We all went together to the field. (They) had the paddy crop grazed completely. The master of Narigadu said "Let your houses be burnt to ashes and your females turned widows; why should your malice be directed against a poor man ? you have ruined my crop," and advanced towards Yama Reddi who was with the grazing boys. Both parties fought and thrashed each other with ricks of corn and plough-tails. We were at a distance of ten shoulders' length. There after, going near, Narigadu's master was found on the ground lying on his back with eves wide open and mucous was flowing out of the nose. The belly was rent, the tongue between the teeth, and the nerves all contracted. He had no power of speech and was unconscious. Soon afterwards, the •Head constable and constables arrived, arrested and handcuffed Yama Reddi, and took Narigadu and his master placing them on a country bedstead.

3. Whenever ryots intend applying for lands on a cowle, the village officers should submit a report to the Tahsildar. Cowles free

of assessment varying in period from 5 to 20 years, at the discretion of the Collector, may be given for clearing waste land covered with prickly-pear. Progressive cowles may also be given for the reclamation of heavy jungle lands, of swamps, of land infested with grass, the cultivation of trees or shrubs for green manure or similar exceptional cases.

4. When a short bill to declare that all acquisitions made by a Hindu by means of his learning, whether that learning was imparted at the expense of the joint family or by tuition etc., of a member thereof, are his exclusive property, was drafted and published for the comprehension of the public in view to ascertain their assent or dissent thereto, it collapsed at the initial stage. By 'learning' was therein meant education whether elementary or liberal, technical or scientific, or any training whatever ordinarily intended to equip one for trade, manual labour or livelihood; and by 'gains of learning' was meant all acquisition to which education was the stepping-stone, whether made either prior or subsequent to the operation of the said Act, and whether the source of the gains is ordinary or extraordinary education.

5. In comparing the receipt in question with those granted by the munsiff on the same date, the ink was found to be the same. The signature of the munsiff agreed. The ink in the rough collection account also agreed with that of the signatures. I therefore concluded that the signature in the receipt produced by Sambi Reddi was that of the munsiff; but I do not hold that this receipt was originally granted for Rs. 150. The munsiff is a respectable householder. He has money-lending business to the extent of some thousands. There will be no occasion for him to utilise one hundred rupees of government money. His rough collection account has not only been written up from day to day, and month after month, the particulars and the amount noted without alterations, and is also every month signed by the Kurnam on the dates of remittances. It would not be reasonable to urge that the munsiff would have made a false entry in the account. In rendering in words the figures representing the amount in the receipt in question, the word hundred is in one line, and the words fifty rupees written in the second line. My idea is that the letters hundred (in Telugu) have been added in the first line of the receipt granted for Rs. 50, and

the figure 1 has been prefixed, that these alterations have been made in the receipt, and that the munsiff disowned the receipt from fear. When examined under a magnifying glass my surmise seems to be true.

6. (*a*) A Presidency Small Cause Court cannot, as between an attaching creditor and the mortgagee of the judgment debtor, deal in execution proccedings with questions of title to or determine any right to or interest in, property forming a portion of immoveable property, but which under sec. 28 of the Small Cause Courts Act, 1882, is for the purpose of the execution of a decree deemed to be moveable property.

(*b*) *Postscript.* On personally looking into the accounts with my most intimate friend Ramanna, on the second dark night of Ashada (July - August) month, it resulted in a debit of Rs 1650 against him; the subsequent transactions show Rs 90 as due by him, making up a total (debit) of Rs 1740. (Deducting) the part payment of Rs. 1500 in virtue of the mortgage deed executed this day, he agreed to treat Rs. 240 as (hand) loan to be repaid within a week.

1922.

1. మజాకూరు గ్రామములో వుండే పాపిరెడ్డిన్ని నేనున్ను కమతపు శేద్యము నకు ఆరంభించి యిప్పటికి నాలుగేండ్లుగా సేద్యము చేసుకొంటువున్నాము. అతడు యిప్పుడు కొందరు విరోధుల దుర్బోధనలవల్ల నన్ను తనకమతములో నుండి తొలగించదలచి మావుభయుల సాగుబడికిందవుండే భూములలో రెండు పల్లపు గుడ్డములు మాత్రము వదలి తక్కిన మెట్టమాగాణి భూమిలన్ని తానే కవ్వకొన్నాడు. సేద్యపు కొరముట్లలో రెండు గుంటకలు, రెండు గొర్తిదండ్లు, రెండు కాండ్లు ఉమ్మడివై యుండగా అవన్ని తనవేయని జోరావరీ చేసి తీసుకొని తమిరే లేని కాడి ఒకటి మాత్ర మిచ్చి యదే నీది పొమ్మని చెప్పినాడు. అందు మీద నేను యీసంగతి గ్రామ మునసీపుతో మొరబెట్టుకొంటిని. ఆయన పాపిరెడ్డిచే లంచమేమో తీసుకొని అతని పక్షముగానే తీర్పు చేసినాడు. నేను అది అన్యాయ మని జగడమాడుతూ చెరువుగట్టుకు తూర్పుతట్టు మెట్టచేలో చెట్టుకొట్టపోగా, నాచేలో అడుగు పెట్టితివా నిన్ను అక్కడనే నరికి పూడ్చి పెడుదునని మెడపట్టితోసి; ఆ మరస నాడు నాగేటి కర్రు సరిపించుకోవడానికై వడ్రంగివాని యింటికి పోతూవుం

డగా మఱ్ఱిమానికాడ కూర్చునివుండి నన్ను చూచి వుచ్ఛావుచ్ఛములు తిట్టి మల్లుక ఱ్ఱతో వీపుమీద రెండు యేటులుపెట్టి కబర్దారు పోషామ్మన్నాడు. కనుక గ్రామ మునసీబును ఆసరా చేసుకొని నన్ను అన్యాయముగా కొట్టి నాచేత భూమిని లాగుకొనవలెనని యత్నపడుతూ వుండే యీ పాపిరెడ్డి వల్ల నాకు యేవిధమైన బాధ రాకుండ నన్ను కాపాడుటయేగాక నాకు స్వాధీనపడునట్లు న్యాయము కలగచేయగలందులకై తమ ఘనతనుమిక్కిలి ప్రార్థిస్తున్నాను.

2. రయితులు తొలకరి వానలుకురియగానే, పునాస విత్తనములు వేయుదురు. జొన్న, వరి వగైరాతరద్దూదు షురువుకావలసినందుకు, వారు, దారునాదారు స్థితిని విచారించి, మోతుబరు రయితులకున్ను నాదార్లయిన ఆసాములకున్ను వారి వారికి తగినట్లు తకావి యిప్పించబడును. పాయకారీల రయితునభూములు కొన్నేండ్లయిన తరువాత కదీం పొలములలో దాఖలు చేయబడును. నీరు తక్కువయిన పక్షమందు జొన్న గొంతమట్టుకుబొందుపోవును. ఇదిగాక ముందుకు కాబోవు పయిరు తరద్దూదుకు పొలములు మిక్కిలి రాక ఘనీభవించును.

3. ఈ వ్యాజ్యములో, ఖయిది తన స్వంత తల్లి నికొట్టియు తన్నియు చంపినాడు. క్రూరముగ కొట్టితన్నినందున మరణము సంభవించెనని సెషను జడ్జిగారు కనిపెట్టెను. అయితే మరణము కలుగవచ్చుననే యెరుకతో ఖయిది తనతల్లికి శరీరఘాతను కలిగించియుండునట్లూహించుటకు ఘాతి బలమయినది లేదు గనుక అతని నేరముగల నరహత్యలోనుండి విడుదలచేసెను. ఖూనీ కానేరని నేరముగల నరహత్యనుండి అతనిని విడుదల చేయుటకు ఇది నిమిత్తము కానేరదనుట స్పష్టము. ఆయెరుక కలిగియుండిన, ఖయిదీ చర్య ఖూనీయగును. మరణమును కలిగింపగల శరీరఘాతచేయవలెనను తలంపుతో ఈ కార్యము జేయబడెనా యనుటయే జడ్జీగారు విమర్శింపవలసిన విషయము. ఒక దార్ఢ్యముగల మనిషివలన అరవై వయస్సుగల ముదిమి ఆడది క్రూరముగకొట్టి తన్నబడియు, తలవెంట్రుకలచే లాగబడెననియు, ఇటుజేసిన మనిషికి ఇసుమంతి ఆగ్రహము కలుగుటకు కారణము లేదనియు జడ్జిగారు కనిపెట్టిరి. ఆ క్రూరమైన దొమ్మికిని మరణమునకును గల కారణకార్యసంబంధము నిస్సందేహమని స్థాపించబడియున్నది.

4. అర్జీ మల్కాపులో నుదహరించిన ప్రకారం బోర్డువారు పల్లముగా తీర్మానించిన భూమి పరిమాణములు ఆనికట్టు నీరు ప్రవహించక పూర్వము తయారు అయివున్న లెక్కలలో నమోదు అవుతూవచ్చిన లెక్కలు తహ్వాలుమొత్తముల

యొక్క దృష్టాంతరముల మీద మొకద్దమపడియుండుటచేత, తీరువానపు మొత్తములును అనికట్టు నీటిసాగుబడియొక్క ద్వివిధపరిమాణములలో లెక్క పరిమాణము తహ్వాలు పరిమాణములలో మినహాయించడము న్యాయమయియుండగా అనికట్టి నీరు ప్రారంభమయిన ౧౨౯౦, ౧౨౯౧ ఫసలీలకు దరిమిలాను ౧౨౯౭ సంవత్సరం మొదలుకొని చేయబడిన మహాతు తహ్వాలు పరిమాణములో నుంచి మినహాయించబడవలసినందును కలెక్టరువారు తాత్పర్యపడడమువల్ల మాకు అన్యాయము సంభవించడమునున్ను హేతువు అవుతూవున్నది.

5. తాకట్టు వుంచినవాడు యేంగుకొరకు తాకట్టు వుంచెనో అట్టి ఋణమునుగాని వాగ్దత్తమునుగాని వాయిదాకులోపుగా చెల్లించక, లేక నెఱవేర్చక తప్పిపోయిన పక్షమందు, తాకట్టు వుంచుకొన్నవాడు సదరహీ ఋణమునుగాని వాగ్దత్తమునుగాని తాకట్టు వుంచిన వానిమీద వ్యాజ్యము తేవచ్చును ; లేక తాకట్టు వుంచినవానికి యుక్తమైన గడువుయిచ్చి అట్లు యిచ్చినసంగతిని అతనికి యెఱుకచేసి తాకట్టువుంచబడ్డ వస్తువును అమ్మవచ్చును.

అట్టి అమ్మకమువల్ల వచ్చిన పయికము సదరహీ ఋణము విషయములోగాని వాగ్దత్త విషయములోగాని యివ్వవలసిన మొత్తమును తక్కువపడ్డ పక్షమందు, తాకట్టు వుంచినవాడు నిలవపయికమును చెల్లించడమును యింకా పాత్రుడవుచున్నాడు. అమ్మకమువల్ల వచ్చిన పయికము అట్లా యివ్వవలసిన మొత్తమును మించి వున్నపక్షమందు, తాకట్టు వుంచుకొన్నవాడు ఆ మిగతను తాకట్టు వుంచిన వానికి యివ్వవలసినది.

6. ఉద్దేశములయొక్కయు కారణములయొక్కయు వివరణము:—

గ్రామముల స్థానిక వ్యవహారములను పరిపాలించుటకొరకు పంచాయతీలను ఏర్పాటుచేయుట మేలని పరిపాలనవిభజనను గురించిన రాయలు కమిషనువారు చెప్పియుండిరి. స్థితిగతులు అనుకూలముగా నున్నప్పుడు పంచాయతీపద్ధతిని ప్రవేశపెట్టుటకు జాగ్రత్తగా ప్రయత్నము చేయవలయునని ఇండియా గవర్నమెంటువారు ఒప్పుకొనిరి. ఈ విషయములో రెండు మార్గములుగా అభివృద్ధి చేయవచ్చునని 1915 - 1916 వ సంవత్సరములో లోకలు గవర్నమెంటువారు తీర్మానించిరి. ఎట్లనగా:—

(ఎ) అనేక గ్రామములకు మైనరు యూనియను పంచాయతీలను లోకలు బోర్డు ఆక్టు ననుసరించి ఏర్పరుచుటకు వీలుకలుగునట్లుగా యూనియన్లకు సంబంధించిన సదరు ఆక్టుయొక్క నిబంధనల ప్రయోగమును సులభపరుచుట, మరియు

(బి) అంతకంటే చిన్న గ్రామములో చట్ట సంబంధ అధికారము లేకుండ తమంత తాము ఏర్పడిన స్వేచ్ఛానుసారమైన పంచాయతీలను సాధారణ కార్యములను చేసిచూడనిచ్చుట.

ముఖ్యముగా ఈ రెండవమార్గమున అభివృద్ధి పొందడములోను ఖానిగీ అడవి పంచాయతీల విషయములోను అమూల్యమైన అనుభవము అప్పటినుండి సంపాదింపబడినది. ఈ యడవిపంచాయతీలు, ఫారెస్టు కమిటీవారి సిఫారసులమీద, గవర్నమెంటువారు జారీచేసిన యుత్తరవుల పర్యవసానముగా అనేక జిల్లాలలో ఏర్పరుపబడినవి. దాదాపు ప్రతి జిల్లాలోను ఖానిగీ పంచాయతీలు స్థాపింపబడినవి. 1918 వ సంవత్సరాఖరున రాజధానిలో 1010 పంచాయతీలు పనిచేయుచుండినవి. వానిలో 319 గ్రామపు అడవులను విచారణ చేయుచుండినవి. తక్కినవి గ్రామ సంరక్షణ, ఆరోగ్యము, నీటిసప్లై వగైరాలవంటి సామాన్యమైన విషయములను గురించి విచారణ చేయుచుండినవి. వానివలన కలిగిన ఫలితములు నిరుత్సాహకరముగా నుండలేదు. కాని పన్నులు కట్టుటకు చట్టసంబంధపు అధికారములు లేనందునను తీర్మానములను అమలు జరుపుటకు అధికారము లేనందునను వారి అభివృద్ధికి ప్రతి బంధముగానుండెను. ఈ లోపమును సవరించి పంచాయతీకి చట్ట సంబంధపు ఆధారము ఏర్పరుచుటయే యీ బిల్లు యొక్క యుద్దేశము. బిల్లును తయారు చేయుటలో 1918-వ సంవత్సరము మే నెల 16-వ తారీఖుగల 41-వ నంబరు తీర్మానములో ఇండియా గవర్నమెంటువారు చేసిన సూచనలు దృష్టిపథమునందుంచుకోబడినవి.

English Translation.

1. Since four years, Papi Reddi, a resident of the village and myself have been jointly carrying on cultivation. At the inducement of some of my enemies he has taken to oust me from partnership and to this end has illegally taken into his possession the dry and wet lands hitherto comprised in our partnership with the exception of two wet plots. Out of the agricultural implements, he has taken away by force two levelling instruments, two stumps of drill ploughs and two yokes though they were joint property, and has sent me away giving me a yoke without the pin in the centre which alone he said was mine. Thereupon I reported the matter to the village munsiff. Having received some bribe at the hands of Papi Reddi, he decided only in his favor. Inpugning the justice

in the matter, when I had gone to fell a tree in the dry land situated to the east of the tank bund, he pushed me by the neck saying "if you step into my land, I shall cut and bury you there." On the next day, while I was on my way to the carpenter's house to have the ploughshare mended, he was sitting at the banyan tree and called me all sorts of names and struck me twice or thrice on the back with a thorny stick threatening me "Beware, go, go." I pray that you will protect me from being submitted to any harm at the hands of Papi Reddi who, with the help of the village munsiff, beat me and is endeavouring to come by the lands in my possession, but also to cause justice to be administered so that I might regain my possession thereof.

2. When the first rains set in, the ryots will sow the first crop. To progress the cultivation of the great millet, paddy, and etc., the respective status, substantial or poor, of the ryots will be enquired into and money will be advanced to each adequately for the purchase of seed-grains and etc. The lands held by temporary tenants will after a few years be entered as 'ayan' lands. If water-supply be deficient, the great millet will become pithless. Moreover the soil of the lands to be cultivated in the future will become hardened and difficult to be ploughed.

3. In this case the prisoner killed his own mother by beating and kicking her. The Sessions judge found that the death resulted from a brutal beating and kicking, but acquitted him of culpable homicide because the violence was not such as the prisoner must have known to be likely to cause death. This is, it is manifest, not ground for acquitting him of culpable homicide not amounting to murder. With such a knowledge the act would be murder. The question for the judge was whether the act was done with the intention of causing bodily injury which was likely to cause death. The judge found the brutal beating and kicking and dragging by the hair of the head of an old woman of sixty by a powerful man who so acted without the smallest provocation. The causal connection between the brutal assault and the death is found to be undoubted.

4. As the extents concluded by the Board as being under wet cultivation—vide the enclosure hereto—have been assumed upon the comparative figures adopted from the figures compiled prior to

taking the anicut water for irrigation, it would be reasonable to deduct such extents from the two classes of extent cultivable from the anicut water as well as from the comparative figures extracted from the accounts ; but as the collector is of opinion that the extents will have to be deducted from the figures come to at the survey in fasli 1268, a long period subsequent to faslis 1260 and 1261 when the anicut water was first taken for irrigation, we are likely to be submitted to injustice.

5. If the pawnor makes default in payment of the debt on performance, at the stipulated time of the promise in respect of which the goods were pledged, the pawnee may bring a suit against the pawnor upon the debt or promise; or he may sell the thing pledged, on giving the pawnor reasonable notice of the sale.

6. If the proceeds of such sale are less than the amount due in respect of the debt or promise, the pawnor is still liable to pay the balance. If the proceeds of the sale are greater than the amount so due, the pawnee shall pay over the surplus to the pawnor.

7. Statement of the objects and reasons:—

The Royal Decentralization Commission has expressed that it would be advantageous to establish panchayats for administering the local affairs in villages. The Government of India accepted to carefully endeavour to introduce the panchayat system when circumstances are favourable. The Local government resolved in 1915-1916 to contribute to progress in this direction in two ways:—

(*a*) To facilitate the application of the provisions of the said Act in connection with the Unions so as to afford scope to introduce minor unions and Panchayats for several villages with reference to the Local Boards' Act, and

(*b*) To allow self-constituted and independent panchayats, in the absence of legislative jurisdiction, transact ordinary matters in even smaller villages. Ample experience has been gained since then especially in attaining progress in the second method and in the matter of punchayats for private forests. As the result of the orders issued by Government on the recommendation of the Forest Committee, these forest panchayats have been constituted in several districts. In a short time, private panchayats were constituted in every district. At the end of 1918 there were 1010

panchayats working in the Presidency. Out of them, 319 were managing village forests. The rest were controlling village protection, health, water-supply and other ordinary matters. The results thereof were not unencouraging, though the absence of legislative power to levy taxes and execute judgments were impediments to their progress. To make up for these omissions and make legislative provision for punchayats is the object of this Bill. In drafting the bill the suggestions of the Government of India contained in their resolution No. 41, dated 16th May 1918, were had in view.

1923.

1. మహారాజరాజశ్రీ యేలినవారి సముఖానకు—వైద్యనాధపురం కాపురస్థుడయిన బండారు శేషడు వ్రాసుకున్న మనవి అర్జీ యేమంటె పూర్వం మాపెద్దలు కాశికిపోయి గంగాస్నానంచేశి అక్కడనుంచి తీర్థ ప్రసాదములు తీసుకునివచ్చి మహారాజశ్రీ యేలినవారి సముఖంలో యిచ్చి యేలినవారి అనుగ్రహం సంపాయించుకుని తదనంతరం రామేశ్వర యాత్రచేసుకొని అక్కడనుంచి తీర్థప్రసాదములు తీసుకునివచ్చి సముఖంలో యిచ్చి బహుమందికుటుంబం కంవారము మాకు యక్కడనైనా కొంచెం భూజీవనం దయచెయ్యమని అనేకదినములు సముఖంలో కొలువు కొలిచి మనివి చేసుకున్న పిమ్మట కేవలం అరణ్యంగా వుండే యీతలూరు ఎల్లేడు పొలిమేర సందున కొంచెం భూమి వైద్యనాధపురమనే పేరు పెట్టి ఖండ్రికెగా యేర్పరచి మా పెద్దలకు దయచేశినారు. అక్కడ యిండ్లు కట్టుకొని చెర్వులు బావులు ఫలవృక్షాలు యేర్పరచుకొని కొంతమంది రయితులను చేర్చుకొని సాగుబడి చేసుకొని అనుభవిస్తూవుండి యీవల సర్కారుకు యేర్పరచిన జోడీగూడా అచ్చుకుంటూ అనేక దినములనుంచి అనుభవిస్తూవుండి మాపెద్దలు కాలంచేసిన తర్వాత క్షామోపద్రవాదులకు యీ దేశంలో నిర్వహించజాలక అన్నానకు మిక్కిలి కష్టపడి పశ్చిమ రాజ్యంపోయి యిన్నాళ్ళదాక అక్కడ కాలక్షేపం చేసుకొని తిరుగా యేలినవారి పాదపద్మముల సన్నిధికి షుమారు నెల రోజులనాడు మాపిల్లకాయలు మేము వచ్చిచేరినాము ఇక్కడికి మేము వచ్చి మా జీవనం విచారించుకునే వరకు కురుమెటి పాపన్నకు అనుభవ మవుతున్నట్టుగా తెలిశినది. అనేక దినములనుంచి మా పెద్దలు మేము అనుభవిస్తూవుండె జీవనం అన్యధా కావడంవల్ల మాకు యేఆధారమూ లేక యేమీ తోచక యేలినవారి పాదపద్మముల సముఖానకు

మనవి వ్రాసుకొన్నాను. కటాక్షించి మా జీవనం మాకు దయచేసి మాకుటుంబ షోషణ చెయ్యవలెనని మిక్కిలి కోరి మనవి వ్రాసుకున్నాను యేలినవారి పాదక ట్నం ౧౫౦ రూపాయలు కట్నంగా చెల్లించుకుంటున్నాను. అనేకతరములనుంచి మేము అనుభవిస్తూవున్న జీవనం గనుక నాయందు పుత్రవాత్సల్యతచాత విచారించి నన్ను రక్షించవలెను. చిత్తగించవలెను. అర్జి తప్పులు క్షమకాయకర్తలు.

2. 1858 వ సంవత్సరమున ఏవియో కొన్ని పట్టణములందును కంటోన్మెంటులందును తప్ప ఇతర ప్రదేశములందు ఆరోగ్య సంస్కారమునకై కృషి యేమియు చేయబడలేదు ; మఱియు దేశమందు సంభవించు మరణములను వ్యాధులను గుఱించిన విషయములను తెలిసికొనుటకు ప్రయత్నము లేవియు చేయబడలేదు. కడచిన 50 సంవత్సరములకాలములో, మరణములను, మరణ కారణములను, జననములను రిజిస్టరు చేయుపద్ధతి దాదాపుగాహిందూ దేశమందెల్లెడల క్రమక్రమముగా వాడుకలోనికి తేబడెను. కొన్ని రాష్ట్రములలోను అనేక గొప్ప పట్టణములలోను సదరు రిజిస్టరు దాఖలాలు ఇప్పుడు సాధ్యమైనంత వఱకు సరిగానే ఉన్నవి ; ఇదిగాక, నానా ప్రదేశములందుండు జనులలో కలుగు మరణములను గూర్చియు వ్యాధులను గూర్చియు ఉపయోగకరమైన విషయాంశము లనేకములు సంపాదింపబడుచున్నవి. లేశమాత్రము మునిసిపలు ఏర్పాట్లు చేయబడియున్న నగరము లన్నిటిలోను పట్టణము లన్నిటిలోను ఆరోగ్య విషయక సంస్కారములు చేయబడుచున్నవి ; కడచిన 20 సంవత్సరముల కాలములో జీడల రాకపోకలకు ఆధారమైన పట్టణములందును ఇతర ముఖ్యస్థానములందును ఈ విషయమై నిజమైన యభివృద్ధిచేయబడినది. గవర్నమెంటువారి వద్ద ఋణముగా పుచ్చుకొన్న సొమ్ము ఖర్చు పెట్టి మునిసిపాలిటీలలో నీటి వసతికిగాను చేయబడిన పనులు జయప్రదముగా జరుగుచున్నవి. 80 కంటె అధిక సంఖ్యగల మునిసిపలు పట్టణములలో ఇప్పుడు నీటి సప్లయికి తగిన యేర్పాట్లు చేయబడియున్నవి. వానిలో అనేకములు బ్రహ్మాండముగా నుండుటయేగాక సుప్రసిద్ధములైన నవీనపద్ధతుల ననుసరించి నిర్మింపబడియున్నవి. అయినప్పటికిని, అనేక పట్టణములందేగాక కలకత్తా, బొంబాయి, మదరాసు నగరములందు కూడ అనారోగ్య కారణము లింకను పాతుకొనియున్నందున నివారణచేయుటకు సాధ్యమైన యనేక వ్యాధులును మరణములును ఇంకను సంభవించుచునేయున్నవి. సామాన్యముగా ప్రజలందఱియొక్కయు, అందు ముఖ్యముగా గొప్ప పట్టణములందు నివసించువారియొక్కయు, ఆరోగ్యస్థితిని అభివృద్ధిచేయుట అగత్యమను విషయమును, 1896-వ సంవత్సరమునుండి

హిందూ దేశమును కొల్ల పెట్టుచున్న ప్లేగు (మహామారి) అనుఘోరమైన వ్యాధియే దృఢపఱుచుచున్నది. ఈ విషయమునకుగాను మునిసిపాలిటీలకు ఇప్పుడు జెనరల్ రివిన్యూలనుండి సహాయద్రవ్యము ధారాళముగా ఇయ్యబడుచున్నది; మఱియు, హిందూ దేశములోని పట్టణములలో నివసించు జనుల ఆరోగ్యమును గుఱించిన విషయములందు విశేష శ్రద్ధయు అనుభవజ్ఞులగువారి తెలివియు వినియోగింపబడుచున్నవి. దీనివల్ల త్వరలోనే మేలు కలుగవచ్చునని యెంచవచ్చును. గ్రామములలో ఆరోగ్యాభివృద్ధికై చేయబడు పనులు చాలా తక్కువగా నున్నవనియే చెప్పవలసియున్నది. అక్కడ ఈవిషయమున అభివృద్ధికలుగకుండుటకు, ప్రదేశపన్నులు చాలకపోవుట, ప్రదేశాధికార్లవద్ద కావలసినంతమంది ఉద్యోగస్థులు లేకుండుట, గ్రామస్థులందు చిరకాలముగా పీఠముగట్టుకొనియున్న దురాచారములు, దురభిమానములు, మొదలగు ఆటంకములుకొన్ని బాధించుచున్నవి. మశూచికము స్పష్టముగా తగ్గియున్నను, గవర్నమెంటువారి సింకోనా తోటలనుండి క్వైనైను అను ఔషధమును చౌకగా ఇప్పించుటవల్ల జ్వరములు తగ్గియున్నను, కలరా వ్యాధియును జ్వరములును అంతగా తగ్గినవని చెప్పుటకు వీలు లేదు. సానిటరీ ఆఫీసర్లు చేయుపనులను విచారించుకొనుటకు ఒక్కొక్క రాష్ట్రమునందును సానిటరీ కమీషనర్లు బోర్డులో ఏర్పాటు చేయబడినవి. హిందూ దేశమందలి గ్రామాదులలో ఆరోగ్యమునకు సంబంధించిన విషయములను సవిస్తారముగా విచారించుకొను అధికారము జిల్లా అధికారులకును సంఘములకును గ్రామాధికారులకును సంఘములకును ఇయ్యబడియున్నది. ఈ సంఘములు సర్వజన సమ్మతమైనవిగాను జనాభిప్రాయమును చక్కగా తెలియజేయునవిగాను ఉన్నవి ఈ సంఘములకు అనుభవము కలిగినకొలదిని, వాని ఆదాయము వృద్ధియైన కొలదిని జనారోగ్యమును అభివృద్ధి చేయుటకు కావలసిన ప్రయత్నములకు పూనుకొనుచు వారు మరింత సంసిద్ధులుకాగలరు. గ్రామస్థులు కూడ, ఆరోగ్యాభివృద్ధి విషయమున ఉదాసీనులై యుండుటను మాని, దానివల్ల కలుగగల లాభములు ఇట్టివని తెలిసికొనుచున్నారనుటకు సూచనలు కనుపడుచున్నవి

3. ఎఱువుపెట్టక యేటేట నేల మంచి పంటల నీయదు. ఏజంతువైనను మేతయు నీళ్లును పెట్టకపోయినయెడల బ్రతుకనేరదని యందరకును తెలిసినయంశమే. అట్లనె మొక్కలకు నాహార మిచ్చుచుండవలెను. మొక్కలు తమంతగాలి నుండి సంపాదించుకొన నేరని తిండి పదార్థముల నెఱువు రూపముగా నిచ్చుచుండవలెను. మంచి పట్టున పశువుల కాహార మెట్లు సిద్ధముగా నుండునో యట్లనే

ఈ మొక్క తిండివస్తువులు సామాన్యముగా నేలయందు సిద్ధముగా నుండును. కాని కొన్ని కొన్ని నేలలందు మాత్ర మీ వస్తువులు చాలకుండును. అట్టిసమయములందే మొక్కలకు పైన చెప్పిన రీతిని తిండి కల్పించవలయును. అట్లు నేలయందాహారము దొరికినప్పుడే గాలినుండి కావలసిన యాహారవస్తువులను మొక్కలు తీసికొనజాలి వృద్ధి పొందకలవు. ఎఱువు పెట్టుట యనగా మొక్కల కాహారము పెట్టుట యనియర్థము. రయితుల కీపనియొక్క యక్కర ఎంత చక్కగా బోధపడినదో యీ క్రింది సామెతలవలన తెలియును "ఎఱువు వుంటే వెట్టివాడు సేద్యకాడె" మఱియు "పెంట కుప్ప పెఱిగితే పేదరయితు పెద్దగును."

4. పుత్త్రునకుఁ దండ్రితోఁ బంచుకొనుటవలన సొత్తు సంక్రమించునా లేక తండ్రి యనంతరము సంక్రమించునా లేక పుట్టుకతోనే సంక్రమించునా యను విషయము మితాక్షర ధర్మశాస్త్రమున నెక్కుడుగ విమర్శింపబడినది. అందలి యభిప్రాయముల నిట్లు వివరించెదను. కుటుంబ సంరక్షణార్థమై సమయాసమయముల ననుసరించి చరాస్తిని వ్యయమొనర్చుటకుఁ దండ్రికి సంపూర్ణస్వాతంత్ర్యమలవడియున్నను జన్మమునలననే ప్రతి పురుష వ్యక్తికిని బిత్రార్జితమున నధికారమలవడునని నిశ్చయింపఁబడినది. స్థిరాస్తిని తండ్రి తన పుత్త్రులయొక్కయు నితర భాగస్వాములయొక్కయు ననుమతికి లోఁబడిగాని వినిమయ మొనర్ప నధికారము లేదు. స్వార్జితమునందుఁగూడ తండ్రికి స్వాతంత్ర్యములేదు ఒక పురుషుఁడు స్థిరవసతిని పశ్వాదిగణంబును దాను స్వయముగ సంపాదించినను సమష్టి కుటుంబముననున్నంతకాలము పుత్త్రులు మున్నగువారి యభిమతమును బడయకయే వ్యయమొనర్ప నధికారములేదు. ఇట్లేల విధింపఁబడినదన జనించినవారును ముందు జనింపబోవువారును గర్భస్థులై యున్నవారును గూడ స్వపోషణార్థమై స్వాస్థ్యమును గలిగియుండవలెను. కావునఁ గలదానిని విక్రయింపరాదు. దాన మొసంగఁగూడదు. పితృదేవకార్యాచరణముననుం మహదాపద తటస్థించినపుడును కుటుంబ పోషణమునకును ద్రవ్యము వలయునప్పుడు తక్కుంగలవారి యనుజ్ఞను బడయకున్నను స్థిరాస్థిని గూడ విక్రయింపనగును.

5. కో ఆపరేషను అనగా సాముదాయకముగా కార్యములు నెఱవేర్చుకొనుట. అన్నివిధములయిన అభివృద్ధులకు నిది కుంకటి వేరువంటిది. అందులో సర్కారువారి చట్టప్రకారము ఆమోదించి అమలు జరుపుచున్నవి పరపతి సంఘములు స్టోర్లు. పరపతి సంఘములు మెంబర్లకు నూటికి మూపావులా చొప్పున

అప్పులిచ్చి, ఇతర ఋణబాధలనుంచి తొలగించుచున్నవి. అప్పు వాయిదాలపైని తీర్చుకొనుచున్నవి. ఇట్టి సంఘము లిప్పు డక్కడక్కడ నున్నవి. అవి ప్రతి పట్టణములోను, ప్రతి గ్రామము గూపున నొకటి చొప్పునను ఉండవలెను. వీటివలననిపుడు అప్పులో మునిగియున్న రయితులు ఆ బాధలనుండి తప్పించుకొనవచ్చును. కూడబెట్టిన సొమ్ము భద్రముగా నీసంఘములలో దాచుకొనవచ్చును. తగిన ధరవచ్చిన వరకు పండిన పంటలను నిలవచేసికొని, లాభముగా నున్నప్పుడు అమ్మవచ్చును. ఇప్పటిలో సాహుకారులు (గ్రామములోని ధనవంతులు, పట్టణములలోని వర్తకులు) వస్తువులు తమచేతిలో చిక్కువరకు ధరలను హెచ్చనీయక, తరువాత ఫలము పొడినట్టుగా దినదినము ధరలు పొడిగించుచున్నారు. ప్రతి గ్రామములోను పండినపంటలో ఆ గ్రామస్థులకు సంవత్సర గ్రాసమునకు విత్తులకు పశువులకు తగినంతమట్టుకు గ్రామములో నిలవవుంచి మిగిలినది ఎగుమతి చేసిన యెడల ప్రజలకు కష్టముగానుండదు. పంటలు సాహుకారులుస్వాధీనములో నుండుటంబట్టి యిట్టి యేర్పాటు చేయుటకు వీలు లేకున్నది. అనేకమంది రయితులకు సాహుకారుఅప్పు తీర్పగా రెండు మూడు నెలల గ్రాసమయిన నుండదు. సంవత్సరమునకు తొమ్మిది నెలల కాలము ఎక్కువ వడ్డికి అప్పు తెచ్చి హెచ్చుధరలలో వస్తువులు కొని కాలక్షేపముచేయు రయితుల కష్టములు వర్ణించనక్కరలేదు. రయితుల నిట్టి బాధలనుండి తప్పించగలవి పరిపతి సంఘములు తప్ప వేరేవియుగాన రావు. ఈ సంఘములలో చేరి పనిచేసిన రానురాను, ఇప్పుడు గ్రామములలోనున్న కక్షలుపోయి సంఘీభావము ఐకమత్యము అభివృద్ధి కాగలవు. కోఆపరేటివు స్టోర్లు (దుకాణములు) కో ఆపరేటివు ధాన్యపు బ్యాంకులు ఏర్పడిన యెడల నిప్పుడు మధ్యవర్తులకు పోవుచున్న లాభములు ప్రజలే పొందగలరు ; ధరలును ఇంతగా హెచ్చవు.

English Translation.

To His Highness——

The petition of Bandaru Sesha, a resident of Vaithyanatha puram:—

Previously my ancestors went to Benares, bathed in the Ganges and presented to your highness the sacred water and the offerings and secured your highness' favor. Thereafter, they went on pilgrimage to Ramesvaram and presenting the sacred water and

fferings to your highness, waited upon your highness for a long ime, soliciting the grant of (an extent of) land anywhere for the ubsistence of our large family. Thereafter your highness has ssigned to them an extent of land on a favorable tenure between he limits of Ithaloor and Valledu which had been a mere forest, aming it as Vaithyanathapuram. They built houses, constructed anks and wells, planted fruit trees, secured a number of tenants, ultivated and enjoyed (the land) for a long time, paying the jodi ixed upon it. After their demise, not being able here to endure he effects of the famine and suffering for our subsistence, we went o the western country where we passed our time till now and duly resented ourselves with our children before (the lotus feet of) our highness a month previous to now. After coming here, when we enquired about our (basis for) livelihood, it is known that Kurneti Papanna is enjoying the land. As the land in the long enjoyment of our ancestors and ourselves has been otherwise disposed of, we have no support and not knowing what to do, I took to address your highness. Therein I prayed that your highness will with compassion bestow our land upon us and contribute to the maintenance of our family. I will remit Rs. 150 as a present to your highness. As the land has been enjoyed by us generation after generation, (I request that) it may be enquired into with a parental feeling and that I may be protected. Please to consider this. Please excuse the faults in the petition.

2. In 1858, no endeavour has been made, except in some towns and cantonments, in the direction of securing the health (of the people); and no attempts were made to ascertain the matters connected with the deaths and diseases in the country. During the past fifteen years, the system of the registration of the deaths, their dates and the births has been gradually brought to work almost throughout India. In some provinces and many larger towns, the entries in the said registers are now as far as possible correct; notwithstanding this, innumerable useful particulars are being secured regarding the deaths and the diseases among the people of different districts. Health measures are being taken in the cities and towns in which Municipal arrangements have been made even to a small extent; during the period of the past 20 years, genuine progress has been made in this respect in the towns and other

